ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

3-2-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 3, పేజీలు : 10+6 వెల : 6.50



యువగళంలో దద్దరిల్లిన ప్రజాగళం 2లో

13న కోటంరెడ్డి టిడిపిలోకి! 3లో


తెలుగు చలనచిత్ర రంగంలో దర్శక ధ్రువతార

సిరిసిరిమువ్వ, శంకరాభరణం, సాగర సంగమంవటి ఎన్నో కళాత్మక చిత్రాల సృష్టికర్త

ఐదు దశాబ్దాలు పైగా సినీ ప్రస్థానం

ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూత

# దివికేగిన 'కళాతపస్వి'

## ప్రఖ్యాత దర్శకుడు విశ్వనాథ్ కన్నుమూత



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి2:** కళాతపస్వి దర్శకుడు కె.విశ్వనాథ్(93) మహాభినిష్క్రమణం చెందారు. ఒక శంకరాభరణం, సాగర సంగమం,స్వాతిముత్యం,సిరిసిరి మువ్వ వంటి సినిమాలతో తెలుగు ఆత్మగౌరవాన్ని జాతీయ స్థాయిలో రెపరెప లాడించిన దిగ్దర్శకుడు ఇక లేరు. తెలుగు సినిమాలకు సిరివెన్నెలలు కురిపించిన ఆపద్బాంధవుడు పరమపదించారు. తెలుగు సినిమాల్లో సంగీతానికి పెద్ద పీట వేసి,శృతి లయలు నేర్పిన దర్శక యశస్వి గురువారం అర్థరాత్రి కన్నుమూశారు. కొన్నిరోజులుగా వయసు రీత్యావచ్చిన అనారోగ్య సమస్యలతో సతమతం అవుతున్నారు. ఆయన అనారోగ్య సమస్యలు తీవ్రం కావడంతో ఓ ప్రైవేటు ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తీసుకెళ్లారు. కానీ ఆయన తుదిశ్వాస విడిచారు. ఆయనకు ఏ సినిమా అత్యధిక ఖ్యాతి తెచ్చిపెట్టిందో ఆ సినిమా విడుదలైన రోజే పరమపదించడం కాకతాళీయం. ఫిబ్రవరి 2,1980న శంకరాభరణ విడుదలైన రోజు, అదే ఫిబ్రవరి 2వ తేదీ,2023న కళాతపస్వి విశ్వనాథుని పరమపదించిన రోజు. దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత పద్మశ్రీ కె.విశ్వనాథ్ తెలుగు సినీ లోకానికి ఎంతో సేవ చేశారు. 1930 ఫిబ్రవరి 19న గుంటూరుజిల్లాలోని రేపల్లెలో జన్మించారు.మద్రాస్‌లో ≫2



# సలహాదారులు ఎంతవరకు అవసరం?

## హైకోర్టు సంచలన వ్యాఖ్యలు

### వారిలో జవాబుదారీతనం లోపిస్తుందని వ్యాఖ్య

**విజయవాడ,ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ సలహాదారుల నియామకంపై హైకోర్టు మరో పర్యాయం సంచలన వ్యాఖ్యలు చేసింది. అవకాశముందికదా అని ఇలా సలహాదారులను పెంచుకుంటూ పోవడం శ్రేయస్కరమా అని వ్యాఖ్యానించింది. సలహాదారులను నియమించుకుంటూ పోతే ఆ సంఖ్యకు పరిమితి ఏమి ఉందని ధర్మాసనం పేర్కొంది.దేవాదాయశాఖ సలహాదారు శ్రీకాంత్, ఉద్యోగుల సలహాదారులు చంద్రశేఖర్‌రెడ్డి నియామకాలపై దాఖలైన పలు పిటిషన్లు కలిపి హైకోర్టు గురువారం విచారణ జరిపింది. సలహాదారుల నియామకంపై రాజ్యాంగ బద్ధతను తేలుస్తామని పునరుద్ఘాటించింది. ఎప్పటి నుంచో సలహాదారుల నియామకాలు జరుగుతున్నాయని,దీనిపై ≫2

# ట్యాపింగ్ నిగ్గు తేల్చాలి

## ● అధికారులను ఆదేశించిన సిఎం జగన్ ● అధికారపార్టీ ఎమ్మెల్యేల ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై సిఎం సీరియస్



**విజయవాడ,ఫిబ్రవరి2.ప్రభాతవార్తప్రతినిధి:** అధికార పార్టీ ఎంఎల్‌ఎ ఫోన్ ట్యాపింగ్ ఆరోపణల వ్యవహారాన్ని సిఎం జగన్ సీరియస్‌గా తీసుకున్నారు. నెల్లూరు గ్రామీణ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తన ఫోన్ ట్యాపింగ్ జరిగిందంటూ, నమ్మకంలేని పార్టీలో తానుండనంటూ ప్రెస్ మీట్ పెట్టి చెప్పారు. తనను అనుమానించిన చోట తానుండనని టిడిపిలోకి పోతానని తెలిపారు. ఈ వ్యవహారంపై సిఎం జగన్ అసహనం వ్యక్తం చేసారు. లేని సంప్రదాయాన్ని ఉన్నట్లుగా చెబుతూ పార్టీపై శ్రీధర్‌రెడ్డి బురద జల్లుతున్నారని సన్నిహితులు చెబుతున్నా, ఈ విషయాన్ని సిఎం జగన్ తీవ్రంగానే తీసుకున్నారు.ట్యాపింగ్ అవసరం మనకు లేదు. జరిగిదంటూ ఆరోపణ చేస్తున్నాడు, వాస్తవాలను నిగ్గు తెల్చమని అధికారులను ఆదేశించామన్నారు. ఈ విషయం రాజకీయంగాను, పోలీసుశాఖలోను తీవ్ర చర్చనీయాంశంగానే మారింది. సిఎం జగన్ ఈ అంశంపై ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, ఇంటిలిజెన్స్ అధికారులతో నిన్న బాగా పొద్దుపోయే వరకు చర్చించారు. ఈ సందర్భంలో కోటంరెడ్డి నియోజకవర్గంలో పార్టీ ఇన్‌చార్జీని ఏర్పాటు చేయాలని భావించారు. అంతకు మించి చర్యలపై ≫2



## కోటంరెడ్డి స్థానంలో ఆదాల 2లో


రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణాలకు చెందిన పేద విద్యార్థులు ప్రపంచంలోని టాప్ యూనివర్సిటీల్లో ఉన్నత విద్యా కోర్సులు అభ్యసించేందుకు అవసరమైన ఆర్థిక సాయం అందిస్తూ..

జగనన్న విదేశీ విద్యా దీవెన










ఈ ఏడాది టాప్ 200 విదేశీ యూనివర్సిటీల్లో అడ్మిషన్లు పొందిన 213 మంది విద్యార్థులకు మొదటి విడత సాయంగా రూ. 19.95 కోట్లను నేడు బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాలకు జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

గత ప్రభుత్వంలో..

- ఇచ్చిందే అరకొర.. అదీ కొందరికే..! ఎంపిక ప్రక్రియలో అవినీతి, సిఫార్సులకే పెద్దపీట..
- విదేశీ విద్యా సంస్థల ఎంపికలో కొరవడిన ప్రమాణాలు.. పేలవమైన ర్యాంకున్న సంస్థల ఎంపికతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందని దుస్థితి..
- అరకొరగా ఆర్థిక సాయం.. ఎస్సీ, ఎస్టీలకు కేవలం రూ.15 లక్షలు, ఇతరులకు కేవలం రూ.10 లక్షలు..
- ఫీజుల చెల్లింపులో పెద్దఎత్తున బకాయిలు పెట్టిన వైనం.. 2016-17 నుండి 3,326 విద్యార్థులకు సంబంధించిన రూ. 318 కోట్ల ఫీజులకు ఎగనామం.. తద్వారా స్కీం మూసివేత..
- కుటుంబ వార్షిక ఆదాయ పరిమితి రూ. 6 లక్షల్లోపు ఉన్న వారు మాత్రమే అర్హులు.. కొద్ది మందికే ప్రయోజనం..

మనందరి జగనన్న ప్రభుత్వంలో..

- ఏ విధమైన కోటాలు లేకుండా అర్హులైన విద్యార్థులందరికీ సంతృప్త స్థాయిలో "జగనన్న విదేశీ విద్యా దీవెన".. ప్రతి ఏడాది 2 సీజన్లలో విదేశీ విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్లు.. సంబంధిత శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీల నేతృత్వంలోని రాష్ట్ర స్థాయి ఎంపిక కమిటీ ద్వారా పూర్తి పారదర్శకంగా విద్యార్థుల ఎంపిక..
- నాణ్యమైన విద్యకు పట్టం కడుతూ వరల్డ్ యూనివర్సిటీ QS ర్యాంకింగ్స్ ప్రకారం టాప్ 200 యూనివర్శిటీల ఎంపిక..
- పూర్తి ఆర్థిక సాయం.. ప్రతిభకు పెద్ద పీట వేస్తూ టాప్ 100 QS ర్యాంక్ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశం పొందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు గరిష్టంగా రూ. 1.25 కోట్ల వరకు, మిగిలిన వారికి గరిష్టంగా రూ. 1 కోటి వరకు ఎంతైతే అంత 100% ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంట్.. 100 నుండి 200 QS ర్యాంకులు పొందిన యూనివర్శిటీలలో ఎంపికైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు గరిష్టంగా రూ. 75 లక్షల వరకు 100% ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇక మిగిలిన విద్యార్థులకు గరిష్టంగా రూ. 50 లక్షలు లేదా ట్యూషన్ ఫీజులో 50% ఏది తక్కువైతే అది చెల్లింపు.. విదేశీ విశ్వవిద్యాలయానికి వెళ్లే విద్యార్థులకు విమాన, వీసా ఛార్జీలు సైతం రీయింబర్స్ చేస్తున్న మన ప్రభుత్వం...
- విదేశాలకు వెళ్ళే విద్యార్థులు కోర్సు పూర్తి చేసుకునేలా వారి చదువులు ఒక్కో మెట్టు ఎక్కే కొద్ది 4 వాయిదాల్లో స్కాలర్‌షిప్స్ మంజూరు.. ఇమ్మిగ్రేషన్ కార్డు (I-94) పొందిన విద్యార్థులకు మొదటి వాయిదా, మొదటి సెమిస్టర్ ఫలితాల అనంతరం రెండవ వాయిదా, 2వ సెమిస్టర్ ఫలితాలు విడుదలైన తర్వాత 3వ వాయిదా, విజయవంతంగా 4వ సెమిస్టర్ పూర్తి చేసి మార్క్స్‌షీట్ సంబంధిత ఆన్‌లైన్ పోర్టల్ లో అప్‌లోడ్ చేసిన తర్వాత చివరి విడతగా నాలుగవ వాయిదా చెల్లింపు.. తద్వారా శాచురేషన్ విధానంలో పూర్తి పారదర్శకంగా నిజమైన అర్హులందరికీ లబ్ధి..
- కుటుంబ వార్షిక ఆదాయ పరిమితి అర్హతను రూ. 8 లక్షలకు పెంచడం ద్వారా ఎక్కువ మందికి ప్రయోజనం..

1902

శ్రీ. మేరుగు నాగార్జున, సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారు 3 ఫిబ్రవరి, 2023 నాడు ఉదయం 11 గంటలకు "జగనన్న విదేశీ విద్యా దీవెన" ఆర్థిక సాయాన్ని సీఎం క్యాంపు కార్యాలయం నుండి బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు..

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

03-02Pg2exHMNWJQEf:Layout 1 2/3/23 1:03 AM Page 1





పాదయాత్రలో మాట్లాడుతున్న నారా లోకేష్



పాదయాత్రకు అసంఖ్యాకంగా హాజరైన ప్రజలు

# యువగళంలో దద్దరిల్లిన ప్రజాగళం

**పలమనేరు,ఫిబ్రవరి 2,ప్రభాతవార్త:** పలమనేరులో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ప్రజాగళంతో దద్దరిల్లింది.యువగళం పాదయాత్ర 7వ రోజులో భాగంగా చిత్తూరు జిల్లా,పలమనేరు నియోజకవర్గం,పలమనేరు మండలం నుండి పట్టణానికి పాదయాత్ర చేరుకుంది.మండలంలోని కేటిల్ ఫామ్ విడిది కేంద్రం నుండి ఉదయం బయలుదేరిన ఆయనకు వేల సంఖ్యల ప్రజలు బ్రహ్మరథం పట్టారు. నాగమంగళం వద్ద వేల సంఖ్యలో టిడిపి నాయకులు,కార్యకర్తలు,ప్రజలు ఆయనకు భారీ గజమాలలతో ఘన స్వాగతం పలికారు.పాదయాత్రలో భాగంగా హాజరైన టిడిపి సీనియర్ నాయకులకు నారా లోకేష్ పాదాభివందనాలు చేశారు. స్థానిక నాగమంగళం వద్ద ఎంఎస్ఎంఈ యూనియన్ ప్రతినిధులు ఆయనతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎంఎస్ఎంఈ పరిశ్రమల స్థాపనకు చదరపు మీటరుకు రూ.939కు ఇస్తే ఇప్పుటి వైకాపా ప్రభుత్వం ల్యాండ్ రివైజ్డ్

## పలమనేరులో నారా లోకేష్‌కు బ్రహ్మరథం పట్టిన ప్రజలు

## రాజ్యాంగాన్ని ప్రభుత్వం కాలరాస్తుందని మండిపడ్డ లోకేష్

కాస్ట్ పేరుతో అదనంగా రూ.383 వసూలు చేస్తుందని,కొత్త విధానం తీసుకు వచ్చి 33ఏళ్లకే లీజు ఇవ్వడంతో బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేని,ఇండస్ట్రియల్ పార్క్‌లో ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించడం లేదని,సబ్సిడీ రుణాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం నారా లోకేష్‌ను కలసిన న్యాయవాదులు అధికారంలోకి రాగానే ఇళ్ల పట్టాలు ఇస్తామని స్థానిక ఎమ్మెల్యే వెంకటేగౌడా మోసం చేశారని ఆయన దృష్టికి తీసుకువచ్చారు.న్యాయవాదులకు ఇళ్ల స్థలాల అంశాన్ని మేనిఫెస్టోలో పెట్టనునట్లు, అధికారంలోకి రాగానే న్యాయవాదులకు ఇళ్లపట్టాలు ఇచ్చేలాచర్యలుతీసుకుంటామని హామీ ఇచ్చారు.

# దివికేగిన 'కళాతపస్వి'

విష్ణు స్టూడియోస్‌లో సౌండ్ రికార్డ్ అసిస్టెంట్‌గా తన సినీ జీవితాన్ని ప్రారంభించారు. 1957లో వచ్చిన తోడికోడళ్లు సినిమాకు సౌండ్ ఇంజనీర్‌గా సినిమా కేరీర్‌ను ప్రారంభించారు. ఆ చిత్ర సమయంలో ఆయన పనితనం గుర్తించిన దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు విశ్వనాథ్‌కు సహాయ దర్శకుడిగా ఆవకాశం ఇచ్చారు. అన్నపూర్ణ పిక్చర్స్‌లో దర్శకుడుగా కేరీర్‌ను ప్రారంభించారు. పాతళ భైరవి సినిమాకు సహాయ దర్శకుడుగా పనిచేశారు. 1965లో ఆత్మగౌరవం సినిమాకు పూర్తి స్థాయి డైరెక్టర్‌గా పనిచేసి అదే ఒరవడిని కొనసాగించారు. ఆ సినిమా విజయం సాధించినా ఆయనకు వెంటనే అవకాశాలు రాలేదు, మొదట్లో కొన్ని కమర్శియల్ సినిమాలకు డైరెక్టర్ చేశారు. తర్వాత ఆయన దర్శకత్వంలో వచ్చిన శారద,సిరిసిరి మువ్వ చిత్రాలు మంచి విజయాలు సాధించాయి. ఆయన సినిమాల్లో ప్రముఖంగా చెప్పుకోవాల్సిన చిత్రం శంకరాభరణం. కమల్ హాసన్‌తో ఆయన తీసిన స్వాతిముత్యం ఆస్కార్ బరిలో భారత అధికారిక ఎంట్రీగా ఎన్నికైన ఏకైక తెలుగు చిత్రం. ఆయన దర్శకత్వంలో ఇలా అనేక చిత్రాలు విజయవంతమై ప్రేక్షల ఎంతో ఆదరణ పొందాయి.

కళాతపస్వి పరమపదించడంపై తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, కల్వకుంట్ల చంద్రశేఖరరావు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. తెలుగు సినీ దర్శకుల్లో విశ్వనాథ్ అగ్రగణ్యుడని ఎపి సిఎం జగన్ కొనియాడారు. విశ్వనాథ్ మహాభినిష్క్రమణం తెలుగు సినీరంగానికి తీరని లోటని పేర్కొన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ పేరు మీద రాష్ట్ర ప్రభుత్వం లైఫ్‌టైం అచీవ్ మెంట్ అవార్డును విశ్వనాథ్‌కు ఇచ్చినఅంశాన్ని గుర్తు చేసుకున్నారు. విశ్వనాథ్ కుటుంబ సభ్యులకు సిఎం ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

**మంత్రులు,నేతల సంతాపం**

కళాతపస్వి కె.విశ్వనాథ్ కన్నుమూయడంపై పలువురు మంత్రులు,నేతలు సంతాపాలు తెలిపారు. తెలుగు సినిమా దిగ్గజం కళా తపస్వి కె.విశ్వనాథ్ మరణం పట్ల రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన తీసిన సినిమాలు తెలుగు సినిమాకే గర్వకారణమన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు సంతాపం తెలిపారు. కళా తపస్వి విశ్వనాథ్ మరణం పట్ల బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సినీ పరిశ్రమకు తీరని లోటని పేర్కొన్నారు, ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:02/02/23

DAY - SINGAM SERIES Dr No:172
1st Prize Rs.100000/- 135286
2nd Prize Rs.7000/- 47676
3rd Prize Rs.3500/-
03404 14611 21233 29930 34087
42761 49442 62141 82449 97594
4th Prize Rs.200/-
0541 3316 3755 4426 5444 7102 8547
8738 9201 9850
5th Prize Rs.100/-
2551 2923 3855 4184 4669 4856 7424
7593 9036 9948
6th Prize Rs.50/-
0023 1709 3220 4517 5736 7607 9384
0240 1766 3258 4571 5986 7838 9494
0340 1807 3288 4585 6012 7917 9595
0360 1842 3344 4625 6017 7930 9701
0388 1968 3438 4655 6177 7947 9761
0500 2099 3575 4864 6184 8318 9826
0650 2169 3637 4917 6653 8381 9877
0987 2305 3706 5129 6755 8586 9899
1038 2312 3749 5175 6885 8617 9920
1105 2482 3814 5234 6967 8801 9994
1171 2528 3938 5330 7122 8917
1343 2533 4127 5341 7274 8935
1525 2636 4332 5404 7309 9222
1547 2748 4343 5629 7413 9237
1573 2800 4442 5693 7414 9274

DAY - KUIL SERIES Dr No:172
1st Prize Rs.100000/- 336167
2nd Prize Rs.7000/- 23113
3rd Prize Rs.3500/-
18890 18913 21213 35580 44659
49123 54103 65049 81708 82705
4th Prize Rs.200/-
1073 1206 1287 1574 1751 2058 2276
2677 3558 6080
5th Prize Rs.100/-
0735 6027 6945 7813 8013 8246 8556
8714 9074 9440
6th Prize Rs.50/-
0162 1627 3204 5479 6411 7313 8948
0168 1741 3652 5555 6532 7321 9095
0325 1845 3681 5704 6540 7566 9341
0431 1858 3867 5728 6545 7716 9391
0629 2124 3963 5757 6623 7734 9516
0674 2370 3995 5774 6684 7935 9754
0708 2427 4150 5870 6758 8052 9836
0734 2637 4277 5933 6841 8183 9917
0906 2652 4384 5956 6916 8362 9918
0983 2755 4452 6112 6962 8369 9975
1077 2907 4483 6126 7021 8405
1093 2959 4582 6260 7153 8499
1164 3028 4999 6264 7196 8500
1432 3105 5373 6294 7262 8574
1499 3163 5477 6327 7311 8884

**ROSA DEAR PLATINUM THURSDAY**
DrawDate on:02/02/23

DAY - ROSA SERIES Dr No:172
1st Prize Rs.100000/- 762839
2nd Prize Rs.7000/- 99421
3rd Prize Rs.3500/-
06420 08229 11155 45071 48443
50959 70560 81693 88753 90220
4th Prize Rs.200/-
0704 1212 3004 3667 5406 5975 7272
7341 8309 9392
5th Prize Rs.100/-
0603 1759 2379 2671 3001 3966 4461
6659 7301 9975
6th Prize Rs.50/-
0022 1621 3054 4899 6838 7733 9145
0048 1857 3319 5060 6930 7772 9366
0113 1944 3440 5160 7041 7823 9514
0250 1994 3517 5331 7056 7903 9854
0267 2033 3579 5427 7096 8121 9862
0307 2063 3589 5531 7111 8433 9897
0408 2176 3840 5667 7113 8504 9901
0479 2182 3887 5841 7145 8536 9935
0605 2219 3905 5904 7265 8688 9939
0617 2420 4134 5921 7304 8732 9954
0655 2465 4191 6224 7513 8789
0860 2536 4342 6338 7532 8888
0874 2563 4445 6353 7594 9020
1519 2573 4658 6416 7685 9046
1550 2776 4878 6728 7727 9127

DAY - DEAR SERIES Dr No:172
1st Prize Rs.100000/- 235624
2nd Prize Rs.7000/- 54543
3rd Prize Rs.3500/-
38401 38493 39863 49102 63129
80096 82701 93503 97484 99312
4th Prize Rs.200/-
0030 2034 2806 3288 5261 6179 7281
8084 8854 9216
5th Prize Rs.100/-
1674 1929 2225 2239 3936 6633 6717
7458 8979 9331
6th Prize Rs.50/-
0141 1824 3096 4258 5483 7289 8910
0211 1838 3139 4290 5518 7461 9132
0236 1893 3415 4377 5583 7501 9145
0297 1989 3621 4402 5649 7564 9348
0386 2207 3800 4435 5920 7689 9450
0513 2282 3844 4485 5948 7974 9483
0567 2304 3856 4731 5961 8022 9516
0712 2492 3862 4970 5995 8127 9754
0849 2621 3919 4976 6069 8265 9810
0872 2640 3969 5041 6388 8318 9910
0977 2670 4005 5042 6461 8518
1052 2791 4138 5136 6794 8541
1139 2824 4148 5219 7076 8551
1357 2920 4206 5228 7133 8700
1367 3091 4216 5304 7176 8791

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:02/02/23

DAY - THANGAM SERIES Dr No:172
1st Prize Rs.100000/- 482893
2nd Prize Rs.7000/- 20364
3rd Prize Rs.3500/-
02302 04771 12054 39405 50754
52197 73501 82988 84424 84497
4th Prize Rs.200/-
0459 0635 2653 3422 3604 5785 7089
7999 8034 8770
5th Prize Rs.100/-
0036 0050 1171 1626 4509 4817 4823
6705 8112 9252
6th Prize Rs.50/-
0032 1175 2978 4110 5936 7632 9246
0127 1199 3482 4194 5941 7634 9408
0248 1288 3521 4206 6000 7662 9411
0506 1343 3540 4258 6036 7749 9432
0508 1411 3555 4259 6049 8077 9626
0584 1535 3556 4322 6126 8176 9707
0634 1666 3562 4451 6140 8209 9776
0747 1853 3657 4483 6381 8239 9889
0773 1866 3659 4488 6525 8385 9949
0912 2137 3663 4684 6608 8653 9959
0968 2342 3720 5303 7109 8851
0978 2434 3776 5436 7122 8871
1138 2795 3935 5636 7215 8933
1143 2940 3980 5683 7589 9019
1147 2953 4106 5691 7613 9042

DAY - VAIRAM SERIES Dr No:31
1st Prize Rs.50000/- 619745
2nd Prize Rs.7000/- 36207
3rd Prize Rs.3500/-
00073 03758 34322 44046 50215
54265 54947 81317 86553 90139
4th Prize Rs.200/-
0576 1275 1481 4201 5116 6209 6411
6701 7588 7643
5th Prize Rs.100/-
0598 0891 3904 5966 7284 7468 7808
8049 8266 8898
6th Prize Rs.50/-
0048 1514 3332 4659 6000 7533 8703
0366 1952 3414 4681 6037 7657 9087
0477 2205 3439 4721 6070 7676 9164
0498 2213 3533 4737 6098 7689 9215
0521 2478 3553 4790 6102 7725 9228
0527 2525 3828 4868 6189 7846 9261
0570 2544 4224 4960 6419 7850 9264
0601 2545 4226 5162 6628 7866 9518
0818 2620 4236 5183 6775 7886 9538
0866 2626 4248 5261 6876 7982 9992
1055 3043 4284 5316 6934 8148
1065 3145 4387 5468 7036 8239
1221 3234 4413 5592 7306 8305
1404 3297 4566 5620 7358 8443
1446 3322 4575 5698 7377 8538

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:02/02/23

DAY - NALLANERAM SERIES Dr No:172
1st Prize Rs.50000/- 658835
2nd Prize Rs.7000/- 93100
3rd Prize Rs.3500/-
04464 04805 13770 44844 51724
56108 59927 69950 86390 96425
4th Prize Rs.200/-
0515 2688 3356 3877 4587 4894 7463
7792 8603 8690
5th Prize Rs.100/-
0311 0571 1382 3098 4515 5735 6851
7359 8428 9863
6th Prize Rs.50/-
0061 1676 3246 5210 6628 7681 9171
0078 1751 3316 5307 6713 7698 9294
0122 1986 3892 5378 6956 7732 9354
0263 2002 3898 5408 7035 7808 9556
0323 2072 3937 5459 7074 8010 9577
0379 2104 3985 5514 7240 8149 9724
0577 2115 4204 5520 7245 8325 9826
0676 2229 4292 5585 7256 8331 9860
0765 2370 4564 5639 7342 8655 9974
0830 2395 4766 6071 7385 8808 9998
0974 2682 4773 6136 7414 8871
0999 2854 4954 6270 7551 8959
1088 2990 4973 6363 7560 8966
1159 3203 4980 6542 7608 9119
1177 3225 5202 6581 7634 9134

DAY - MANI SERIES Dr No:31
1st Prize Rs.50000/- 336201
2nd Prize Rs.7000/- 77000
3rd Prize Rs.3500/-
23509 25391 37545 43372 63417
64686 74651 93264 93621 95715
4th Prize Rs.200/-
0423 1777 3040 3371 4165 5351 7165
7488 8467 9242
5th Prize Rs.100/-
2151 3015 3075 3391 4178 4432 4497
5140 5608 7299
6th Prize Rs.50/-
0060 1886 4111 5479 6658 7952 9160
0123 2024 4186 5520 6670 8078 9184
0298 2191 4216 5564 6710 8329 9270
0372 2196 4362 5720 6804 8387 9319
0384 2366 4539 5831 6813 8416 9359
0685 2585 4580 5840 7032 8482 9367
0694 2948 4634 5863 7125 8571 9636
0860 2963 4661 5937 7250 8598 9838
0914 3252 4765 6049 7262 8618 9879
0992 3317 4776 6070 7371 8657 9898
1403 3369 4792 6082 7615 8732
1421 3605 4862 6093 7716 8784
1566 3611 5061 6220 7739 8856
1616 3720 5460 6443 7890 9029
1863 3919 5477 6593 7916 9044

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:02/02/23

DAY - KUMARAN SERIES Dr No:172
1st Prize Rs.50000/- 725115
2nd Prize Rs.7000/- 45734
3rd Prize Rs.3500/-
04260 09345 26626 31187 47641
49199 60747 63644 82689 96825
4th Prize Rs.200/-
1958 2985 3585 4172 5977 6085 6358
7692 8039 9219
5th Prize Rs.100/-
3060 3488 3672 3715 5000 5047 5357
6013 8291 9476
6th Prize Rs.50/-
0270 1461 2936 4182 6177 7442 8529
0321 1643 3072 4376 6435 7721 8530
0332 1983 3076 4386 6514 7747 8675
0333 1997 3130 4390 6602 7761 8845
0432 2103 3221 4485 6606 7820 8997
0446 2180 3247 4751 6617 7838 9139
0471 2229 3266 4866 6642 7968 9234
0623 2278 3269 4869 6772 8052 9804
0704 2302 3366 4949 6862 8101 9855
0933 2386 3512 5073 7091 8137 9946
1045 2393 3518 5245 7093 8242
1132 2490 3552 5453 7313 8278
1172 2497 3742 5480 7316 8336
1395 2736 4108 5566 7345 8379
1421 2929 4154 5725 7355 8402

DAY - VISHNU SERIES Dr No:172
1st Prize Rs.50000/- 434766
2nd Prize Rs.7000/- 62138
3rd Prize Rs.3500/-
03379 03586 19062 24632 26676
26863 27806 57317 82710 86532
4th Prize Rs.200/-
1148 2541 3109 3615 4240 4267 4335
5629 7538 8130
5th Prize Rs.100/-
0605 1857 1877 2126 2131 3528 4343
5088 6680 7610
6th Prize Rs.50/-
0000 1956 3939 5128 6687 7577 9488
0090 1991 3968 5194 6719 8105 9630
0178 2159 3989 5229 6743 8172 9653
0339 2759 4168 5252 6919 8264 9689
0402 2764 4184 5279 7122 8320 9703
0448 2835 4646 5479 7148 8420 9760
0635 2920 4692 5600 7202 8545 9779
0846 3107 4702 5620 7240 8558 9848
1168 3655 4800 5694 7355 8715 9936
1176 3677 4897 5846 7358 8717 9996
1529 3680 4986 5890 7388 8735
1602 3718 5033 6086 7451 8776
1659 3759 5083 6141 7548 8901
1722 3869 5090 6193 7574 8957
1800 3910 5126 6559 7576 9301

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:02/02/23

SWARNALAXMI SERIES Dr No:172
1st Prize Rs.50000/- 859244
2nd Prize Rs.7000/- 15530
3rd Prize Rs.3500/-
15826 26404 37358 37944 48155
59412 61214 72519 83602 94212
4th Prize Rs.200/-
0894 1437 1458 1881 3363 3517 3558
4586 5049 9849
5th Prize Rs.100/-
3006 3109 3668 4591 5537 5997 8205
8408 8680 9018
6th Prize Rs.50/-
0038 1501 3075 4415 6190 7688 8823
0238 1643 3116 4540 6238 7796 9213
0264 1711 3222 4541 6246 7831 9274
0298 1749 3251 4545 6285 7838 9288
0317 1796 3272 4746 6600 7910 9299
0570 1848 3639 4873 6677 7959 9428
0671 2034 3789 4948 6769 8043 9582
0779 2044 3885 5047 6936 8071 9839
0897 2360 3927 5050 7019 8194 9875
1038 2385 3940 5205 7178 8284 9985
1105 2484 3961 5398 7244 8297
1122 2515 4128 5483 7266 8405
1335 2876 4253 5563 7388 8471
1343 2953 4280 5606 7389 8595
1486 3064 4283 5869 7645 8778

DAY - LION SERIES Dr No:31
1st Prize Rs.50000/- 193869
2nd Prize Rs.7000/- 82196
3rd Prize Rs.3500/-
14230 25590 36308 47644 47989
69146 69612 71569 82473 93381
4th Prize Rs.200/-
1033 2228 3564 4715 5409 6242 6624
7235 7746 8254
5th Prize Rs.100/-
1582 1586 1950 5742 5876 5999 6913
7072 7442 9329
6th Prize Rs.50/-
0128 1756 3449 4465 6239 7523 8837
0190 1777 3514 4622 6298 7531 9020
0448 1808 3531 4846 6311 7708 9211
0451 1887 3624 4980 6395 7724 9356
0489 2006 3641 5046 6481 7769 9460
0580 2423 3692 5102 6524 7840 9585
0632 2424 3751 5117 6583 7850 9598
0760 2470 3835 5237 6672 7992 9627
0832 2503 3862 5440 6687 8103 9771
0952 2573 3873 5477 6857 8189 9952
0953 2814 3962 5785 7041 8349
0956 2847 4037 5874 7111 8387
1077 2960 4195 6137 7136 8468
1124 3262 4250 6141 7333 8588
1651 3312 4421 6158 7429 8753

## ఎంతవరకు అవసరం?

ఎవరు అభ్యంతరాలు వ్యక్తం చేయలేదని ప్రభుత్వం తరపు న్యాయవాదులు హైకోర్టుకు తమ వాదనల సందర్భంగా తీసుకుని వెళ్లారు. రాజ్యాంగ విరుద్ధంగా వీరిని నియమించట్లేదని తెలిపారు. వారికి కెబినెట్‌హోదాకుడా ఇస్తుంది లేదని వివరించారు. సలహాదారుల్లో అనేక మంది కాల పరిమితి ముగిసిపోయిందని ప్రభుత్వ న్యాయవాదులు హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్లారు.వాదనలు విన్న హైకోర్టు ప్రభుత్వం బయటనుంచి సలహాదారులను నియమిస్తోందని వారిలో జవాబుదారితనం ఎక్కడనుంచి వస్తోందనిప్రశ్నించింది. బయటి వారికి ప్రవర్తనా నియమావళి లేదన్నారు.వారి వల్ల సున్నిత సమాచారం బయటకు వెళ్లే అవకాశం ఉంటుందని తెలిపింది. దీనిపై తదుపరి విచారణను ఈ నెల 28కి హైకోర్టు వాయిదా వేసింది.




గురువారం న్యూఢిల్లీలో జరిగిన జి-20 వర్కింగ్ గ్రూపు సమావేశంలో కేంద్ర మంత్రి రాజ్ కుమార్ సింగ్ తదితరులు

# ట్యాపింగ్ నిగ్గు తేల్చాలి

ఎటువంటి సమాచారం వెలుగులోకి రాలేదు. అయితే ఈ విషయాన్ని సీరియస్‌గా పరిగణిస్తున్న సిఎం జగన్ నిన్నటి సమావేశాలకు అనుసరణగా నెల్లూరు జిల్లా వైకాంగ్రెస్ పార్టీ ప్రాంతీయ సమన్వయకర్త బాలినేని శ్రీనివాసరెడ్డితో చర్చించారు.నెల్లూరులో కోటం రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డిల ఆరోపణలపై చర్చించారు.ఈ చర్చలు ఇలా జరుగుతుండగానే ఫోన్ ట్యాపింగ్‌పై రాష్ట్ర హోంశాఖ ముఖ్యకార్యదర్శి హారీష్‌కుమార్ గుప్తా, ఇంటిలిజెన్ అధిపతి ఆంజనేయులు సీఎంవోలో ఉన్నతాధికారులను కలిసి ఫోన్ ట్యాపింగ్‌పై చర్చించారు.ఈ వ్యవహారంపై సిఎం జగన్ ఇంకా నాయకులతో మాట్లాడుతున్నారు.నెల్లూరు రూరల్ ఇన్‌చార్జిని నియమించే విషయంలో ఇప్పటికే సిఎం జగన్ ఒక స్పష్టతకు వచ్చినట్లు సమాచారం. ఆదాల ప్రభాకరరెడ్డికి ఆ బాధ్యతలు అప్పగించే దిశలో సిఎం జగన్ కార్యచరణ చేపట్టారు. రామనారాయణరెడ్డిలు తరచు పార్టీ వ్యవహారాలను రచ్చకీడుస్తున్న దశలో వారిపై మరింత కఠినంగా చర్యలు తీసుకుంటారా? ఇన్‌చార్జిలను వారి నియోజకవర్గాల్లో ప్రతిగా నియమించి ఊరుకుంటారా? అనే దిశలోను రాజకీయ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి. ఇంకో వైపు సిఎం జగన్ ఇంట్లో నవీన్‌తో అవినాష్‌రెడ్డి మాట్లాడితే అందులో రాద్ధాంతం ఏమీటని ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానిస్తున్నారు.చిన్నాన్న చనిపోయిన సమయంలో అవినాష్‌రెడ్డి సిఎం జగన్‌కు ఫోన్ చేయడం ఏలా తప్పువుతుందన్నారు.అలాగే ఫోన్ సిఎంకు నేరుగా అందకుంటే నవీన్‌కు చేసి,ఆయనకు ఇమ్మమన వచ్చు కడా అన్నారు.కోటం రెడ్డిపై చర్యలు ఏమీ ఉండవన్నారు.అతను టిడిపికి పోతానని అంత బహిరంగంగా చెప్పినప్పుడు ఇంకా అతనిపై చర్యలు ఎందుకన్నారు.అతని బతుకు రిమోట్ కంట్రోలింగన్నారు.అతని ఫోన్ ట్రాప్ చేయాల్సిన అవసరం లేదన్నారు.ఆరోపణ చేసాడు కాబట్టి ఆ దిశలో విచారణ చాలా సీరియస్‌గా ఉంటుందన్నారు.ట్యాంపింగ్ వ్యవహారం బట్టబయలు అయిన తరువాత కోటంరెడ్డిపై చర్యలు గట్టిగానే ఉంటాయని మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.

# కోటంరెడ్డి స్థానంలో ఆదాల

**విజయవాడ,ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** అనుకున్నట్లుగానే నెల్లూరు గ్రామీణ నియోజకవర్గ అధికార పార్టీ ఎంఎల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిపై వేటుపడింది. ఆయన నియోజకవర్గంలో వైకాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా ఆదాల ప్రభాకరరెడ్డిని ప్రభుత్వం నియమించింది. కోటంరెడ్డిని ఇంచార్జీ బాధ్యతలనుంచి తప్పించి ఆ స్థానంలో ఆదాల ప్రభాకరరెడ్డిని నియమించడం ద్వారా ఇప్పటి వరకు తన పార్టీ అధిష్టానంపై విమర్శలు చేసిన కోటంరెడ్డి గట్టి దెబ్బతగిలింది.మంత్రి వర్గ పునర్ వ్యవస్థీకరణ దగ్గర నుంచి కోటం రెడ్డి అధిష్టానంపై గుర్రుగా ఉన్నారు.అవకాశం చిక్కినప్పుడు పార్టీపై విమర్శలు చేస్తూ వచ్చారు.అధికారులపై మండిపడ్డారు.ఒక దశలో ఆయన తాడేపల్లిలో సిఎం జగన్‌ను కలిసి తన గోడు విన్పించారు.పార్టీకి, ప్రభుత్వానికి విదేయంగా ఉంటానన్నారు.అయితే ఇటీవల తిరిగి పార్టీపై తెగబడటంతో పాటుగా తన ఫోన్ ట్యాపింగ్ చేసారని ఆరోపించారు. తనపై నమ్మకం లేని పార్టీలో ఉండనని వచ్చే ఎన్నికల్లో టిడిపి నుంచి పోటీ చేస్తానని తెలిపారు.ఈ క్రమంలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి,నెల్లూరు జిల్లాల పార్టీల సమన్వయకర్త బాలినేని శ్రీనివాసరెడ్డి ఆయనకు నచ్చచేప్పే ప్రయత్నం చేసినా అదే రీతిలో కోటంరెడ్డి పార్టీపై విమర్శలకు దిగారు.ఈ క్రమంలో ఆయనను సిఎం జగన్ నియోజకవర్గ ఇంచార్జీ బాధ్యతలనుంచి తొలిగించారు.పార్టీకి అత్యంత విదేయుడైన ఆదాల ప్రభాకరరెడ్డిని నెల్లూరు జిల్లా గ్రామీణ ప్రాంత నేతలు,కార్యకర్తలను పిలిపించి మాట్లాడిన తరువాత సీఎం జగన్ ఇంచార్జిగా నియమించారు.పార్టీ బాధ్యతలు అత్యంత అంకితభావంతో నిర్వహించాలని ఇన్‌చార్జ్ బాధ్యతలు ఆదాలకు అప్పగిస్తూ ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు.పార్టీలో కొన్ని దుష్టశక్తులుంటాయి.మనం మాత్రం వాటికి భిన్నంగా కార్యకర్తలకు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా నియోజక వర్గాల సమన్వయకర్త బాలినేని శ్రీనివాసరెడ్డి,.ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# మన విద్యావ్యవస్థకు జాతీయ గుర్తింపు

## మొదటిరోజే విద్యాకానుక కిట్ అందాలి

## పాఠశాలల్లో మహిళా పోలీసు, ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణ ఉండాలి: సిఎం జగన్

**విజయవాడ,ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యా వ్యవస్థలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలు జారీ చేసారు.రాష్ట్రంలో ప్రతి విద్యార్థిని చిన్నతనంనుంచే చురుకైనవిద్యావేత్తగా తీర్చిదిద్దేందుకు పునాదివేస్తున్నామన్ని తెలిపారు. పాఠ్యం శాల్లో ఆలోచనాశక్తిని పెంచే అంశాలను పొందుపరుస్తున్నామని తెలిపారు. విద్యాకానుక కిట్ విద్యాసం వత్సరం ఆరంభమైన మొదటిరోజునే విద్యార్థికి అందుతుందన్నారు. రాష్ట్రంలో పాఠశాల విద్య విధానం, స్కూళ్ల నిర్వాహణ అత్యంత సమర్ధవంతంగా అమలు కావాలని,మన బడి,నాడు,నేడు ద్వారా అభివృద్ధి చేసిన అన్ని స్థాయిల పాఠశాలలపై నిరంతరం గ్రామ సచివాలయ ఉద్యోగుల నుంచి జిల్లా కలెక్టరు వరకు పర్యవేక్షణ ఉండాలన్నారు. విజయవాడ నగర శివారుల్లోని తాడేపల్లిలోని తన వ్యక్తిగత కార్యాలయంలో గురువారం విద్యాశాఖపై సమీక్షను నిర్వహించారు. విద్యాకానుకలోని వివిధ వస్తువులను,బూట్లు,బెల్టులు,పుస్తకాలను సీఎం జగన్ స్వయంగా పరిశీలించారు.బ్యాగులు,బూట్లు పూర్తిగా నాణ్యత్తో ఉండాలన్నారు. ఆరు కేటగిరిల్లో స్కూళ్ల ఏర్పాటు– మ్యాపింగ్, విద్యాకానుక,పాఠ్యంశాలవారిగా ఉపాధ్యాయులు, ఇంగ్లీషు బోధన,డిజిటల్ లెర్నింగ్,పాఠశాల విద్య, ద్విభాషా పాఠ్యపుస్తకాలు, మనబడినాడు, నేడు, ఫౌండేషన్ విద్యాలయాలపై సీఎం జగన్ సమీక్షలో ప్రస్తావించారు. విద్యాకానుక వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం రోజునే అందివ్వాలన్నారు. బ్యాగుల క్వాలిటీ, దుస్తుల నాణ్యతలో ఎటువంటి తేడా ఉండకూడదన్నారు.దుస్తులకు సంబంధించిన కుట్టు కూలీ చార్జీలు విద్యా సంవత్సరం ఆరంభంనాటికే తల్లిదండ్రుల ఖాతాల్లో పడాలన్నారు. పాఠశాలల స్థితిగతులను గమనించి అవసరమైన చోట స్కూల్ మెయింటెనెన్స్ ఫండ్‌నుంచి నిధులు వాడుకోవాలన్నారు. పాఠశాలల నిర్వహణకు ఒక ప్రత్యేక అధికారికి బాధ్యతలు అప్పగిస్తామన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, మంచినీటి నాణ్యత నిర్ధారణంశాలను విలేజీ క్లినిక్‌లపరిధిలోకి తీసుకుని రావాలన్నారు. వీటిపై ఎప్పటికప్పుడు విలేజిక్లినిక్‌ల ద్వారా నివేదికలు పంపాలన్నారు. ప్రతి వారం గ్రామ సచివాలయ పరిధిలోని సంక్షేమ,విద్యా సహాయక అధికారి,మహిళా పోలీసు పాఠశాలలను సందర్శించాలన్నారు.నెలకు ఒక పర్యాయం ఆరోగ్యకార్యకర్త(ఎఎన్ఎం)తమ నిర్దేశిత పాఠశాలను సందర్శించాలన్నారు.పాఠశాలల నిర్వాహణ విషయంలో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యాకమిటీలు శ్రద్ధ చూపించాలన్నారు. పాఠ్యపుస్తకాల ముద్రణ నాణ్యతను పెంచడంతో పాటు,కనీసం మూడో తరగతి నుంచి పాఠ్యంశాల వారిగా ఉపాధ్యాయులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.సీబీఎస్ఈ అఫిలియేషన్‌పై ముఖ్యమంత్రి జగన్‌కు అధికారులు వివరించారు,ముందుగా 1000 స్కూల్స్‌ను అఫిలియేషన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని,ఐసీఎస్ ఈ అఫిలియేషన్ మీద కుడా దృష్టి పెట్టాలని అధికారులకు సీఎం జగన్మోహనరెడ్డి సూచించారు. వైఎస్సాఆర్ ప్రీప్రైమరీ(పూర్వప్రాథమిక).ప్రైమరీ(ప్రాథమిక) స్కూల్స్ ద్వారా చిన్నతనం నుంచే విద్యార్దుల్లో తెలుగుతో పాటుగా ఆంగ్లపరిజ్ఞానం వృద్ధి చెందాల్సిన అవసరం ఉందని సిఎం జగన్ అన్నారు..

# పోలవరం పరిహారం బ్యాంకుల్లో జమకాదు

## కేంద్రమంత్రి షేకావత్

**విజయవాడ,ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం నిర్వాసితులకు నేరుగా పరిహారం బ్యాంకుల్లో జమ చేయడం సాధ్యం కాదని కేంద్ర జలశక్తి శాఖ స్పష్టం చేసింది. నిర్వాశితులకు నష్ట పరిహారం అంశంపై లోక్ సభలో వైకాంగ్రెస్‌పార్టీకి చెందిన వంగా గీత అడిగిన ప్రశ్నకు కేంద్రజలశక్తి శాఖా మంత్రి గజేంద్రసింగ్ షేకా వత్ లిఖిత పూర్వకంగా బదులిస్తూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో ఎపి ప్రభుత్వం చేసిన ఖర్చును ఎప్పటికప్పుడు తిరిగి చెల్లిస్తున్నామని వివరించారు. భూసేకరణ, పునరావాసంపై రాష్ట్రం చేసిన ఖర్చుల చెల్లింపులో ఎటువంటి జాప్యం జరుగడం లేదన్నారు.భూసేకరణ కింద ఏప్రిల్ 2014నుంచి 2022 డిసెంబరు వరకు రూ.3, 7779.05 కోట్లు బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం సమర్పించింద న్నారు. వాటిలో రూ.3,431.59 కోట్ల బిల్లులను రాష్ట్ర ప్రభుత్వంకు చెల్లించామ న్నారు. సహాయ పునరావాస ప్యాకేజీ కింద 2014 ఏప్రిల్ నుంచి 2022 డిసెంబరు వరకు ఏపీ ప్రభుత్వం రూ.2,267.29కోట్లు బిల్లులు సమర్పిం చింద న్నారు. ఇప్పటి వరకు రూ.2,110.2 కోట్లు తిరిగి చెల్లించామన్నారు. పోలవరం విషయంలో కేంద్ర రాష్ట్రానికి అన్ని విధాలుగా సహకరిస్తోంద న్నారు.

# కొవ్వాడ అణు విద్యుత్‌పై వెస్టింగ్ హౌస్‌తో చర్చలు

## రాజ్యసభలో విజయసాయిరెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు

**విశాఖపట్నం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** కొవ్వాడలో ఆరు అణు విద్యుత్ కేంద్రాల ఏర్పాటు కోసం వెస్టింగ్ హౌస్‌కంపెనీ (అమెరికా)తో చర్చలు జరుపు తున్నట్లు ప్రధానమంత్రి కార్యాలయ సహాయ మంత్రి డా.జితేంద్ర సింగ్‌వెల్లడించారు. రాజ్య సభలో గురువారం వైఎస్సార్సీ సభ్యుడు వి.విజయ సాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఈ విషయం తెలిపారు. వెస్టింగ్ హౌస్ కంపెనీతోచర్చలు ముగిసిన అనంతరం అణు విద్యుత్ కేంద్రంఏర్పాటుకు అయ్యే ఖర్చు, నిర్మాణానికి పట్టే సమయం వంటి వివరాలతో ప్రాజెక్టు ప్రతిపాదనలు ఖరారు అవుతాయని మంత్రి వివరించారు. భూ సేకరణ, ప్రాజెక్టు ఏర్పాటుకు అవసరమైన అనుమతులు పొందడం, ప్రాజెక్టు స్థలంలో భూమి స్వరూపస్వభావాలపై అధ్యయనం వంటి పనులు జరుగుతున్నాయని కొవ్వాడ అణు విద్యుత్ ప్రాజెక్టు కోసం 2079 ఎకరాల భూమి అవసరం ఉంది. ఇప్పటికి 2061 ఎకరాల భూసేకరణ పూర్తయ్యిందని ఈ భూమిని న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ పేరిట బదలాయించడం కూడా పూర్తయ్యిందని మంత్రి పేర్కొన్నారు.

# టిడిపితో పొత్తు ఉండదు

## సోము వీర్రాజు

**విజయవాడ,ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎన్నికల ప్రయోజనాల కోసం టిడిపి తోపొత్తుపెట్టుకోమని బిజెపి అధ్యక్షుడు సోము వీర్రాజుస్పష్టం చేసారు.కుటుంబ,వారసత్వ పార్టీలతో బిజెపి సైద్ధాంతికంగా పొత్తులు పెట్టుకోదన్నారు.తెలుగుదేశం పార్టీ విధానాలతో తాము ఏకీభవించేది లేదన్నారు.రాష్ట్రంలో బిజెపి అత్యంత శక్తివంత రాజకీయ ప్రత్యామ్నయంగా రూపొందుతుందన్నారు. జెఎస్పీతో కలిసి ముందుకు సాగాతామన్నారు.

## వారం - వర్జ్యం

**3-2-2023 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తి శ్రవణం
త్రయోదశి సా.06-44; పునర్వసు పూర్తి
వర్జ్యం రా.07-52 ల 09-37
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** తీర్థ యాత్రలు చేస్తారు. ఆకస్మిక సంఘటనలు జరుగుతాయి.

**వృషభం:** విద్యార్థులకు శుభ యోగం. అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయి.

**మిథునం:** కోర్టు వ్యవహారాలు సానుకూలం. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**కర్కాటకం:** వృధా కాలక్షేపం చేస్తారు. ఉద్యోగులకు అదనపు ఆదాయం.

**సింహం:** ఆదాయానికి మించిన ఖర్చులు. వివాదాలకు దూరంగా వుంటే మంచిది.

**కన్య:** శుభ వార్తలు వింటారు. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ప్రయాణ సూచన.

**తుల:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. విద్యార్థులు అధిక శ్రమ చేయాల్సి ఉంటుంది.

**వృశ్చికం:** మీ శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. ప్రముఖులతో పరిచయం.

**ధనుస్సు:** వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది. సాహస నిర్ణయాలు తీసుకుంటారు.

**మకరం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**కుంభం:** అనూహ్యంగా మొండి బకాయిలు వసూలు. మిత్రులను కలుసుకుంటారు.

**మీనం:** ఉత్సాహంగా గడుస్తుంది. క్రయ–విక్రయాలు సామాన్యంగా వుంటాయి.

- **పాలకుర్తి సంతోష శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

03-02Pg3exHMNWJQE:Layout 1 2/3/23 11:53 PM Page 1



# శివరాత్రి తిరునాళ్లకు శ్రీకాళహస్తి ముస్తాబు



**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి మహాశివరాత్రి తిరునాళ్లకు ముస్తాబౌతుంది. ఈ నెల 13 నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాల పనులు యుద్ధ ప్రాతిపదికపై సాగుతున్నాయి. ఇప్పటికే దేవస్థానం అధికారులు పనుల నిర్వహణలో తలమునకలై ఉన్నారు.ఇప్పటికే పనుల నిర్వహణ, ఇప్పటి వరకు జరిగిన పనులు చేపట్టాల్సిన పనులకు సంబంధించి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలితో కలసి సమావేశం నిర్వహించి సూచించారు.కాగా జిల్లా కలెక్టర్, ఎస్‌పిలు మరో సారి సమీక్షించారు. పలు సూచనలు చేసారు.ఈ మేరకు ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు పరుగులుతీస్తున్నారు. ఆయన ఆర్‌జెసి కావటంతో ఇతర ఆలయాలకు సంబంధించిన పరిపాలనను పర్యవేక్షించుకుంటూ మహాశివరాత్రి ఏర్పాట్లును తమ సిబ్బందితో అమలు చేస్తున్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు కొత్త అయినా ఆయనా రేయింబవళ్లు నిద్రాహారాలు మాని పరుగులు తీస్తున్నారు. పనులు పూర్తి కావాలని ఇంజనీరింగ్ అధికారులు పరుగులు తీస్తున్నారు. భక్తుల బస సదుపాయాలకు, సాంస్కృతిక వేదిక రూపకల్పనతో పాటు పార్కింగ్, సిసి కెమెరాల ఏర్పాటు, స్వర్ణముఖి నదిలో భక్తులకు స్నానాలు, అలాగే రూ.కోటితో శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణం వేగంగా చేపట్టారు. గతంతో పోల్చుకుంటే ఈ ఏడాది పనుల్లో వేగం పెరిగింది. ఇప్పటికే దాదాపు పనులు పూర్తి కావచ్చాయి. గతంలో పని చేసిన ఇఒల హయాం కన్నా ప్రస్తుత ఇఒ హయాంలో ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది వేగంగా పనుల నిర్వహణలో చొరవ చూపుతున్నారు. ఓ వైపు దాతలతో చర్చించుకుంటూ పనులు చేస్తున్నారు. 13రోజుల పాటు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు చురుగ్గా సన్నాహాలు చేపట్టారు. పట్టణంలోని నాలుగు మాడా వీధుల్లో గల మండపాల వద్ద శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో స్వామి అమ్మవార్లు ఊరేగించే కృష్ణారెడ్డి మండపం, పెండ్లి మండపం, బేరివారి మండపం వద్ద ఆకట్టుకునే విధంగా పందిళ్లు వేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. అయితే ట్రాఫిక్ సమస్యతో ప్రారంభానికి ముందు ఏర్పాటుకు పోలీసులు సూచించారు.. ఆలయ కార్యనిర్వహణాధికారి వికెసాగర్‌బాబు ఎప్పటి కప్పుడు చెల్లింపుల్ని చేస్తూ ఓ వైపు ఫైళ్లపై సంతకాలు మరో వైపు సమీక్షలు ఇంకొక వైపు అతిధుల్ని ఆహ్వానించే కార్యక్రమాల్లో తలమునకలై ఉన్నారు. ఇక ఇంజనీరింగ్ విభాగం పనుల్ని ఇఇ మురళీధర్‌రెడ్డి సారధ్యంలో రధాలు, నారదపుష్కరిణిలో తెప్పలకు సంబంధించి పరిశీలన జరుపుతున్నారు. శివరాత్రి అంటే చుట్టుపక్కల గ్రామాలకు పండగ. మరో రెండురోజుల్లో శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతాయి. దాంతో అధికారులు ఎవరి పరిధిలో వారు పరుగులుతీస్తూ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఓవైపు భారీ ఏర్పాట్లు మరోవైపు నిధుల అందుబాటును పరిగణలోకి తీసుకొని చర్యలు తీసుకుంటున్నారు. పోలీసు బందోబస్తుకు సంబంధించి వచ్చే సుమారు 1000మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు.

**ఉత్సవంలో ప్రత్యేకతలు:**
శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాల్లో ఈ ఏడాది కొత్తదనంగా ఉండాలని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో కసరత్తు చేస్తున్నారు. ఆలయంలో ఉత్సవాల నిర్వహణలో ఎంతో ఆపార అనుభవం ఉన్న ఎఇఒలతో పర్యవేక్షిస్తున్నారు. సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటులో కొత్తకళాకారుల్ని ఆహ్వానించుటకు తీర్మానించారు. ఉత్సవంలో ప్రధాన ఐదురోజుల్లో పంచవాయిద్యాలు, హైదరాబాదు బ్యాండు మేళాలు, ఇంద్రజాల ప్రదర్శనలు, బుట్టబొమ్మలు, కీలు గుర్రాలు, కరగాటం, గోవిందం గొడుగులు, భజన బృందాలు,పండరి భజనలు, కోలాటాలు ఏర్పాటు చేశారు. మరోరెండు మూడు కొత్త ఆకర్షణీయమైన కార్యక్రమాలు ఏర్పాటుకు పరిశీలిస్తున్నారు. అందులో విచిత్ర వేషాల కార్యక్రమాల్ని ఏర్పాటు చేయాలని చర్చిస్తున్నారు.

**ఏదీ నాటి శివరాత్రి వేడుకలు?**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి తిరునాళ్ల అంటేఎంతో వేడుక. తిరునాళ్లకు ప్రత్యేకాకర్షణ మజిలి దుకాణాలు.అయితే గత కొన్ని సంవత్సరాలుగా పోలీసులు 'ట్రాఫిక్' ముసుగులో దుకాణాల్ని అనుమతించటంలేదు. దాంతో ఉత్సవాల్లో శోభ కనబడటం లేదు. సంబరాలు అంటే రోడ్ల పక్కన దుకాణాలు ఏర్పాటుచేస్తే ఆ కళాకాంతి ఎంతో శోభాయమానంగా ఉండేది. కానీ నేడు ఆ పరిస్థితిలేదు. పోలీసులు దుకాణాల్ని అనుమతించక పోవటంతో ఉత్సవాల్లో కొత్తదనం కనబడటం లేదు.ఏదో దేవుళ్లఊరేగింపు జనం హాజరు కావటానికే పరిమితం అవుతుంది. అయితే గుడ్డిలోమెల్ల అన్నట్లు ప్రస్తుతం తేరువీధిలోకాకుండా ఆలయానికి సమీపంలోనే బజారువీధిలో అనుమతిస్తున్నారు.



## ఎల్లుండి నుంచి నూతన పరకామణి భవనంలో కానుకల లెక్కింపు

### ప్రారంభించిన ఐదునెలలకు అందుబాటులోకి!

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగవైకుంఠం తిరుమలలో సుమారు 23కోట్ల రూపాయలు వ్యయంతో దాత సహకారంతో అధునాతన సాంకేతికతతో నిర్మించిన నూతన పరకామణి భవనాన్ని ఈనెల 5వతేదీ ఆదివారం నుంచి అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ఇప్పటి వరకు ఈ భవనాన్ని అన్ని విధాలా రూపుదిద్ది ప్రారంభమైన ఐదునెలల తరువాత వినియోగించుకునేందుకు సిద్ధం చేశారు. తొలిసారిగా 5వతేదీ ఆదివారం ఉదయం శాస్త్రోక్తంగా పూజాది కార్యక్రమాలు, వైదిక పూజలు నిర్వహించనున్నారు. ఇదంతా ముగిసిన తరువాత నూతన పరకామణి భవనంలో నాణేలు, నోట్ల కట్టలు, బంగారు వెండి ఆభరణాలు లెక్కించనున్నారు. అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు.. వడ్డీకాసుల వెంకన్నను ప్రతిరోజూ 60వేలమంది వరకు భక్తులు దర్శించుకుని తమ మొక్కుబడులను కానుకల రూపంలో హుండీకి సమర్పిస్తున్నారు. ఇలా రోజువారీగా సరాసరి 4కోట్లరూపాయల వరకు ఆదాయం శ్రీవారికి చేకూరుతోంది.ఈ కానుకలను లెక్కించేందుకు బెంగళూరుకు చెందిన దాత మురళీకృష్ణ సహకారంతో నాలుగుబ్లాక్‌లుగా నిర్మించారు.

అనాదికాలంనుంచి తిరుమలేశునికి కోట్లాదిమంది భక్తులు దర్శనానంతరం ఆలయంలోపల విమానప్రదక్షణప్రాకారంలో హుండీలో కానుకలు సమర్పిస్తున్నారు. ఇదివరకు ఈ కానుకలను ఆలయంలోపల పరకామణిలో లెక్కిస్తున్నారు. రోజురోజుకూ వడ్డీకాసులవాని హుండీ ఆదాయం పెరుగుతుండటం, లెక్కించేందుకు సిబ్బందికి స్థలం ఇరుకుగా ఉండటంతో అధునాతన విశాలభవనం అవసరాన్ని గుర్తించి పాలకమండలి కోరికతో అన్నప్రసాద భవనం సమీపంలో నిర్మించింది. 2022 సెప్టెంబర్ 28వతేదీ ఈ భవనాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించిన విషయం విదితమే. అయితే ఈ భవనం పూర్తిస్థాయిలో నిర్మాణం పూర్తికాకపోవడం, తీర్చిదిద్దేపనులు జరుగుతుండటంతో ఇటీవల ముగిశాయి.

దీంతో ఈనెల 5నుంచి నూతనపరకామణి భవనంలో కానుకలు లెక్కించాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఆలయంలోపల వెంకన్న మూలవిరాట్టును దర్శించుకున్న భక్తులు కానుకల లెక్కింపు స్పష్టంగా వీక్షించే అవకాశం లేదు.

**భక్తులు వీక్షించేలా బుల్లెట్‌ప్రూఫ్ అద్దాలు :**
అధునాతనంగా నూతన టెక్నాలజీతో ప్రారంభమై అందుబాటులోకి రానున్న పరకామణి భవనం వెలుపల నుంచి భక్తులు ప్రత్యక్షంగా వీక్షించేలా బుల్లెట్‌ప్రూఫ్ అద్దాలు ఏర్పాటు చేశారు. హుండీకి చేరిన కానుకలు బంగారు వెండి ఆభరణాలు, నగదుకట్టలు, చిల్లర నాణేలను లెక్కించేందుకు టిటిడి అధునాతన టెక్నాలజీని అందుబాటులోకి తీసుకువచ్చింది.

ఈ భవనంలోనే నిఘాభద్రత సిబ్బంది, విశ్రాంతి హాలు, పదిస్ట్రాంగ్‌గదులు, దాతలవిభాగం విశ్రాంత హాలుకూడానిర్మించింది. నూతన పరకామణి భవనంచుట్టూ కట్టుదిట్టమైన భద్రత కూడా ఏర్పాటు కానుంది. ఈ పరకామణిలో జర్మనీ టెక్నాలజీతో నాణేల లెక్కింపుకు ప్యాకింగ్ కోసం 2.80కోట్లతో రెండుయంత్రాలను ఏర్పాటుచేస్తోంది.



## 5న శ్రీవారి గరుడసేవ

**తిరుమల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వెంకన్నకు అత్యంత కమనీయమైన,ప్రాధాన్యతవున్న గరుడవాహనసేవ ఆదివారం నిర్వహిస్తున్నారు. మాసపౌర్ణమి సందర్భంగా ఆదివారం రాత్రి 7గంటలకు గరుడవాహనసేవ మొదలవుతుంది. ప్రతి ఏడాది శ్రీవారి బ్రహ్మోత్సవాల సమయంలో గరుడసేవ నిర్వహించడం పరిపాటి. అయితే భక్తుల కోరిక మేరకు తిరుమలలో ప్రతినెలా పౌర్ణమికి గరుడసేవ నిర్వహిస్తున్న విషయం విదితమే.

## 9 నుంచి 19 వరకు జాతీయ పుస్తక మహోత్సవాలు

**విజయవాడ,ఫిబ్రవరి2,ప్రభాతవార్త ప్రతినిధి:** అత్యంత ప్రాచుర్యం కలిగిన విజయవాడ నగరంలో ఈ పర్యాయం దాదాపు నెల రోజుల ఆలస్యంగా జాతీయ పుస్తక మహోత్సవాలు జరుగుతున్నాయి.ఈ నెల 9వ తేది నుంచి 19వ తేది వరకు విజయవాడ పాలిటెక్నికల్ కళాశాల ప్రాంగణంలో ఈ ఉత్సవాలు జరుగుతాయి.ఏటా స్వరాజ్ మైదానంలో జరిగే ఈ ఉత్సవాలు ఈ ఏడాది అక్కడ స్మృతి వనం నిర్మాణంలో ఉండటంతో నిర్వహణ ప్రాంగణం మారింది.ఉత్సవాల్లో భాగంగా ఈ ఏడాది రాచమల్లు రామచంద్రారెడ్డి, ముదివర్తి కొండమాచార్య మూర్తి, బెల్లంకొండ రామదాసు,అవసరాల సూర్యారావు శత జయంతి సభలు నిర్వహిస్తారు,9వ తేదిన గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ మహోత్సవాలను లాంఛనంగా ప్రారంభిస్తారని ఉత్సవ కమిటీ సమన్వయ కర్త ఎమెస్కో పబ్లిషర్ అధినేత దుపాటి విజయ్‌కుమార్ మీడియా సమావేశంలో తెలిపారు. ఫిబ్రవరి13వ తేది సాయంత్రం పుస్తక ప్రియులతో నగర వీధుల్లో పాదయాత్ర నిర్వహిస్తారు.పుస్తక మహోత్సవ కమిటీ గౌరవాధ్యక్షులు బెల్లపు బెబి, అధ్యక్షుడు మనోహర్‌నాయుడు, కార్యదర్శి కె.లక్ష్మయ్యతదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## విజయవాడ రైల్వే డివిజన్ సరకు రవాణా ఆదాయంలో అరుదైన రికార్డు

**విజయవాడ,ఫిబ్రవరి2,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ రైల్వే డివిజన్ సరుకుల రవాణా ఆదాయంలో అరుదైన రికార్డును సాధించింది.దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఆదాయంలో అనుకున్న లక్ష్యాలను రెండు నెలల ముందే ఈ డివిజన్ అధిగమించింది.ఈ డివిజన్ పరిధిలో సరుకు రవాణాపై 2022-23 ఆర్థిక వార్షికానికి రూ.3,257 కోట్లు ఆదాయాన్ని విజయవాడ రైల్వే డివిజన్‌కు నిర్దేశించారు.అయితే గత నెల 28వ తేది గణాంకాలను అనుసరించి ఆ నాటికే రూ.3.271 కోట్లు ఆదాయాన్ని అర్జించింది.ఈ ఏడాది మార్చి నెల31 నాటికి నిర్దేశిత లక్ష్యాన్ని సాధించడానికి అవకాశమున్నా,రెండు నెలలకు ముందే ఈ టార్గెట్‌ను సాధించింది. ఇంకా రెండు నెలల వ్యవధిలో ఆదాయం సరుకుల రవాణాతోనే కాకుండా ప్రయాణీకులపై వచ్చే ఆదాయంతో కలిపి రూ.5వేల కోట్లును సునాయాసంగా అధిగమిస్తోందని అధికారులు అంచనా వేస్తున్నారు.గత ఏడాది మొత్తం కలిపి రూ.3200కోట్లు ఆదాయాన్ని విజయవాడ రైల్వే కోట్లు ఆదాయం సాధించింది.ఈ ఏడాది అదనంగా మరో 1800ల కోట్లు నుంచి 2200 కోట్లు ఆదాయం లభిస్తోందని అధికారులు అంచనా వేస్తున్నారు.ఇంత వరకు విజయవాడ రైల్వే డివిజన్‌కు 2018.-19లో రూ.5,136 కోట్లు ఆదాయం వచ్చింది. ఈ ఏడాది ఆ ఆదాయాన్ని అధిగమించాలని విజయవాడ రైల్వే డివిజన్ అధికారులు పట్టుదలతో ఉన్నారు.

## అనుబంధ ఆలయాల కుంభాభిషేకానికి బాలాలయాలు ఏర్పాటు


బాలాలయస్థాపనలో పాల్గొన్న చైర్మెన్ అర్చకులు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధ ఆలయాల కుంభాబిషేకానికి సన్నాహాలు చేస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా అంజూరు తారక శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టిన తరువాత అనుబంధ ఆలయాల పర్యవేక్షణపై దృష్టి సారించారు.గురువారం మూడు ఆలయాల కుంభాభిషేకాల నిర్వహణ కోసం, జీర్ణోద్ధారణ కార్యక్రమాలకు బాలాలయ స్థాపన కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు.భక్తకన్నప్ప ధ్వజ స్థంభానికి బంగారుతాపటం చేయించిన సందర్భంగా ఆలాగే నీలకంఠేశ్వర స్వామి, ఆగస్తీశ్వరస్వామి ఆలయాల మహాకుంభాభిషేకానికి బాలలయం నిర్వహించారు. ఆలయాలకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు.

### ఆలయాల పూర్వ వైభవానికి చొరవ

**పురాతన ఆలయాలకు జీర్ణోద్ధారణతో కొత్త హంగులు**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా గ్రామాల్లో ఆలయాలు వెలిసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. అయితే పురాతన ఆలయం పరిస్థితి ఆందోళనకరంగా మారింది. దాంతో ఆలయాలకు జీర్ణోద్ధారణ గావించి కొత్త హంగులు కల్పించుటకు చర్యలు తీసుకున్నామని చైర్మెన్ వివరించారు.భక్తకన్నప్ప కొండపై ధ్వజస్థంభ పూజల్లో స్థానిక స్థానాచార్యులు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్ సారధ్యంలో పూజలు వేదోక్తంగా నిర్వహించారు.

ఇక్కడ మూడు రోజుల పాటు జరిగే పూజా కార్యక్రమాలకు ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి పర్యవేక్షించారు.జీర్ణోద్ధారణ పనులను చేపట్టనున్నట్లు వివరించారు.స్థానిక శాసనసభ్యులు బియ్యపుమధుసూధనరెడ్డి ప్రత్యేక దృష్టితో అనుబంధ ఆలయాలకు పూర్వ వైభవం వచ్చే విధంగా కృషి చేస్తున్నట్లు వివరించారు.ఈ పూజా కార్యక్రమాల్లో దేవాలయ ప్రధానర్చకులు సంబంధం గురుకుల్, ఉప ప్రధానార్చకులు కరుణాకర్‌గురుకుల్, ఆలయ ఇఇ మురళీధర్‌రెడ్డి, డిఇఇ శ్రీనివాసులురెడ్డి,ఎఇఇ శోభారాణి,రాజేశ్వరి,సూర్యప్రసాద్, స్థపతి కుమార్, అనుబంధ ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ కిషోర్‌కుమార్‌రెడ్డి,ధర్మకర్తల మండలి సభ్యులు రమాప్రభ,కొండూరు సునీత, లక్ష్మీ,ప్రత్యేకాహ్వానితులు పాలమంగళం నీల, పురోహితులు గోవింద స్వామి, పరిచారకులు శ్యాం శంకర్ స్వామి,అర్చకులు ప్రసాద్, మోహన్‌శర్మ, అప్పాజి శర్మ పాల్గొన్నారు.

## 13న కోటంరెడ్డి టిడిపిలోకి?

**నెల్లూరు ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** పార్టీలో జరుగుతున్న పరిణామాలు ......తన ఫోన్‌ట్యాపింగ్....తనపైన ఇంటలిజెన్స్ నిఘా... అన్నదమ్ముల మధ్య చిచ్చుపెట్టాలనుకున్న వైఎస్సార్సీ అధిష్టానంతీరుపై ఒక్కసారిగా తిరుబాటు బావుటా ఎగురవేశారు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీదర్‌రెడ్డి.ఆయన మనస్సు గాయపడింది.ఈ పరిణామాలన్ని ఆయన అవమానంగా బావించారు. ఇన్ని అవమానాలు జరిగిన తరువాత పార్టీలో ఇక ఉండను అని ఆయన తేల్చి చెప్పేశారు.శ్రీధర్‌రెడ్డిపైన జరుగుతున్న కుట్రలు ఆయన అనుచరులు,ఆయన అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. త్వరలోనే టిడిపిలో చేరుతారని ఆయన అభిమానులు బాహాటంగా చెబుతున్నారు.కొంతమంది అయితే ఏకంగా ఈనెల 13 వ తేది న ఆయన టిడిపిలో చేరుతారని అంటున్నారు. సోషల్ మీడియాలో ఇది వైరల్ అవుతోంది.పార్టీ కార్యాలయం వద్ద జగన్‌మోహన్‌రెడ్డి ఫ్లెక్సిలు కూడా తీసివేశారు.

**కేవలం కోటంరెడ్డి సోదరులు ఉన్న ఫ్లెక్సిలు మాత్రమే కట్టారు**
శ్రీధరన్న నువ్వంటే మాకు ప్రాణం.... మాకు పార్టీలతో పనిలేదు.....నువ్వు ఎక్కడ వుంటే అక్కడ వుంటామని అభిమానులు ఫ్లెక్సిలు కడుతున్నారు. రాష్ట్రంలో మొట్టమొదట గడగడపకు తిరిగి ప్రతి ఒక్కర్ని పలకరించిన రోల్‌మోడల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీదర్‌రెడ్డి, ఆయనను చూసే ప్రభుత్వం గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ విషయంలో రాష్ట్రంలో ప్రజలందరికి తెలుసు.చరిష్మా ఉన్న నాయకుల జోలికి వెళితే జరిగే పరిణామాలు చాలా దారుణంగా ఉంటాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.కాలేజి రోజులనుండి కూడా శ్రీదర్‌రెడ్డి పోరాటాల తోనే తన జీవితాన్ని సాగించారు. మరలా పోరాటాం ప్రారంభం అయిందని తగ్గేదేలేదంటు ఆయన అభిమానులు అంటున్నారు. రూరల్‌లో ఆయనపైన ఎవ్వరైనా పోటి చేయాలన్నా అంతటి సాహసం ఎవ్వరికి లేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఆయన ఏ పార్టీలో ఉన్న ఆనియోజకర్గం ప్రజల గుండెలలో నిలిచిపోయిన నాయకుడు కోటంరెడ్డి.జిల్లాలో కోటంరెడ్డి తిరుబాటుజెండా ఎగుర వేయడంతో వైఎస్సార్సీలో గందరగోళ పరిస్థితులు ఏర్పాడ్డాయని స్పష్టంగా తెలుస్తోంది.

## జల్లికట్టుకు అనుమతించలేదని విధ్వంసం

### పోలీసులు, వాహనాలు, బస్సులపై రాళ్లదాడులు

### చెన్నై - బెంగళూరు హైవేలో ఉద్రిక్తత.. తమిళనాడు హోసూరు వద్ద సంఘటన

**కుప్పం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** తమిళనాడులో పెద్ద ఎత్తున నిర్వహించే జల్లికట్టుకు అనుమతించలేదని ప్రజల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఏకంగా చెన్నై - బెంగళూరు జాతీయ రహదారిలోకి వచ్చిన ఆందోళనకారులు పోలీసు వాహనాలతో పాటు ఆ మార్గంలో తిరుగుతున్న ప్రభుత్వ, ప్రైవేట్ బస్సులపై రాళ్లు రువ్వి ఉద్రిక్త పరిస్థితి కల్పించారు. ఈ సంఘటనతో జాతీయ రహదారిలో కిలో మీటర్ల దూరం మేర ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయంకలిగింది. పోలీసులు ఆందోళనకారులను చెదరగొట్టేందుకు భాష్పవాయువును ప్రయోగించారు. ఈసంఘటన తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరి జిల్లా హోసూరు సమీపంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలిలా.. హోసూరు పరిసర ప్రాంతాలకు చెందిన గ్రామస్తులు పలువురు జల్లికట్టు నిర్వహించేందుకు పోలీసుల అనుమతి కోరారు. అయితే పోలీసులు అనుమతించలేదు. దీంతో హోసూరు సమీపంలోని గోబసంద్ర ప్రాంతంలో ఒక్కసారిగా ఆందోళన కారులు, కొంతమంది యువకులు ఉన్నట్లుండి ఏకంగా పోలీసులు, పోలీసు వాహనాలపై రాళ్లదాడికి తెగబడ్డారు. దీంతో పలువురు పోలీసులకు తీవ్రగాయాలయ్యాయి.వారిని హుటాహుటిన సమీప ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అలాగే చెన్నై - బెంగళూరు జాతీయ రహదారిలో వస్తున్న బస్సులు, వివిధ వాహనాల అద్దాలు సైతం ధ్వంసం చేసి ఆందోళనకారులు భయానక వాతావరణంసృష్టించారు. ఇది గుర్తించిన పోలీసులు హుటాహుటిన హోసూరు నుంచి అదనపు పోలీసు బలగాలను తెప్పించి ఆందోళనకారులను చెదరగొట్టేందుకు భాష్పవాయువును సైతం ప్రయోగించారు. అయితే ఆందోళనకారులు మాత్రం ఏకధాటిగా రాళ్ల దాడి చేయడంతో పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. కాగా ఈసంఘటనకు సంబంధించి సుమారు 200మందిని తమిళనాడు పోలీసులు అదుపులో తీసుకున్నట్లు సమాచారం.

## వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే సిఎం జగన్ తాపత్రయం


మీడియా సమావేశంలో అమరావతి జెఏసి నేతలు

**సచివాలయం, ఫిబ్రవరి, ప్రభాతవార్త:**రాజధానిని తరలించబోతున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై అమరావతి జెఏసి నేతలు మండిపడ్డారు. గురువారం రాజధాని అమరావతిలో అమరావతి జేఏసీ నేతలు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా జెఏసి కీలక నేత పువ్వాడ సుధాకర్ మాట్లాడుతూ విశాఖ రాజధాని అవుతుందని గ్లోబల్ ఇన్వెస్టర్ల సదస్సులో సిఎం చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కోర్టు పరిధిలోని అంశంపై ప్రకటన చేయడం అభ్యంతరకరమని అన్నారు. సిఎం వ్యాఖ్యలతో ఆయనకు రాజ్యాంగ వ్యవస్థలపై ఉన్న గౌరవం ఏంటో అర్థమవుతుందని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఇలా దృష్టి మరల్చే కార్యక్రమాలు చేస్తున్నారని ఆరోపించారు. మీడియాలోని ఓ ఛానెల్ తప్పుడు ప్రసారాలు చేస్తుందని మండిపడ్డారు. రాజధాని విషయం సున్నితమైందని కోర్టు చెప్పని విషయాలను కూడా కోర్టు చెప్పినట్టు ప్రసారాలు చేయడం దారుణం అన్నారు. తప్పుడు ప్రసారాలు చేస్తే రైతులకు ఏమైనా అయితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు.

**సిఎం వ్యాఖ్యలు సుప్రీంకోర్టును అవమానించేలా ఉన్నాయిః దామినేని శ్రీనివాసరావు**
సిఎం జగన్ వ్యాఖ్యలు సుప్రీంకోర్టును అవమానించేలా ఉన్నాయని టిడిపి రాష్ట్ర కార్యదర్శి దామినేని శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఆయన రాజధానిలో మీడియాతో మాట్లాడుతూ సుప్రీంలో కేసు పెండింగ్ ఉండగా సిఎం ఎలా ప్రస్తావిస్తారని ప్రశ్నించారు. దీనిని కోర్టు ధిక్కరణ కింద సుమోటాగా సుప్రీంకోర్టు తీసుకోవాలన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు తేవడంలో సీఎం విఫలమయ్యాడని మండిపడ్డారు. అట్టహాసంగా చేసిన దావోస్ పర్యటనలో ఒక్క పైసా.. పెట్టుబడి రాలేదని అన్నారు. వివేకా హత్య కేసులో సిఎం కుటుంబ సభ్యులు ప్రమేయమున్నట్లు వార్తల ద్వారా తెలుస్తోందని వీటన్నింటి నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. అధోగతిపాలైన రాష్ట్రాన్ని మరింత వెనక్కి నెట్టడం బాధాకరమన్నారు.

## మైనార్టీలకు కొండంత అండగా జగన్ ప్రభుత్వం: సజ్జల



**విజయవాడ.ఫిబ్రవరి2,ప్రభాతవార్త ప్రతినిధి:** మైనార్టీలకు తమ ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తుందని వైకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.ఏ ప్రభుత్వం సుదీర్ఘ రాష్ట్ర చరిత్రలో చేయనంత మంచిని వారికి సిఎం జగన్ చేసారన్నారు. మైనార్టీల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలులోకి తీసుకుని వచ్చామన్నారు. తాడేపల్లిలో పార్టీ రాష్ట్ర కార్యవర్గం ఏర్పాటు చేసిన మైనార్టీ సదస్సులో సజ్జల మాట్లాడుతూ డీబీటీ రూపంలో నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం హామీలకు పరిమితమైందన్నారు. సిఎం జగన్ మైనార్టీలకు ఇచ్చిన హామీలన్ని అమలు చేసారన్నారు.ముస్లిం యువతులకు షాదీ తోఫా అందిస్తున్నారన్నారు. మైనార్టీ విద్యార్దులకు విదేశీ విద్య అవకాశాలు మెరుగు పర్చారన్నారు. మైనార్టీలకు విద్యా ప్రయోజనాలతో పాటు ఉపాధి అవకాశాలు అందుబాటులోకి తీసుకుని వచ్చారన్నారు.ఆయా పథకాల ద్వారా ముస్లిములకు అందిస్తున్న నగదు సహకారాన్ని నేరుగా వారి ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. ముస్లిములకు ఎన్నికల సమయంలో ఏవైతే వాగ్దానాలను సీఎం జగన్ చేసారో వాటిని అమలు చేసారన్నారు. ముస్లిం మైనార్టీలకు ఆ రోజున దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి న్యాయం చేసారన్నారు.అన్ని సంక్షేమ పథకాల్లోను మైనార్టీలకు ప్రాధాన్యతనిచ్చామన్నారు. మైనార్టీ విద్యార్దులు చదువుకునే పాఠశాలలను అభివృద్ధి చేసారని చెప్పారు.మైనార్టీలు లేకుండా తమ పార్టీ లేదన్నారు. ఏ దుష్టశక్తి ఎన్ని పన్నాగాలు పన్నిన తమ పార్టీకి ఏమీ కాదన్నారు. మంత్రి పదవులు రాక కొందరు తామెక్కిన చెట్టు కొమ్మను నర్కుంటున్నారన్నారు.

## గుంతకల్లు రైల్వే డివిజన్‌కు వేధిస్తున్న టిక్కెట్ చెకింగ్ సిబ్బంది కొరత

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో తిరిగే రైళ్ల సంఖ్యకు సరిపడా సిబ్బంది తగినంతగా లేకపోవడంతో ఎలానెట్టుకు రావాలిరాబాబు అంటూ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. కోవిడ్-19 అనంతరం, డివిజన్ పరిధజలో క్రమేణా, రోజువారీగా తిరిగే రైళ్లు, నాన్ డైలీ ట్రైన్స్, పాసింజర్ రైళ్లు క్రమేణా పెరుగుతున్నాయి. రైళ్లలో రిజర్వేషన్ బోగీల్లో ప్రయాణించే, ప్రయాణికుల బాగోగులు చూసే టిక్కెట్ చెక్కింగ్ సిబ్బంది సంఖ్య మాత్రం ఏ నెలకు ఆ నెల తగ్గుతూనే ఉంది. దీంతో రైళ్లలో విధుల నిర్వహణలో ఉండాల్సిన టికెట్ చెకింగ్, ఆర్‌పిఎఫ్, జిఆర్‌పి పోలీసులు బోగీల్లో కనిపించని పక్షంలో రైళ్లలో చోరీలకు పాల్పడే వారు ప్రయాణికులకు భయభ్రాంతులకు గురి చేసి తమపనిని సునాయసంగా చేసుకుంటున్నారు. గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో ప్రతి రోజూ 319 ప్రయాణికుల రైళ్లు తిరుగుతున్నాయి. వీటిలో రోజువారీగా తిరిగే దినసరి ఎక్స్‌ప్రెస్ రైళ్లు 83 కాగా, నాన్ డైలీ ఎక్స్‌ప్రెస్ రైళ్లు 118, పాసింజర్ రైళ్లు 48 వెరసి డివిజన్ పరిధిలో మొత్తం 319 రైళ్లు రాకపోకలు సాగిస్తున్నాయి. వీటిలో ప్రయాణికుల కోసం గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో గుంతకల్లు, ధర్మవరం, రేణిగుట, తిరుపతిలలో స్లీపర్ డిపోలు ఏర్పాటు చేయగా, గుంతకల్లు, కడప, రేణిగుట, తిరుపతి, ధర్మవరం, రాయచూరు, ద్రోణాచలం (డోన్), రైల్వే స్టేషన్లలో టికెట్ లేకుండా ప్రయాణించే వారిని గుర్తించి వారి నుంచి అపరాధరుసుం వసూలుచేసేందుకు, ఆకస్మిక తనిఖీలు నిర్వహణకై ప్రత్యేక స్క్వాడ్ బృందాలకు సంబంధించిన స్క్వాడ్ డిపోలు పనిచేస్తున్నాయి. అభిజ్ఞ వర్గాల ద్వారా అందిన సమాచారం మేరకు, ట్రైన్ ఎగ్జామినర్ (టిఇ)కు సంబంధించి మొత్తం 102 ఖాళీలు ఉండగా, సీనియర్ ట్రావెలింగ్ టిక్కెట్ ఎ గ్జామినర్ (సీనియర్ ఇటిఇ) కేటగిరి 109, టిటిఇ-23, సిటిఇ-03 చొప్పున మొత్తం టిక్కెట్ చెకింగ్ సిబ్బందికి సంబంధించి 237 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో స్లీపర్ డిపో ఇన్‌చార్జ్‌లు, సంబంధిత ఉన్నతాధికారులు ఎలాగోలా సిబ్బందికి, బ్రతిమలాడి, ప్రాధేయపడి నెట్టుకొస్తున్నారు. ఇప్పటికైనా రైల్వే శాఖ, ప్రయాణికుల శ్రేయస్సును, రానున్న వేసవి సెలవు సీజన్‌లో దృష్టిలో ఉంచుకుని టిక్కెట్ చెకింగ్; ఆర్‌పిఎఫ్, జిఆర్‌పి ఖాళీలను తక్షణం భర్తీ చేసి ప్రయాణికులకు రక్షణ; భద్రత, కల్పించాల్సిన అవసరం, బాధ్యత ఎంతైనా ఉంది.

3-2Pg4 :Layout 1 2/3/23 11:50 PM Page 1



వార్త


శాస్త్ర పండితుడైనప్పటికీ లోకజ్ఞానం లేకుంటే మూర్ఖునితో సమానమే.

-చాణక్యుడు

# సమస్యల వలయంలో గిరిజనం!

గిరిజన సంక్షేమం అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నామని వేలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నామని నేతలు ఒకపక్క గొప్పలు చెప్పుకుంటున్నా మరొకపక్క కనీస వైద్యసదుపాయాలు లేక అర్థాకలితో అల్లాడుతున్న కోట్లాది గిరిపుత్రుల బాధలు వర్ణనాతీతం. వైద్యసదుపాయాల మాట అటుంచి కడుపునిండ తిండిలేక పౌష్టికాహారం లోపించి వేలాది మంది గిరిపుత్రులు రకరకాల వ్యాధులబారిన పడుతున్నారనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా అర్థాకలితో అల్లాడుతూ పౌష్టికాహారం లోపంతోపాటు స్వచ్ఛమైన తాగునీరులేక వేలాది మంది గిరిపుత్రులు అంధులుగా మారుతున్నారనే వార్తలు చూసి ఆవేదన చెందని ప్రజాస్వామ్యవాదులుండరు. భావిభారత పౌరులుగా ఎదగాల్సిన గిరిపుత్రులు రేచీకటి, గ్లోకోమా, క్యాటరాక్ట్ విటమిన్ 'ఎ' లోపంతో క్రమేపీ కనుచూపు కోల్పోతున్నారు. సర్వేంద్రియాల్లో కళ్లు అత్యంత ప్రధానమైనవి. అవే మూసుకుపోయి అంధులుగా మారితే ఆ వ్యక్తితోపాటు కుటుంబ పరిస్థితి కూడా ఎంత దారుణంగా ఉంటుందో ఊహించుకోవచ్చు. అవిద్య, అజ్ఞానం, మూఢత్వం, దారిద్ర్యం, ప్రకృతితోపాటు తోటిమానవుడి దోపిడీలతో భారత్‌లో గిరిజన ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. ఆదివాసులకు ప్రత్యేక ప్యాకేజీలంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న కోట్లాది నిధుల్లో నాలుగోవంతు కూడా వారికి చేరడం లేదు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా ఇప్పటికీ నడవడానికి సరైన బాటలు లేని గ్రామాలు ఎన్నో ఉన్నాయి. బస్సులు ఎక్కనివారే కాదు చూడని వారు కూడా ఎందరో ఉన్నారంటే అతిశయోక్తికాదు. భారత రాష్ట్రపతిగా గిరిజన తెగకు చెందిన ద్రౌపదిముర్ము ఇటీవల బాధ్యతలు చేపట్టిన తర్వాత దేశవ్యాప్తంగా ఆదివాసుల సమస్యలపై విస్తృత చర్చ జరుగుతున్నది. 2011 జనాభా లెక్కల ప్రకారం భారత్‌లో పదకొండు కోట్ల మందికిపైగా గిరిజనులు ఉన్నారు. వైద్యం, విద్య విషయంలో పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం చేశారనేచెప్పొచ్చు. ఆదివాసుల ఆరోగ్య పరిస్థితిని అధ్యయనం చేసేందుకు ప్రముఖ గ్రామీణ ఆరోగ్యరంగ నిపుణులు డాక్టర్ అభయ్‌బంగ్ నేతృత్వంలో కేంద్రప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. ఆ కమిటీ దేశంలోని గిరిజన ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించి నాలుగేళ్లక్రితం ఒక నివేదికను సమర్పించింది. మలేరియా కేసులు అత్యధికంగా ముప్పైశాతంపైగా ఆదివాసుల ప్రాంతాల్లో వెలుగు చూస్తున్నాయని, ప్రతి నలుగురిలో ఒక గిరిజనుడు అధికరక్తపోటుతో బాధపడుతున్నాడని ఆ నివేదిక స్పష్టం చేసింది. పొగాకు వినియోగం ఎక్కువగా ఉండడంతో అధికశాతం గిరిజనులు క్షయబారిన పడుతున్నారని, ఐదేళ్లలోపు గిరిపుత్రులలో నలభైశాతంపైగా సరైన పౌష్టికాహారం కొరవడి గిడసబారిపోతున్నారని, పదహారు శాతం పిల్లల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉందని యునిసెఫ్ గతంలోనే స్పష్టంచేసింది. అంతేకాదు వయసుకు తగ్గఎత్తు, బరువు లేరని నివేదిక వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా చూసినా ఆదివాసుల జీవన విధానంలో సారూప్యత కన్పిస్తుంది. భూమి, వనరులపైనే వారి జీవనం ఆధారపడి ఉంటుంది. సంప్రదాయం, సంస్కృతి తమచుట్టూ ఉన్న అడవి, వనరులతోనే వారి జీవనం పెనవేసుకొని ఉంటుంది. అధికశాతం ఇప్పటికీ నాటువైద్యం వైపే మొగ్గు చూపుతున్నారు. పసర్లు, వేర్లతో వైద్యం చేసుకొనిఆరోగ్యాన్ని చెడగొట్టుకుంటున్నారు. ఇతర విషయాలు ఎలాఉన్నా గిరిజనుల విషయంలో వైద్యసేవలను నిర్లక్ష్యం చేయడం క్షమార్హంకాదు. అంతరిక్షంవైపు అత్యాధునిక ఉపగ్రహాలు విజయవంతంగా ప్రయోగించగలుగుతున్న ఈ తరుణంలో కలుషితనీరు, దోమకాటుతో విషజ్వరాలు ప్రబలితే వాటిని అడ్డుకోలేక చతికిలపడడం దురదృష్టకరం. అమాయక గిరిజనులు పెద్దఎత్తున ప్రాణాలుకోల్పోతున్నా నిలువరించలేక పోవడం బాధాకరం. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా గిరిజన ప్రాంతాల్లో డెబ్బై శాతం గిరిజన గ్రామాలకు నేటికీ సురక్షిత తాగునీటి వసతిలేదు. ఆపద వస్తే దగ్గరలోని ఆస్పత్రికి చేర్చేందుకు సరైన రోడ్డు రవాణా సౌకర్యం లేదనేచెప్పొచ్చు. భారత్‌లోని మొత్తం గిరిజనుల్లో ఎనభైమూడు శాతం మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, రాజస్థాన్, గుజరాత్, జార్ఖండ్, కర్ణాటక, తెలంగాణ తదితర రాష్ట్రాల్లో ఉన్నాయి. ఈశాన్య రాష్ట్రాల్లో బీహార్, జమ్మూకాశ్మీర్, తమిళనాడులో 15.3శాతం గిరిజనులు నివసిస్తున్నారు. వారివారి అవసరాల మేరకు విద్యాసౌకర్యాలుకానీ, వైద్యవసతులుకానీ ప్రభుత్వపరంగా పూర్తిగా కల్పించలేదనే చెప్పొచ్చు. అటవీ ప్రాంతాల్లో గిరిజనుల మరణాలు సంభవిస్తే యుద్ధప్రాతిపదికపై చర్యలంటూ హడావుడి చేయడం పది, పదిహేను రోజులపాటు వైద్యక్యాంపులు నిర్వహించడం లాంటి తాత్కాలిక చర్యలే తప్ప శాశ్వత పరిష్కారాల వైపు అడుగులుపడడంలేదు. కనీసం వారికి కేటాయించిన నిధులు వారికే అందేలాచూడడంలో కొన్ని రాష్ట్రప్రభుత్వాలు ఘోరంగా విఫలమవుతున్నాయి. గిరిజన సంక్షేమం కోసమే ఏర్పాటుచేసిన ఐటిడిఏలు కూడాఆశించినఫలితాలు ఇవ్వలేకపోతున్నాయి. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కోట్లాది రూపాయలు ఖర్చుపెడుతున్నా కొన్నిప్రాంతాల్లో ఆరోగ్యకేంద్రాలు ప్రారంభించారు. భవనాలునిర్మిస్తున్నారు. డాక్టర్లను కిందిస్థాయి ఉద్యోగులను నియమిస్తున్నారు. కానీ అక్కడికి వారిని పంపడంలో విఫలమవుతున్నారు. దీనికితోడు గిరిజన ప్రాంతాలకు సరఫరా అవుతున్న మందులు నాసిరకంగా ఉండడంతో రోగాలు తగ్గక, నమ్మకం సన్నగిల్లి మళ్లీగిరిజనులు నాటువైద్యంవైపేమొగ్గుచూపుతున్నారు. ఇప్పటికైనా రాజకీయాలకు అతీతంగా వారి అభ్యున్నతికి పాటుపడాలి. ముఖ్యంగా వైద్య, విద్యవంటి కనీస సదుపాయాలను అందించాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. దీనిని విస్మరిస్తే చరిత్ర క్షమించదు.

తాను చెప్పిన మాటలపై రాజకీయవేత్తకు నమ్మకం ఉండదు. కాబట్టి ఇతరులు వాటిని నమ్మితే అతను ఆశ్చర్యపోతాడు.



చార్లెస్ డిగాల్

రాజు చేతి కత్తి రక్తాన్ని వర్షిస్తుంది. సుకవి చేతి కలం సుధలు కురుస్తుంది. అతడు యావత్ ప్రపంచాన్నిపాలిస్తాడు. ఇతడు ఇహపరాలను ఏలుతాడు.



గుర్రం జాషువా

## ప్రజావాక్కు



### జోడోయాత్ర ముగిసింది

రాహుల్ గాంధీ రాజకీయంగా తమ పార్టీ ఎంత బలపడినా జాతీయ స్థాయిలో బిజెపికి ప్రత్యామ్నాయం కాలేదు సరికదా ఆ దగ్గరకుకూడా రాలేదన్నది కఠినవాస్తవం. ఇప్పుడు చూడాల్సింది ఏరాష్ట్రానికి ఆరాష్ట్రంలో తన బలం పెంచుకోవడంతోపాటు కలిసొచ్చే ప్రాంతీయ పార్టీలను వెతుక్కోవడం. అవసరమైతే కొంచెం తగ్గి ప్రత్యామ్నాయం బలంగా తయారయ్యేలా సర్దుబాటు ధోరణితో ముందుకు వెళ్లడం. నాయకత్వం తనకే కావాలన్న ధోరణికాకుండా మంచి టీంప్లేయర్‌గా వ్యవహరించగలిగేలా తమనుతాము మలుచుకోవడం. కన్యాకుమారి నుండి కాశ్మీర్‌వరకు 12రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల మీదుగాఐదు నెలలపాటు రాహుల్ చేపట్టిన భారత్‌జోడో యాత్ర ఒకమంచి కార్యక్రమం. ఈయాత్రతో కాంగ్రెస్‌పార్టీకి రాజకీయంగా ఉపయోగం ఎంతన్నది పక్కన పెడితే రాహుల్‌గాంధీ వ్యక్తిగత ప్రతిష్ట ఎంతోకొంత పెంచింది ఈ యాత్ర ఆయనకు మొదటి అడుగు అంతే. ఇంకా మరిన్ని అడుగులు పడాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### తెలంగాణలో పరిశోధనలు

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతిష్టాత్మకమైన వివిధసంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం. రాష్ట్రంలోఉన్న వివిధయూనివర్సిటీల నుండి పరిశోధనలు చేసిన పిహెచ్‌డి పట్టభద్రుల చేత క్షేత్రస్థాయిలో పరిశీలన చేయించాలి. ప్రజలకు సంక్షేమ పథకాలపై అవగాహన కలిగించాలి. నిరుద్యోగ పరిశోధక పట్టభద్రులు సేవలను తెలంగాణ రాష్ట్ర సమగ్రఅభివృద్ధికి సేవలను వినియోగించుకోవాలి. పరిశోధకులకు గతంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఫెలోషిప్‌లను చాలా తగ్గించింది. కొన్నింటిని రద్దు చేయడం జరిగింది. కనుక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిశోధకుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా రాష్ట్ర బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులు కేటాయించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

### అంతా ప్రజల చేతుల్లో ఉంది

ఈ ఎనిమిదేళ్లలో తమ ప్రభుత్వం దేశాన్ని ఎంతోఅభివృద్ధి చేసిందని ప్రజల కోసం ఎన్నో పథకాలు రూపొందించి అమలు చేసిందని తమ పార్టీగురించి మోడీ గురించి కేంద్ర మంత్రులు, బిజెపి నాయకులు సభలు, సమావేశాల్లో గొప్పగా చెప్పుకుంటున్నారు. ఇందుకోసం రేడియోను ఉపయోగించుకుంటున్నారు. సోషల్ మీడియాలో అదే పనిగా ప్రచారం చేసుకుంటూ ప్రజల దృష్టి తమపై పడేలా చూసుకుంటున్నారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ముఖ్యమంత్రి తీరు హాస్యాస్పదం!

ప్రతిపక్ష నేతగా జగన్‌మోహన్ రెడ్డి అమరావతి రాజధానిగా మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని, అసెంబ్లీలో అమరావతి రాజధానిగా అప్పటి ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానానికి మద్దతు పలికారు. అలాగే ఎన్నికల సందర్భంలో అమరావతే రాజధానిగాఉంటుందని, తాము అధికారంలోకివస్తే అమరావతిని మరింత అభివృద్ధిచేస్తామని నమ్మబలికారు. తీరా అధికారంలోకి వచ్చాక, అసలు రాజ్యాంగంలో రాజధానే లేదన్నారు. మరల అందుకు విరుద్ధంగాఅభివృద్ధి వికేంద్రీకరణ అంటూ మూడు రాజధానుల తీర్మానంతో బిల్లు పాస్‌చేశారు. న్యాయస్థానం వివరణ అడగడంతో న్యాయపరమైన చిక్కులు వస్తాయన్న భయంతో మూడు రాజధానుల తీర్మానానికి నీళ్లొదిలి ఒకే రాజధానిగా అమరావతే ఉంటుంది, మూడురాజధానుల తీర్మానాన్ని ఉపసంహరించుకున్నామని అఫిడవిట్ కోర్టుకు సమర్పించారు. అఫిడవిట్ దాఖలు చేశారంటే అధికారాన్ని అంగీకరించడమే కదా? ఒకసారి అఫిడవిట్ దాఖలు చేసిన తర్వాత అందుకు విరుద్ధమైన నిర్ణయం చేయడం కోర్టు ధిక్కరణ అవుతుంది కదా!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### చారిత్రక కట్టడాలను కాపాడుకుందాం

రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో మన పూర్వీకులు నిర్మించిన అపురూప, చారిత్రక కట్టడాలుశిథిలావస్థకు చేరువలో ఉన్నాయి. అనేక కోటలు, బురుజులు కాలగమనమున కూలిపోతున్నాయి. కరీంనగర్‌లోని ఎలాగంధుల ఖిల్లా, ఖిలా వరంగలులో రాతిస్తంభాలు, రామప్ప, వేయిస్థంభాల గుడి ఇలాఎన్నో అపురూప శిల్ప కళా సంపద భవిష్యత్‌లో కనుమరుగు అవుతుందని భావన కలుగుతుంది. బహుజనుల రాజ్యాధికారం కోసం ఉద్యమించిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయిపాపన్న నిర్మించిన చారిత్రక కట్టడాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### మాట నిలబెట్టుకోవాలి!

వైకాపా తన ఎన్నికల వాగ్దానపత్రంలో అధికారంలోకి వస్తే రాష్ట్రంలోసహకార పాలడైరీలకు పాలుపోస్తే ప్రతిలీటరు పాలకు ప్రభుత్వం నాలుగురూపాయలు సబ్సిడీ ఇస్తుందని పాడి రైతులకు హామీఇచ్చారు. మూడున్నర సంవత్సరాలు గడిచినా ఇంత వరకు ఆ హామీ నెరవేర్చలేదు. ముఖ్యమంత్రి మాట తప్పారని పాడి రైతులు ఎంతోఆశగా సబ్సిడీకోసం ఎదురు చూస్తున్నారు. ముఖ్యమంత్రి రైతు పక్షపాతి. అన్నమాట నిలబెట్టుకొని పాడి రైతులకు న్యాయం చేయాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

# సామాన్యుల సంక్షేమంపై బడ్జెట్లు దృష్టి పెట్టాలి

**రైతు సంఘాలకు సంవత్సరం క్రితం ఇచ్చిన హామీ కనీస మద్దతు ధర చట్టంగురించి, మద్దతుధర పెంచే అంశంగురించి బడ్జెట్లో ప్రస్తావించకపోవడం రైతులను విస్మరించడమే. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తామని వెల్లడించారు. కానీ అందుకు తగ్గ బడ్జెట్ కేటాయింపులు కానీ ఏర్పాట్లు కానీలేవు. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించిన శ్రీలంక ప్రభుత్వం ఆర్థికవ్యవస్థ కుప్పకూలింది. ప్రజాస్వామిక ప్రభుత్వాలు ప్రజల బాగోగుల కోసం, ప్రజల అభివృద్ధి కోసం పాటుపడకుండా, వారికి అవసరమయ్యే విధంగా బడ్జెట్ రూపొందించకుండా పెట్టుబడిదారుల కోసం, వారిని ఆకర్షించడం కోసం బడ్జెట్ రూపకల్పన చేయడం ప్రజాస్వామ్య పద్ధతులకు విరుద్ధం.**



తండ సదానందం

ప్రతి సంవత్సరం జనవరి చివరి వారం వచ్చిందంటే కేంద్రప్రభుత్వం నుండి సామాన్యులకు ఏదైనా సహాయం అందుతుందా అని, ప్రభుత్వం తమ అభివృద్ధికి సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటుందా అని, దానితో తమ జీవితాలు చక్కబడతాయని ఆశతో ఎదురుచూడటం ఆనవాయితీ. ఫిబ్రవరి ఫస్ట్ ప్రతి సంవత్సరంలాగే కేంద్ర ఆర్థికశాఖమంత్రి పార్లమెంట్‌లో తన వెంట తెచ్చుకున్న అటువంటి బడ్జెట్ కాపీలను ఆసాంతం అక్షరం పొల్లుపోకుండా చదివి వినిపించడం, స్వపక్షం వాళ్ల బల్లలు చర్చడం, విపక్షం వాళ్ల నినాదాలు చేయడంతో పుణ్యకాలం కాస్త ముగిసిపోయి పార్లమెంటు రేపటికి వాయిదా పడుతుంది. అంకెల గారడి బడ్జెట్ గత సంవత్సరాల లాగానే ఈ సంవత్సరం కూడా పేదల సంక్షేమానికి అంతగా ఉపయోగపడదని తెలిసి బాధపడుతూ తమతమ పనులలో మునిగిపోవడం పరిపాటి. ఆ క్రమంలోనే కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఉదయం 11గంటలకు పార్లమెంటులో తమ సుదీర్ఘ బడ్జెట్ ప్రసంగాన్ని చదివి వినిపించారు. అందులో పెద్దగా కొత్తదనం ఏదీలేదు. సామాన్యులకు అంతగా ఉపయోగకరంగా, వారి అవసరాలను తీర్చేదిగా, వారి సమస్యలను పరిష్కరించేదిగా లేకుండా కొత్త సీసాలో పాత సారాయిలాగా, ఎప్పటిలాగే కేంద్ర బడ్జెట్ ఉసురు మనిపించింది. ఒక దేశం సమగ్ర అభివృద్ధితో ముందుకు వెళ్లాలంటే ఆ దేశ కేంద్రబడ్జెట్ అత్యంత కీలకం. ఆ బడ్జెట్‌ని అనుసరించి రాష్ట్రాల బడ్జెట్ కూడా తయారవుతుంది. రాష్ట్రాల బడ్జెట్‌కు కేంద్ర బడ్జెట్‌కు చుక్కాని లాగావ్యవహరిస్తుంది. ఆ విధంగా అత్యంత కీలకమైన కేంద్ర బడ్జెట్ పేదల మధ్యతరగతి వర్గాల వారి ఆకాంక్షలను నెరవేర్చేదిగా లేకుండా వారి భారాన్ని తగ్గించేదిగా, వారి అభివృద్ధికి చేయూతనిచ్చేదిగా లేకపోవడం గమనార్హం. గత ఎనిమిది సంవత్సరాలుగా అభివృద్ధి సంక్షేమంపై అరకొర కేటాయింపులు మాత్రమే కొనసాగుతున్నాయి. బడ్జెట్ కాగితాల్లో చెప్పే మొత్తాలకు వాస్తవవ్యయాలకు చాలా తేడాఉంటుంది. అమృతకాలంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అని ఏడు ప్రధాన అంశాలకు ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు ఆర్థికమంత్రి ప్రకటించారు. సమీకృత అభివృద్ధి, అభివృద్ధి ఫలాలు ప్రతిఒక్కరికి అందేలా చూడడం, మౌలిక సదుపాయాలు పెట్టుబడులు, వ్యక్తుల్లోని సామర్థ్యాన్ని వెలికి తీయడం, గ్రీన్‌ఎనర్జీ, యువశక్తి, ఆర్థికరంగాన్ని బలపరచడం వంటి అంశాలతో కేంద్రంముందుకు వెళుతుందన్నారు. ఈ యేడాది వృద్ధిరేటు ఏడుశాతం ఉంటుందని ఆర్థిక సర్వే అంచనా అని పేర్కొన్నారు. తొమ్మిది ఏళ్లలో తలసరి ఆదాయం రెట్టింపు అయిందని, అన్నివర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా బడ్జెట్ ప్రవేశపెడుతున్నట్లు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలకంటే బలమైన ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా భారత్ అభివృద్ధి చెందిందని 2024 వరకు ఉచిత ఆహారపంపిణీ పథకం కొనసాగిస్తామని ప్రకటించారు. మొత్తం బడ్జెట్ వ్యయం 45.03 లక్షల కోట్లు. ప్రణాళిక వ్యయం 19.44లక్షల కోట్లు. ప్రణాళికేతర వ్యయం 25.59 లక్షల కోట్లు. ఇందులో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు 15వేల కోట్లు, రైల్వేలకు 2.40లక్షల కోట్లు, రైతులకు కోట్ల వ్యవసాయ రుణాలు, సహకార సంఘాల డిజిటలైజేషన్ కోసం2516 లక్షల కోట్లు, గిరిజన మిషన్‌కోసం పదివేల కోట్లు, పిఎం ఆవాస్‌యోజన కోసం 79వేల కోట్లు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ అభివృద్ధి కోసం 5943 కోట్లు, 38,800 ఉపాధ్యాయుల పోస్టుల నియామకం, తెలుగు రాష్ట్రాల్లో గిరిజన యూనివర్సిటీలకు 37కోట్లు, 22 ఎయిమ్స్‌ల అభివృద్ధికి 6835కోట్లు, వ్యవసాయ అభివృద్ధికి ప్రత్యేక నిధిఏర్పాటు, 157నర్సింగ్ కాలేజీల ఏర్పాటు, రాష్ట్రాలకు వడ్డీలేని రుణాలకోసం 13.7 లక్షల కోట్లు, 100 మౌలిక వసతుల ప్రాజెక్టులకు 75వేల కోట్లు వెచ్చిస్తున్నట్లు తదితర కేటాయింపులతో 2047లక్ష్యంగా పథకాలు రూపొందిస్తున్నట్టు బడ్జెట్లో పేర్కొన్నారు. కానీ ప్రజలు ఆశించినంతగా బడ్జెట్ కేటాయింపులు లేవు. దిగువ మధ్యతరగతి, మధ్యతరగతి వర్గాల ప్రజల ప్రయోజనాల



కోసం ఉపయోగపడే విద్య, వైద్యం, వ్యవసాయరంగంలో ఆశాజనకమైన కేటాయింపులు, నూతన పథకాల అమలు లాంటి ప్రస్తావనలేవు. కొవిడ్-19 మహమ్మారి కారణంగా పాఠశాలలు, కళాశాలలు మూసివేతకు గురైదేశవ్యాప్తంగా విద్యార్థులకు విద్యాభ్యాసం కష్టంగా ఉంది. ఆన్‌లైన్ తరగతులకు హాజరు కావడానికి కావలసిన ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్, ఇంటర్నెట్ సౌకర్యం లాంటివి లేక విద్యార్థులలో అనేక అంతరాలను పెంపొందించాయి. అలాంటి తరుణంలో ప్రభుత్వం గత రెండు ఆర్థికసంవత్సరాల్లో మొదట అనుకున్న దానికంటే తక్కువ ఖర్చుచేసింది. ఈ బడ్జెట్‌లో కూడా ప్రభుత్వవిద్యను బలోపేతం చేయడానికి బలహీనవర్గాల వారిని, మహిళలను ఉన్నత విద్యవైపు ఆకర్షించడానికి, కేంద్రం పెట్టే వ్యయం ఏమూలాకు సరిపోదు. విశ్వవిద్యాలయాలలో ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతుల లేమి, తగ్గిపోయిన పరిశోధన ఆవిష్కరణలు, నిధుల కొరతతో కొట్టుమిట్టాడుతున్నాయి. వీటిపై స్వల్ప, మధ్య ఆదాయ దేశాల్లో 1.5 శాతం ఖర్చు చేస్తే భారత్‌లో ఒకటి శాతంలోపే. ఆరోగ్యం, రక్షణ, వ్యవసాయ పరిశ్రమలలో పరిశోధన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుంటే భారతదేశంలో కోతలు విధిస్తున్నారు. ఆశ్చర్యకరంగా మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంకోసం ఈ బడ్జెట్లో కేటాయింపులు భారీగా తగ్గించబడ్డాయి. గ్రామీణ అభివృద్ధికి గతయేడాది 2,43,417 కోట్లు కేటాయించగా ఈ యేడాది రెండు లక్షల 38వేల 204 కోట్లు కేటాయించడం జరిగింది. గతంతో పోలిస్తే తగ్గింది. రాబోయే సంవత్సరానికి ఆరోగ్యంపై ప్రణాళికా వ్యయం 88,956 కోట్లకు పెరిగింది. గమనించదగ్గ విషయం ఏమిటంటే గత యేడాది సవరించిన అంచనాలు 86,606 కోట్ల కంటే 77,350 కోట్లు తక్కువగా ఉన్నాయి. ఆహార సబ్సిడీలపై గత యేడాది రెండు లక్షల 87వేల 194 కోట్లు కాగా ఈ సంవత్సరం 1,97,350 కోట్లు. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నభోజనానికి సంబంధించిన పిఎం పోషణ్‌పై గతఏడాది బడ్జెట్ అంచనాలతో పోలిస్తే ప్రణాళిక వ్యయం పెరిగిన వాస్తవానికి సవరించిన అంచనాల కంటే వెయ్యి కోట్లు తక్కువ. పిఎం కిసాన్ కోసం కేటాయింపులు గత యేడాది బడ్జెట్ అంచనాల కంటే తక్కువ. ఇలా తక్కువ ఆదాయ వర్గాల వారికి ప్రయోజనం చేకూరే రంగాలలో కేటాయింపులు తగ్గించి, అత్యధిక ఆదాయవర్గాల వారికి ప్రయోజనం చేకూర్చే విధంగా బడ్జెట్ తయారు చేయడం బాధాకరం. ఒక లక్ష 56కోట్ల రూపాయలను జిఎస్టీ కలెక్షన్స్ పేరిట వసూలు చేస్తూ, సామాన్యులు ఉపయోగించే పెట్రోల్, డీజిల్‌పై పన్నులు, గ్యాస్ ధరలు తగ్గించకపోవడం ఇబ్బందికరం. తొమ్మిదేళ్లలో తలసరి ఆదాయం రెట్టింపైదని, 1,97,000గా నమోదయిందని పేర్కొన్నారు. కానీ సగటు భారతీయుని ఆదాయం నెలకు 16,416 రూపాయలు మాత్రమే. ఈ ఆదాయం అవసరాలకు సరిపోదు. అసమానతలను తగ్గించే దిశగా బడ్జెట్ కేటాయింపులు లేవు. అదేవిధంగా నాలుగు కోట్ల మంది నిరుద్యోగులున్నారు. వారికి ఉపాధి ఉద్యోగాన్ని కల్పించే అర్బన్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ ఊసేలేదు. ఎయిర్‌పోర్టులు, పోర్టుల అభివృద్ధికి కేటాయింపులు ఉన్నాయి. కానీ సామాన్య ప్రజలువాడే ప్రజారవాణాకు, అభివృద్ధికి ఎటువంటి కేటాయింపులు లేవు. ఎప్పటిలాగే వేతన జీవులను మరిచిన బడ్జెట్. ఆదాయ పన్ను మినహాయింపు పరిమితి కోసం ఎదురుచూసిన బడ్జెట్ పద్మనాభములకు నిరాశే మిగిలింది. స్వల్పంగా పెంచి భారీఊరట పేరుతో ప్రచారం చేసుకోవడం, పాతకొత్త పన్ను విధానాలను కొనసాగిస్తూ క్రమంగా పాతపన్ను విధానాన్ని ఎత్తివేయడానికిప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు బడ్జెట్ స్పష్టంచేసింది. కొత్త పన్ను విధానంలో పన్నురాయితీ ఐదులక్షల నుండి ఏడు లక్షలకు పెంచారు. కానీ ఎలాంటి మినహాయింపులు ఉండవు. అధికాదాయ వర్గాల వారికి మాత్రమే కొంతమేరకు ఉపయోగకరం అని నిపుణులు భావిస్తున్నారు. పాతపన్ను విధానంలో రెండున్నర లక్షల నుండి మూడు లక్షల వరకు స్టాండర్డ్ డిడక్షన్ పెంచడం నామమాత్రపు చర్య. పొదుపు మొత్తాలపై రాయితీని ఒకటిన్నర లక్షలకు అలాగే కొనసాగించారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని, రైతేరాజు అని వట్టి మాటలు చెబుతున్న ప్రభుత్వం రైతు అభివృద్ధికి, సంక్షేమానికి, రైతుల ఆత్మహత్యలను అరికట్టడానికి సరైన చర్యలుచేపట్టడం లేదు. రైతు సంఘాలకు సంవత్సరం క్రితం ఇచ్చిన హామీ కనీస మద్దతు ధర చట్టంగురించి, మద్దతుధర పెంచే అంశంగురించి బడ్జెట్లో ప్రస్తావించకపోవడం రైతులను విస్మరించడమే. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తామని వెల్లడించారు. కానీ అందుకు తగ్గబడ్జెట్ కేటాయింపులు కానీ ఏర్పాట్లు కానీలేవు. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించిన శ్రీలంక ప్రభుత్వం ఆర్థికవ్యవస్థ కుప్పకూలింది. ప్రజాస్వామిక ప్రభుత్వాలు ప్రజల బాగోగులకోసం, ప్రజల అభివృద్ధి కోసం పాటుపడకుండా, వారికి అవసరమయ్యేవిధంగా బడ్జెట్ రూపొందించకుండా పెట్టుబడిదారుల కోసం, వారిని ఆకర్షించడం కోసం బడ్జెట్ రూపకల్పన చేయడం ప్రజాస్వామ్య పద్ధతులకు విరుద్ధం. ●

# సాంకేతికత మేధోసోమరితనాన్ని పెంచుతుందా?

ఐ.పి.రావు

గత ఎనిమిది దశాబ్దాల నుంచి రిసెర్చ్ పేపర్స్, పేటెంట్ రైట్స్ కోసం తాపత్రయం పడేవారి సంఖ్య తక్కువగా ఉంటుంది. దీనికి కారణం ఉన్న ఆవిష్కరణలతో పనులు నెరవేరుతున్నాయి అనే భావన చాలా మందిలో ఉద్భవించింది. దీంతో కొత్త ఆలోచనలకు, సృజనాత్మకతకు మెరుగులు పెట్టడం తగ్గించి, మేధో సోమరితనాన్ని (ఇంటలెక్చువల్ లేజినెస్) పెంచి పోషిస్తున్నారు. ఉదాహరణకు వ్యవసాయరంగంలో నూతనసాధనాలు వాడకం వల్ల ఫిజికల్ శ్రమ లేకుండా పోయింది. నూతన ఆవిష్కరణల వలన, సాధనాల వాడకం వల్ల అధిక ఉత్పత్తి జరుగుతుంది. మంచిది. కానీ ఊబకాయం తోడై, సోమరితనం ఆవహిస్తుంది. దీనికితోడు ఇటీవల పట్టణాల నుంచి పల్లెటూరి వరకు 'జంక్ ఫుడ్ బేకరి ఐటమ్స్' తినడం ఎక్కువగా ఉండుటచే స్థూలకాయ పెరుగుతుంది. అనేక అనారోగ్యాలకు గురవుతున్నారు. ఇక ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు సెల్‌ఫోన్లు, కంప్యూటర్, టాబ్, లాప్‌టాప్ వాడకం పెరిగింది. దీంతో ఆలోచనలు చేయడం మానేస్తున్నారు. ఉదాహరణకు 'రెండురెళ్లు' ఎంత అనే విషయంకూడా ఆలోచించకుండా క్యాలిక్యులేటర్ వాడుట ద్వారా తెలుపుట గమనార్హం. ఈవిధంగా టెక్నాలజీ పురోభివృద్ధి వలన మానవ మెదడుకు కనీసం ఆలోచన, విశ్లేషణ చేయ కుండా చేస్తున్నారు. ఇక ప్రపంచవ్యాప్తంగా చాలామంది సోషల్ మీడియాలో చిట్‌చాట్, అనవసర విషయాలు, ఫొటోలు చూస్తూ కాలక్షేపం చేస్తున్నారు. వీడియోగేమ్స్, ఫోర్న్‌సైట్లు, రకరకాల వెబ్‌సైట్లు చూస్తూ కాలక్షేపం చేయడం జరుగుతుంది. వాట్సాప్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఇరవై నాలుగు గంటలూ మూడు సంవత్సరాల వయస్సుగల వారి నుంచి పండు ముదుసలివరకూ కాలక్షేపం చేయడం జరుగుతుంది. మరికొందరు మత్తులో జోగుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో నూతన ఆవిష్కరణలు ఎలా వస్తాయి. మరింత శారీర, మేధో సోమరితనం పెరుగుతుంది అని గ్రహించాలి. ఇకనైనా మారండి నూతన పరిశోధనలకు మార్గం సుగమం చేయండి. అలాగే ప్రతీ అవసరత తీర్చుకోవడానికి మోటార్ సైకిళ్లు వాడుతూ శారీరక శ్రమ లేకపోవడం వల్ల స్థూలకాయం వల్లఅనేక అనారోగ్యాలకు గురవుతున్నారు. గారాబంగా పిల్లలను పెంచడంవల్ల శారీరక మానసిక అనారోగ్యాలకు గురవుతున్నారు. టివీలలో క్రీడలు చూడటానికి ప్రాధాన్యత ఇస్తున్నారు తప్పా, కనీసం చాలామంది నడవడానికి, ఆటలు ఆడటానికి ప్రయత్నాలు చేయడం లేదు. చిరుతిళ్లు తింటూ భారీకాయం పెంచుతున్నారు. ఆ కాలంలో ముఖ్యంగా యవ్వనకాలంలోనే గుండెపోటుతో కన్నుమూస్తున్నారు. 'చెస్' వంటి ఆటలు కూడా కంప్యూటర్ ద్వారా ఆడుట జరుగుతుంది. తద్వారా అప్లికేషన్ చేస్తున్నారు తప్పా ఆలోచనలు చేయడం లేదు. ఇక ఇటీవల కాలంలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ప్రముఖపాత్ర వహిస్తుంది. దీంతో చాలా మంది మేధో సోమరితనాన్ని పెంచుకొనుట ముదావహం. ఈ విధంగా రకరకాల రంగాల్లో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో ఆవిష్కరించిన పనిముట్లు, సాధనాలు చివరికి మానవ మెదడులను ఆలోచింపని బుర్రలుగా మారుతున్నాయి. కనీస పరిజ్ఞానం ఏ రంగంలోనూ లేకుండాపోయింది. అత్యంత బాధాకరమైన విషయం. ఉన్నవాటితో సర్దుకుపోవడం, లేనివాటిని దిగుమతి చేసుకుంటూ జీవితాన్ని గడిపేయడం జరుగుతుంది. ఎంజాయ్ చేద్దాం అంటూ వీక్‌ఎండ్ దినాలను గడుపుతున్నారు. అందు చేతనే రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ మూతపడుతున్నాయి. ప్రభుత్వాలు కూడా రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ కోసం నిధులు కేటాయించడం లేదు. పరిశోధన పత్రాలు, పేటెంట్ రైట్స్ కోసం అతి తక్కువస్థాయిలో నమోదు అవుతున్నాయి. ఇకనైనా పౌరులు ముఖ్యంగా యువత నూతన ఆలోచనలు చేయడం, కొత్త ఆవిష్కరణలు చేయాలి. శారీరక మానసిక సోమరితనం వీడాలి. మరెన్నో కొత్త ప్రయోగాలు, ఆలోచనల ద్వారా మేధోమథనం చేసి సరికొత్త ఆవిష్కరణలు చేసి నోబెల్ వంటి ప్రతిష్టాత్మక అవార్డులు సాధించాలి. ●

# ఓటు హక్కుపై అవగాహన అవసరం!

డాక్టర్ ఆసయ్య, ఐఐఎస్

భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్దది. ఇప్పటికి 16 సార్లు సార్వత్రిక ఎన్నికలు, రాష్ట్రాల ఎన్నికలు కాలానుగుణంగా జరుపుకొని దేశాన్ని ప్రతిష్ఠమైన ప్రజాస్వామ్య దేశంగా నిలబెట్టారు. ఓటరు చాలా శక్తిమంతుడు. తన ఇష్టాన్ని ఏ పార్టీకి ఓటు ద్వారా తెలియజేస్తాడో ఆ పార్టీ అధికారాన్ని చేపడుతుంది. భారత్‌లో నేడు 92.5కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వీరిని భారత ఎన్నికల కమిషన్ ప్రతి ఎన్నికల ముందు నమోదు చేయడం, ఆ ఓటరు లిస్టులను ఎన్నికల ముందు ప్రకటిస్తారు. ఇండియాలో రాజ్యాంగబద్ధంగా పనిచేస్తున్న సంస్థలలోఎన్నికల కమిషన్ ఒకటి. ఎన్నికల కమిషనర్ శేషన్ కాలంలో పకడ్బందీగా పని చేసింది. అనంతరం పేపరు బ్యాలట్ స్థానంలో "ఎలక్ట్రానిక్ ఓటు మిషన్" ను ప్రవేశపెట్టారు. అవి రెండుదశాబ్దాల కాలం బాగానే పనిచేశాయి. కానీ ఇటీవల కాలంలో ఇ.వి.ఎం.లను మేనేజ్ చేసి అధికార పార్టీలు తమ పబ్బం గడుపుకొంటున్నాయని విమర్శలు వస్తున్నాయి. ప్రపంచ దేశాల అన్నింటిలోను ఓటును పేపరు బ్యాలట్ పద్ధతిలో నిర్వహిస్తూ ఉంటే కేవలం భారత్‌లోనేఇంకా "ఇ.వి.ఎం" లను ఎన్నికలలో వాడడం గమనార్హం. అధికార పార్టీలకు అనుగుణంగా ఇ.వి.ఎంలను మేనేజ్ చేయడం ద్వారా మెజారిటీ సాధిస్తున్నారని ఆరోపణలు. గతంలో ఎన్నికలలో పేపరు బ్యాలట్ పద్ధతిలో జరిగినపుడు బూత్ కేప్చరింగ్, మూకుమ్మడి ఓటింగ్ జరిగేదని, ఇవిఎంలు వచ్చాక నిజాయితీగా ఓటరు ఇష్టాన్ని ప్రకటిస్తున్నాడని ప్రశంసలు వచ్చాయి. ఓటరుకు కేంద్రంలోను, రాష్ట్రంలోను వారిని ఎవరు పరిపాలించాలో 'స్వేచ్ఛ'గా నిర్ణయించుకొంటారని ప్రతీతి. కానీ ఓటర్లు అధికంగా నిరక్షరాస్యులు. చదువు లేకపోవటం వలన ఇవిఎంలను నొక్కుటలో ఓటరు ఓటు వేయడానికి సహాయపడే క్రమంలో అధికారులు ఏది బటన్ నొక్కుమంటే అదే నొక్కడం జరుగుతుంది. ఉదా: ఆంధ్రప్రదేశ్‌లో 2019 ఎన్నికలలో ఓటరుకు ఇ.వి.ఎం.లను వత్తుటలో సహాయ పడడం పేరుతో అధికారి మద్దతునిస్తున్న పార్టీకి ఇ.వి.యం. ద్వారా ఓటు నొక్కడంతో నేడు అధికార పార్టీకి 151 ఎం.ఎల్.ఏ సీట్లు వచ్చాయని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కనుక ఓటరు తన స్వంతత్రతను కాపాడుకోవటానికి బ్యాలట్ పద్ధతిని ఉపయోగించాలంటున్నారు. అంతేగాక ఇ.వి.ఎం.లను అధికార పార్టీలు ఎన్నికల అనంతరం రీప్లేస్/మార్చడం ద్వారా అధికార పార్టీ మెజారిటీని సాధించుతుందని అంటున్నారు. పార్టీలు తమ ప్రచారంతో ఓటరును ఉపయోగించుకొంటూ వారికి ఆహారపు పొట్లాలు/బిర్యాని, సారాయి, దానితో పాటు కరెన్సీనోట్ల పంపిణీ చేసి వారిని ప్రభావితం చేస్తున్నారని నిపుణులు తమ అభిప్రాయం



వ్యక్తం చేస్తున్నారు. ఇందులో చాలావరకు వాస్తవం లేకపోలేదు. సార్వత్రిక ఎన్నికలలోను, రాష్ట్రాల ఎన్నికలలోను జాతీయ, ప్రాంతీయ పార్టీలు ముమ్మరంగా తమ ఆశయాలను, అజెండాను ఓటరు ముందుంచి వారిని ప్రభావితం చేయడం కద్దు. కానీ ఓటరును కరెన్సీ నోట్ల ద్వారా ఖరీదు చేసి ఎన్నికలలో విజయం సాధించిన ఎం.పి., ఎం.ఎల్.ఏలు అవుతున్నారు. ఇది అన్ని దేశాలలో సర్వసాధారణం. అంటే ఇండియా ఎన్నికలలో వ్యాపారవేత్తలు, ధనికులు పారిశ్రామికవేత్తలు అధికంగా ఖర్చుచేసి అధికారాన్ని కొనుక్కొంటున్నారు. అంటే రాజకీయమే ఒక వ్యాపారంగా మారి ఎన్నికలపై అభ్యర్థులు ఖర్చు చేస్తూ ఖరీదుచేస్తున్నారు. గతంలో పెట్టుబడిదార్లు, ధనికులు పరోక్షంగా తమఅభ్యర్థులను గెలిపించుకొనేవారు. పార్లమెంటుకు, అసెంబ్లీలకి తమ అభ్యర్థులను పంపి, చట్టాలను చేయటంలో ప్రభావితం చూపేవారు. కానీ నేడు భారత్ ఎన్నికలలో పెట్టుబడిదారులు, ధనికులు, ప్రత్యక్షంగా ధనాన్ని ఎన్నికకు పెట్టుబడి పెట్టివారే చట్టసభలకు ప్రాతినిధ్యం వహించుట జరుగుతుంది. అంటే ధనికులే తమ డబ్బుశక్తితో ఓటర్లను కొనుగోలుచేసి తమకు అధికారాన్ని సొంతం చేసుకొంటున్నారు. ఈ ఎన్నికల ప్రక్రియలలో 'ఓటరు' పేదవాళ్లు ఎక్కువుండుట వలన ఓటరు ప్రలోభాలకు లోనవడం సహజం. ఓటరు ఓటును అమ్ముకొనుటకు తయారైనప్పుడు ఖరీదు చేసుకొనుటలో తప్పులేదు. ఓటరు తనకు పార్టీలు డబ్బు ఇవ్వలేదని బహిరంగంగా టి.వి.ల ముందుకొచ్చి అడుగుతున్నారు. మా ఊరులో అందరికీ డబ్బుయిచ్చారు. నాకు ఆ డబ్బు ఎందుకు ఇవ్వలేదు?అని ప్రశ్నిస్తున్నాడు. అంటే ఓటరు తన ఓటును డబ్బుకు అమ్ముకొనే వస్తువుగా పరిగణిస్తున్నాడు. అంటే చదువులేనితనం, అవగాహనారాహిత్యంతో తన ఓటును ఐదుసంవత్సరాలకు అమ్ముకొనేందుకు తయారవుతున్నాడు. ఒకసారి డబ్బు తీసుకొని అభ్యర్థికి ఓటువేస్తే ఐదు సంవత్సరాల వరకు ఆ గెలిచిన అభ్యర్థిని తనకు, తన ఊరుకు పనులు చేయాలని డిమాండ్ చేయలేడు. అందుకే రాష్ట్ర, కేంద్ర ఎన్నికలు ఖర్చుకోట్లకు చేరుకొంది. అంతేగాక ఓటరు తన ఓటును అమ్ముకొనుట ద్వారా అవినీతికి పాల్పడుతున్నానని తెలియక డబ్బు డిమాండ్ చేస్తున్నాడు. అంటే ఇండియాలో 'ఓటరే' అవినీతిగా మారాడు? కనుక అధికార యంత్రాంగంలో అదే అవినీతి విలయతాండవం చేస్తుందనేది వాస్తవంకాదా?అందుకే 'ఓటరు' మనస్తత్వాన్ని పార్టీలు, అభ్యర్థులు డైల్యూట్ చేసేశారు. అందుకే ఎన్నికలలో ముఖ్యంగా ఓటరు నైజం మారాలి. ఓటరు నిజాయితీగా ఓటు చేయాలి తద్వారా ఊరు, వాడ, రాష్ట్రం, దేశం బాగుపడుతుంది. అందుకోసం ఎన్నికల కమీషన్ విస్తృతంగా ఓటుహక్కు వినియోగంపై ప్రచారం చేయాలి. కానీ అది జరుగుట లేదు. ఈ నేపథ్యంలో యథారాజా తథాప్రజా గాకుండా "యథాప్రజా తథా రాజాగా" ఓటింగ్‌వ్యవస్థ నడుస్తుంది. ఈనేపథ్యంలో ఓటరు మారాలి. ఓటు చేయు పద్ధతి మారాలి. అప్పుడే వ్యవస్థలో మార్పు వస్తుంది. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

2-02Pg5:Layout 1 2/3/23 12:38 AM Page 1



# రోడ్డుపైవెళుతున్న కారుపై బోల్తాపడిన కాంక్రీట్ వాహనం
## కారులో ఉన్న తల్లీకూతుళ్లు అక్కడికక్కడే మృతి

**బెంగళూరు, ఫిబ్రవరి 2:** కాంక్రీట్‌మిక్సర్ లారీ ఒకటి అదుపు తప్పి అటుగా వెళుతున్న కారుపై బోల్తాపడటంతో కారులో ప్రయాణిస్తున్న తల్లీకూతుళ్లు



ఇద్దరూ అక్కడికక్కడే మృతిచెందారు. బెంగళూరులోని బన్నేరుఘట్టవద్ద జరిగిన ఈప్రమాదంలో కూతురును స్కూల్‌వద్ద దింపేందుకు తల్లికారులో వెళుతుండగా ఈఘటన సంభవించింది. ట్రక్కు యజమానిని గుర్తించి పోలీసులు ఆతడిని పట్టుకునేందుకు తీవ్రంగా వెతుకుతున్నారు. బళ్లారికి చెందిన సునీల్‌కుమార్,గాయత్రికుటుంబం బెంగళూరులో నివసిస్తున్నది. వీరి కుమార్తె కుమారుడు స్థానిక పాఠశాలలో చదువుతున్నారు. తండ్రే వీరిని నిత్యం స్కూలువద్ద దింపేవాడు. అయితే ఆఫీస్‌లో మీడింగ్ ఉండటంతో ఆపనిని భార్య గాయత్రికి అప్పగించాడు. కుమారుడు తన తల్లి ఇంటికి వెళ్లడంతో కూతురు సమతతోగాయత్రికారులో బయలుదేరింది. పాఠశాలకు చేరుతుండగా ఎదురుగా వస్తున్న సిమెంట్ మిక్సర్ లారీ అకస్మాత్తుగా వీరికారుపై బోల్తాపడింది. కారులో ఉన్న తల్లీకూతుళ్లు అక్కడికక్కడే విగత జీవులుగా మారారు.

వీరి మృతదేహాలు కారులో ఇరుక్కుపోవడంతో నాలుగు మొబైల్‌క్రేన్లసాయంతో వారిని బయటకు తీసారు. పోస్టుమార్టం నిమితం వారి మృతదేహాలను స్థానిక ఆసుపత్రికి తరలించారు. ప్రమాద విషయం తెలుసుకని అక్కడకు వచ్చిన మృతురాలిభర్త సునీల్‌కుమార్ భార్య కుమార్తె మృతదేహాలనుచూసి బోరున విలపించారు. తమ పదినెలల కొడుకును అత్త ఇంట్లో వదిలేయడం వల్ల బతికిపోయాడని సునీల్ చెప్పడం అక్కడున్నవారిని కంటతడిపెట్టించింది. పోలీసులు కేసునమోదుచేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. పరారీలో ఉన్న లారీ యజమానికోసం పోలీసు బృందాలు గాలిస్తున్నాయి.



# పార్లమెంటుకు అదానీ పంచాయితీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** అదానీ వ్యాపారాల్లో అవకతవకలు ఉన్నాయంటూ వచ్చిన నివేదికను అస్త్రంగా మలుచుకునే పనిలో విపక్షాలు ఉన్నాయి. దీనిపై ఎట్టి పరిస్థితుల్లోనూ చర్చ జరపాల్సిందేనని పట్టుబడుతున్నాయి. అసలు వ్యవహారం ఇంత హాట్‌గా మారినప్పటికీ కేంద్రం నిమ్మకు నీరు పెట్టినట్లు ఉండడం వివాదానికి కారణంగా మారుతోంది. అదానీ విషయంలో విపక్షాలు స్పీడు పెంచాయి. హిండెన్ బెర్గ్ నివేదిక వ్యవహారంపై కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, డిఎంకె, శివసేన, జెడియూ, ఎన్సీపీ, వామపక్షాలు సహా 13 పార్టీలు గురువారం సమావేశమయ్యాయి. పార్లమెంటులో ఈ వ్యవహారంపై ఎట్టి పరిస్థితుల్లో చర్చకు పట్టుపట్టాల్సిందేనని వారు నిర్ణయించారు. దేశంలోని చాలా మంది ఇన్వెస్టర్ల డబ్బు అదానీ గ్రూప్ కంపెనీల పతనం వల్ల నష్టపోతున్నట్లు వారు భావిస్తున్నారు. పార్లమెంట్ సమావేశం ప్రారంభం కాగానే విపక్షాలన్నీ ఒకే గొంతుకతో అదానీ అంశంపై చర్చకు డిమాండ్ చేశాయి. దీంతో లోక్‌సభ కార్యకలాపాలను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేయడం జరిగింది. దీనికి ముందు కాంగ్రెస్ నేత మల్లిఖార్జున ఖడ్గే నేతృత్వంలో జరిగిన సమావేశంలో ఎస్పీ నేత రామ్ గోపాల్ యాదవ్, ఆప్ ఎంపీ సంజయ్ సింగ్, శివసేన ఎంపీ ప్రియాంక చతుర్వేది సహా పలువురు ఎంపీలు పాల్గొన్నారు. చర్చకు అనుమతించకుండా, సభను వాయిదా వేయడంపై ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. దీంతో ఈ పోరాటాన్ని పార్లమెంట్ నుంచి వీధుల్లోకి తీసుకెళ్లాలని విపక్షాల కూటమి నిర్ణయించింది. ఈ క్రమంలో వారు విజయ్ చౌక్ వద్ద ఆందోళనకు దిగారు. ఇది దేశంలో అతిపెద్ద ఆర్థిక కుంభకోణమని, దీనిపై విచారణ జరగాల్సిందేనని కాంగ్రెస్ నేత మల్లిఖార్జున ఖడ్గే అన్నారు. కష్టపడి సంపాదించిన ప్రజల డబ్బు మునిగిపోయే ప్రమాదం ఏర్పడిందని విపక్ష నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇది తీవ్రమైన అంశమని, దీనిపై వెంటనే చర్చించాల్సిన అవసరం ఉందని వారు పట్టుబడుతున్నారు. అదానీ గ్రూప్ కంపెనీల పరిస్థితి వల్ల సామాన్యులు పెద్దఎత్తున మునిగిపోయే ప్రమాదముందని తెలిపారు. ముఖ్యంగా అదానీ కంపెనీల్లో ప్రభుత్వ రంగ బీమా సంస్థ ఎల్ఐసి పెట్టుబడులు మునిగిపోయే ప్రమాదం ఉందని, అదే జరిగితే చిన్న ఇన్వెస్టర్లకు పెద్ద షాక్ తగులుతుందని వారు అంటున్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 128, మృతి ఒకరు
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,83,023

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి2:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 128 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,83,023కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,50,519 మంది కోలుకోగా 1763 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందు తున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,741కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,158కి చేరగా,79,88,666 మంది వరకు కోలుకున్నారు. 1,48,421 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,753కి చేరింది. అందులో 67,56,975మంది కోలు కున్నారు. 71,574మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,942 చేరింది. అందులో 40,32,500 మంది కోలుకున్నారు. 40,309మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,663కి చేరింది. అందులో 35,56,580 మంది కోలుకున్నారు.

# అయోధ్య ఆలయంలో రాముడి విగ్రహం కోసం నేపాల్ నుంచి శిలలు

**లక్నో, ఫిబ్రవరి 2:** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో శ్రీరాముడి ఆలయం సిద్ధమవుతోంది. గుడి నిర్మాణానికి కావాల్సిన శిలల్ని ఎన్నో యేళ్ల కిందటే తెచ్చిపెట్టారు. వాటితో ఆలయ నిర్మాణం నిరాటంకంగా కొనసాగుతోంది. తాజాగా రాముడి విగ్రహాన్ని తయారు చేయడం కోసం నేపాల్ నుంచి



అరుదైన శాలిగ్రామ్ శిలాఖండాలను తెప్పించారు. కాళీ గండకీ నది నుంచి సేకరించిన 30 టన్నుల బరువున్న శిలల్ని ట్రక్కుల్లో నేపాల్‌లోని జనక్ పూర్ నుంచి అయోధ్యకు గురువారం తీసుకొచ్చారు. వాటికి పూజారులు, స్థానికులు ఘన స్వాగతం పలికారు. శిలల్ని పూలతో అలంకరించి ప్రత్యేక పూజలుచేశారు. రెండు భారీ శిలల్లో ఒకరు 18 టన్నులు, మరొకటి 12 టన్నుల బరువు ఉన్నాయని నేపాల్ అధికారులు వెల్లడించారు. విగ్రహాల తయారీ విషయంలో వాటికి సాంకేతికంగా, శాస్త్రీయంగా అనుమతి వచ్చినట్లు తెలిపారు. శాలిగ్రామ్ శిలలను తరలించే విషయంలో నేపాల్ మాజీ ఉప ప్రధాని బిమలేంద్ర సహకారం అందించారు. సీతమ్మ వారి జన్మస్థలంగా భావించే జనక్ పూర్‌లోనే బిమలేంద్ర పుట్టారు. నేపాల్‌లో కాళీ గండకీ అనే జలపాతం ఉంది. ఇది దామోదర్ కుండ్ నుంచి ఉద్భవించి, నదిగా మారుతుంది. గణేశ్వర్ ధామ్ గండ్కీకి ఉత్తరాన 85 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ రెండు శిలల్ని అక్కడి నుంచి తీసుకువచ్చారు. ఈ ప్రదేశం సముద్రమట్టానికి 6వేల అడుగుల ఎత్తులో ఉంది. రెండు బండరాళ్లు దాదాపు 30 టన్నులకుపైగా బరువు ఉంటాయి" అని శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ తెలిపారు. కేవలం కాళీ గండకీ నదీ తీరంలో దొరికే ఈ పవిత్రమైన శిలల్ని రాముడి విగ్రహాల తయారీలో వాడుతారని తెలుస్తోంది. వచ్చే యేడాది సంక్రాంతి నాటికి అయోధ్యలో రాముడి విగ్రహం తయారీ పూర్తి కావచ్చని చెబుతున్నారు. ఈ శాలిగ్రామ్ శిలలతోనే సీతమ్మ వారి విగ్రహం కూడా తయారు చేయనున్నట్లు అయోధ్య వర్గాలు వెల్లడించాయి.

# భర్తకు ముస్లిం మహిళ విడాకులు
## మద్రాస్ హైకోర్టు కీలక తీర్పు

**చెన్నై, ఫిబ్రవరి 2:** ముస్లిం మహిళల విడాకుల వ్యవహారంలో మద్రాస్ కోర్టు కీలక తీర్పు వెలువరించింది. షరియత్ కౌన్సిల్ వంటి ప్రైవేట్ సంస్థలకు బదులుగా కుటుంబ న్యాయస్థానాన్ని ఆశ్రయించడం ద్వారా ముస్లిం మహిళల ఖులా ద్వారా వివాహాన్ని రద్దు చేసుకునే హక్కును ఉపయోగించుకోవచ్చని మద్రాస్ హైకోర్టు పేర్కొంది. ఖులా అనేది ఇస్లాంలో ఓ మహిళ తన భర్తకు విడాకులు ఇచ్చే ఓ ప్రక్రియ. వివాహం సమయంలో భర్త నుంచి పొందిన కట్నం లేదంటే మరిదేన్నయినా కానీ తిరిగి ఇవ్వడం ద్వారా, లేదంటే ఇవ్వకుండా కూడా ఖులా ద్వారా వివాహాన్ని రద్దు చేసుకోవచ్చు. అయితే ఇందుకు జీవిత భాగస్వామి కానీ, ఖాదీ కాని అంగీకరించాల్సి ఉంటుంది. ఆ తర్వాత వారికి ఖులా ధృవీకరణ పత్రాన్ని అందిస్తారు. ఇంకా సింపుల్‌గా చెప్పాలంటే ఇది తలాక్‌కు మరో రూపం. తలాక్‌లో భర్త భార్యకు చెబితే ఖులాలో భార్య భర్తకు చెబుతుందన్నమాట. అయితే ఈ ఖులా కోసం ప్రైవేట్ సంస్థలను ఆశ్రయించకుండా నేరుగా కోర్టును ఆశ్రయించడం ద్వారా కూడా ముస్లిం మహిళ భర్త నుంచి విడాకులు పొందవచ్చని మద్రాస్ హైకోర్టు స్పష్టం చేసింది. ప్రైవేటు సంస్థలు కోర్టులు కావని, వివాదాలను పరిష్కరించే మధ్యవర్తులను కానీ కావని కోర్టు స్పష్టం చేసింది. న్యాయస్థానాలు గతంలో ఇలాంటి వాటిపై విరుచుకుపడిన విషయాన్ని ఈ సందర్భంగా కోర్టు గుర్తు చేసింది. కాబట్టి కుటుంబ న్యాయస్థానాలను ఆశ్రయించడం ద్వారా చట్టబద్ధంగా విడాకులు పొందవచ్చని పేర్కొంది. ప్రైవేటు సంస్థలు అందించే ఖులా సర్టిఫికెట్లకు ఇకపై విలువ ఉండదని జస్టిస్ సి.శరవణన్ స్పష్టం చేశారు. ఖులా సర్టిఫికెట్‌ను రద్దు చేయాలంటూ ఓ వ్యక్తి దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను విచారించిన కోర్టు ఈ మేరకు తీర్పు చెప్పింది. అందులో భాగంగా 2017లో తమిళనాడులోని తౌహీద్ జామత్ జారీ చేసిన ఖులా సర్టిఫికెట్‌ను కోర్టు రద్దు చేసింది. ఇక, తాజా కేసు విషయానికి వస్తే ఈ జంటకు 2013లో వివాహమైంది. 2015లో వీరికి మగబిడ్డ జన్మించాడు. ఆ తర్వాత మనస్పర్థల కారణంగా 2016లో భార్య పుట్టింటికి వెళ్లిపోయి అక్కడే ఉంటోంది. అనంతరం 2017లో ఖులా సర్టిఫికెట్ తీసుకుంది. దీనిపై అతడు మద్రాస్ హైకోర్టును ఆశ్రయించగా న్యాయస్థానం అతడికి అనుకూలంగా తీర్పు చెప్పింది.

# డ్రాప్‌బాక్స్ విధానంలోనే వీసా రెన్యువల్ దరఖాస్తులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** అమెరికా వీసాలను రెన్యువల్‌కోసందరఖాస్తుచేసుకునే అభ్యర్థులు తమతమ పూర్తి వివరాలనుడ్రాప్‌బాక్స్‌ద్వారానే దాఖలుచేయాలనిమెరికా కాన్సులేట్ కార్యాలయం ప్రకటించింది. వీసా రెన్యువల్ విజ్ఞప్తులను ఇకపై ఇమెయిల్ వంటి వాటిపై అనుమతించడంలేదని స్పష్టంచేసింది. ముంబయిలోని అమెరికాకాన్సులర్ చీఫ్ జాన్ బాల్లార్డ్ మాట్లాడుతూ భారత్‌లోని అమెరికా కాన్సులేట్‌కార్యాలయాలు అన్నింట్లోను 2023 సంవత్సరానికిగాను విద్యార్థులనుంచి రికార్డుస్థాయిలో దరఖాస్తులు వచ్చాయన్నారు. అమెరికా దౌత్యకార్యాలయాలకు కేవలం 1.25 లక్షల విద్యార్థి వీసాలు ఆమోదించగలమని స్పష్టంచేసారు. 2022లో అందరికీ అందాయన్నారు. ఇక 2023 సంవత్సరానికిసైతం మరింతగా విద్యార్థులు దరఖాస్తులుచేసుకునే అవకాశం ఉందని అందువల్ల మరింతగా వెసులుబాటు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. అయితే రెన్యువల్ వీసాలకోసం వచ్చే అభ్యర్థులు మాత్రం డ్రాప్‌బాక్స్ విధానాన్ని అనుసరించాలని ఇమెయిల్స్ ఇతర వ్యవస్థలను అనుమతించడంలేదని జాన్ బల్లార్డ్ స్పష్టంచేసారు.

# ఇరాన్ క్షిపణి స్థావరంపై మొస్సాద్ సీక్రెట్ ఆపరేషన్!

**తెహ్రాన్, ఫిబ్రవరి 2:** ఇరాన్‌లో ఇస్ఫహాన్ నగరంలో అత్యంత రహస్యంగా నిర్వహిస్తున్న ఓ ఆయుధ కర్మాగారం భవనంపై ఓ భారీ పేలుడు చోటు చేసుకుంది. అదే రోజు కొన్ని గంటల వ్యవధిలోనే అజర్బహార్‌లోని చమురు కేంద్రంలో భారీ మంటలు చెలరేగాయి. ఈ దాడులు ఎలా జరిగాయి? ఎవరు చేశారు? అక్కడేం ఉందనే విషయాలు వెంటనే ఇరాన్ బాహ్య ప్రపంచానికి వెల్లడించలేదు. ఇస్ఫహాన్‌లో దాడికి మూడు డ్రోన్లు వస్తే రెండింటిని కూల్చివేశామని మాత్రమే వెల్లడించింది. అమెరికాలోని పత్రికలు మాత్రం ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొస్సాద్ సైలెంట్‌గా ఈ దాడిని నిర్వహించిందని కథనాలు వెలువరించాయి. మొస్సాద్ మాత్రం ఎప్పటిలానే మౌనం వహించింది. ఈ ఘటన జరిగిన కొన్ని రోజుల తర్వాత ఇజ్రాయెల్ ఈ దాడికి పాల్పడిదంటూ ఇరాన్ గగ్గోలు పెట్టడం మొదలుపెట్టింది. ఆ దేశ అధికారిక వార్తా సంస్థ ఐఎస్ఎన్ఎ ఈ మేరకు ప్రకటించింది. తమ ప్రాథమిక దర్యాప్తులో ఈ దాడి ఇజ్రాయెల్‌పనే అని తేలిందని ఇరాన్ ఐరాస దూత అమిర్ సయీద్ ఇర్వానీ పేర్కొంటూ ఐక్యరాజ్యసమితి చీఫ్‌కు లేఖ రాశారు. దేశభద్రతను కాపాడుకునే హక్కు తమకు ఉందని ఇజ్రాయెల్ చేసే తప్పులకు అవసరమైన చోట తగినట్లు ప్రతిస్పందిస్తామని హెచ్చరికలు జారీ చేశారు. ఈ ఘటనలతో పశ్చిమాసియా నివురుగప్పిన నిప్పులా మారింది. ఇస్ఫహాన్‌లో రెండు క్షిపణి అభివృద్ధి కేంద్రాలు ఉన్నాయి. వీటితో పాటు మరో రెండు క్షిపణి సాంకేతికతకు సంబంధించిన సంస్థలు కూడా ఇక్కడి నుంచి పనిచేస్తున్నాయని లండన్‌లోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్ట్రాటజిక్ స్టడీస్ పేర్కొంది. ఈ నగరంలో మరో నాలుగు అణు ప్రయోగశాలలు కూడా నిర్వహిస్తున్నారు. తాజాగా దాడి జరిగిన ప్రదేశం ఇరాన్‌హైపర్‌సోనిక్ క్షిపణి అభివృద్ధి కేంద్రం కావచ్చని మొస్సాద్ మాజీ చీఫ్ డానీ యాటమ్ ఇజ్రాయెల్ ఆర్మీ రేడియోలో పేర్కొన్నారు. ఇరాన్ వద్ద దాదాపు 3,000 బాలిస్టిక్ క్షిపణులు ఉన్నాయని వీటిల్లో కొన్ని టెల్ అవీవ్‌ను కూడా చేరుకోగలవని ఆయన తెలిపారు. ఇరాన్ అణ్వాయుధాలు ప్రయోగించకుండా అడ్డుకోవడమే ఇజ్రాయెల్ తొలి ప్రాధాన్యం. ఇజ్రాయెల్ రెండు పనులు చేయాలి. ఇరాన్ అణ్వాయుధాల తయారీని ఆపడం, వాటిని ప్రయోగించే వ్యవస్థలు ఆ దేశానికి దక్కకుండా చేయడమని ఇంటర్నేషనల్ క్రైసిస్ గ్రూప్‌లోని డైరెక్టర్ అలీవేజ్ వివరించారు. దీనికి తోడు ఇరాన్ అభివృద్ధి చేసిన పలు రకాల ఆయుధాలను సిరియా, లెబనాన్, పాలస్తీనాకు సరఫరా చేయడం తలనొప్పిగా మారింది. ఈ



క్రమంలో ఇస్ఫహాన్‌లోని క్షిపణి కేంద్రాన్ని ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొస్సాద్ లక్ష్యంగా చేసుకుని ఉండవచ్చనే విశ్లేషణలు ఉన్నాయి. ఇస్ఫహాన్‌లోని ఆయుధ కేంద్రంపై దాడికి మూడు డ్రోన్లు రాగా వీటిల్లో రెండింటిని కూల్చివేశామని ఇరాన్ అధికారులు పేర్కొన్నారు. క్వాడ్ కాప్టర్లకు బాంబులెట్స్‌ను అమర్చి దాడి చేసినట్లు పేర్కొన్నారు. వీటిని రిమోట్ సాయంతో స్వల్పదూరం నుంచి మాత్రమే ఆపరేట్ చేయవచ్చు. కొన్ని వాణిజ్య శ్రేణి క్వాడ్‌కాప్టర్ శకలాలను కూడా ఇరాన్ టీవీలో ప్రసారం చేసింది. 2021లో ఇరాన్ సెంట్రిఫ్యూజ్ తయారీ కేంద్రంపై, 2022లో మిలిటరీ డ్రోన్ తయారీ కేంద్రంపై ఇటువంటి డ్రోన్లే దాడి చేసినట్లు టైమ్స్ ఇజ్రాయెల్ కథనంలో పేర్కొంది. కానీ ఆ ఆయుధ స్థావరంపై మూడు నుంచి నాలుగు పేలుళ్లు చోటు చేసుకున్నట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారని లండన్‌లోని ఇరాన్ ఇంటర్నేషనల్ పేర్కొంది. అంటే భారీ నష్టమే జరిగే అవకాశం ఉంది. ఈ దాడి వెనుక రష్యా, ఉక్రెయిన్ యుద్ధకోణం కూడా ఉందని పశ్చిమ దేశాల పత్రికలు కథనాలు వెలువరించాయి. ఇరాన్ నుంచి అందిన చౌకబారు షహేద్ డ్రోన్లతో మాస్కో దళాలు ఉక్రెయిన్‌పై దాడులు చేస్తున్నాయి. తాజాగా ఇరాన్ నుంచి చౌకబారు క్షిపణులు కూడా కొనుగోలు చేయాలని రష్యా యత్నిస్తున్నట్లు అమెరికా ఆరోపణలు చేస్తోంది. ఈ క్రమంలో ఇజ్రాయెల్ సాయంతో క్షిపణి కేంద్రంపై అమెరికానే దాడి చేయించిందనే ప్రచారం ఉంది. ఈ దాడి సమయంలో అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ ఇజ్రాయెల్ పర్యటనలోనే ఉండటం గమనార్హం. అంతేకాదు ఇరాన్ అణు ఒప్పందంపై ఆశలు కూడా మెల్లగా ఆవిరైపోతున్నాయి. ఈ సమయంలో జరిగే ఈ దాడులకు ఇరాన్ స్పందించి, పరిస్థితిని ఉద్రిక్తంగా మార్చడమో లేదా అమెరికా, ఐరోపా దేశాలతో అణుఒప్పందం చర్చలను కొనసాగించడమో తేల్చుకోవాల్సి ఉంటుందని ఇజ్రాయెల్ సైనిక ఇంటెలిజెన్స్ మాజీ అధికారి గ్రిన్ బెర్గ్ రేడియో ఫ్రీ యూరప్ రేడియో లిబర్టీ పత్రికకు చెప్పారు.

# నాతండ్రి తర్వాత అంతటివారు కెసిఆర్ నాకు అన్నింటా ఆయనే మార్గదర్శి: మాజీ సిఎం కుమారస్వామి



**బెంగళూరు, ఫిబ్రవరి 2:** తెలంగాణముఖ్యమంత్రి కెసిఆర్ ఖమ్మంలో నిర్వహించిన బిఆర్ఎస్ ఆవిర్భావ సభకు కర్ణాటక మాజీ సిఎం కుమారస్వామి హాజరుకాకపోవడం అందరిలో అనేక అనుమానాలను రేకెత్తించింది. ఇద్దరిమధ్య గ్యాప్ వచ్చిందన్న ప్రచారంజరిగింది. ఈవార్తలపై తాజాగా మాజీసిఎం కుమారస్వామి స్పందించారు. తన తండ్రి దేవెగౌడ తర్వాత తనకు అంతటి మార్గదర్శి కేసిఆరేనని చెప్పారు. కర్ణాటక రాయచూర్‌లోజరిగిన పంచరత్న యాత్రలో నారాయణపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే రాజేంద్రరెడ్డితో కలిసి కుమారస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకంతో తెలంగాణలో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు లభిస్తోందని చెప్పారు. కర్ణాటకలో తాము అధికారంలోకి వస్తే కెసిఆర్‌స్ఫూర్తితోపథకాలను అమలుచేస్తామని తెలిపారు. మరోవైపు ఈనెల 17న తెలంగాణ రాష్ట్రసచివాలయం ప్రారంభంరోజున బిఆర్ఎస్ పార్టీ భారీ సభను నిర్వహిస్తోంది. ఈసభకు తమిళనాడు, జార్ఖండ్ రాష్ట్రాల సిఎంలు స్టాలిన్, హేమంత్‌సోరెన్‌లతోపాటు మరికొందరు హాజరుకానున్నారు. ఈ సభకు కుమారస్వామి, బీహార్ డిప్యూటి సిఎం తేజస్వియాదవ్, జెడియు జాతీయ అధ్యక్షుడు లలన్‌సింగ్, బిఆర్ అంబేద్కర్‌మనుమడు ప్రకాశ్ అంబేద్కర్ తదితరులు హాజరవుతారని చెపుతున్నారు.

# బంగాళాఖాతంలో వాయుగుండం తమిళనాడు ప్రాంతాల్లో భారీ వర్షాలు, స్కూళ్లు, కాలేజీలు క్లోజ్

**చెన్నై, ఫిబ్రవరి 2:** శీతాకాలం ముగిసి వేసవికాలం ప్రారంభమయ్యే సమయం ఇది. కానీ తమిళనాడులోని కొన్ని జిల్లాల్లో మాత్రం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అకాల వర్షం జనజీవనాన్ని యస్తవ్యస్థంగా మార్చింది. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా తమిళనాడులోని నాగపట్నం జిల్లాలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో నాగపట్నం, తిరువరూర్ జిల్లాల్లో అధికారులు పాఠశాలలు, కాలేజీలకు సెలవు ప్రకటించారు. కాగా నైరుతి బంగాళాఖాతంలో శ్రీలంకలోని బట్టికలోవాకు 60 కిలోమీటర్ల దూరంలో, తమిళనాడులోని కరైకల్‌కు 400 కిలోమీటర్ల దూరంలో అల్పపీడనం కేంద్రీకృతమైన ఉందని భారత వాతావరణ శాఖ ప్రకటించింది. ఇది గురువారం తీరందాటే అవకాశం ఉందని తెలిపింది. ఈ క్రమంలోనే చెన్నై సహా తీర ప్రాంతాల్లోని 10 జిల్లాలకు అలెర్ట్ ప్రకటించారు అధికారులు. భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. రామేశ్వరం పాంబన్ వద్ద మూడో ప్రమాద హెచ్చరిక జారీచేశారు. ఇప్పటికే నాగపట్నంలోని పలు ప్రాంతాలు నీట మునిగాయి. ఈశాన్య ఆనుకుని ఉన్న తూర్పు భారతదేశం మినహా దేశంలోని చాలా ప్రాంతాల్లో తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వాయువ్య భారతదేశంలో చలిగాలులు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందన్నారు.

# ప్రపంచంలో 67.54కోట్లకు పెరిగిన వైరస్‌కేసులు
## 67.65 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, ఫిబ్రవరి 2:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ ఉధృతం అవుతున్నాయి. చిన్నదేశాల్లో వేరియంట్లు, ఉపవేరియంట్ల మాటున హటాత్తుగా ప్రజలకు సోకుతున్న మహమ్మారి వైరస్‌కు ఇప్పటికీ ప్రపంచం ఆందోళన చెందుతోంది. ప్రపంచ వ్యాప్తంగా గురువారం నాటికి 67.54కోట్లమందికి కరోనాసోకి వారిలో 67.65 లక్షలమంది చనిపోయారు. మరో 42వేలమందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 64.78 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.08కోట్లమందివరకూ ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.48 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 20.05 లక్షలమందిచనిపోయారు. మరో 6544 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 24.05 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.04 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.34 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 15.98 లక్షలమంది చనిపోయారు. మరో 8591 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.83కోట్లకుపైగా నమోదుకాగా మరో 34.79 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.28 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 15.29 లక్షలమంది చనిపోయారు. మరో 15,937 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.73 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.40 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తంకరోనా కేసులు 67.72 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 13.47 లక్షలమంది చనిపోయారు. మరో 10,242 మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 65.86 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5,06,156 మందిపరిస్థితి విషమించినట్లు తెలుస్తోంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా కేసులునమోదయితే వారిలో 2,58,520 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,55,580 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.39 కోట్లమందికి వైరస్‌సోకి 25,233 మందిమృత్యువాతపడ్డారు. రికవరీలు 1.37 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,44,355 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతు ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు.

# 5 డాలర్ల కరెన్సీ నోటుపై క్వీన్ ఎలిజబెత్ ఫోటో తొలగిస్తాం: ఆస్ట్రేలియా

**వైన్నా, ఫిబ్రవరి 2:** క్విన్ ఎలిజబెత్ 2 ఫోటోని తమ కరెన్సీ నోటు నుంచి తొలగించాలని ఆస్ట్రేలియా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 5 డాలర్ల నోటు నుంచి క్వీన్ ఫోటోను తీసివేసి, స్వదేశీ సంస్కృతి, చరిత్రలు ప్రతిబింబించేలా, గౌరవించేలా కొత్త డిజైన్‌ను రూపొందించనున్నట్లు ఆస్ట్రేలియా సెంట్రల్ బ్యాంకు



గురువారం ఓ ప్రకటనలో తెలిపింది. ప్రభుత్వాన్ని సంప్రదించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. 5 డాలర్ల నోటకు ఒకవైపు క్వీన్ ఎలిజబెత్ 2 ఫోటో, మరోవైపు ఆస్ట్రేలియా పార్లమెంట్ భవనం ఉంటాయి. తాజా మార్పుల్లో భాగంగా ఎలిజబెత్ ఫోటోను మాత్రమే తొలగించి, పార్లమెంట్ భవనాన్ని కొనసాగిస్తామని ఆస్ట్రేలియా సెంట్రల్ బ్యాంకు ఓ ప్రకటనలో పేర్కొంది. బ్రిటన్‌తో పాటు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ సహా ఇతర 12 కామన్వెల్త్ దేశాలకు అధిపతిగా క్వీన్ ఎలిజబెత్ ఉండేవారు. ఈ అంశంపై ఆస్ట్రేలియాలో 1999లో రెఫరెండం నిర్వహించగా, ప్రజలు రాజ్యాంగ అధినేతగా క్వీన్ ఉండాలని తీర్పునిచ్చారు. గతేడాది సెప్టెంబర్‌లో క్వీన్ ఎలిజబెత్ చనిపోయారు. దీంతో ఆస్ట్రేలియాలో రాజ్యాధినేత భవిష్యత్తు గురించి చర్చకు దారితీసింది. ప్రస్తుతం రాజ్యాంగ అధినేతగా క్వీన్ కుమారుడు చార్లెస్ 3 ఉన్నారు. కొత్త కరెన్సీ నోటు రూపకల్పన విషయంలో స్వదేశీ సంస్థలతో సంప్రదింపులు జరుపుతామన్నారు.

# కేరళ జర్నలిస్ట్ సిద్ధిక్ కప్పన్‌కు విముక్తి
## 28 నెలల తర్వాత జైలు నుంచి బయటకు

**తిరువనంతపురం, ఫిబ్రవరి 2:** కేరళకు చెందిన ప్రముఖ జర్నలిస్ట్ సిద్ధిక్ కప్పన్ ఎట్టకేలకు యుపి జైలు నుంచి విడుదలయ్యారు. యుపిలోని హత్రాస్‌లో రేప్, హత్యకు గురైన బాలిక కుటుంబాన్ని కలిసేందుకు వెళ్తున్న సమయంలో యోగి సర్కార్ అరెస్టు చేసిన ఆయన ఇన్నాళ్లూ జైల్లోనే ఉన్నారు. ఆయనపై అభియోగాల్ని కోర్టులు పలుమార్లు తప్పుబట్టాయి. ఎట్టకేలకు ఆయనకు బెయిల్ లభించినా వెంటనే విడుదల చేయలేదు. ఎట్టకేలకు ఆయనకు విముక్కి లభించింది. 2020 అక్టోబర్‌లో యుపిలోని హత్రాస్‌లో ఓ దళిత యువతిని రేప్ చేసిన కొందరు, ఆ తర్వాత ఆమెను కుటుంబసభ్యులు అడ్డుపడుతున్నా పట్టించుకోకుండా తగులబెట్టారు. దీన్ని కప్పిపుచ్చేందుకు యుపి పోలీసులు తీవ్రంగా ప్రయత్నించారు. ఆ సమయంలో ఢిల్లీలో ఉంటున్న కేరళ జర్నలిస్టు యూనియన్ నేత సిద్ధిక్ కప్పన్ వెంటనే హత్రాస్‌కు బయలుదేరారు. దీంతో విషయం తెలిసిన యుపి పోలీసులు ఆయన్ను అడ్డుకుని అరెస్టు చేశారు. అంతేకాకుండా ఆయనపై చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (ఉపా) కింద పలు కేసులు నమోదు చేశారు. ఆయనకు తీవ్రవాదుల నుంచి



నిధులు అందుతున్నట్లు ఆరోపించారు. చివరికి ఈ ఆరోపణలేవీ కోర్టుల్లో నిలబడలేదు. తాజాగా సిద్ధిక్ కప్పన్‌కు బెయిల్ లభించడంతో 28 నెలల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఆయన యుపిలోని లక్నో జైలు నుంచి విడుదలయ్యారు.

# మీ ఆశీస్సులు లేకున్నా మేం మెరుగ్గా ఉన్నాం - మమతా బెనర్జీపై విశ్వభారతి యూనివర్సిటీ విమర్శలు

**కోల్‌కతా, ఫిబ్రవరి 2:** పశ్చిమబెంగాల్‌లో విశ్వభారతి యూనివర్సిటీ భూ వివాదం ముదురుతోంది. వర్సిటీ భూమికి సంబంధించిన యాజమాన్య హక్కుపత్రాలను నోబెల్ అవార్డు గ్రహీత అమర్త్యసేన్‌కు పశ్చిమ బెంగాల్ సిఎం మమతా బెనర్జీ అందించడం విమర్శలకు దారి తీసింది. ఈ నేపథ్యంలోనే మమతపై విశ్వభారతి యూనివర్సిటీ తీవ్ర విమర్శలు చేసింది. విశ్వభారతి ఓ సెంట్రల్ యూనివర్సిటీ. మీ ఆశీస్సులు లేకున్నా మేం మెరుగ్గా ఉన్నాం. ఎందుకంటే మేం ప్రధాన మంత్రి మార్గదర్శకంలో ఉన్నాం అని ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ ప్రకటనపై విశ్వభారతి అధికారి ప్రతినిధి మహువా బెనర్జీ సంతకం ఉంది. చెవులతో చూడటం ఆపేసి మెదడును ఉపయోగించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నాం. మీ అభిమాన శిష్యుడు ప్రస్తుతం జైలులో మగ్గుతున్నాడు అని పేర్కొంది.

## మారుమూల గిరిజన గ్రామాల్లో ఐటిడిఏ పిఓ సుడిగాలి పర్యటన

### కాలి నడకన ఎనిమిది కిలో మీటర్ల పర్యటన -మౌళిక సదుపాయాలు కల్పనకు చర్యలు



పాడేరు/జి.మాడుగుల ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

మారుమూల గిరిజన గ్రామాల్లో ఐటిడిఏ పిఓ రోణంకి గోపాలక్రిష్ణ సుడిగాలి పర్యటిన చేశారు. జి.మాడుగుల, రావికమతం మండలాల సరిహద్దులో ఉన్న నేరేడుబంద, పెదగరువు, అజేయపురం, జీలుగులోవ గ్రామాల్లో గురు వారం పర్యటించారు. కాలి నడకన ఎనిమిది కిలోమీటర్లు ప్రయాణించి గ్రామాలకు చేరుకుని గిరిజన సమస్యలను అడిగి తెలుసుకుని సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపడతామని చెప్పారు. నేరేడు బంద గ్రామానికి గ్రావిటీ పథకం మంజూరు చేస్తామని పిఓ చెప్పారు. సెదగరువు గ్రామంలో అటవీ హక్కుపత్రాలు, పం పిణీ భూ సమస్యలను గ్రామస్తులు పిఓ దృష్టికి తేవడంతో వెంటనే పరిష్కరించాలని రావికమతం తహ శీల్దారును ఆదేశించారు. గ్రామానికి విద్యుత్తు సదుపాయం, ఉపాధిపనులు కల్పించాలని గ్రామస్తులు కోరగా తగిన చర్యలు చేపట్టాలని రావికమతం ఎంపిడిఓను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడి ఓ.వెంకన్నబాబు, తహశీల్దార్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం డిగ్రీ కళాశాలకు మొక్కలు అందజేత

నర్సీపట్నం ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



నర్సీపట్నం డిగ్రీ కళాశాల ఆవరణలో మొక్కలు బాగా పెరిగి ఎంతో ఆహ్లాదకరంగా పచ్చదనంగా కనిపిస్తుంది. ఈ మేరకు గురువారం మాకవరపాలెం మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన సాయానికి పది రూపాయలు వ్యవస్థాపకులు జి.నూక రాజు మాస్టారు తనవంతు సహాయంగా 93 మొక్కలను కళాశా లకు విరాళంగా అందజేశారు. ఈ మొక్కలను కళాశాల ఆవరణలో నాటారు. నూకరాజు మాస్టారును కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్.రాజు ఆధ్వర్యంలో అధ్యాపక బృందం విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు చేసే నాధుడే లేక రైతులు ఇబ్బందులు

### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జి సూర్యచంద్ర



నర్సీపట్నం ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేసే నాధుడే లేక కల్లాల్లోనే ధాన్యం ఉండిపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజక వర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర పేర్కొన్నారు. గురు వారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. రైతుల వద్ద పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసిన పరిస్థితి లేదన్నారు. ఇప్పటి వరకు కేవలం 20 శాతం మాత్రమే ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. మిగిలిన 80 శాతం మంది రైతుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ నెల 15వ తేదీ వరకు ధాన్యం కొనుగోలు చేస్తామని అధికారులు ప్రకటనలు చేస్తునప్పటికీ ఆ దిశగా ఎక్కడా కొనుగోళ్లు జరగడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, కొత్తకోట శ్రీరామశేఖర్, గొలుగొండ మండల సీనియర్ నాయకులు రేగుబల్ల శివ, నాతవరం మండల నాయకులు వేగిశెట్టి శ్రీనివాస్, సలాపా కృష్ణ, సాలాదుల ప్రసాద్, బైన మురళీ, పరవాడ లోవ పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్ పోటీల్లో బొంతు మౌనికకు గోల్డ్ మెడల్

నర్సీపట్నం ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



గత మూడు రోజుల నుండి రాజమండ్రిలో జరుగుతున్న 66వ ఏపి స్టేట్ స్కూల్ గేమ్స్ అండర్-17 బాలికల్లో నర్సీపట్నం నింజాస్ అకా డమీ బాక్సర్ బొంతు మౌనిక 75 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించింది. ఈమెకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు మెడల్ అంద జేశారు. కృష్ణా, గుంటూరు, అనంతపురం జిల్లాలతో ఆడి ఆర్ఎస్సీ నాకౌట్ విజేతగా నిలిచి గెలుపొందిందని శాప్ కోచ్ అబ్బు తెలిపారు. ఈమె విజయం పట్ల అకాడమీ డైరెక్టర్, విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

## రేవాళ్లపాలెం తదితర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

పోలాకి శ్రీనివాసురావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం, సూచనల మేరకు శుక్రవారం ఉదయం 9గం. నుండి మధ్యాహ్నం 3గం.ల వరకు 11కెవి రేవాళ్ళపాలెం ఫీడర్, 11కెవి ఎన్టీఆర్ కాలనీ ఫీడర్ మరమ్మత్తుల నిమిత్తం వల్లినగర్, మధురవాడ హైస్కూల్ ఏరియా, రేవాళ్ళపాలెం విలేజ్, రేవాళ్ళపాలెం పోలీస్స్టేషన్ బక్కన్నపాలెం 100 ఫీట్ రోడ్, కె-1, కె-2, కె-3 కాలనీ, బక్కన్న పాలెం విలేజ్, బక్కన్న పాలెం పోలీస్ బెటాలియన్ ఏరియా, ఎన్టీఆర్ కాలనీ, రైల్వే లేఔట్, లచ్చిరాజు లేఔట్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడునని ఎ.కిరణ్కుమార్ డిప్యూటీ ఎగ్జి క్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్- సబ్ డివిజన్, మధురవాడ తెలిపారు.

## ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి

పీఎం పాలెం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు బుచ్చిరాజుపాలెం, శివనగర్ పట్టణ ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి సమీక్ష చేశారు. ఈ సమీక్ష లో గర్భిణులను గుర్తించి వారికి బర్త్ ప్లానింగ్ గురించి తెలియ జేయాలని ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. హై రిస్క్ గర్భిణులను గుర్తిం చి వారికి ప్రయాణ సదుపాయం కల్పించాలని ఆర్సిహెచ్ పోర్టల్లో నమోదు చేయాలని ఎర్లీ రిజిస్ట్రేషన్ చేయాలని ఎన్సిడి సర్వే చేయించాలని వైద్యాధి కారి సూచించారు. ప్రసవాలను ప్రభుత్వ ఆసుపత్రులలో చేసుకునే విధం గా అవగాహన కల్పించాలని, ప్రసవానంతరం సేవలు అందించేలా చర్య లు తీసుకోవాలని వైద్యాధికారులు, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం 4గం.కు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో మాతృ మరణాలపై సమీక్షా సమావేశం నిర్వ హించారు. కణితి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఒక మాతృ మరణం జరిగిందని ఇక ముందు ఇటువంటి మరణాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత వైద్యాధికారులను, ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. డా.ఎస్.జీవనరాణి, డా.వై.ఎల్.ఎన్.రావు, డా.బి.ఉమావతి, బి.జ్యోతి పాల్గొన్నారు.

## పాడేరు ఐటీడీఏ పీవోను ప్రభుత్వం సరెండర్ చేయాలి

### ఎస్టీ కమిషన్ చైర్మన్ డా.కుంభ రవిబాబుకి ప్రజా సంఘాల ఐక్యవేదిక ఫిర్యాదు

పాడేరు, ఫిబ్రవరి2, ప్రభాతవార్త



గిరిజన వ్యతిరేకైనా పాడేరు ఐటిడిఏ పీవో రోణంకి గోపాల కృష్ణను తక్షణమే ప్రభుత్వం సరెండర్ చేయాలని, విద్యా ర్థుల వరస మరణాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, ఆశ్రమాలలో హెల్త్ అసిస్టెంట్లను నియమిం చాలని ఎస్టీ కమిషన్ చైర్మన్ డా.కుంభ రవిబాబుకు ప్రజా సంఘాల ఐక్యవేదిక ఫిర్యాదు చేసింది. పాడేరులో పర్యటనకు వచ్చిన కమిషన్ చైర్మన్ డా.కుంభా రవిబాబును పాడేరు పిఎంఆర్సిలో భవనంలో డా.రవిబాబు కలిసి ఫిర్యాదు చేశారు. ఎస్టీ కమిషన్ చైర్మన్ రవిబాబుతో ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ కూడా రాధాకృష్ణ, ప్రభుదాస్ మాట్లాడుతూ విద్యార్థుల వరస మరణాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, ఆశ్రమ పాఠశాలల్లో హెల్త్ అసిస్టెంట్లు నియమించాలని ఆశ్రమాల్లో హెల్త్ అసిస్టెంట్ లేకపోవడం వల్లనే విద్యార్థుల వరస మరణాలు జరుగు తుందని, గిరిజన వ్యతిరేకైనా పాడేరు ఐటిడిఏ పీవో రోణంకి గోపాలకృష్ణను ప్రభు త్వం తక్షణమే సరెండర్ చేయాలని, ఆశ్రమాల్లో ఖాళీలు భర్తీచేయకుండా రద్దు చేయాలని, పెదబయలు మం డల తహశీల్దార్ మృతిపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణకు ఆదేశించాలని ఎస్టీ కమిషన్ చైర్మన్ డా. కుంభ రవిబాబుకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు, కంబిడి లకుమారు, ముమ్మల లక్ష్మణరావు, లక్ష్మీ, పాల్గొన్నారు.

## జాతీయ త్రోబాల్ క్రీడలకు ఎంపికైన సెంటెన్స్ విద్యార్థి జె.మత్స్యరాజు

పాడేరు, ఫిబ్రవరి2,ప్రభాతవార్త



స్థానిక సెంటెన్స్ పాఠశాలలో చదువుతున్న అండర్-14 స్థాయిలో త్రో బాల్ పోటీలలో గత నెల 27 నుండి 29 తేదీ వరకు కర్నూల్లో జరిగిన క్రీడా పోటీల్లో అల్లూరి జిల్లా పెదబయలు సెంటెన్స్ విద్యార్థులు పాల్గొ న్నా తమ పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థి జె.మత్స్య రాజు త్రో బాల్లో రాష్ట్ర స్థాయి అండర్-14 జట్టులో మంచి నైపుణ్యం కనబర చగా జాతీయ జట్టులో ఆడటానికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సిస్టర్ షరా గురువారం విలేకరులకు తెలిపారు. రాష్ట్ర జాతీయ క్రీడలలో ఎంపికైన విద్యార్థి కృషికి తమ పాఠ శాల వ్యాయామ ఉపాధ్యాయుడు రాజు కృషి ఎంతో ఉందని సిబ్బంది విద్యార్థులు అభినందించారు.

## ఉపాధ్యాయ అవతారం ఎత్తిన అల్లూరి డిఈఓ

పాడేరు, ఫిబ్రవరి2,ప్రభాతవార్త



పెదబయలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పాడేరు జిల్లా విద్యాశాఖ అధికారి డా.ఎమ్.రమేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డ్ పరిశీలన అనంతరం పదవతరగతి గదిలో వెళ్లి విద్యార్థుల నైపుణ్యాలను పరిశీలించి గణిత అంశంపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న జగనన్న కిట్స్ టాబ్స్ డిఈఓ తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు నుంచి టీచింగ్ డైరీ లెసన్ ప్లాన్ ఎఫ్ఏ 1,2 ఎస్ఏ 1 పరీక్ష పేపర్స్ విద్యార్థులు వ్రాసిన జవాబుల పత్రంలో విద్యార్థులకు వచ్చిన మార్కులు పిఎంఆర్లో సరి పోల్చారు. ముఖ్యంగా పదవతరగతి విద్యార్థుల మార్కుల గ్రేడ్ పరి శీలించి. సెంట్ పర్సెంటేజ్ ఫలితాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రధాన ఉపాధ్యాయులకు ఆయన ఆదేశించారు. హెచ్ఎం కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## ట్రైకార్ చైర్మన్ బుల్లిబాబుని పరామర్శించిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డా.కుంభా రవిబాబు

పాడేరు, ఫిబ్రవరి2,ప్రభాతవార్త



ఇటీవల మాతృమూర్తి శతక కొండమ్మ కోల్పోయి విషాదంలో ఉన్న రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ సతక బుల్లి బాబుని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డా.కుంభా రవిబాబు పరామర్శించి సంతాప సానుభూతి తెలి యజేశారు. గురువారం అల్లూరి జిల్లా పాడేరు మండలం సుకూరుపుట్టు గ్రామానికి ఛైర్మన్ డా.కుంభా రవిబాబు వెళ్లి చైర్మన్ సతక బుల్లిబాబుతో పాటు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డా.కుంభా రవిబాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్ తమర్భ డా.నరసింగరావు, ఎస్టీ కమిషన్ సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వరరాజు, కొర్రా రామలక్ష్మి, జల్లిపల్లి మూర్తి, మార్కెట్ యార్డ్ చైర్మన్ టి.సూరిబాబు, బిఎస్ఎన్ఎల్ అడ్వైజరీ మెం బర్ ముదిలి త్రినాధ్, మాజీ జడ్పిటిసి కొర్రా కాసు లమ్మ, సర్పంచులు రేగం రమేష్, వెంకటరావు, మాజీ సర్పంచులు పాంగి చిన్నరావు, హెచ్బి అప్పల రాజు, మాజీ ఎంపిటిసి చందు, వైఎస్సార్సీపీ నాయకులు మూర్తి, కూడ సురేష్ కుమార్, కిముడు విశ్వ, కూడా సింహాచలం, పాంగి పరశురాం, కూడ సుబ్రహ్మ ణ్యం, సుభాష్ చంద్ర, నానిబాబు, హెచ్బి రాము నాయుడు, వంతాల గురునాయుడు పాల్గొన్నారు.

## విశాఖ వాసుల మనోభావాలు దెబ్బతినేలా ప్రభుత్వ నిర్ణయం

### -టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

జిల్లాలో ఉండే విలువైన ఆస్తులే టార్గెట్గా వైకాపా నాయకులు పావులు కదుపు తున్నారని, జిల్లా వాసుల మనోభావాలు దెబ్బతినేలా వారి పాలన సాగుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. జిల్లా ప్రజల గుండె చప్పుడు అయిన ముడసర్లోవ పార్క్ను పిపిపి పద్ధతుల్లో ప్రైవేటీకరణ చేయడం స్థానిక ప్రజల మనోభావాలు దెబ్బతీయడమేనని గంటా నూక రాజు అన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత ఎటువంటి అభివృద్ధి చేయకపోయినా ప్రభుత్వ విలువైన ఆస్తులను అప్పనంగా ప్రైవేటు వ్యక్తులకు, సంస్థలకు అప్పగించడంలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని అన్నారు. 280 ఎకరాల్లో విస్తరించి సుమారుగా రూ.5 వేల కోట్ల విలువచేసే ముడ సర్లోవ పార్క్ జిల్లా ప్రజల గుండె చప్పుడని అన్నారు. పిల్లలు దగ్గర నుండి మహిళలు, వృద్ధులకు ఎంతో ఆహ్లాదాన్ని అందించే పార్క్ ను పిపిపి పద్ధతుల్లో ప్రైవేటు సంస్థలకు అభివృద్ధికి ఇస్తున్నామని ప్రభుత్వం చెప్పడం సిగ్గుచేటని అన్నారు. స్థానికుల ఆలోచన విధానంతో ప్రభుత్వానికి సంబంధం లేదా జిల్లాలో ఎందుకు ఇంత గందరగోళం సృష్టిస్తున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ముడసర్లోవ పార్క్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని నిలిపివేయాలని, అలా కాని పక్షంలో ప్రజల మనోభావాలు దెబ్బతిని వారే స్వచ్ఛందంగా తిరుగుబాటు చేసే సమయం వస్తుందని గంటా నూకరాజు హెచ్చరించారు.

## భీమిలిలో ఏడు ప్రధాన రోడ్డులు అభివృద్ధి : భీమిలి జీవీఎంసీ ఎ.సి.పి.

భీమునిపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



భీమిలి జీవీఎంసీ పరిధిలో 37 మాస్టర్ ప్లాన్ రోడ్లు ఉండగా అందులో ఏడు రోడ్లను అభివృద్ధి చేసేందుకు సిద్ధం చేస్తున్నామని భీమిలి జీవీఎంసీ ఎ.సి.పి. శ్రీనివాసరావు చెప్పారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ భీమిలి నుంచి వై.జంక్షన్ రోడ్డు పోలీస్ స్టేషన్ నుంచి జె.వి.అగ్రహారం వరకు 100 అడుగులు, జె.వి. అగ్రహారం నుండి వై.జంక్షన్ వరకు 200 అడుగులు వెడల్పు చేస్తామన్నారు. భీమిలి నుంచి తగరపువలస రోడ్డు 80 అడుగులు అని చెప్పారు. పోలీస్స్టేషన్ నుంచి బ్యాంక్ రోడ్డు ఎస్.ఒ.ఎస్. వరకు 60 అడుగులు, జిల్లా పరిషత్ గెస్ట్ హౌస్ నుంచి బీచ్ రోడ్డు స్టేట్ బ్యాంక్ వరకు 60 అడుగులు, ఎం.ఆర్.ఓ. కార్యాలయం నుంచి గంటస్తంభం వరకు 60 అడు గులు, పోలీస్ స్టేషన్ నుంచి గంటస్తంభం వరకు 60 అడుగులు, కాపులుప్పాడు నుంచి బోయపాలెం వరకు 100 అడుగులు వెడల్పుచేసేందుకు ప్రతిపాదనలు చేశామన్నారు. మాస్టర్ ప్లాన్లో ఏడు రోడ్లను మొదటి దశలో విస్తరణ చేసి పౌరులకు సౌకర్యం కల్పించేందుకు రోడ్డు పనులు చేపడతామన్నారు. భీమి లి సాగర సంగం తీరం సుందరంగా తీర్చిదిద్దేందుకు వెహికల్ పార్కింగ్ ఒకవైపు ఏర్పాటు చేసి దుకాణా లు రోడ్డు మీద కాకుండా వెనక్కి పంపించి బీచ్ రోడ్డును సందర్శకులు తిరిగేందుకు వీలుగా చేస్తామని ఎ.సి.పి. శ్రీనివాసరావు చెప్పారు. ముందుగా బీచ్ రోడ్డు విస్తరణకు సహకరించాలన్నారు. విశాఖపట్నం నుంచి భోగాపురం విమానాశ్రయం వరకు 200 అడుగుల రోడ్డు చేపట్టేందుకు సిద్ధమైందన్నారు.

## పది విద్యార్థుల ఇంటికి సందర్శన



నక్కపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

మండలంలో ఉపమాక శివారు సారిపల్లిపాలెంలో గురువారం పదవతరగతి విద్యార్థుల ఇండ్లకు స్థానిక మండల విద్యా శాఖాధికారి డి.వి.డి.ప్రసాద్, నక్కపల్లి హైస్కూల్ ఉపాధ్యాయు డు ఎన్.వి.ఎస్.ఆచార్యులు సందర్శించారు. ముందుగా విద్యా ర్థులు తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రతీరోజూ ఇండ్లవద్ద వారు చదువుతున్న తీరుపై ఆరా తీశారు. పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో వారిని పాఠశాలలో చెప్పిన అంశాలను చదివించాలన్నారు. టీవీలకు దూరంగా ఉంచాలని, చదివిన అంశాన్ని ఎక్కువగా రాయించా లని అన్నారు. గ్రామంలో యువకులు, ఉత్సాహవంతులు ముందుకు వచ్చి స్టడీ సెంటరును ఏర్పాటు చేసేవిధంగా ఆలోచన చేయాలన్నారు. ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు గ్రామాలకు రాత్రివేళ సందర్శించి ఆయా గ్రామాలలో స్టడీ సెంటరు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్న తీరు అభినందనీయ మని పేర్కొన్నారు. అనంతరం ఎనిమిదవ తరగతి విద్యార్థులు బైజూస్ ట్యాబ్లను వారి ఇండ్లకు వెళ్ళి వాటిని ఎలా ఉపయోగిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. తరగతిలో పాఠ్యాంశాలతో పాటు బైజూస్ కం టెంట్ను ప్రతీరోజు అనుసరిస్తే విద్యార్థులు ఉన్నతమైన జ్ఞానాన్ని పొంది ఉన్నతంగా ఉంటారని ఆయన అన్నారు. ఈయనతోపాటు నక్కపల్లి హైస్కూల్ ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం సిబ్బందితో ఎంపీడీవో సమావేశం

గూడెంకొత్తవీధి జనవరి 2 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఉపాధి హామీ పథకం సిబ్బందితో ఎంపీడీవో ఉమా మహేశ్వరరావు సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ పథకం పనులలో లేబర్ టార్గెట్ ప్రతిరోజు రూ.10వేలు ఇవ్వడం జరిగిందని వాటి టార్గెట్ పూర్త య్యేలాగా ఉపాధి హామీ పథకం సిబ్బంది చొరవ చూ పాలని ఎన్ఆర్ఈజీఎస్ కూలీలకు ఆదర్ సిడింగ్ పూర్తిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రాంప్రసాద్, ఈవోపీఆర్డి పాపారావు, ఎన్ఆర్ఈజీఎస్ టిఏలు కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మచే సౌందర్యలహరి ప్రవచనా మహోత్సవాలు



మాధవధార, ఫిబ్రవరి,2 ప్రభాతవార్త

శ్రీమాతా భక్త బృందం ఆధ్వర్యంలో సమన్వయ సరస్వతి బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మచే శ్రీ పంచాయతన యాగ పూర్వక సౌందర్యలహరి ప్రవచన మహో త్సవాలను స్థానిక ఎంవిపి కాలనీ, సెక్టార్ 6లోని ఎబిసి పార్కులో ఈ నెల 4నుండి 12వ తేది వరకు ప్రతి రోజు సాయంత్రం 630ని.ల నుండి 8.30ని.వరకు నిర్వహి స్తున్నట్లు నిర్వాహకులు వి.వి.ఆదినారాయణ మూర్తి, దొంతకుర్తి శ్రీనివాస్ తెలియ జేశారు. జ్యోతిషాచార్య ఎం.ఆర్.ఎల్.రావు శిష్యులు కందాళ వేంకట సత్యశ్యామ్, అరుణగాయత్రీ దంపతుల ప్రధానపర్యవేక్షణలో గురుదేవులు శ్రీమాన్ కులపతి ఎక్కిరాల కృష్ణమాచార్య (మాస్టర్ ఇ.కె) దివ్యాశీస్సులతో పంచరాత్ర ఆగమ నిష్ణాతులు పీసపాటి శ్రీనివాస అప్పలాచార్య పర్య వేక్షణలో భద్రం సంక్షేమ భవన ప్రాంగణంలో ఉదయం 8గం.నుండి మధ్యాహ్నం 1గంట వరకు యాగా ది క్రతువులతో బాటుగా ప్రత్యేక విశేష పూజలను, అలాగే సాయంత్రం 5.30ని. నుండి 6.15ని. వరకు ప్రత్యేక సంగీత విభావరి కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ వేడుకల్లో ఆంధ్రా యూనివర్సిటీ రిజి స్ట్రార్ ప్రొఫెసర్ డా.వి.కృష్ణమోహన్, డెక్కన్ ఫెల్లో అలాయ్స్ అధినేత శివరామరాజు, శ్రీ వంశీ క్లాత్ షోరూమ్ అధినేతలు డబ్ల్యు.భాస్కర్ రావు, డబ్ల్యు.పాపారావు మాస్టర్ ఇ.కె జనకులం - శ్రీవారి సేవా బృందం కో-ఆర్డినేటర్ సిహెచ్ శ్రీనివాసరాజు, వాకర్స్ ఇంటర్నేషనల్ చైర్పర్సన్ వంశీ చింతలపాటి, డిస్ట్రిక్ట్ గవర్నర్ యు.శుభ తదితరులు పాల్గొననున్నారు. అత్యంత ఘనంగా జరిగే ఈ ప్రవచనా మహో త్సవాలలో, యాగాది క్రతువులలో భక్తులంతా పాల్గొని విజయవంతం చేయవలసినదిగా ప్రధాన పర్య వేక్షక దంపతులు కందాళ వేంకట సత్యశ్యామ్, అరుణగాయత్రీలు కోరారు.

## ఘనంగా సీతారామాంజనేయ తీర్థం

మాడుగుల ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



చీడికాడ మండలం వీరభద్రపేటలో శ్రీ సీతా రామాంజనేయ స్వామి వారి తీర్థ మహోత్సవం గురువారం ఘనంగా జరిగింది. గ్రామస్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీక రించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నియో జకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు పాల్గొనీ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఎద్దుల బండ్ల పోటీలను పైలా జెండా ఊపి ప్రారంభించారు. ఈ ఎడ్ల బండ్ల పోటీల నిర్వహణకు పైలా తనవంతుగా రూ.15 వేలు విరాళంగా అందజేశారు. పోటీల అనంతరం పైలా ప్రసాదరావు చేతుల మీద మొదటి బహుమతి విజేతకు ప్రైజ్ అందజేశారు. సర్పంచ్ వంటాకుల నరసింహమూర్తి, రెడ్డి శ్రీనివాస్, పల్లి భాస్కరరావు, వంటాకు కుమార్ నాయుడు, పల్లి రాజబాబు, సబ్బవరపు మంగునాయుడు, సీరంరెడ్డి సన్యాసి నాయుడు, బట్టి శ్రీహరి, జమ్మల అప్పారావు, బండారు నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాకానీ నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

మాధవధార, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

కాకానీ నగర్ 11 కెవి విద్యుత్ ఫీడర్లో మరమ్మత్తు పనులను నిర్వహిస్తున్నందున శుక్రవారం 3న ఉదయం 10గం. నుంచి మధ్యాహ్నం 2గం. వరకు సాకేతపురం, రెల్లి వీధి, వినోద్ నగర్, విమాన్ నగర్, కాకానీ నగర్, ఎన్ఎడి ప్రాంతాల్లో ఏపీఈపీడిసిఎల్ జోన్-2 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.కె.నాయుడు తెలిపారు.

## సహకార పదవీకాలం పొడిగింపుపై ధన్యవాదాలు

అడుగుల ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



సహకార సంఘాల అధ్యక్షులు పదవీకాలం మరో ఆరుమాసాలు పొడి గింపు పట్ల త్రిసభ్య కమిటీలు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. దాని లో భాగంగానే గురువారం మాడుగుల సహకార సంఘం అధ్యక్షుడు పెరు మాళ్ళ వెంకటరావు గురువారం ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయు డునీ తారువా క్యాంపు కార్యాలయంలో కలిసి ధన్యవాదాలు తెలియజేస్తూ పుష్ప గుచ్ఛం అందజేసి సాలువతో సత్కరించారు. గత 18 మాసాలుగా ప్రభుత్వం తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నెరవేరుస్తూ రైతు లకు తగు సేవలు అందించడానికి అవకాశం కల్పించినందుకు ఆయన ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తమ పదవీ కాలాన్ని మరో ఆరు మాసాలు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఆయన ముఖ్యమంత్రికి ఉపముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తూ అవకాశం ఉన్నంత వరకు రైతు లకు తగు సేవలు అందించడానికి కృషి చేస్తామని చెప్పారు. ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. కాగా మాడుగుల సహకార సంఘం అధ్యక్షుడుగా పి.వెంక ట్రావు, సభ్యులుగా పాతరపల్లి వెంకట రమణ, గండి సుభద్రలను మరో ఆరు మాసాలు పొడిగిస్తూ ప్రభు త్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా అప్పు వున్న ప్రతి ఒక్కరు పాన్ కార్డు సంఘానికి అందజేయాలని సహకార సంఘం అధ్యక్షుడు పి.వెంకట్రావు రైతులకు విజ్ఞప్తి చేశారు.

## నవధాన్యాలపై అవగాహన



మాడుగుల ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా మాడుగుల మండలం చింతలూరు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ సిబ్బంది గురువారం నవధాన్యాలపై అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. నవధాన్యాలు అయిన పప్పు దిను సులు, చిరుధాన్యాలు, నూనె గింజలు, పచ్చిరొట్ట, ఎరువులు సుగంధ ద్రవ్యాలు, ఆకుకూర వంటి నవధా న్యాలు వేయటం వలన భూమిలోని జీవవైవిద్యం పెరిగి సూక్ష్మజీవుల వృద్ధి చెందుతాయనీ సిబ్బంది వివరించారు. తద్వారా భూసారం పెరుగుతుందనీ, ప్రకృతి వ్యవసాయం చేయటం వలన తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి వస్తుందన్నారు. నవధాన్యాలు ఒక ఎకరానికి 12 నుంచి 15 కేజీల వరకు వేసుకోవాలని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో చింతలూరు సర్పంచ్ కే కళ్యాణ్ రాజు, ఎంటి కే రాము ఎల్వన్ ఎల్టూలు ఐసిఆర్పిలు, రైతులు పాల్గొన్నారు.

## కేజీపురంలో ఎల్పీసీలు పంపిణీ

మాడుగుల ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



జగనన్న గృహ నిర్మాణ పథంలో భాగంగా సొంత స్థలాలు ఉన్నవారికి ఇల్లు మంజూరు చేసిన ప్రభుత్వం లబ్ధిదారుల కు ఎల్పిసిలు మంజూరు చేశారు. కేజపురం గ్రామంలో మొత్తం 143 మందికి సొంత స్థలం ఉండగా వారందరికీ గృహాలు మంజూరు చేశారు. అయితే వారిలో 73 మందికి గురువారం తాహసిల్దార్ పివి రత్నం ఆధ్వర్యంలో ఎల్పిసిలు పంపిణీ చేశారు. మిగిలిన వారికి కూడా త్వరలో ఎల్పీజీలు అందజేయడం జరుగుతుందినీ చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జామి రమణబాబు, సహకార సంఘ అధ్యక్షుడు కాళ్ల రాము, మండల వైసిపి ఉపాధ్యక్షుడు, సచివాలయ కన్వీనర్ అయిన కాల్ అప్పలనాయుడు, గృహ నిర్మాణ శాఖ ఏఈ ఎల్ సత్యనారాయణ, విఆర్ఓ కాలింగ రామనాయుడు తదితరులు పాల్గొన్నారు. అయితే ఎల్పీసీలు పొందలేని వారు కూడా ఇల్లు నిర్మాణాలు ప్రారంభించాలని సూచించారు.

## అవినీతి రహిత పాలన ద్వారా సమస్యలు పరిష్కారం



మాడుగుల ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

ప్రజలకు అవినీతి రహిత పాలన అందిస్తూ సకాలంలో సమస్యలు పరిష్కారానికి చర్య లు తీసుకుంటున్నామని ఎంపీపీ వి రామ ధర్మజ చెప్పారు. గత ప్రభుత్వ విధానాల వలె కాకుండా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లో ఇంటి వద్ద కే పాలన సాగించి అవినీతి కి ఆస్కారం లేని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. గురువారం మాడుగుల మం డల పరిషత్ కార్యాలయం సమావేశం మందిరంలో గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రభుత్వ విధానాలపై మాట్లాడారు. నేడు అర్హులైన అం దరకు ఇల్లు ఇళ్ల స్థలాలు పెన్షన్లు ఇతర సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నామని ఏ ఒక్కరి దగ్గర ఎవరు కూడా పైసా ఆశించలేదని ఇదే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని చెప్పారు. సచివాలయ సిబ్బంది వాలం టీర్లు ఉద్యోగులు అందరూ వృత్తి ధర్మాన్ని కాపాడుతూ నిజాయితీగా పనిచేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడ మంజూరు కాని విధంగా ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ప్రత్యేక చొరవతో ఒక్క మాడుగుల గ్రామానికి 19 కొత్త పెన్షన్ల మంజూరయ్యాయని చెప్పారు. అలాగే ఇప్పటికే ఇల్లు మంజూరై నిర్మాణాలు ప్రారంభించిన వారు వారం రోజుల్లో ఇంటి పనులు ప్రారంభించాలని స్తోమత లేని వారు తమ నిరాశక్తిని లిఖితపూర్వకంగా తెలియజేస్తూ ఇచ్చిన పట్టాలు ప్రభుత్వానికి తిరిగి అందజేయాలని కోరారు. ఆర్థిక స్తోమత అవకాశాలు వచ్చినప్పుడు మరల ఆ లబ్ధిదారులకు పట్టాలు మంజూరు చేయ డం జరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు తమ నిరాశక్తిని తెలియజేశారు. ఉప ముఖ్యమంత్రి చొరవతో మాడూగుల గ్రామంలో కోటి 20 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతుండగా, సాగరం రహదారిలో కాలువ నిర్మాణ పనులు పూర్తయ్యని, అక్కడ సిమెంట్ రోడ్డు నిర్మాణంలో కూడా ప్రారంభించడం జరుగుతుందని చెప్పారు. కోనవారి కల్లాలు వద్ద 62 మంది లబ్ధి దారులకు స్థలాలు అప్పగించడం జరుగుతుందని చెప్పారు. జగనన్న కాలనీలో 170 మంది లబ్ధిదా రుల్లో 121 మంది ఇళ్లు నిర్మాణాలు ప్రారంభించారని మిగిలిన వారు కూడా త్వరగా ప్రారంభించాలని లబ్ధిదారులకు సూచించారు. ఎం.రామచంద్రపురంలో కూడా ఇంకా 34 మంది నిర్మాణాలు ప్రారం భించాల్సిందని వారు కూడా వెంటనే ప్రారంభించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. ఒకటి ఐదు తొమ్మిది 14 తదితర వార్డుల్లో నెలకొన్న సమస్యలను సమందిత వార్డు సభ్యులు స్థానిక ప్రతినిధులు సభ దృష్టికి తీసుకురాగా తగు చర్యలు తీసుకుంటామని ఎంపీపీ చెప్పారు. ఒకటో వార్డు అంబేద్కర్ కాలనీలో కాలువలు నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు రూ.20 లక్షలు మంజూరు చేశారని ఎంపీటీసీ పి విజయలక్ష్మి చెప్పారు. ఐదవ వార్డులో కూడా కాలువ నిర్మాణ పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ సందర్భంగా పలు విషయాలపై చర్చించి కొత్త పెన్షన్ దారులకు ఈ నెల పెన్షన్ అందజేశారు. పలువురు లబ్ధిదారులకు ఇంటి మీటర్లు వైర్లు అంద జేశారు. జగనన్న కాలనీకు ప్రభుత్వమే ఉచితంగా కనెక్షన్లు విద్యుత్ మీటర్లు అందిస్తుందని ఏ ఒక్కరికి ఒక రూపాయి కూడా ఇవ్వవద్దని ఎంపీపీ సూచించారు. ఎండిఓ మీనా కుమారి, ఉప సర్పంచ్ ఎస్ శ్రీనివాసరావు, ఎంపిటిసి పి విజయలక్ష్మి, హౌసింగ్ ఏఈ ఎల్ సత్యనారాయణ, పట్టణ వైసీపీ అధ్యక్షుడు బి శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి సిహెచ్ నాయుడు, విద్యుత్తు ఐసిడిఎస్ అధికారులతో పాటు వివిధ శాఖల అధికారులు వార్డు సభ్యులు వైసిపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యమాంబ అమ్మవారి తీర్థ మహోత్సవం

చోడవరం ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



చోడవరం పంచాయితీ శివారు అన్నవరం వెంకయ్య పేటలో గురువారం గ్రామదేవత శ్రీ ముత్యమాంబ అమ్మ వారి తీర్థ మహోత్సవం ఘనంగా జరిగింది. ఉదయం నుంచి సాయం త్రం వరకు గ్రామస్తులు అమ్మవారికి పసుపు కుంకుమ సమర్పించి ముక్కులు తీర్చుకున్నా రు. వివిధ గ్రామాల చెందిన భక్తులు అమ్మ వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి ఎడ్లబండ్ల పోటీలు, రేసుగుర్రం పోటీలు నిర్వ హించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఉత్సవ కమిటీ ఆధ్వ ర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎడ్లబండ్ల పోటీల్లో గెలుపొందిన వారికి వరుసగా 20వేలు, 12 వేలు, 8 వేలు, 6 వీలు, 4వెలు, 2000 రూపాయలు చొప్పున బహుమతులు అందజేశారు. అలాగే రేస్ గుర్రం పోటీల్లో గెలుపొందిన వారికి వరుసగా 6 వేలు, 4 వేలు, రెండు వేలు చొప్పున నగదు బహుమతి అందచేశారు. రాత్రి వివిధ సాంస్కృ తిక కార్యక్రమాలు నిర్వహించారు.

## బంగ్లామెట్టను సందర్శించిన జిల్లా విద్యాశాఖాధికారిణి



భీమునిపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

తగరపువలస ఒకటవ వార్డు జివిఎంసి ప్రాథమిక పాఠ శాల బంగ్లామెట్టను జిల్లా విద్యాశాఖాధికారిణి చంద్రకళ సంద ర్శించారు. ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థులు హాజరును పరిశీలించారు. సిఆర్ యాప్ (కన్సస్టెంట్ రహైతం) పరి శీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యా ర్థుల సాధన పుస్త కాలను ప్రతి ఒక్క టీచర్ జాగ్రత్తగా పరిశీలించి సరిదిద్దాలని సూచించారు. విద్యాశాఖాధి కారిణితో పాటు డైట్ సీనియర్ అధ్యాపకులు గొట్టేటి రవి విద్యార్థుల పుస్తకాలను పరిశీలించి సలహాలు, సూచనలు ఇచ్చారు. చిట్టివలస బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొట్నూరు మురళీమోహన్, ప్రధానో పాధ్యాయులు రెడ్డిపల్లి అప్పలరాజు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఊడికల మానసా దేవి, ఉపాధ్యాయులు నరహరిశెట్టి రమేష్, బుగత మల్లిక, పిన్నింటి నాగమణి పాల్గొన్నారు.

## వాసుపల్లి పుట్టినరోజు వేడుకల్లో వైకాపా నేత వీసం

నక్కపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



విశాఖపట్నంలో జరిగిన దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ పుట్టిన రోజు వేడుక ల్లో ఆ నియోజకవర్గపు ఎన్నికల పరిశీలకులు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ పాల్గొన్నారు. ఈ మేరకు గణేష్ కుమార్ను అభినందించడంతోపాటు పార్టీ కార్యకర్తలు రామకృష్ణను, గణేష్ కుమార్ గజమా లతో సత్కరించారు.



# ఘనంగా కేశవస్వామి కళ్యాణోత్సవం


## వేలాదిగా హాజరైన భక్తజనం

చోడవరం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

చోడవరంలో వేంచేసి ఉన్న అతిపురాతన శ్రీ కేశవస్వామి వారి వార్షిక కళ్యాణోత్సవం ఘనంగా జరిగింది. ఈనెల ఒకటో తేదీ రాత్రి స్వామి వారి సన్నిధిలో జరిగిన ఈ ఉత్సవానికి వేలాది మంది భక్తులు హాజరై స్వామి వారి కల్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. దేవదాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఉత్సవాల్లో భాగంగా గురువారం స్వామి వారికి ప్రత్యేక పూజలు, బేడ ప్రదక్షిణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ దంపతుల స్వామి వారి సన్నిధిలో హోమాది కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. ఈనెల 6వ తేదీ వరకు ఉత్సవాలు కమిటీ చైర్మన్ అలమండ బంగారయ్య కార్యనిర్వహణ అధికారి ఎస్.వివి సత్యనారాయణమూర్తి, అభివృద్ధి కమిటీ చైర్మన్ పి.జయదేవ్ పర్యవేక్షణలో జరగనున్నాయి.

# ఏపీ రాజధాని విశాఖ

## ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

సిటీ ఆఫ్ డెస్టినీ, జెవెల్ ఆఫ్ ఈస్ట్ కోస్ట్‌గా పేరుగాంచిన విశాఖ నగరం త్వరలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని కాబోతుందని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ట్విట్టర్ వేదికగా పలు అంశాలపై ఆయన తనదైన శైలిలో స్పందించారు. విశాఖ నగర అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని కనెక్టివిటీ అభివృద్ధికి పలు చర్యలు చేపడుతోందని అన్నారు. ప్రపంచ ఆర్థిక మందగమన సమయంలోనూ భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుత ఏడాది 7శాతం అభివృద్ధి చెందిందని 2023-24 సంవత్సరానికి 6.5 శాతం వృద్ధి చెందుతుందన్నారు. ఎకనామిక్ సర్వే నివేదిక గొప్ప ఊరట కలిగిస్తోందని విజయసాయిరెడ్డి అన్నారు. దేశంలో ద్రవ్యోల్బణం కూడా నియంత్రణలో ఉండబోతుందని అన్నారు. జార్ఖండ్ రాష్ట్రం ధన్ బాద్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో చిన్న పిల్లలతో సహా 15మంది మృతి చెందడంతో పాటు మరో 20మంది గాయాల పాలైన సంఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురుచేసిందని విజయసాయిరెడ్డి అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని ఆయన అన్నారు. బహుళ అంతస్థులల్లో పాటిస్తున్న అగ్ని ప్రమాధ భద్రత ప్రమాణాలును రాష్ట్ర ప్రభుత్వాలు తరచుగా తనిఖీలు చేపట్టాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృఢనిశ్చయంతో చేపడుతున్న చర్యల కారణంగా దేశంలో అడవులు విస్తీర్ణం ప్రతి ఏడాది క్రమంగా పెరుగుతోందని విజయసాయిరెడ్డి అన్నారు. గత దశాబ్ద కాలంగా ప్రతి ఏడాది పెరుగుతున్న అడవులు సరాసరి విస్తీర్ణానికి సంబంధించి భారతదేశ ప్రపంచంలో మూడో స్థానంలో ఉందని ఆయన అన్నారు. ప్రజలు దీనిని ఒక యజ్ఞంగా చేపట్టి పెద్దఎత్తున మొక్కలు నాటాలని చెట్లను సంరక్షించాలని తద్వారా అందమైన ప్రపంచానికి పునాదులు వేయాలని ఆయన కోరారు.

## అభివృద్ధి పనులను

# పరిశీలిస్తున్న బూడి



మాడుగుల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు గురువారం తన స్వగ్రామమైన తారువలో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను స్వయంగా పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. వాటిలో భాగంగా కాలువపై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను పరిశీలించి సూచనలు చేశారు. అభివృద్ధి పనులు సకాలంలో వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన సూచించారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని

# మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీధర్‌రెడ్డి





విశాఖపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని సీఎంవో కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా ఏపీ ప్రభుత్వ సలహాదారు (స్కిల్ ట్రైనింగ్ అండ్ జాబ్ పెయిర్స్) గాది శ్రీధర్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా గాది శ్రీధర్‌రెడ్డి ప్రభుత్వ సలహాదారుగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కలిసి ప్రత్యేకంగా కృతజ్ఞతలు మిగతా11లో

# బయ్యవరంలో రెండోరోజు కొనసాగిన గడప గడపకు మన ప్రభుత్వం

## పాల్గొన్న రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్





కశింకోట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

మండలంలోని బయ్యవరం గ్రామంలో రెండోరోజు కూడా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కొనసాగింది. రాష్ట్ర పరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమర్నాథ్ ఈ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు లబ్ధి పత్రాలను అందజేశారు. గడపగడపకు వెళ్ళినప్పుడు స్థానికుల సమస్యలను తెల్సుకుని వాటిని తక్షణం పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో ఉన్న తాగునీరు రోడ్లు, డ్రైనేజీల సమస్యలను కూడా పరిష్కరించాలని స్థానికులు కోరినప్పుడు త్వరలోనే కాలువల నిర్మాణాన్ని పూర్తి చేస్తామని మంత్రి అమర్నాథ్ హామీ ఇచ్చారు. అలాగే సాంకేతికపరమైన సమస్యలతో పథకాలు అందని వారిపై సచివాలయ సిబ్బంది ప్రత్యేక సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారికి పథకాల అందేలా చూడాలని మంత్రి అమర్నాథ్ ఆదేశించారు. ఇంటింటికి మంచినీటి సరఫరా పథకాన్ని అమలు చేయడంలో భాగంగా 48 లక్షల రూపాయలతో ఏర్పాటు చేయనున్న పైపులైను నిర్మాణపనులకు మంత్రి అమర్నాథ్ శంకుస్థాపన చేశారు. అదేవిధంగా డాక్టర్ వైఎస్ఆర్ సంచార పశు ఆరోగ్య సేవ వాహనాన్ని ఆయన ప్రారంభించారు. అలాగే మహిళల వ్యక్తిగత సమస్యలపై అవగాహన కల్పించే స్వాభిమాన్ కార్యక్రమాన్ని జనవరి 20వ తేదీ నుంచి ఫిబ్రవరి 6వ తేదీ వరకు నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి బయ్యవరంలో జరిగిన ర్యాలీని మంత్రి అమర్నాధ్ ప్రారంభించారు. అంతకుముందు మండలపరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలను మంత్రి అమర్నాధ్ పరిశీలించారు. నెక్స్ట్ ఎడ్యుకేషన్ సంస్థ ఈ పాఠశాలకు డిజిటల్ బోర్డును అందజేసింది. స్టేట్, సెంట్రల్ సిలబస్‌ను ఇందులో నిక్షిప్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మళ్ళ బుల్లిబాబు, బయ్యవరం సర్పంచ్ గొల్లవిల్లి జయ, మండల పార్టీ అధ్యక్షుడు గొల్లవిల్లి శ్రీనివాసరావు బయ్యవరం ఎంపిటిసి గొన్నా సత్యనారాయణ, మలసాల కిషోర్, బయ్యవరం ఉప సర్పంచ్ ఓడేనాగరాజు, నాగరాజు, అనకాపల్లి ఎంపిపి గొర్లె సూరిబాబు, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి పలకారవి, ఎఎంసి డైరెక్టర్ నేతిపల్లి లక్ష్మి, గొల్లవిల్లి బాబురావు, గొల్లవిల్లి నానాజీ, బరుకు హర్ష, దాసరిబాబు, కశంకోట మండల సర్పంచులు, ఎంపిటిసిలు అధికారులు వార్డు మెంబర్లు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ రాజధాని ప్రకటనపై నియోజకవర్గంలో పాలాభిషేకం చేసిన ముత్తంశెట్టి



విశాఖపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం పద్మనాభ మండలం జీవీఎంసీ 2వ వార్డులో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విశాఖను పరిపాలనా రాజధానిగా ప్రకటిస్తూ ఉగాది నుంచి పరిపాలనా ఇక్కడి నుంచే ప్రారంభం చేయబడుతున్న నేపథ్యంలో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి మహిళలు నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాలాభిషేకం చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని వనరుల కలిగిన విశాఖకు పరిపాలనా రాజధాని అయ్యేందుకు అన్ని అర్హతలు మెండుగాగా ఉన్నాయని మరల దీనిని ప్రత్యేకంగా నిర్మించాల్సిన అవసరం లేదని పరిపాలనా రాజధాని రావడం వలన ఉత్తరాంధ్రలో వెనుకబడిన జిల్లాలు అభివృద్ధి చెందుతాయని నిరుద్యోగులకు ఉపాధి కల్పన జరుగుతుందని విశాఖకు రాజధాని కావాన్న విశాఖ వాసులు కల సాకారం అయినందుకు సంతోషంగా ఉందని ఇదే ఉమ్మడి విశాఖకు ఎంపిగా ఎంఎల్ఏగా మంత్రిగా సేవలు అందించడం నా అదృష్టంగా భావిస్తున్నానని విశాఖ రాజధాని కావాలని నాడు విశాఖ గర్జనకు తరలివచ్చిన పార్టీలకు ప్రాంతాలకు అతీతంగా అందరికీ ధన్యవాదాలు తెలిపారు.




# రెచ్చిపోతున్న సైబర్ నేరగాళ్లు

- పార్ట్‌టైమ్ ఉద్యోగం పేరిట మహిళకు టోకరా
- రూ. 8,82,000లను కొల్లగొట్టిన వైనం - పార్ట్‌టైం జాబ్ మెసేజెస్ నమ్మొద్దని సూచిస్తున్న పోలీసులు




11లో

# బీచ్ కారిడార్‌లో కమిషనర్ పర్యటన



11లో

# "మహా" కమిషనరు గారు...

## జర్రంత కన్నేయ్యండి సారూ... - అవినీతి అంతస్తులపై నిఘా పెట్టాలి - ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించాలి

గోపాలపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

మహా విశాఖ నగర పాలక సంస్థలో అత్యంత కీలకమైన టౌన్‌ప్లానింగ్ విభాగం పూర్తిస్థాయిలో అవినీతిలో కూరుకుపోయిందన్న ఆరోపణలు అధికమవుతున్నాయి. ఎక్కడికక్కడ నిబంధనలను తుంగలోకి తొక్కుతూ నిర్మిస్తున్న భవనాలు, అనధికార అంతస్తులు దర్శనమిస్తున్నాయి. టౌన్‌ప్లానింగ్ అధికారులలో అధికశాతం అవినీతికి కొమ్ము కాస్తు దండిగా దోచుకుంటున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీరికి ఇప్పుడు స్థానిక సచివాలయం సిబ్బంది తోడవుతుండడంతో అనధిరాన భవనాలకు అడ్డే లేకుండా పోతుందన్న వాదనలు వినవస్తున్నాయి. ఇటీవల సంబవించిన అగ్నిప్రమాదాలు, పలువురు ప్రాణాలను కోల్పోవడం వంటి దురదృష్టకర సంఘటనల నేపథ్యంలో ప్రజలు భయాంధోళనలు చెందుతున్నారు. బిల్డర్లు ఇరుకు సందుల్లో బహుళ అంతస్థుల భవనాలను నిర్మించేయడం, లెక్కకు మించి యూనిట్లను పెంచి అమ్మేసుకుంటుండడం భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నాయి. హైదరాబాదు, జార్ఖండ్ రాష్ట్రాలలో అనధికారికంగా నిర్మాణాలు చేపట్టిన బహుళ అంతస్థుల భవనాలలో చోటుచేసుకున్న అగ్నిప్రమాదాలలో పలువురు తప్పించుకోలేక ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ప్రశ్నలను రేకెత్తిస్తున్నాయి.

**సిరులు కురిపిస్తున్న సెట్‌బ్యాక్‌లు:**

వాస్తవానికి ఏదైనా భవన నిర్మాణం చేపట్టాలంటే చుట్టూరా సెట్‌బ్యాక్‌లు వదలాల్సి వుంటుంది. స్థల విస్తీర్ణం బట్టి వదలాల్సిన సెట్‌బ్యాక్‌లను నిర్ధేశిస్తారు. అయితే దాదాపు 95 శాతం భవనాల నిర్మాణాలు అసలు సెట్‌బ్యాక్‌ల నిబంధనలను పాటించడం లేదని తెలుస్తుంది. ఇక్కడే టౌన్‌ప్లానింగ్ అధికారులు దండిగా దొడ్డి దారిన సొమ్ము చేసుకుంటున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. సదరు నిర్మాణదారుడి నుంచి లక్షలాది రూపాయలు దండుకుంటున్న అధికారులు వారికి కొమ్ముకాస్తున్న వైనం బహిరింగ రహస్యం.

**అనుమతులకు పాతర**

అనేక భవంతులు అనుమతులకు పూర్తి విరుద్ధంగా నిర్మిస్తుండడం గమనార్హం. రెసిడెన్సియల్ ప్లాన్ తీసుకుని యూనిట్లను అధికంగా నిర్మిస్తూ అమ్మకాలు జరుపుతున్నారు. సాధారణంగా 30 అడుగుల రహదారికి లోబడి వున్న భవనాలకు ఫ్లోర్‌కు ఒక్క యూనిట్ మాత్రమే



మంజూరు చేస్తారు. అయితే బిల్డర్లు అధిక సంఖ్యలో యూనిట్లను (ఫ్లాట్‌లను) నిర్మించేసి వ్యాపారం చేస్తున్న విషయాన్ని టౌన్‌ప్లానింగ్ అధికారులు సొమ్ము చేసుకుంటున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**అవినీతి కొండలు-అదనపు అంతస్తులు**

ముఖ్యంగా జివిఎంసి పరిదిలో టౌన్‌ప్లానింగ్ అధికారులకు అదనపు అంతస్తులు కోట్లు కుమ్మరిస్తున్నాయన్న ఆరోపణలు వున్నాయి. ఒక్కొక్క అదనపు అంతస్తుకు విస్తీర్ణం బట్టి రేట్లు నిర్ణయిస్తూ వసూళ్ళకు పాల్పడుతు వుంటారని, టౌన్ ప్లానింగ్ అధికారులకు అదనపు అంతస్తులే అధిక ఆదాయాన్ని సమకూరుస్తున్నాయని బహిరింగంగా విమర్శలు గుప్పిస్తున్నారు.

జరుగుతున్న ప్రమాదాలు, పెరుగుతున్న అవినీతిని దృష్టిలో వుంచుకుని జివిఎంసి కమీషనరు టౌన్‌ప్లానింగ్ విభాగంపై కాసింత దృష్టి సారించి కాస్తంతయినా నియంత్రిస్తే అటు ప్రభుత్వానికి ఇటు మహావిశాఖ నగర పాలక సంస్థకు మంచి పేరు మాట అటుంచి చెడ్డ పేరు కొంత వరకైనా తగ్గుతుందన్న అభిప్రాయాలు వినవస్తున్నాయి.

# 29వ వార్డులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం





విశాఖపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం 29వ వార్డులో వార్డు అధ్యక్షుడు ఊరుకూటి గణేష్ ఆధ్వ ర్యంలో చందక వీధిలోని సాయిబాబా గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎక్కడికి వెళ్ళినా ప్రభుత్వం మీద తీవ్రమైన వ్యతిరేకత ప్రజలు మిగతా 11లో


# శభాష్ పోలీసులు..!



- ఆటోలో నగదు బ్యాగును మరచిపోయిన మహిళ
- తక్షణమే స్పందించి బ్యాగును కనిపెట్టి అప్పగించిన పోలీసులు - ప్రతిభ కనబరిచిన సిబ్బందికి రివార్డులు

వార్త 11లో..

# కేకే లైన్లో పట్టాలు తప్పిన గూడ్స్ రైలు



11లో

## పారిశ్రామిక కంపెనీలకు అనుమతులివ్వొద్దు

నక్కపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



అనకాపల్లిజిల్లా నక్కపల్లి మండలంలో పారిశ్రామిక కంపెనీలకు ఎటువంటి అనుమతులు ఇవ్వొద్దంటూ జాతీయ మత్స్యకారసంఘం రాష్ట్రనాయకులు మోసా అప్పలరాజు ఆధ్వర్యంలో మత్స్యకారసంఘం నాయకులు జిల్లాఅధ్యక్షులు కొవిరెవెంకటేష్, పిక్కిశోదందరావు, ఎరిపిల్లి అప్పలరాజు, శివలంకతీయమత్స్యకారసంఘం సెక్రటరి ఆఫ్ జనరల్ అనంతనగేష్‌కు వినతిపత్రం అందచేసారు. ఈ సందర్భంగా విజయవాడలో జరిగిన సభలో అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలో రసాయనిక పరిశ్రమలకు ఎటువంటి అనుమతులివ్వొద్దని మత్స్యకారులకు సుమారు 450 రోజులుగా నిరసన వ్యక్తం చేస్తున్న ఈ ప్రభుత్వం అనుమతులు మంజూరుచేసాయని అన్నారు. జాతీయమత్స్యకారసంఘం సభ్యత్వం కలిగిఉన్న పార్లమెంట్ సభ్యులు రాజ్యసభ సభ్యులు ద్వారా పార్లమెంట్లో జరిగే సమావేశాలలో ప్రత్యేకంగా మత్స్యకారసమస్యలు ప్రస్తావన చేసి మత్స్యకారులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలు మత్స్యకారులకు శాపంగా మారుతున్నాయని అన్నారు. పారిశ్రామిక పరిశ్రమలకు అనుమతులు ఇచ్చి మత్స్యకారుల జీవితాలతో ఆటలాడుతున్నాయని అన్నారు. తీరొప్పి నమ్ముకుని బ్రతుకుతున్న మత్స్యకారులు తీరంలో ఒకటిల్లిగా కట్టాలంటే ఎన్నో అనుమతులు కావాలని అదే పరిశ్రమలవారం ఏమికట్టాలన్నా లైను వేయాలన్నా ఎటువంటి అనుమతులు అవసరం లేదన్నారు. ఈ సమస్యలపై ఢిల్లీలో మత్స్యకారనాయకులు నాన్ గవర్నింగ్ బాడీసభ్యులు ఎంపి రాజ్యసభ సభ్యులతో సమావేశం నిర్వహించి మత్స్యకార సమస్య పరిష్కారం దిశగా కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్రనాయకులు గొల్ల ఏకాద్రి, ఘంటసాల వెంకటలక్ష్మి, స్వామి, దోనిగోపి, జైశంకర్, వేణు, శ్రీకాంత్‌తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదస్థితిలో వివాహిత మృతి

పరవాడ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

అనుమానాస్పద స్థితిలో ఒక వివాహిత మహిళ ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన గురువారం స్థానిక జెయస్‌యన్‌యుఆర్‌యం కాలనీలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోగల నాయుడుపాలెం శివారు వెంకటపతిపాలెంకు చెందిన పైల విజయకుమార్ తన భార్య శైలజ, కుమారుడుతో కలిసి జెయస్‌యన్‌యుఆర్‌యం కాలనీలో నివాసం ఉంటున్నాడు. విజయ్‌కుమార్ విద్యుత్ శాఖలో ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. గురువారం ఉదయం విజయ్‌కుమార్ భార్య తాను ఉంటున్న ఇంటిలో ఉరివేసుకుని ఉండడం చూసిన భర్త వెంటనే అమె తండ్రికి కుటుంభ సభ్యులకు తెలిపాడు. ఈసంఘటన పోలీస్ స్టేషన్‌కు కూత వేటు దూరంలో జగడంతో పోలీసులు కూడా సంఘటన స్థలంకు చేరుకున్నారు.శైలజ మృతికి గల కారణాలు తెల్సుకునేందుకు మృతురాలి కుటుంభ సభ్యులను ప్రశ్నించారు. కాగా మృతురాలి తండ్రి కనూ న్నరు దేముడునాయుడు తన కుమార్తె ఉరివేసుకుని మృతిచెందిందని తమకు ఫిర్యాదు చేసాడని తెలిపారు. ఈమేరకు కేసు నమెదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## కష్టపడేవారికి గుర్తింపు ఉంటుంది



నక్కపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్రస్థాయి సమావే శంలో అనకాపల్లి జిల్లా అధ్యక్షులుగా పనిచేస్తున్నకొవిరి వెంకటేష్‌ను జాతీయ మత్స్యకార సంఘం సెక్రటరీ ఆఫ్ జనరల్ అనంతనగేష్ సన్మానించారు. రాష్ట్రస్థాయిలో జిల్లాలో మంచి ప్రతిభతో జిల్లాలో అన్ని మండల కమిటీలు ఏర్పాటుచేసి ప్రతి మత్స్యకార సమస్యపై స్పందించి పనిచేస్తున్నారని తెలిపారు. ఇదే స్ఫూర్తితో మరింతగా పనిచేసి జాతీయ మత్స్యకారసంఘానికి పేరు తీసుకురావాలన్నారు. రాష్ట్ర అధ్యక్షులు మోసా అప్పలరాజు, ఘంటసాల వెంకటలక్ష్మి, సింహాద్రి, శివ,రాంబాబు, అప్పలరాజుపాల్గొన్నారు

## శ్రీపుష్పయాగంలో భాగంగా శ్రీపాండురంగడికి పండ్లలో భక్తులు ప్రత్యేక అలంకరణ



### ధ్వజారోహణ పూజా కార్యక్రమం

పాయకరావుపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

పాయకరావుపేట శ్రీశ్రీరాధారుక్మిణీసహిత పాండురంగదేవస్థానం ఆలయప్రాంగణంలో శ్రీపుష్పయాగం కార్యక్రమంలో భాగంగా గురువారం భక్తులు యాపిల్, దానిమ్మ ఆరెంజ్ తదితర పండ్లతోనూ అలాగే జీడిపప్పు, బాదంపప్పు యాలికలతో తయారుచేసిన దండల ఆకృతిలో ప్రత్యేక అలంకరణ గావించారు. దేవస్థానం ఈవో నరిశెవెంకటాద్రి ఆదేశాలు సూచనలు సలహాల మేరకు ఆలయప్రధాన అర్చకులు ఐయ్యాణ్ణి కృష్ణస్వామి పాంచరాత్రాగమోక్షప్రకారముగాను సంభందించిన పూజా విధివిధానాలను భక్తిశ్రద్ధలతో ఆచరించారు. సంవత్సరకాలంలోతెలిసీ తెలియక చేసిన దోషాలు నివృత్తికొరకు పాంచరాత్రాగమోక్త శాస్త్రప్రకారము జరిగే బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామివారి రథసప్తమిరోజున ప్రతిష్ఠ చేసుకోవడం జరిగిందన్నారు. మాఘమాసంలో షష్టి మొదలుకుని ద్వాదశ పర్వంతం స్వామివారికి శ్రీపుష్పయాగం ఉత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. వివాహితులు సంతానానికి నోచుకోని దంప తులు స్వామివారి ధ్వజారోహణ కార్యక్రమంలో స్వామి గరుడప్రసాదం స్వీకరించినట్లయితే సంతా నభాగ్యం కలుగుతుందని ఆగమశాస్త్రంలో చెప్పబడిందన్నారు. ఏళ్లకాలం నుండి ధ్వజారోహణ పూజా కార్య క్రమంలో పాల్గొన్న దంపతులు సంతానవంతులు కావడం జరిగిందని ఆలయప్రధాన అర్చకులు కృష్ణస్వామి తెలియజేశారు.

## 3న వైస్ ఎంపిపి2 ఉపఎన్నిక

పాయకరావుపేట రూరల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

పాయకరావుపేట వైస్ ఎంపిపి2గా గతంలో విధులు నిర్వహించిన కోడనల్లయ్య ప్రమాదంలో మృతిచెందడంతో ఆ స్థానంలో ఈనెల 3వ తేదిన ఉపఎన్నిక జరగనున్నట్లు ఎంపీడీఓ సాంబశివరావు గురువారం తెలిపారు. మండల కాంప్లెక్స్ ప్రాంగణంలో ఉన్న శ్రీశక్తిభవన్ వద్ద 3వతేదీ ఉదయం 11 గంటలకు ఉప ఎన్నిక ప్రక్రియ ప్రారంభంకానున్నట్లు ఎంపీడీఓ సాంబశివరావు తెలియజేశారు.

## గర్భిణీలు బాలింతల అవస్థలపై కలెక్టర్‌కు వినతి

పాయకరావుపేట రూరల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

అంగన్‌వాడీ కేంద్రాలలో గర్భిణీమహిళలు, బాలింతలకు అందించే పౌష్టికాహారం ఇళ్లవద్దకే గతంలో అందించేవారని అయితే ప్రస్తుతం దూరప్రాంతంలో ఉండే అంగన్‌వాడీకేంద్రాల వద్దనుండి వీటినితెచ్చుకోవాలని అంటున్నారని తద్వారా ఎదుర్కొంటున్న ఇబ్బందులను అనకాపల్లిజిల్లా కలెక్టర్‌కు సమస్య పరిష్కారం దిశగా వినతిపత్రం ద్వారా తెలియచేయనున్నట్లుఐద్వా నాయకులు గర్భిణీమహిళలు గురువారం తెలియచేసారు. ఈ సందర్భంగా వీరు తెలియచేస్తూ గర్భిణీలైనా తాము నడవలేని పరిస్థితులలో ఉన్నందున గర్భిణీమహిళలు బాలింతలు ఇబ్బందుల దృష్ట్యా గతంలో మాదిరిగానే నిర్ధరించిన ప్రకారం అందించే పౌష్టికాహారాన్ని ఇళ్లవద్దకే ఇచ్చేవిధంగా జిల్లాకలెక్టర్ తోడ్పడాలన్నారు. ఈ విషయంలో పేటప్రాంతం పెండిపేటను బ్రుందావనం ప్రాంత పలువురు గర్భిణీలు బాలింతలు పిల్లలు దూరంగా ఉన్న వారందరికీ గతంలో మాదిరిగానే ఇళ్లవద్దకు తెచ్చివేసేవిధంగా సహాయ సహకారాలు అందించాలని వీరు కలెక్టర్‌కు విజ్ఞప్తి చేస్తున్నారు.

## శ్రీపాండురంగస్వామివారి శ్రీపుష్పయాగం

### విశేషంగా పాల్గొన్న భక్తులు

పాయకరావుపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



పాయకరావుపేట శ్రీపాండురంగదేవస్థానంలో గురువారం సాయంత్రం జరిగిన శ్రీపుష్పయాగంలోభక్తులు పాల్గొని ఆద్యంతం యాగకార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఆచరించారు. దేవస్థానం ఈవో నరిశె వెంకటాద్రి పర్యవేక్షణలో ఆలయఅర్చకులు కృష్ణస్వామి శ్రీపుష్పయాగం కార్యక్రమం శ్రీపాంచరాత్రాగమోక్తప్రకారం వేదమంత్రాలతో వేదపండితులు నమక్రంలో జరిపారు. శ్రీపాండురంగ దేవస్థానం మాఘబ్రహ్మోత్సవ యాత్రమహోత్సవాలు సొంతున్నంతో పండ్ల తదితర సామగ్రి సమకూర్చారు. అనేకమంది దంపతులు సంతానం పొందేందుకు ఈయాగంలో పాల్గొన్నారు. శ్రీపుష్పయాగంలో పాల్గొన్న పిల్లలులేని దంపతులకు సంతానభాగ్యం కలుగుతుందన్న అభిప్రాయంతో పాల్గొన్న దంపతులు పూజాకార్యక్రమంలో భాగంగాస్వామివారి ప్రసాదాన్ని మహాభక్తితో స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రిందాడేవి ఆండాల్, పటేల్ కుటుంబీకులు వేదపండితులు నారాయణాచార్యులు, పవన్, కాశీమాన్లుదేవస్థానసిబ్బంది సత్తిబాబు తదితరులు ఉన్నారు.

## భారత యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా లక్కరాజు రామారావు నియామకం

గాజువాక, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



అఖిల భారత కాంగ్రెస్ పార్టీ యువజన విభాగమైన భారత యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బీవీ శ్రీనివాస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా గాజువాక నియోజకవర్గానికి చెందిన లక్కరాజు రామారావు నియమించారు. గాజువాక నియోజకవర్గంలో రాష్ట్రస్థాయి అధ్యక్షునిగా పోస్టు రావడం ఇదే తొలిసారి. ఈయన ఇప్పటి వరకు జిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షునిగా పలు పార్టీ కార్యక్రమాలు చేపట్టారు. ఈయన నేతృత్వంలో రాష్ట్రంలో యువజన కాంగ్రెస్ మరింత పటిష్టంగా అవుతుందని పలువురు కాంగ్రెస్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ నుండి పారిశ్రామిక ప్రాంతానికి చెందిన లక్కరాజు రామారావు రాష్ట్రస్థాయి అధ్యక్ష పదవి దక్కించుకున్నందుకు నగర కాంగ్రెస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గొంప గోవిందరాజు, గవర వెంకటరమణారావు హర్షం తెలిపారు.

## పలు అభివృద్ధి పనులకు ఆడారి ఆనంద్ చేతుల మీదుగా శంకుస్థాపన

గాజువాక, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



పశ్చిమ నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త ఆడారి ఆనంద్ చేతుల మీదుగా 61వ వార్డులో పలు అభివృద్ధి పనులకు గురువారం శంకుస్థాపన జరిగింది. అనంతరం సచివాలయాలు, ప్రైమరీ స్కూల్‌ను సందర్శన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాముక్కపాలెంలో 19 లక్షల వ్యయంతో తారురోడ్ల నిర్మాణం కొరకు శంకుస్థాపన, ఇండస్ట్రియల్ కాలనీ ప్రైమరీ స్కూల్‌సందర్శనలో భాగంగా పిల్లలను విద్యా విధానం పై అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైసీపీ నాయకులు పీవీ సురేష్, కలిదిండి బద్రినాథ్, దాడి సత్యనారాయణ, కొల్లి నూకరెడ్డి, పీలక రామ్మోహన్‌రెడ్డి, సోమదుల సురేష్, ఏఈ సత్యనారాయణ, వర్క్ ఇన్‌స్పెక్టర్ రమేష్, సచివాలయం కన్వీనర్లు, ఆర్పీలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, సోషల్ మీడియా కో-కన్వీనర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను ప్రజల దరి చేర్చడమే ముఖ్యమంత్రి జగనన్న లక్ష్యం

### గృహసారథులు, కన్వీనర్లు నియామకంతో మరింత అభివృద్ధి



### ఎమ్మెల్యే - చెట్టి ఫాల్గుణ

అరకులోయ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల చెంతకు చేరడమే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని అరకు శాసన సభ్యులు చెట్టి ఫాల్గుణ అన్నారు. గురువారం స్థానిక వైసీపీ పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం లో బాగంగా నూతన గృహ సారదులు, కన్వీనర్లు, వాలంటీర్లుకు శిక్షణ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే సిఎం లక్ష్యమని, దీనిలో బాగంగానే నూతన నూతన గృహ సారథులు, కన్వీనర్ల ను నియమించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల దరి చేరుస్తున్న వాలంటీర్లుకు నూతన గృహ సారదులు, కన్వీనర్లు సహాయపడతారని చెప్పారు. ఎవరి విదులు వారివేనని, అయితే అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను దరిచేర్చడమే వీరి భాద్యతని తెలియజేసారు. ఇంతటి చక్కటి విదులు నిర్వహిస్తున్న వీరికి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో మంచి భవిష్యత్ ఉందన్నారు. అరకులోయ నియోజకవర్గంలో 318 మంది వాలంటీర్లు, 636 మంది గృహసారదులు, 54 మంది కన్వీనర్లు పనిచేస్తారని చెప్పారు. జగనన్న కార్యక్రమాలను వీరందరూ ముందుకు తీసుకువెళ్తారని తెలిపారు. వాలంటీర్లు చేస్తున్న కృషి తో భారతదేశంలో ఏపి కి మూడవ స్థానం లభించిందన్నారు. గతం తో పోల్చు కుంటే నేడు వైసీపీ సైన్యం వంద రెట్లు పెరిగిందని, భవిష్యత్ లో జరిగే ఎన్నికల్లో 175 సీట్లుకు 175 సీట్లు వైసీపీ కైవసం చేసుకుంటుదన్నారు. కాగా ఏజెన్సీ ప్రాంతంలో నవరత్నాలు తో పాటు అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని చెప్పారు. ముఖ్యంగా రోడ్లు, వంతెన నిర్మాలు వేగంగా జరుగుతున్నాయన్నారు.

### అభివృద్ధి ఓర్వలేకే నాపై, నా కుటుంబంపై ఆరోపణలు - నిరూపిస్తే పదవికి రాజీనామా

అరకులోయ నియోజకవర్గం పరిదిలో గతంలో ఎన్నడూ లేనివిదంగా అభివృద్ధి జరుగుతుండడాన్ని చూసి ఓర్వలేక కొంత మంది కావాలనే నాపై, నా కుటుంబం పై బురద జల్లుతున్నారని, వాళ్ళు చేస్తున్న ఆరోపణ లో ఒక్కటి నిరూపించినా నా పదవికి రాజీనామా చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ అన్నారు. వైసీపీ పాలపనలో తన హయంలో నియోజకవర్గంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రజల అభివృద్దే తనకు ముఖ్యమని, ప్రజల అభిమానం పొందడమే తన ముందున్న కర్తవ్యమని ఎమ్మెల్యే ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా గిరిజన గ్రామాల్లో నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంకు గిరిజన గ్రామాల్లో మంచి ఆదరణ లభిస్తోందని, ఇప్పటివరకు తాను నేరుగా ఒక లక్షా 60వేల మంది ప్రజలను కలుసుకుని వారి కష్ట సుఖాలను తెలుసుకుని, వారి సమస్యలను పరిష్కరించడం జరిగిందని తెలియజేశారు. ఉదయం ఆరు గంటల నుండే తన గ్రామాల పర్యటన ప్రారంభమవు తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్, ఎంపిపి రంజపల్లి ఉషారాణి, మార్కెట్ యార్డు చైర్మన్ రాజా రమేష్, వైస్ ఎంపిపి కె రామన్న, వైసీపీ నాయకులు శెట్టి అప్పాలు, గురు, రమేష్, సమర్ధి రఘునాథ్, హస్తిన కుమార్, లక్ష్మణ్, పెట్టెలి సుస్మిత, సమర్ధి గులాభి, తిరుపతి, బాలరాజు, అల్లూరి జిల్లా వైసీపీ పార్టీ బీసీ అధ్యక్షులు గెద్దం నరసింగరావు, అల్లూరి జిల్లా వైసీపీ సోషల్ మీడియా కో కన్వీనర్ మొస్య రంజిత్ కుమార్, ఎల్‌బి కిరణ్ కుమార్, శ్రీను, గెమ్మెలి బాబురావు, ఎస్‌కె యాసీను, శివ, మల్లేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్లు, గృహ సారథులు, కన్వీనర్లు వైసీపీ గెలుపునకు రథసారథులు

### వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్



అరకులోయ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి దరి చేరుస్తున్న వాలంటీర్లు , నూతన గృహ సారథులు, కన్వీనర్లు రాబోయే వైసీపీ గెలుపునకు రథ సారథులని అన్నారు. గురువారం స్థానిక వైసీపీ పార్టీ కార్యాలయం వద్ద మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ ఆద్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నూతనంగా నియామకమైన గృహసారదులు, కన్వీనర్లు, వాలంటీర్లు రాబోయే ఎన్నికల్లో వైసీపీ గెలుపుకు రథ సారదులన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల దరి చేర్చడంలో వారి పాత్ర ప్రశంసనీయమని కొనియాడారు. వైసీపీ సైన్యం రోజు రోజుకు పెరుగుతుందని, వచ్చే ఎన్నికల్లో వైసీపీ గెలుపు తధ్యమని, అలాగే అరకులో తన తండ్రి ప్రస్తుత ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ అధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమని చెప్పారు. నియోజకవర్గం పరిదిలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా జరుగుతున్నాయని, గడప గడపకు మన ప్రభుత్వంకు విశేష స్పందన లభిస్తోందని చెప్పారు. భవిష్యత్ విజయం కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, గృహసారదులు, కన్వినర్లు కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చెంగల ఒంటరిపోరు

### సమస్యల దగ్గరకు చెంగల - నేనున్నానని ప్రజలకు భరోసా

### హఠాత్తుగా ప్రత్యక్షమై ప్రజల మన్నన పొందే ప్రయత్నం చేస్తున్న చెంగల





పాయకరావుపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

సమరసింహారెడ్డి సినిమా నిర్మాతగా ఒకప్పుడు తెలుగుదేశంలో అడుగుపెట్టి వేలాదిమంది జనాన్ని వెంటపెట్టుకుని హల్‌చల్ చేసిన చెంగల నేడు వైసీపీలో ఉంటూ ఒంటరిపోరాటం చేస్తున్నారు. గతవారం రోజులుగా బట్టలు బ్యాగ్ దుప్పటి సర్దుకొచ్చిన చెంగల జిల్లాపరిషత్ గెస్టుహౌసులో తిష్టవేసారు. ఇక్కడనుంచే ఆయన రాజకీయకార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు. ప్రతిరోజూ నియోజకవర్గంలో ఏదో ఒకప్రాంతానికి వంటరిగా ఎళుతూ గతంలో రెండుపర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన పరిచయాలతో ఒక్కొక్కరినీ కలుసుకుని సమస్యలు ఏమైనా ఉంటే చెప్పండని వాటిని తాను పరిష్కరిస్తాననిఅదేవిధంగా ప్రభుత్వంనుంచి ఏమైనా పథకాలు అందవలసి ఉంటే ఒకవేళ ఆపథకాలు అందకపోతేనేను దగ్గరుండి అందేటట్లు చేస్తానని ఇకనుంచి ప్రతిరోజూ మీకు అందుబాటులో ఉంటానని ఏమైనా ఉంటే నాకు చెప్పండంటూ ప్రజలలో మమేకమై ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు.వైసీపీలో కార్యకర్తలు ఎవరూ ఆయన వెంట వెళ్ళకపోవడంతో ఆయనే ఒంటరిగా ప్రజల్లోకి వెళ్ళి ప్రజల మన్నలను పొందే ప్రయత్నం చేస్తున్నారు. ఎన్నికలకు ఇంకా 15 నెలల సమయం ఉంది.సడన్‌గా మాజీ ఎమ్మెల్యే చెంగల నియోజకవర్గంలో తిష్టవేసి వైసీపీకి అనుకూలంగాప్రచారం నిర్వహిస్తూ ప్రజల మన్నలను పొందే ప్రయత్నం చేస్తున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఇక క్కడ నియోజకవర్గంలో గడప గడపకు వైఎస్సాఆర్ ప్రభుత్వం కార్యక్రమంలో దూసుకువెళ్ళిపోతున్నారు. గొల్ల బాబూరావు పట్ల కొంతమంది నాయకుల్లో వ్యతిరేకత ఉన్న విషయం తెలిసిందే.గొల్ల బాబూరావు పట్ల వ్యతిరేకంగా ఉన్న నాయకులంతా ఇటీవల ఉత్తరాంధ్రా జిల్లాలకు కోఆర్డినేటర్‌నిర్వహించిన పాయకరావుపేట నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశంలో గొల్ల బాబూరావుకువ్యతిరేకంగా ఒకే వేదికమీదకు వచ్చి వైసీపీలో అంతా కలిసి ఉన్నామన్న సంకేతాన్ని ఇచ్చారు.పాయకరావుపేటలో నాయకులు ఎమ్మెల్యే గొల్ల బాబూరావుకు పూర్తిస్థాయిలో మద్దతునిలుస్తున్నప్పటికీ నక్కపల్లి, ఎస్‌రాయవరం, కోటఉరట్ల మండలాలలో నాయకులుగొల్ల బాబూరావు పట్ల పూర్తివ్యతిరేకతతో ఉన్నారనే ప్రచారం జరుగుతుంది. వీరు ఎమ్మెల్యేతో కొంతమంది అంటీ ముట్టనట్లుగా మరి కొంతమంది పూర్తి దూరంగా ఉంటున్నట్లు అందరికీతెలిసిందే. వైసీపీ అధిష్టానం తిరిగి తనకే 2024 ఎన్నికల్లో టికెట్ ఇస్తుందనే నమ్మకంతో ఎమ్మెల్యే గొల్లబాబూరావు ఉన్నారు. ఇలాంటి పరిస్థితులలో మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకటరావు నియోజకవర్గంలో తిష్టవేయడం వైసీపీకి అనుకూలంగా ప్రచారం చేయడం వైసీపీ టికెట్ తనకే ఇస్తుందని కొంతమంది ముఖ్యమైన వారివద్ద చెంగల అంటున్నట్లు తెలిసింది. వీరితో పాటు పాయకరావుపేట నియోజకవర్గంపై వైసీపీ టికెట్ ఆశిస్తున్న వారిలో స్థానికుడైన ఉపాధ్యాయుడు రాయిరమేష్, విశాఖపట్నం జిల్లాకు చెందిన డాక్టర్ బంగారయ్య, ఎమ్మెల్సీ పండూరు రవీంద్రబాబు, మంత్రి మెరుగు నాగార్జున, విశాఖపట్నం జిల్లా కేంద్రం పోలీస్‌అధికారి కాళిదాసు, మంత్రి దాడిశెట్టిరాజా ఆశీస్సులతోఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పెదపాటిఅమ్మాజీ టికెట్ ఆశిస్తున్నారు. అదేవిధంగా అమలాపురంఎంపి అనూరాధ, కీర్తిశేషులు ప్రేమదాస్ తనయుడు ఒకరు ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది.వీరంతా సీయం జగన్‌తో టచ్‌లో ఉన్నారని ప్రచారం జరుగుతుంది. కాగా ఎమ్మెల్యే గొల్లబాబూరావుపై పెద్దగా అవినీతి ఆరోపణ లేనప్పటికీ కార్యకర్తలు విషయంలో కాస్తఎడబాటు పెరిగి ఎవరికి వారేయమునాతీరే అన్నట్లు వైసీపీలో పరిస్థితి తయారయ్యింది.వయసు మీరిన వారిని ప్రక్కన పెట్టి యువకులు పార్టీలోనికి తీసుకుని వారికి టికెట్‌ఇచ్చే ఆలోచన వైసీపీ చేస్తున్నట్లు తెలిసింది. ఇదే నిజమైతే కాస్తవయోభారంతో ఉన్న ఎమ్మెల్యే గొల్లబాబూరావు ఎంతవరకూ టికెట్ ఇస్తారు అనే అనుమానాలు వ్యక్తంఅవుతున్నాయి. మాజీ ఎమ్మెల్యే చెంగల నియోజకవర్గంలో తిష్టవేసి వైసీపీకి అనుకూలంగా ప్రచారం చేయడంతోపాటు ప్రజాసమస్యలు పరిష్కరిస్తానని ఇకనుంచి మీతోనేఉంటానని చెంగల ప్రజలను ఆకర్షించే ప్రయత్నం చూస్తే చెంగల ఖచ్చితంగా వైసీపీటికెట్ ఆశిస్తున్న విషయం స్పష్టంగా అర్ధం అవుతుంది. వైసీపీ అధిష్టానం గ్రీన్‌సిగ్నల్‌లేకుండా చెంగల ప్రచారం ఎలా చేస్తారో అనే వారు లేకపోలేదు. హత్యకేసులో యావజ్జీవకారాగారాశిక్ష అనుభవిస్తూ బెయిల్‌పై బైటకు వచ్చిన చెంగలకు చట్టప్రకారం పోటీచేసేఅర్హతలేదు. ఎన్నికల సమయానికి చెంగల యావజ్జీవ కారాగారశిక్షనుండి బైటపడితేచెంగల ఎన్నికల్లో పోటీచేసేందుకు అర్హులు అవుతారు. ఆయన కాకపోతే చెంగలకుమార్తెనువైసీపీ తరుపున టికెట్‌కు ప్రయత్నించి ఎన్నికల బరిలో దిగాలని మాజీ ఎమ్మెల్యే చెంగల ఉన్నట్లు తెలిసింది. చెంగలకు వైసీపీ అధిష్టానం ఏమేరకు అవకాశం ఇస్తుందో వేచిచూద్దాం.కాగా ఎమ్మెల్యే గొల్లబాబూరావు 2024 ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇటీవలపాయకరావుపేట నియోజకవర్గం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఉత్తరాంధ్రా ఇంచార్జి చైర్మన్ వైవిసుబ్బారెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో 2024 ఎన్నికల్లో కూడాఎమ్మెల్యే గొల్లబాబూరావుకి టికెట్ వస్తుందని ఎమ్మెల్యే వర్గీయులంతా భావిస్తున్నారు.అదేవిధంగా ఇటీవల పెంటకోటలో జరిగిన జిల్లావ్యవసాయసలహామండలి చైర్మన్‌చిక్కాలరామారావు పుట్టినరోజు వేడుకల్లో కూడా 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే గొల్లబాబూరావునుగెలిపించాలని ఐటిశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాద్ మరోసారి ప్రకటించారు. ఇదిలా ఉండగామళ్ళీ మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకటరావు నియోజకవర్గంలో ఆకస్మాత్తుగా ప్రత్యక్షమై ఒంటరిగా ప్రచారం చేయడం కొసమెరుపు. ఖచ్చితంగా 2024 ఎన్నికల్లో తనకే టికెట్‌వచ్చే అవకాశాలు ఉన్నాయని మాజీ ఎమ్మెల్యే చెంగలవెంకటరావు పూర్తివిశ్వాశంతో ఉన్నారు. అదేవిధంగా మరి కొంతమంది పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గంపై కన్నెయ్యడంతో అసెంబ్లీ టికెట్ ఇచ్చే విషయం రసకందంగా మారింది. ఎవరికి వారే తమకే టికెట్‌అనే ఆశలతో ఉన్నారు. అధిష్టానం టికెట్ ఆశిస్తున్న వారిలో ఎవరి పక్షాననిలబడుతుందో వేచిచూద్దాం.

## అనధికార అంతస్తుపై చర్యలు షురూ...

గోపాలపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

వార్త ప్రభావం

మహావిశాఖ 90వ వార్డు పరిధి రామాలయం వీధిలో అనధికారికంగా నిర్మిస్తున్న భవనంపై టౌన్‌ప్లానింగ్ అధికారులు చర్యలు ప్రారంభించారు. 'అగ్నిప్రమాదం సంభవిస్తే అంతే సంగతులు' శీర్షికన వచ్చిన 'వార్త'కు స్పందించిన జోన్ 8 అసిస్టెంట్ సిటీ ప్లానర్ షబ్నమ్ శాస్త్రి సంబంధిత విభాగాలకు ఉత్తర్వులు పంపారు. సదరు భవనానికి విద్యుత్ సరఫరా ఇవ్వరాదని, పన్నులు వేయరాదని అలాగే నీటి కనెక్షన్‌లు మంజూరు చేయరాదని తెలుపుతూ ఆయా విభాగాల అధికారులకు లేఖలు పంపించారు. శుక్రవారం క్షేత్రస్థాయి పరిశీలన చేపడతామని, అనధికార అంతస్తుపై చర్యలు చేపడతామని తెలిపారు.

## జమునమ్మకు ఘన నివాళులు

గోపాలపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



ఇటీవల స్వర్గస్తులైన చలన చిత్ర కధానాయిక జమునమ్మకు గోపాలపట్నం కళాసేవా పీఠం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. సేవాపీఠం వ్యవస్థాపక అధ్యక్షుడు నందవరపు సోములు జమున చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ అలనాటి మేటి కధానాయకులకు ధీటుగా మెప్పించిన జమున చిత్ర రంగంలో చిరస్థాయిగా నిలుస్తారన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు గొరకల రామదాసు, చందు సుబ్బారావు, గంగు నాయుడు, టి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా వ్యవసాయ అధికారుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

పాడేరు, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త



అల్లూరిజిల్లా నూతన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ అధికారుల సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు రాష్ట్ర వ్యవసాయ అధికారుల సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ బి.విజయప్రసాద్,ప్రధానకార్యదర్శిడి.ప్రవీణ్ ఆధ్వర్యంలో విశాఖ,విజయనగరం,పార్వతీపురం మన్యం మరియు శ్రీకాకుళం జిల్లాల సంఘం అధ్యక్ష,కార్యదర్శులు సమక్షంతో గురువారం పాడేరు జిల్లా కేంద్రంలో నూతన కార్యవర్గం ఎంపిక జరిగింది. వ్యవసాయ శాఖ అధికారుల సంఘం నూతన అధ్యక్షులుగా డాక్టర్ సిహెచ్‌కెవి చౌదరి, ఎడిఎ రంపచోడవరం, ఉపాధ్యక్షులుగా డాక్టర్,టి.మధుసాధనరావు, ఎఒ,జికెవీధి,ప్రధానకార్యదర్శిగా ఎల్‌ఆర్‌బి పాత్రుడు, ఎఒ,జి.మాడుగుల, సహాయకార్యదర్శులుగా కె.లక్ష్మణరావు, ఎఒ,రంపచో దవరం,ఎం. సువర్ణకు మారి,ఎఒ,అడ్డతీగల,కోశాధికారిగా పి.మోహనరావు,ఎఒ,ముంచంగిపుట్టు,ఐదుగురు వ్యవసాయ అధికారులను ఎగ్జిక్యూటీవ్ మెంబర్లుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిఎస్‌బిఎస్ నందు,సబ్‌డివిజన్ వ్యవసాయ అధికారులు,అల్లూరి జిల్లాలో ఉన్న 22 మండలాల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ ఆశ్రమాల్లో పనిచేస్తున్న సిఆర్‌టిలకు రెండు నెలలు పొడిగించాలి

### సిఆర్‌టిల సంఘం విజ్ఞప్తి

పాడేరు, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కాంట్రాక్టు అధ్యాపకులుగా పనిచేస్తున్న వారికి 2022-23 విద్యా సంవత్సరంలో 2 నెలలు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపట్ల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్టు ఉపాధ్యాయుల సంఘం(సిఆర్‌టి) జిల్లా అధ్యక్షులు కె.భానుమూర్తి,కార్యదర్శి జి.గణేశ్వరరావు,వర్కింగ్ కమిటీ అధ్యక్షులు డి.గణేశ్వరరావు,కోశాధికారి బాలరాజు హర్షం వ్యక్తం చేస్తూ ప్రకటన విడుదల చేసారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులకు ఏవిధంగా రెండు నెలలు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందో అదే విధంగా ఆశ్రమాల్లో పనిచేస్తున్న సిఆర్‌టిలకు కూడా రెండు నెలలు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి న్యాయం చేయాలని సిఆర్‌టిల సంఘం విజ్ఞాప్తి చేసారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో 1799 మంది సిఆర్‌టిలుగా విధులు నిర్వహిస్తున్నారని వీరికి 10 నెలలు ఉత్తర్వులు ప్రభుత్వం ఇచ్చిందని కావునా మరో రెండు నెలలు సిఆర్‌టిలకు కాలపరిమితి పొడిగిస్తూ ప్రభుత్వం న్యాయం చేయాలని జిల్లా అధ్యక్షులు కె.భానుమూర్తి,కార్యదర్శి జి.గణేశ్వరరావు,వర్కింగ్ కమిటీ అధ్యక్షులు గణేశ్వరశ్వరరావు,కోశాధికారి బాలరాజు కోరారు.

## వైరల్ జ్వరాలతో గిరిజన సంక్షేమ ఆశ్రమ విద్యార్థులు

### పాడేరు జిల్లా ఆస్పత్రిలో చికిత్సలకు విద్యార్థులు బారులు

పాడేరు, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త



పాడేరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి వివిద గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న గిరిజన విద్యార్థులు వైరల్ జ్వరాలతో బాధపడుతూ చికిత్సలు నిమిత్తం గురువారం ఆస్పత్రిలో బారులు తీరారు.గిరిజన విద్యార్థులకు జ్వరాలు రావడంతో చికిత్సలు నిమిత్తం పాడేరు జిల్లా ఆస్పత్రికి సంబందిత పాఠశాలల యాజమాన్యాలు తీసుకువచ్చి వైద్యచికిత్సలు అనంతరం ఆశ్రమ పాఠశాలలకు తరలించారు.అయితే గతంలో ఆశ్రమాల్లో విద్యనభ్యసిస్తున్న గిరిజనవిద్యార్థులకు చిన్నపాటి జ్వరం వచ్చినా అందుబాటులో ఉన్న హెల్త్ అసిస్టెంట్లు, హెల్త్ వాలంటీర్లు ప్రాథమికంగా మాత్రలు ఇవ్వడం లేదా జ్వరం తగ్గక పోతే ఆస్పత్రికి తీసుకువచ్చి చికిత్సలు చేయించేవారు. ఆశ్రమాల్లో హెల్త్ అసిస్టెంట్లు,వాలంటీర్లు లేకపోవడంతో జ్వరం ఎక్కువైతేనే గానీ విద్యార్థులను తీసుకువచ్చే పరిస్థితులు అల్లూరి జిల్లా పాడేరు డివిజన్ ఏజెన్సీలో ప్రస్తుతం కానరావటంలేదు.ఆశ్రమాల్లో హెల్త్ అసిస్టెంట్లను రాష్ట్ర ప్రభుత్వం నియమించి వారి ఆరోగ్య పరిస్థితులపై ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు


## జగనన్న విద్యాభారతి పుస్తకాలను సద్వినియోగం చేసుకోండి : జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



జగన్నన విద్యాభారతి పుస్తకాలను పదోతరగతి విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని రాజవొమ్మంగి జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి అన్నారు. గురువారం జెడ్డంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జెడ్డంగి ఆశ్రమ, జెడ్‌పి విద్యార్థులకు పుస్తకాలను సర్పంచుల సమైఖ్య అద్యక్షులు కొంగర మురళీకృష్ణ, సొసైటి చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ, యంపిడిఓ బాపన్నదొర, యంఇఓ తాతబ్బాయిదొర, ప్రజాప్రతినిధులు పంపిణీ చేసారు. రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్.ఎం శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమం విద్యార్థినీ, విద్యార్థులకు జగన్నన విద్యాభారతి పుస్తకాలను జెడ్‌పిటిసి, వైస్ యంపిపి, ప్రజాప్రతినిధులు పంపిణీ చేసారు. పరీక్షలను దోహదపడే ఈపుస్తకాలలో అంశాలను ప్రణాళికా బద్ధంగా చదివి అత్యున్నత మార్కులను పొంది మండలానికి మంచి పేరు తేవాలని సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ అన్నారు. విద్యార్థులు కోసం జిల్లాపరిషత్ వారు ప్రత్యేకంగా ఈపుస్తకాలను సిద్ధం చేసారని జెడ్‌పిటిసి అన్నారు. పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో చదువుపైనే ప్రత్యేకంగా దృష్టి సారించాలని యంపిడిఓ బాపన్నదొర అన్నారు. ఈకార్యక్రమాల్లో జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ, వైస్‌యంపిపి సప్పా సత్యచంద్రరాణి, సర్పంచులు కొంగర మురళీకృష్ణ, దాసరి నాగేశ్వరరావు, యంపిటిసి కనిగిరి గంగాదుర్గ, యంపిడిఓ బాపన్నదొర, యంఇఓ కె.తాతబ్బాయిదొర, హెచ్‌ఎం లు ముంగారి త్రిమూర్తులు, వారాతి శైలజ, శ్రీనివాసరావు, సూరారెడ్డి, వైసిపి నేతలు చీడిపల్లి శాంతకుమారి, గణజాల తాతారావు, కనిగిరి దుర్గాప్రసాద్, సప్పా ప్రసాద్, బొడ్డు విజయబాబు, గుండుబిల్లి చంద్రకుమార్, సిఆర్పీలు చవల సతీష్, డి.శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యాకమిటీ సభ్యులు, వార్డుమెంబర్లు, పాల్గొన్నారు.

## మహిళా సమైఖ్యలు ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి పంచాయతీ సూరంపాలెం గ్రామంలో గురువారం గర్భిణీలకు మహిళా సమైఖ్య అద్యక్షురాలు జర్తా లక్ష్మీకాంతం ఆద్వర్యంలో గ్రామ మహిళలు ఐక్యంగా సామూహిక స్త్రీమంతాలను చేసారు. పసుపు, కుంకుమ, గాజులు, వస్త్రాలను ఇచ్చిన ఆశ్వీరదించారు. పలు రకాలు తినుబండారాలను గర్భిణీలకు అందించారు. ప్రసవ సమయం వరకూ పాటించాల్సిన జాగ్రత్తలను అంగన్వాడీ వర్కరు సత్యవతి అవగాహన కల్పించారు. ప్రసవానికి ముందు రాజవొమ్మంగి పిహెచ్‌సిలో చేరి బెర్త్‌వెయిం టింగ్ హాలులో ఉండి ప్రభుత్వ వైద్యసేవలను పొందాలని ఆశవర్కరు చెల్లయ్యమ్మ వివరించారు. ఈకార్యక్రమంలో విఒలీడర్లు జర్తా లక్ష్మీకాంతం, సింగంపల్లి లోవమంగాలక్ష్మి, విఒఏ పల్లి గౌరీపార్వతి, అంగన్వాడీ వర్కరు సత్యవతి, ఆశవర్కరు చెల్లయ్యమ్మ, వలంటీర్లు, పెద్దలు పాల్గొన్నారు.

## కల్తీ కల్లు తాగి మరణించిన ఐదు గిరిజన కుటుంబాలకు పరిహారం అందించాలి

### గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం లోదొడ్డి గ్రామంలో కల్తీ కల్లు తాగి మరణించిన ఏదాది పూర్తయిన ఐదు గిరిజన కుటుం బాలకు నేటికీ ప్రభుత్వ పరిహారం అందించలేదని లోదొడ్డి సర్పంచ్, సిపియం రంపచోడవరం జిల్లా కార్యదర్శవర్గ సభ్యులు రాష్ట్ర గిరిజన సంఘ అధ్యక్షులు లోతా రామారావు అన్నారు. గ్రామానికి చెందిన కల్లు తాగి మరణించిన చదల సుగ్రీవుడు (70)సం., వేమా లోవరాజు (30)సం., బూసరి సన్యాసిరావు(65)సం., పొత్తూరి గంగరాజు (36)సం., కుడే ఏసుబాబు (22)సం.లు చెం దిన కుటుంబీలకు ప్రభుత్వం ఇప్పటికైనా పరిహాం అందించాలని రామారావు డిమాండ్ చేసారు. పరిహారం అందించకపోతే ఆందోళన చేపడతామన్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ బుటారి రాజబాబు, సిపియం మండల నాయకులు పొత్తూరు సత్యనారాయణ, జర్తా రాబాబు, కె.నాగరాజు, రాజుబాబు, మురళి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# గడప గడపకు విశేష స్పందన

## - 24వ వార్డు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం
## - సమస్యలను పరిష్కరిస్తున్న కె కె రాజు



విశాఖపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 24వ వార్డు టీపీటీ కాలనీ సచివాలయం పిఅండ్‌టీ కాలనీ ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు, 24వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డితో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఇప్పటివరకు ప్రభుత్వ చేపట్టిన సంక్షేమ



ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటు పర్యటించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్తుంటే ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజలందరూ హర్షం వ్యక్తి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో 24వ వార్డు నాయకులు, డైరెక్టర్స్ రాయుడు శ్రీను, నూకరాజు, 24వ వార్డు నాయకులు గుడ్డల అశోక్‌రెడ్డి, మురళి కృష్ణ రెడ్డి సీతకుమారి కోన గోవింద్, యన్ రాజారెడ్డి, బాచి ఆదినారాయణ, వెంకటేష్, జమున, ఆశ, సీనియర్ నాయకులు భోగవల్లి గోవింద, హరిపట్నాయక్ షేక్ బాబ్జి, కె చిన్న జక్కంపూడి సత్యనారాయణ, నేపాల్ శ్రీను, సమ్మెట్ల వెంకటేష్ మువ్వల సంతోష్ అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనీల్ నీరుకొండ కళాశాలలో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌పై అతిథి ఉపన్యాసం



విశాఖపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

ఇంజనీరింగ్ సైన్సెస్‌లో ఆర్అండ డి ఇన్నోవేషన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌పై అతిథి ఉపన్యాసం అనీల్ నీరుకొండ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. పరిశ్రమ నిపుణుడు డాక్టర్ బిజయ్‌కుమార్ సాహు సీనియర్ రీజినల్ మేనేజర్ హెడ్, అసోసియేట్ ఎడిటర్ ఇన్వెన్షన్ ఇంటెలిజెన్స్ డెవలప్‌మెంట్ (అనిల్‌ఆర్‌డిఎస్ నేషనల్ రీసెర్చి కార్పొరేషన్) ఏఎన్ఐఆర్‌సి) ద్వారా అతిథి ఉపన్యాసం నిర్వహించారు. సైన్స్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వ శాఖ ద్వారా విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్ లోని ఇన్నోవేషన్ వ్యాలీలో ఉన్న ఎన్ఆర్‌డిసి ఔట్‌రీచ్ ఆఫీస్ ఐక్యూఏసి అనిట్స్ ద్వారా నిర్వహించబడింది. ఆర్ అండ్ డి ఇన్నోవేషన్ అండ్ ఎంటర్‌షిప్ ఇన్ ఇంజనీర్ సైన్స్ పై ఫ్యాకల్టీ ప్రయోజనం కోసం ఏర్పాటు చేయబడింది. డాక్టర్ విజయ్‌కుమార్‌సాహు తన ఉపన్యాసంలో మేధో సంపత్తి , విద్యావేత్తలలో ఆవిష్కరణ గురించి వివరంగా చర్చించారు. పేటెంట్ల ద్వారా నవల పరిశోధన పనిని వాణిజ్యకరించే విధానం గురించి చర్చించారు. సమాజానికి సంబంధించిన పరిష్కారాలతో కూడా పరిశోధనా అంశాలను ఎంచుకోవడం వాటి ప్రాముఖ్యతను ఆయన తెలిపారు. అనిట్స్ అధ్యాపకులు గెస్ట్ లెక్చర్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డా.విజయకుమార్‌సాహు, అనిట్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె రమాకృష్ణ, ఎఫ్ఈడి హెడ్ ప్రొఫెసర్ బి నరసింగరావు, ప్రొఫెసర్ వి రాజ్యలక్ష్మీ హెడ్ అకడమిక్స్, అనిట్స్ అధ్యాపకులను సత్కరించారు.

# కొండవాలు ప్రాంతాల్లో 'ఇదేం ఖర్మ'




ఆరిలోవ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

స్థానిక 12వ వార్డు సింహాగిరికాలనీ, పెదగదిలి, ఈశ్వరదేవి నగర్, చినగదిలి తదితర కొండవాల ప్రాంతాల్లో గురువారం వార్డు ఇంచార్జ్ ఒమ్మి అప్పలరాజు ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు హాజరయ్యారు. అనంతరం ఆయన ఇంటింటికి వెళ్ళి కొండవాల ప్రాంతాల్లో ప్రజలు ఎదురుకుంటున్న కష్టాలను అడిగితెలుసుకున్నారు. అధికసంఖ్యలో మహిళలు సింహాచలం దేవస్థానం అధికారులు వైఖరి పట్ల ఎమ్మెల్యేకు తెలిపారు. కనీసం మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టెందుకు కూడా అనుమతులు ఇవ్వడం లేదని అంతేకాక వెలగని విద్యుత్ దీపాలు, గుంతల గుంతలుగా ఉన్న వీధిరోడ్లుతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ప్రజలు ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తేదేపా నాయకులు బుడుమూరి గోవింద్, మద్దిల రాజశేఖర్, గాడి సత్యం, ఒమ్మి పోలరావు, బాదరు బాలరాజు, భరత్ తదితర ముఖ్యనాయకులు హాజరయ్యారు.

# కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ చిత్తడి నేల దినోత్సవం



విశాఖపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

డా విఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం కళాశాల ప్రస్తుత అధ్యపకులు డా.జయ ఆధ్వర్యంలో వృక్షజంతుశాస్త్ర అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థుల కలిసి ప్రపంచ చిత్తడి నేల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించార. ఈ సందర్భంగా కళాశాల ఉపాధ్యక్షులు మాట్లాడుతూ చిత్తడినేల పర్యావరణ సత్సంబంధాలను వాటి ఆవశ్యకతను వివరించారు. సమావేశపు గౌరవ అతిధిగా డా.రామారావు, పర్యావరణపై పరిశోధనాంశాలను చిత్తిడి నేల స్థితిగతులు పై చర్చించారు. వృక్షశాస్త్ర విభాగాధిపతి డా.పి.శ్రీవాణి పాల్గొని మాట్లాడుతూ చిత్తడి నేలలో అవగాహన వాటి మద్య సంబంధాలు తెలిపారు. డా.టిఎంఎ నివేదిత మాట్లాడుతూ చిత్తడి నేల భారతదేశంలో వాటి వర్గీకరణ వివరించారు. డా.అప్పారావు మాట్లాడుతూ చిత్తడినేల మానవ సంబంధాలను తెలిపారు. డా.మధవరావు మాట్లాడుతూ మానవుడు అత్యాస తగదు అని తెలిపారు. డా.పద్మావతి మాట్లాడుతూ ఆహారపు గొలుసుపై ఆహారపు చిత్తడి నేలల సహసంబంధాలు వివరించారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌సి బిటిబిసి విద్యార్థిని ప్రియాంక చిత్తడి నేలలు మన ప్రాథమిక ఉత్పత్తిని గూర్చి సవివరంగా తెలిపారు.

# భవిష్యత్ తరాలకు నైపుణ్య విద్యను అందించాలి

## ఏఐసీటీఈ చీఫ్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ బుద్ధ చంద్రశేఖర్



విశాఖపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

నైపుణ్యాభివృద్ధి మం త్రిత్వం శాఖ ఆధ్వర్యంలో డైరెక్టర్ జనరల్ ఆఫ్ ట్రైనింగ్ రీజినల్ డైరెక్టర్ ఆఫ్ నైపుణ్యాభివృద్ధి వ్యవస్థాపకత వారి నిర్వహణలో అప్రెంటిషిప్ పై 2 రోజుల జాతీయ అవగాహన సదస్సు గురువారం కంచరపాలెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ చీఫ్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ బుద్ధ చంద్రశేఖర్ ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 300పైగా పరిశ్రమల కేంద్ర ప్రభుత్వం విధానాలను స్వాగతిస్తూ విద్యార్థులకు అప్రెంటిషిప్‌కు అవకాశం కల్పిస్తున్నాయన్నారు. విశాఖ వంటి అభివృద్ధి చెందుతున్న నగరంలో అప్రెంటిషిప్ అవకాశం కల్పిస్తున్న సంస్థల ఏర్పాటు ఆహ్వానించదగ్గ విషయం అని గడిచిన 8ఏళ్లలో 350 మిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చాయని కరోనా కాలంలో పెట్టుబడులు ఆకర్షించడంలో ఇండియా అగ్రగామిగా నిలిచిందన్నారు. భవిష్యత్తు టెక్నాలజీ మీద కూడా అవగాహన కలిగించాలని ఆయన తెలిపారు. ప్రపంచ వ్యాప ంగా నైపుణ్యం కలిగిన అభ్యర్థ కొరత ఎంత ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఏసి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రాంతీయ సంచాలకుల కె శ్రీనివాసరావు, ఏపీ రాష్ట్ర నైపుణ్యభివృద్ధి సంస్థ చైర్మన్ అజయ్‌రెడ్డి, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ సుబ్బిరెడ్డి, గాజువాక ఐటిఐ ప్రిన్సిపాల్ బాలాజీ, ఓల్డ్ ఐటిఐ ప్రిన్సిపల్ ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# కొవ్వాడ అణు విద్యుత్‌పై వెస్టింగ్ హౌస్‌తో చర్చలు

## రాజ్యసభలో విజయసాయిరెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు



విశాఖపట్నం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

కొవ్వాడలో ఆరు అణు విద్యుత్ కేంద్రాల ఏర్పాటు కోసం వెస్టింగ్ హౌస్ కంపెనీ (అమెరికా)తో చర్చలు జరుపుతున్నట్లు ప్రధానమంత్రి కార్యాలయ సహాయ మంత్రి డా.జితేంద్ర సింగ్ వెల్లడించారు. రాజ్యసభలో గురువారం వైఎస్సార్‌సీపీ సభ్యులు వి.విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఈ విషయం తెలిపారు. వెస్టింగ్ హౌస్ కంపెనీతో చర్చలు ముగిసిన అనంతరం అణు విద్యుత్ కేంద్రం ఏర్పాటుకు అయ్యే ఖర్చు, నిర్మాణానికి పట్టే సమయం వంటి వివరాలతో ప్రాజెక్టు ప్రతిపాదనలు ఖరారు అవుతాయని మంత్రి వివరించారు. ప్రస్తుతానికి ప్రాజెక్టు నిర్మాణానికి ముందు జరిగే కార్యకలాపాలు కొనసాగుతున్నాయన్నారు. భూ సేకరణ, ప్రాజెక్టు ఏర్పాటుకు అవసరమైన అనుమతులు పొందడం, ప్రాజెక్టు స్థలంలో భూమి స్వరూప స్వభావాలపై అధ్యయనం వంటి పనులు జరుగుతున్నాయని కొవ్వాడ అణు విద్యుత్ ప్రాజెక్టు కోసం 2079 ఎకరాల భూమి అవసరం ఉంది. ఇప్పటికి 2061 ఎకరాల భూసేకరణ పూర్తయ్యిందని ఈ భూమిని న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ పేరిట బదలాయించడం కూడా పూర్తయ్యిందని మంత్రి తన జవాబులో పేర్కొన్నారు. అణు విద్యుత్ కేంద్రం నిర్మాణం ఊపుగా జరిగే సమయంలో సుమారు 8వేల మందికి కొవ్వాడ అణువిద్యుత్ కేంద్రంలో ఉపాధి లభిస్తుందన్నారు. ఈ కేంద్రం నిర్మాణం పూర్తి చేసుకుని విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించిన అనంతరం ప్రతీ యూనిట్‌లో 2వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందని అంచనా వేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్లాంట్లలో వచ్చే ఉపాధి అవకాశాలతో పాటు విద్యుత్ ఉత్పత్తి కార్యకలాపాలు ప్రారంభమైన అనంతరం కాంట్రాక్టర్లు, వెండర్ల వ్యాపారం వలన జరిగే ఆర్థిక కార్యకలాపాలతో ఇంకా అనేక మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రి జితేంద్ర సింగ్ వివరించారు.

### ఏపీలో 564 మంది విద్యార్థులకు కేవీపీవై ఫెలోషిప్‌లు

కిషోరీ వైజ్ఞానిక్ ప్రోత్సాహన్ యోజన (కేవీపీవై) పథకం కింద గడచిన 5 ఏళ్లలో ఆ ంధ్రప్రదేశ్‌లో 564 మంది విద్యార్థులకు ఫెలోషిప్ అందించినట్లు కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ సహాయ మంత్రి డా.జితేంద్ర సింగ్ వెల్లడించారు. రాజ్యసభలో గురువారం వైఎస్సార్‌సీపీ సభ్యులు విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా బదులిస్తూ ఈ విషయం తెలిపారు. కేవీపీవైకి ప్రత్యేకించి నిధులు కేటాయింపు ఏదీ ఉండదని, ఇన్‌స్పైర్ ఇన్‌స్పైర్‌-షి బడ్జెట్ కింద కేటాయించిన నిధులతోనే కేవీపీవై ప్రోగ్రాం అమలు చేస్తారని తెలిపారు. కేవీపీవై ఫెలోషిప్ కింద 2022-23 ఆర్థిక సం.లో ఫిబ్రవరి 1 వరకు 843.80 లక్షలు విడుదల చేసినట్టు తెలిపారు. కిషోరీ వైజ్ఞానిక్ ప్రోత్సాహన్ యోజన కింద 2019-20లో 17.34కోట్లు, 2021-21లో 20.71 కోట్లు, 2021-22లో 13.45కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు దేశవ్యాప్తంగా పరిశోధన అధిక సంఖ్యలో గుర్తించేందుకు కేవీపీవై ప్రోగ్రాంను (ఎస్‌హెచ్‌ఈ) స్కాలర్‌షిప్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్‌తో అనుసంధానించినట్లు మంత్రి తెలిపారు. దీని ద్వారా ఔత్సాహికులు ప్రాథమిక, నేచరల్ సైన్స్‌లో అండర్ గ్రాడ్యుయేట్, పోస్టు గ్యాడ్యుయేట్ కోర్సులు చేసేందుకు ప్రతీ ఏటా 12 వేల రూపాయలు చొప్పున ఉపకార వేతనం లభిస్తుందని అన్నారు. ఇన్‌స్పైర్, ఇన్‌స్పైర్-షి (స్కాలర్ షిప్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్) యోగ్యతను బట్టి పోటీ పరీక్షల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని మంత్రి తెలిపారు. 6వ తరగతి నుంచి 10వ తరగతిలోపు విద్యార్థులను ఆకర్షించేందుకు శాస్త్ర, సాంకేతిక విభాగం ఇన్‌స్పైర్ ఒక జాతీయ స్థాయి కార్యక్రమం నిర్వహిస్తోందని మంత్రి తెలిపారు. ఇన్‌స్పైర్ -మానక్ కింద ప్రతీ ఏటా 10 లక్షలు ఐడియాలు దేశవ్యాప్తంగా మాధ్యమిక, ఉన్నత పాఠశాల నుంచి స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అందులో లక్ష ఐడియాలను ఎంపిక చేసి వాటిని ప్రతిపాదించిన ఒక్కొక్క విద్యార్థి బ్యాంక్ అకౌంట్లో నేరుగా 10 వేల రూపాయలు జమ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా, రాష్ట్ర స్థాయి ప్రదర్శనల తరువాత జాతీయ స్థాయిలో 60 ఐడియాలను ఎంపిక చేసి వారికి ఇన్‌క్యూబేషన్ సపోర్టు అందిస్తారు. అలాగే నేషనల్ కౌన్సిల్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ కమ్యూనికేషన్ ద్వారా ప్రతీ ఏటా 10 నుంచి 17 సం.ల విద్యార్థుల కోసం సైన్స్ కాంగ్రెస్‌లు నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

# సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం



ఆరిలోవ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

రాష్ట్ర బీసీ కార్యలయంలో రాష్ట్ర బీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి ఆదేశాల మేరకు నగర బీసీ అధ్యక్షరాలు సత్యాల సాగరిక ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిలుగా ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు హాజరై జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిల్లీలో ఏపీ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సన్నాహక సదస్సులో విశాఖపట్నం త్వరలో రాజదాని కాబోతుందని జగన్మోహన్‌రెడ్డి ప్రకటించిన సందర్భంగా పాలాభిషేకం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు అల్లంపల్లి రాజబాబు, పతివాక కనకరాజు, వానపల్లి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టుపెట్టిన జగన్‌రెడ్డి

## మాజీ ఎమ్మెల్సీ బుద్దా నాగజగదీష్




అనకాపల్లి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

అధిక ధరలు, నిరుద్యోగం, ఆర్థిక మందగమనం వంటి సమస్యలకు పరిష్కారం చూపడంలో బడ్జెట్ సామాన్యులకు ఉపయోగపడే విదంగా లేదని తెలుగుదేశం మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగజగదీశ్వరరావు తెలిపారు. గత నాలుగు సంవత్సరాల నుంచి ఆంధ్ర ప్రదేశ్‌కు రావాల్సిన ప్రత్యేక హోదా, రాయలసీమ ఉత్తరాంధ్ర వెనుకబడు నిధులు కేటాయింపు, విశాఖ రైల్వే జోన్, పోలవరం ప్రాజెక్టు, విభజన చట్టప్రకారం రావాల్సిన ఆస్తులునిధులు రాబట్టడంలో వైసిపికి 31 బమంది ఎంపిలు న్నప్పటికిరాష్ట్రానికి న్యాయం చేయలేకపోయారని, కేవలం జగన్‌రెడ్డి సిబిఐ, ఇడి కేసులకోసం ప్రస్తుతం వివేకానందరెడ్డి హత్యకేసు తాడేపల్లికి చేరుకోవడంతో మౌనవ్రతం వహిస్తున్నారని, రాష్ట్రాన్ని కేంద్రానికి తాకట్టు పెట్టి రాష్ట్రజల ప్రయోజనాలను దెబ్బతీశారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ విడిపోయి నష్టపోయిందని ఇప్పుడు జగన్‌రెడ్డి ప్రభుత్వం వల్ల మరోసారి తీవ్రద్రోహం చేశారని నాగజగదీష్ ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది బడ్జెట్‌కు ఇపప్టఇ బడ్జెట్‌కు వ్యవసాయరంగానికి 28 వేల కోట్లుకోత విధించారని వ్యవసాయ సంక్షోభానికి పరిష్కారమార్గాలు చూపలేదని లక్షలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్న అంశాన్ని విస్మరించారని కార్పొరేట్‌కంపెనీలకు లక్షలకోట్లు రుణమాఫీ చేసి కేంద్రప్రభుత్వం దేశానికి అన్నంపెట్టే రైతుకు రుణమాఫీ చేసేందుకు ముందుకు రాకపోవడం తగదని నాగజగదీష్ పేర్కొన్నారు. ఇక విద్యారంగానికి అరకొర నిధులు కేటాయించారని, విద్యారంగానికి జిడిపిలో ఆరుశాతం నిధులు కేటాయించాలని కొఠారి కమిషన్‌చెప్పిన ప్రస్తుత బడ్జెట్లో జిడిపిలో 0.03 శాతం, మొత్తం బడ్జెట్లో2.05 నిధులు కేటాయించడం దారుణ మన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం వల్ల ఆంధ్రప్రదేశ్‌కు చివరబడ్జెట్‌లో కూడా రాష్ట్రప్రయోజనాలను కాపాడలేకపోయారని వైసిపి ప్రభుత్వం పై నాగజగదీష్ ఘాటుగా విమర్శలు చేశారు. ఈ బడ్జెట్లో కూడా రాష్ట్రప్రయోజనాలను కాపాడలేకపోయారని వైసిపి ప్రభుత్వంపై కనాగజగదీష్ ఘాటుగా విమర్శలు చేశారు. ఈ బడ్జెట్లో ఇతర రాష్ట్రాల వారు వారు రాష్ట్రానికి కావాల్సిన ప్రయోజనాలను కేంద్రాన్ని డిమాండ్ చేసుకున్నారని కేసులకోసం అప్పులకోసం రాష్ట్రప్రయోజనాలను తాకట్టుపెట్టారని నాగజగదీష్ మండిపడ్డారు. దేశంలో కిడ్నీ పేషెంట్లు విషయంలో ఉదాసీనత చూపించాల్సిన కేంద్రం వారిపై జిఎస్టీ వేయడం దారుణమని కేంద్రం పునర్ ఆలోచన చేయాలని నాగజగదీష్ కోరారు. విలేకరుల సమావేశంలో పార్లమెంటు ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ



జగదాంబ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్ పుట్టినరోజు వేడుకలు వివేకానంద సంస్థలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కటింగ్ చేయించారు. వివేకానంద సంస్థ సభ్యుడు కోదండరావ్, మహిళా సభ్యలు వాసుపల్లికి శాలువవేసి జ్ఞాపికను అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం జివిఎంసి శానిటరీ సిబ్బందికి చీరలను, పేదవారికి దుప్పట్లను, వివేకానందసంస్థ ఆశ్రమ వాసులకు వాకర్సు, స్టిక్కులు, దుప్పట్లను పంపిణీ చేశారు. అనంతరం గణేష్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా పేద ప్రజలకు అల్పాహారాన్ని పేద ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి కోదండరావు, భీవెట్టి వెంకటేశ్వరరరాఉ మాట్లాడుతూ రప్రజా దర్బార్లో సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టే ప్రజా నాయకుడిగా, రెండుసార్లు విజయవంతంగా ఎమ్మెల్యే ఎన్నికై రపజల మన్ననలను పొందిన నాయకులు వాసుపల్లి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు, కనకమహాలక్ష్మి దేవస్థానం చైర్మన్ కొల్లిసింహాచం బాబ్జి, ముజీద్‌ఖాన్, భీశెట్టి వెంకటేశ్వరరావు, సంస్థ అద్యక్షులు అప్పారావు, సభ్యులు సత్తిబాబు, భాను, మహిళా సభ్యులు, అధిక సంఖ్యలో పేదలు పాల్గొన్నారు.

# పలు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న ముత్తంశెట్టి

## భీమిలి నియోజకవర్గం 6వ వార్డు




విశాఖపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

జీవీఎంసీ 6వ వార్డు కార్‌షెడ్ పరిధిలో గల శిల్పారామంలో నూతన నిర్మాణం చేపట్టిన సిమ్మింగ్ పూల్, జిమ్‌ను గురువారం మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ 6వ వార్డు పేద, మధ్యతరగతి ప్రజలు అధికంగా నివసించేవారు, నేను మంత్రిగా ఎమ్మెల్యేగా ఈ 6వ వార్డులో జీవీఎంసీ నిధులతో చాలా అభివృద్ధి పనులు చేయడం జరిగిందని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన సమస్యలు పనులు కూడా త్వరితగతిన పూర్తి అవుతుండటం అలాగే



జాతరలో పర్యాటకులకు కనువిందు చేసి ఆహ్లాదకంగా ఉండటం కోసం వాకర్స్ నడవటానికి ఆరోగ్య వంతమైన జీవన్ విధానం కోసం వ్యాయామం చేసుకోవడానికి అనుగుణంగా వ్యాయామశాల నిర్మాణం చేపట్టడం జరిగింది. కనుక ఆరోగ్యమే మహాభాగ్యం అనే పెద్దల మాటకు ప్రతీక స్థానికులు దీనిని వినియోగించుకోవాని కోరుతూ రాబోవు కాలంలో మరిన్ని వసతులతో భీమిలి నియోజకవర్గంతో పాటు 6వ వార్డుని అభివృద్ధి చేయడంలో అనంతరం నూతనంగా నిర్మించబోయే యోగా సెంటర్‌కు ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది. అనంతరం విశాఖ జిల్లాను పరిపాలనా రాజధానిగా ప్రకటిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ ముత్తంశెట్టి శ్రీనివాసరావు వారుడ నాయకులు జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మన విశాఖ మన రాజదాని జైజగన్ జై ముత్తంశెట్టి అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కార్పొరేటర్‌లు వార్డు ఇంచార్జిలు వార్డు ప్రెసిడెంట్‌లు ఆయా పదవుల్లో ఉన్న నాయకులు, సచివాలయం సిబ్బంది కన్వీనర్లు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు




విశాఖపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

పద్మనాభం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మండలంలో మూడేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమంపై చేసిన పనులపై భీమిలి నియోజ కవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇంకా చేయాల్సిన పనులపై ఎంపిపి వైస్ ఎంపిపిలు జెడ్పిటీసి ఎంపిటిసీ సర్పంచ్‌లతో అధికారులతో సమీక్షించి త్వరితగతిన పూర్తి



చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా నాకు తెలియపరచాలని చెప్పడం జరిగింది. అనంతరం ప్రధానమంత్రి మత్స్యకార యోజన సొసైటీకి సంబంధించిన భీమిలి నియోజకవర్గంకి సంబందించిన తాటితూరు పొట్నూరు పాంద్రంగి, విజయానందపురం, నేరళ్ళవలస వారికి 18మంది మత్స్యకారు సంఘ సభ్యులకు ద్విచక్ర మోపెడ్ టూవీలర్స్ సబ్సిటీ మీద మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా అందివ్వడం జరిగింది. వీటి ఖరీదు 13 లక్షల 50వేల రూపాయలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మండల వైసీపీ పార్టీ శ్రేణులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీషిర్డీ సాయిబాబాకు బంగారపు రుద్రాక్షమాల బహుకరణ



అగనంపూడి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

శ్రీషిర్డీసాయి మందిరం అధ్యక్షుడు కొయ్య వెంకటరమణారెడ్డి, అరుణ దంపతుల (అల్లుల్లు, కుమార్తెలు) అరుణ్‌రెడ్డి, పద్మజాలు ధనిష్టకుమార్, నీరజలు వారి కుమార్తె, ఆద్యారెడ్డి పేరుమీద రూ.1,40,000 (లక్షా నలభై వేల రూపాయలు) బంగారు రుద్రాక్షమాల (2తులాలపైగా) బాబాకు బహుకరించారు. ఈ కార్యక్రమాన్ని అధ్యక్షుడు కొయ్య వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ మా తరంకాకుండా, మా అల్లుల్ళు, కుమార్తెలు, మనుమరాలు కూడా బాబావారిసేవలో పాల్గొనడంపూర్వజన్మసుకృతంగా భావిస్తున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కొయ్య వెంకటరమణారెడ్డి, అరుణ, ఆద్యారెడ్డి కమిటీసభ్యులు కార్యదర్శి డి.వ్యాసశర్మ, జి.శంభుడు, పి.సత్యనారాయణ, పిఎల్ఎన్‌రాజు,సభ్యులు డి.లీలావతి, పి.పంకజ, ఎం.పద్మ, బి.పద్మజారాణి, బి.సుజాత,గాజులపద్మ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీదేవి మహానటి సినీ సంగీత విభావరి నేడు

జగదాంబ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

శ్రీదేవి మహానటి సినీ సంగీత సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 3వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి ద్వారకానగర్ పౌరగ్రంధాలయం కాన్ఫరెన్స్‌హాల్లో సినీ సంగీత విభావరి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు సంస్థ వ్యవస్థాపకులు జెఎంఆర్ నెహ్రు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక గాయనీ, గాయకులు పాల్గొని పలు చిత్రాల్లోని పాటలను ఆలపిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి సంగీత ప్రియులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.


## యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

### అసెట్ రికవరీ బ్రాంచి

డోర్ నెం. 26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావు పేట, విశాఖపట్నం - 530001, ఫోన్ : 0891-2537792/82, మొబైల్ : 9177225526, 9324517291, ఇ-మెయిల్ : ubin0817295@unionbankofindia.bank

### స్థిరాస్థి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8 (6) / 6(2) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీ కనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తి/ చరాస్థి అమ్మకం కొరకు ఇ-వేలం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం కార్పొరేషన్ బ్యాంక్)కు తనఖాపెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం కార్పొరేషన్ బ్యాంక్) అధీకృత అధికారిచే భౌతికంగ స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్థులు **ఋణగ్రహీత (లు) / కో-అప్లికెంట్స్/ తనఖాదారు (లు) / హామీదారు(లు) / కో-అబ్లిగెంట్లు (లు) : ఋణగ్రహీత : 1) మెసర్స్ సూర్యశ్రీ భవాని బిల్డర్స్ (ప్రై) లిమిటెడ్,** డి.నెం. 9-19-19, సిబియమ్ కాంపౌండ్, విశాఖపట్నం-530003. **మేనేజింగ్ డైరెక్టర్ / హామీదారు : శ్రీ రేలంగి సూర్య వీర వాసుదేవరావు,** తండ్రి ప్రభాకరరావు, డి.నెం. 9-20-1, మొదటి అంతస్తు, సిబియమ్ కాంపౌండ్, విశాఖపట్నం-530003. **డైరెక్టర్ / హామీదారు : శ్రీ రేలంగి ప్రభాకరరావు,** తండ్రి పెద్దయ్య, డి.నెం.9-20-1, మొదటి అంతస్తు, సిబియమ్ కాంపౌండ్, విశాఖపట్నం-530003. **హామీదారు : శ్రీ రేలంగి ధర్మరాజు,** తండ్రి పెద్దయ్య, డి.నెం.9-20-1, మొదటి అంతస్తు, సిబియమ్ కాంపౌండ్, విశాఖపట్నం-530003. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం కార్పొరేషన్ బ్యాంక్ )కు **తేది.31-12-2022 నాటికి చెల్లించ వలసిన బకాయి రూ॥ 1,85,05,457.72 పై॥ (అక్షరములా ఒక కోటి ఎనభై ఐదు లక్షల ఐదు వేల నాలుగు వందల యాభై ఏడు రూపాయల డెబ్బరెండు పైసలు మాత్రమే)** దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో రాబట్టుకొనుటకు **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే"** మరియు **"అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతిలో **తేది.10-03-2023న** ఆన్‌లైన్ ద్వారా విక్రయించబడుతుందని ముఖ్యంగా ఋణగ్రహీత (లు) మరియు హామీదారు (లు)కు మరియు సాధారణ ప్రజానికానికి ఇందుమూలంగా నోటీసు జారీచేయడమైనది.

**దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర కంటె తక్కువకు ఆస్తి విక్రయించరు. బయానాగా చెల్లించవలసిన ప్రథమ ధరావత్తు సొమ్ము మరియు అమ్మకం సమయంలో బిడ్ పెంపుదల మొత్తం కూడా క్రింద సూచించడమైనది.**

| స్థిరాస్థి వివరములు : | రిజర్వుధర / ధరావత్తు / బిడ్ పెంపుదల |
|---|---|
| విశాఖపట్నం, వాల్తేర్ వార్డు, సిబియమ్ కాంపౌండ్, ఎస్.నెం. 71, ప్లాట్ నెం. 19, బ్లాక్ నెం. 8, డి.నెం. 19-21-2, కలిగిన 15162.65 చ॥అ॥ల బిల్టప్ ఏరియాలో 600 చ॥గ॥ల ఇంటి స్థలంలో కమర్షియల్ భవనం (**క్రయదస్తావేజు నెం. 3808/ 2001, తేది. 12-10-2001**) | **రిజర్వుధర : రూ॥ 9,20,00,000/-** (అక్షరములా తొమ్మిది కోట్ల ఇరవై లక్షలు మాత్రమే) **ధరావత్తు : రూ॥ 92,00,000/-** (అక్షరములా తొంభై రెండు లక్షలు మాత్రమే) **బిడ్ పెంపుదల : 9,20,000/-** (అక్షరములా తొమ్మిది లక్షల ఇరవై వేలు మాత్రమే) |

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్థిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు.
1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ : www.mstcecommerce.com
2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp క్లిక్ చేయండి.
3) ఇ-వేలం అమ్మకం నియమ నిబంధనలు బ్యాంకు వారి వెబ్‌సైట్ : www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1) రూల్ 6(2) క్రింద చట్టబద్ధ 30 రోజుల అమ్మకం ప్రకటన**
పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించడం గురించి సదరు లోన్ యొక్క ఋణగ్రహీత /లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) /రూల్ 9(1)/ రూల్ 6(2) క్రింద ప్రకటనగా కూడా ఇది పరిశీలించబడును.

తేది. 27-01-2023
ప్రదేశం : విశాఖపట్నం

అధీకృత అధికారి & అసిస్టెంట్ జనరల్ మేనేజర్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి



## ముమ్మరంగా భూ రీసర్వే

జి.మాడుగుల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

మండలంలో గల గిరిజన గ్రామాల్లో భూ రీ సర్వే కార్యక్రమం ముమ్మరంగా జరుగుతున్నట్టు తహశీల్దార్ కె.అప్పల స్వామి తెలిపారు. మండలంలో పెదలోచలి. వంతాల పంచాయితీల్లో పాచిలి, చోలంపుట్టు గ్రామాల్లో జరుగుతున్న భూ రీ సర్వే కార్యక్రమాన్ని గురువారం ఆయన పరిశీలించారు, అనంతరం ఆయా గ్రామాల్లో జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ భూ రీ సర్వే కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ భూ రీ సర్వే కార్యక్రమం వల్ల భూ తగాదాలు పరిష్కారం అవుతాయన్నారు. మండలంలో ఇప్పటివరకు 12 గ్రామాల్లో భూ రీసర్వే కార్యక్రమంలో జరిగినట్టు ఆయన తెలిపారు.

## కొండవాలు ప్రాంతాలలో నీటి కష్టాలనుతీర్చండి

**స్మశానవాటికల ఆధునీకరణ, యూజీడి సమస్యలు పరిష్కరించండి - జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్ మొల్లి హేమలత -వార్డ్ అభివృద్ధికి సహకరించాలని జీవీఎంసీ కమిషనర్ పి.రాజాబాబుకు వినతిపత్రం అందజేత**

మధురవాడ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



5వ వార్డ్ పరిధిలో కొండవాలు ప్రాంతాలలో నీటి కష్టాలను వెంటనే తీర్చాలని, స్మశానవాటికల ఆధునీకరణకు సహకరించాలని, వార్డ్‌లో మౌళిక సదుపాయాలు కల్పించాలని బుధవారం జరిగిన జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్ మొల్లి హేమలత తనగళం వినిపించారు. ఈసమస్యపై ప్రత్యేక దృష్టి సారించి స్థానిక ప్రజలకు మౌలిక సదుపాయాలయిన మంచి నీటికుళాయిలు, నూతనబోర్లు ఏర్పాటు, డ్రైనేజీ, రోడ్లు, వీధిలైట్లు, స్మశానవాటికల అభివృద్ధి, డంపింగ్ యార్డ్ వలన విపరీతమైన పొగకాలుష్యం, సాయిరాం కాలనీ, శారదనగర్ కాలనీలలో మంచినీటి ట్యాంకులు, జె.ఎన్ఎన్.యు.ఆర్.ఎమ్, వైఎస్సార్ కాలనీ, సాయిరాం కాలనీ, స్వతంత్రనగర్–ఎన్టీఆర్ హుదూద్ కాలనీలలో మంచినీటి, భూగర్భ డ్రైనేజీ (యూజీడీ) సమస్యలు వీధిలైట్లు, రోడ్లు, డ్రైనేజీ తది తర సమస్యలను కార్పొరేటర్ మొల్లిహేమలత కౌన్సిల్ సమావేశంలో వివరించి, స్థానిక ప్రజల కష్టాలను తీర్చేందుకు సహకరించాలని వినతిపత్రం అందజేశారు.

## మోతుగూడెం పోలీసుల ఆధ్వర్యంలో చేయూత



మోతుగూడెం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు గురువారం చింతూరు మండలం ఏరువాడలో సిఐ అప్పలనాయుడు, మోతుగూడెం ఎస్సై వాసంశెట్టి సత్తిబాబు ఆధ్వర్యంలో ఏరివాడ గ్రామ ప్రజలకు సోలార్ లాంప్స్ దుప్పట్లు చెప్పులు చీరలు, ఇతర నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఎస్సై మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో అనేక మంది గిరిజనులు యువత అసాంఘిక కార్యకలాపాలకు గురికాకుండా వారి జీవన ప్రమాణాలను మెరుగు పరుచుకునేలా వారికి తోడ్పడుతూ చేయూత నందిస్తూ పోలీసులతో మైత్రీ సత్సంబంధ భావాలతో కలసి మెలసి వుండేలా మన్యంలో శాంతి భద్రతలతో ఎల్లప్పుడూ ఉండేలా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నమని తెలిపారు.

## ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ స్థాపించడానికై గిరిజన యువతకు అవగాహన

పాడేరు, ఫిబ్రవరి2,ప్రభాతవార్త



పాడేరు ఎంపిడిఓ సాయి నవీన్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి – సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, గిరిజన యువ ప్రగతి స్వచ్ఛంద సంస్థ ద్వారా గిరిజన నిరుద్యోగ యువతి యువకులకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ స్థాపించడానికి అవగాహన సదస్సు గురువారం ఎంపిడిఓ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపీడీవో కే.సాయినవీన్, గిరిజన ప్రగతి వ్యవస్థాపకులు కుర్రబోయిన సింహాచలం పాల్గొని అవగాహన కల్పించారు. ఎస్వీఎం రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె విశ్వనాథం, జనరల్ మేనేజర్ కె.రమేష్, పాడేరు మండల సర్పంచులు, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది, పాడేరు మండల నిరుద్యోగ యువకులు పాల్గొన్నారు.



## ఇది పేదల వ్యతిరేక బడ్జెట్ సిఐటియు

పాడేరు, ఫిబ్రవరి2,ప్రభాతవార్త

కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్, పేదలకు వ్యతిరేకంగా ఉందని సిఐటియు అల్లూరి జిల్లా కమిటీ విమర్శించింది. ఈ బడ్జెట్లో సామాన్యులకు కార్మిక కర్షకులకు వ్యతిరేకంగా ఉందని ధనవంతులకి అనుకూలంగా ఉందని సిఐటియు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బి.చెన్నయ్య పడాల్, వి.ఉమామహేశ్వరరావు గురువారం తెలిపారు. కేంద్ర పథకాలైన ఐసిడిఎస్, మధ్యాహ్న భోజనం, జాతీయ ఆరోగ్య మిషన్ వంటి ప్రభుత్వ స్కీములకు కేటాయింపులు పెంచలేదన్నారు. కార్మికులు డిమాండ్స్ పరిష్కారం చూపు లేదన్నారు. గ్రామీణ ప్రాంతంలో గిరిజనులు ఆర్థికంగా తోడ్పడే ఉపాధి హామీ పథకాలకు కేటాయింపులు పెంచకపోవడం మరోసారి కార్పొరేట్లకు అనుకూలంగా పరిపాలన ఉందని బిజెపి నిరూపించుకుందని విమర్శించారు. గిరిజన యూనివర్సిటీకి నామమాత్రం నిధులు కేటాయించి చేయి దులుపు కుందని తెలిపారు. మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటుకరణ కొనసాగిస్తుందన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విశాఖ రైల్వే జోన్‌కు మొండి చేయి చూపిందని తెలిపారు. ప్రజానీకం అంతా బడ్జెట్ను వ్యతిరేకించాలని భవిష్యత్తులో కేంద్రంలో ఉన్న బిజెపి ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా పెద్ద ఎత్తున ఆందోళనకు ప్రజానీకం సిద్ధం కావాలని వి.ఉమా మహేశ్వరరావు, చిన్నయ్య పడాల్ పిలుపునిచ్చారు.

## జాతీయ స్థాయి టైక్వాండో పోటీల్లో యలమంచిలి క్రీడాకారులు ప్రతిభ

యలమంచిలి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



జాతీయస్థాయి టైక్వాండో పోటీల్లో యలమంచిలి సత్య స్పోర్ట్స్ అకాడమీ క్రీడాకారిణి తుంపాల శ్వేత రజిత పథకం సాధించినట్టు జాతీయ టైక్వాండో కోచ్ నగిరెడ్డి సత్యనారాయణ తెలిపారు. జనవరి 27 నుంచి 29 వరకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని బరేలిలో జరిగిన 39వ జూనియర్ నేషనల్ టైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రాతినిధ్యం వహించిన టి.శ్వేత సిల్వర్ మెడల్ సాధించింది అండర్ 55 కేజీల విభాగంలో పాల్గొన్నారు. జాతీయస్థాయిలో పథకం సాధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు యలమంచిలి పేరును విఖ్యాతం చేసిన శ్వేతను న్యూ ఆంధ్రప్రదేశ్ టైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.అచ్యుత రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అచ్చునాయుడు, అంతర్జాతీయ క్రీడాకారుడు కోటా రు దొరబాబు, హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు నరేష్, యలమంచిలి టైక్వాండో క్లబ్ ఫౌండర్ నగిరెడ్డి సత్యనారాయణ అభినందించారు.



## విద్యార్థులకు దంత పరీక్షలు

భీమునిపట్నం, ఫిబ్రవరి, 2, ప్రభాతవార్త

స్థానిక పండిట్ నెహ్రూ జీవీఎంసీ హైస్కూల్‌లో గురువారం అనీల్ నీరుకొండ డెంటల్ కాలేజ్ నుంచి పది మంది డాక్టర్స్ బృందం వచ్చి 6 నుంచి 8 తరగతి చదువుతున్న విద్యార్థులకు దంత పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా బ్రేసెస్ చేయడానికి డా.వంశీకృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ అనీల్ నీరుకొండ డెంటల్ కాలేజ్ తెలియజేశారు. ప్రొఫెసర్ అండ్ హెడ్ ఆఫ్ ద డిపార్ట్మెంట్ డా.ఉదయ్ కుమార్ విద్యార్థులను పరీక్షించి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ తారకేష్ విద్యార్థులను పరీక్షించి దంత సమస్యలు రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలిపారు. డా.విన్నీ డా. శ్రావణి, డా.సనా షేక్ మనోహర్, సూర్య పాఠశాల ప్రధానోపాధ్యాయుని విద్యార్థుల పరీక్షకు తోడ్పడ్డారు.

## మండల ప్రాథమిక పాఠశాల కొసనివానిపాలెంలను సందర్శించిన విద్యాశాఖాధికారిణి

భీమునిపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



భీమునిపట్నం మండల విద్యాశాఖాధికారిణి కెవి. బాలామణి మండల ప్రాథమికోన్నత పాఠశాల అన్నవరం, మండల ప్రాథమిక పాఠశాల కొసనివానిపాలెంలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులను రిజిస్టర్లను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క విద్యార్థి వర్క్ బుక్‌లను జాగ్రత్తగా పరిశీలించి సరి దిద్దాలని సూచించారు. విద్యార్థులతో కాసేపు మాట్లాడి మధ్యాహ్న భోజన పథకం ఎలా ఉందని ప్రశ్నలు అడిగారు. విద్యార్థులందరూ మధ్యాహ్న భోజన పథకం బాగుందని అందరము ఇష్టపూర్వకంగా తింటు న్నామని తెలియజేశారు. విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి బాలామణి మధ్యాహ్న భోజనం తిన్నారు. తర్వాత ఉపాధ్యాయులు కాంప్లెక్స్ హెచ్ఎంలతో పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉంటే తెలియజేయమని చెప్పారు. విద్యార్థులతో విద్యా సంబంధిత విషయాల గురించి చర్చించారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సముదాయ చైర్మన్ సిహెచ్ రోజారమణి, ప్రధానోపాధ్యాయులు జి.ప్రభాకర్, పైలా కృష్ణవేణి, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ టి.త్రినాథ్ పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలో పర్యాటకుల మనసు దోసుకుంటున్న పోరుబాయి జలాశయం... (మోతుగూడెం, ప్రభాతవార్త)



## గోవా ముఖ్యమంత్రి తో మాజీమంత్రి కిడారి

పాడేరు, ఫిబ్రవరి2,ప్రభాతవార్త

విశాఖపట్నంలో ఒక వివాహ శుభకార్యంలో గోవా ముఖ్యమంత్రి డాప్రమోద్ సావంత్‌ని తెలుగుదేశం పార్టీ అరకు నియోజక వర్గ ఇన్‌చార్జీ, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు.

## కుష్టు వ్యాధిపై అవగాహన

హుకుంపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



మండలంలో గల సూకూరు గిరిజన సంక్షేమ పాఠశాలలో విద్యార్థులకు గురువారం కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించామని వైద్యాధికారి గాయత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుష్టు వ్యాధి ఇతర అంటూ వ్యాధులవలె సూక్ష్మక్రియ అని ఇది మైక్రో బ్యాక్టీరియల్ ద్వారా సంక్రమిస్తుందన్నారు. వీటి లక్షణాలు పాదాలపై నొప్పిలేని పూతలు, కనుబొమ్మలు లేని వెంట్రుకలు ముఖం లేదా చెవిపై నొప్పిలేని మచ్చలు లేదా వాపు, చర్మంపై ఎరువు లేదా రాగి రంగు కలిగిన మచ్చలు ఉండటం దురద లేని మచ్చలు కాళ్లకు పుండ్లు తదితర లక్షణాలు కలిగి ఉంటాయని ఆమె తెలిపారు. ఈ వ్యాధి వ్యాధిగ్రస్తుల నుండి గాలి పీల్చడం సన్నిహిత సంబంధం కలిగి ఉండడం ద్వారా వస్తుందన్నారు. నివారించడం కోసం గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పైన తెలిపిన లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే వైద్య అధికారులను సంప్రదించాలని ఆమె కోరారు. ఈ వ్యాధులను నిర్మూలన కోసం ప్రభుత్వం ఎంతగానో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తు గ్రామస్థాయిలో వైద్యసిబ్బందిని నియమిస్తూ నివారణ చర్యలు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి కె.మహేష్ హెచ్ఎం విభిమజ్జి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## జగనన్న గృహకల్పపై పిడి సమీక్ష

**ఎండిఓ దెందుకూరి సీతారామరాజుకు సత్కారం**

నక్కపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

మండలంలోని ప్రతిష్టాత్మంగా నిర్మిస్తున్న జగనన్న గృహ నిర్మాణాల విషయాలపై బుధవారం జిల్లా గృహ నిర్మాణ ప్రాజెక్టు అధికారి కూర్మనాయుడు సమీక్ష నిర్వహించారు. ముందుగా నక్కపల్లి మండలంలోని పలు లేఔట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఇంజనీరింగ్ సిబ్బంది హౌసింగ్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఇంజనీరింగ్ సిబ్బంది గ్రామ ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని సకాలంలో పూర్తి చేసే విధంగా కృషి చేయాలని ఆదేశించారు. అనుకున్న లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని ఏ ఒక్కరు నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని సూచించారు. అనంతరం పిడి కూర్మినాయుడు చేతుల మీదుగా ఇంజనీరింగ్ అసిస్టెంట్ హౌసింగ్ సిబ్బంది సహితంగా ఇటీవల ఉత్తమ అధికారిగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసలందుకున్న ఎంపీడీఓ దెందుకూరు సీతారామరాజును ఘనంగా సత్కరించారు. దెందుకూరు సీతారామరాజును ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వ పథకాలను ప్రజలకు అం దించే విషయంలో బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. హౌసింగ్ డివైఈఈ ప్రసాద్, పాయకరావు పేట డివై ఈఈ ఏఈ.రాజు, హౌసింగ్ ఆఫీస్ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.



## ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలి

**మండల విద్యాశాఖాధికారి డి.వి.డి.ప్రసాద్**

నక్కపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



స్థానిక గురుకుల పాఠశాల, కె.జీ.బీ.వి.పాఠశాలల్లో గురువారం మండల విద్యాశాఖాధికారి డి.వి.డి. ప్రసాద్ విద్యార్థులు ఉపయోగిస్తున్న బైజూస్ ట్యాబ్‌లను పరిశీలించారు. విద్యార్థులు ఏ విధంగా వాటిని ఉపయోగిస్తున్నారో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. బైజూస్ ట్యాబ్‌లను ఉపయోగించడంవలన ఉపాధ్యాయులు చెప్పిన అంశాలతో పాటు ట్యాబ్‌ల ద్వారా ఎంతో ఆసక్తి కలుగుతుందని విద్యార్థులు వివరించారు. తరగతిలో బోధన అనంతరం విద్యార్థులు తప్పనిసరిగా ట్యాబ్‌ల ద్వారా ఆ పాఠాలపై మరింత జ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. ప్రతీవిద్యార్థినీ ట్యాబ్‌లలో ఎప్పటికప్పుడు స్వీయ మూల్యాంకనం చేసుకుని తమ జ్ఞానాన్ని విస్తృత పరచుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందని ఆయన సూచించారు. బైజూస్ ట్యాబ్ ద్వారా ఉన్న కంటెంట్ ను ప్రతీ రోజూ ఉపయోగించుకోవడం ద్వారా చక్కని అవగాహన కలుగుతోందని, తరగతిలో పాఠ్యాంశాలపై ఆసక్తి పెరుగుతోందని చిన్నారులు సంతోషం వ్యక్తం చేశారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ టి.శారద, ఉపాధ్యాయురాలు శర్వాణి, నక్కపల్లి హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు పాల్గొన్నారు.

## బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న సీఐ



ఎస్.రాయవరం. ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

మండలంలోని రేవుపోలవరం సముద్రతీరంలో ఈ నెల 5న జరిగే మాఘ పౌర్ణమి జాతరకు వచ్చే యత్రికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అవసరమైన ఏర్పాట్లను పోలీస్‌శాఖ చేపట్టింది. యాత్రికులు అధికసంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందువల్ల కార్లు, బైకులు, ఇతర వాహనాలు, ఆర్టీసీ బస్సుల పార్కింగ్‌కు సంబందించిన స్థలాన్ని గురువారం నాడు సీఐ నారాయణరావు, ఎస్ఐ ప్రసాదరావు పరిశీలించారు. సీఐ మాట్లాడుతూ జాతర సందర్భంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఎక్కడికక్కడ చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తున్నామని, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ఠ బందోబస్తును కల్పిస్తున్నామని ఆయన అన్నారు. ఈయన వెంట రెవెన్యూ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## యువత చెడు వ్యసనాలతో జీవితం నాశనం చేసుకోవద్దు : సిఐ

ఎస్.రాయవరం ఫిబ్రవరి 2ప్రభాతవార్త



యువత చెడు వ్యసనాలతో జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని, ముఖ్యంగా విద్యార్థులు డ్రగ్స్‌కు బానిసలుగా మారి తమ జీవితాలను దుర్భరప్రాయం చేసుకుంటున్నారని సీఐ నారాయణరావు అన్నారు. మండలంలోని వ్యాపార కేంద్రమైన అడ్డురోడ్డు జాతీయ రహదారి వద్ద డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రసాదరావు మాట్లాడుతూ గంజాయి ఇతర మత్తు పదార్థాలకు అలవాటుపడిన యువతకు అకాల మరణం సంభవిస్తుందని, మత్తు పదార్థాలు కలిగి ఉన్న, లేక విక్రయించిన కఠిన చర్యలు తప్పవని వారిపై కేసు నమోదు చేసి జైలుకి తరలిస్తామని ఆయన హెచ్చరించారు.

## ఉపమాక సచివాలయంలో ప్రగతి పనులను పరిశీలించిన ఎంపీడీవో సీతారామరాజు



నక్కపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక సచివాలయంలో అమలు జరుగు తున్న ప్రతి పనుల తీరుతెన్నులను ఎంపీడీవో డి.సీతారామ రాజు పరిశీలించారు. గురువారం ఆయన ఈఓపిఆర్డీ పి.వెంకటనారాయణతో కలిసి ఉపమాక సచివాలయాన్ని సందర్శించిన ఆయన రికార్డులను తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ఎంపీడీవో సీతారామరాజు ప్రధానంగా ఉపమాక నిర్మాణంలో ఉన్న జగనన్న కాలనీ ఇళ్లు నిర్మాణం, గ్రామం లో తాగునీటి సరఫరా, సంపద తయారీ కేంద్రాలు సహా పారిశుద్ధ్య పనుల నిర్వహణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు గురించి సచివాలయ సిబ్బందితో ఎంపీడీవో సీతారామరాజు సమీక్షించారు.

## నేడు సత్యవరంలో గడపగడపకు మన ప్రభుత్వం

మాడుగుల ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



మాడుగుల మండలం సత్యవరం సచివాలయం పరిధిలో శుక్రవారం నిర్వహించే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు పాల్గొంటారని ఎంపీపీ వీ రామధర్మజ మండల పార్టీ అధ్యక్షుడు టివి రాజారాం గురువారం తెలిపారు. కాబట్టి ఈ కార్యక్రమానికి మండలంలో గల పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు. ముఖ్యంగా సత్యవరం సచివాలయం పరిధిలోగల ప్రజా ప్రతినిధులు అధికారులు సిబ్బంది హాజరుకావాలని కోరారు.

## ఎండిఓ సీతారామరాజుకు సత్కారం



నక్కపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

నక్కపల్లి ఎండిఓగా పనిచేస్తున్న దెందుకూరు సీతారామరాజు మండలానికి ఉన్నతమైన సేవలు అందించి జిల్లా కలెక్టర్ ద్వారా ప్రశంసలు అందుకున్న సందర్భంగా పలు పార్టీలకు చెందిన నాయకులు సత్కరిస్తున్నారు. ఈ మేరకు నక్కపల్లి మండలానికి మంచి పేరు తీసుకొచ్చారంటూ మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు గొర్ల నరసింహమూర్తి, వైకాపా నాయకులు గొర్లబాబు రావు, అల్లు చంటి, ఎరుపల్లి ముసలయ్య, యలమంచిలి సత్తిబాబులు కలసి ఘనంగా సత్కరించారు. ఆయన సేవలను కొనియాడారు.

## కూనవరంలో త్వరలో అందుబాటులోకి రానున్న పీహెచ్సీ వైద్య సేవలు

**-ప్రారంభానికి ముస్తాబవుతున్న పాత ఆసుపత్రి భవనం**

కూనవరం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



కూనవరంలో నూతనంగా ఏర్పాటైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి త్వరలో ప్రజలకు వైద్య సేవలు అందనున్నాయి. ఇందుకు సంబంధించి స్థానికంగా ఉన్న పాత ప్రభుత్వ వైద్యశాల భవనాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. గత ఐదు సంవత్సరాల క్రితం ఇక్కడ ఉన్న పాత ప్రభుత్వ ఆసుపత్రిని అప్గ్రేడ్ చేస్తూ మండల కేంద్రానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న కోతుల గుట్ట వద్ద నూతనంగా 30 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో స్థానికంగా ఉన్న ఆసుపత్రి భవనం నిరుపయోగకంగా శిథిలా వ్యవస్థకు చేరిందని మేజర్ గ్రామ పంచాయితీలో ప్రజలకు కొన్ని సమీప గ్రామాల ప్రజలకు దూరంగా ఉండటం వల్ల వైద్యానికి ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది. దీంతో పిహెచ్సిని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులను కోరడంతో ప్రభుత్వం వెంటనే మంజూరు చేయడం జరిగింది. ఇందుకు సంబంధించి వైద్యులను నియమించడం కూడా జరిగింది.పాత వైద్యశాల భవనాన్ని స్థానికులు సహకారంతో సుందరంగా ఏర్పాటు చేయడం జరిగింది. అన్ని హంగులు పూర్తి కావడంతో పీహెచ్సీ ప్రారంభానికి సిద్ధంగా ఉంది. ఈ విషయమై అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ వైద్యుడు పుల్లయ్యను సంప్రదించగా స్థానిక అతి త్వరలోస్థానిక ఎమ్మెల్యే, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుంది. ఇక్కడ ఇద్దరు వైద్యులు స్టాఫ్ ఉంటారని తెలిపారు. ఇదిలా ఉండగా కోతుల గుట్ట వద్ద ఉన్న 30 పడకల ఆసుపత్రికి పలువురు స్పెషలిస్ట్ వైద్యులు రానున్నారని, పూర్తిస్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్యం అందుబాటులోకి రానున్నట్లు వివరించారు.

## కాఫీ ప్రోత్సాహక నిధులు విడుదలపై ప్రభుత్వ అధికారుల జాప్యం తగదు

**నిధులు వెంటనే విడుదల చేయాలి లేదంటే భారీ ఎత్తున నిరసన చేపడతాం : గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి గడుతూరి సత్యనారాయణ**



గూడెంకొత్తవీధి జనవరి 2 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలం దేవరపల్లి పంచాయితీ మంగళపాలెం గ్రామంలో కాఫీ రైతులతో గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి గడుతూరి సత్యనారాయణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాఫీ రైతులకు ప్రోత్సాహక నిధులు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాఫీ రైతులకు వివిధ దశల్లో చేపట్టిన పనులకు సంబంధించిన ప్రోత్సాహక నిధులు మూడేళ్లుగా ఏజెన్సీ వ్యాప్తంగా సుమారు 72 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉందని ఐటిడిఓ అధికారుల నిర్లక్ష్యంతో నిధులు అందకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఐటీడీఏ అధికారులు స్పందించి నిధులు అందజేయాలని కోరారు. లేనిపక్షంలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. పాపి రైతులందరూ 9న జరుగు మండల సదస్సు సమావేశానికి హాజరుకావాలని తెలిపారు. దేవరపల్లి పంచాయితీ కన్వీనర్ శెట్టి రామరాజు, కో–కన్వీనర్ సిరిబాల నానిబాబు, పాంగి పరమేశ్వరరావు, ముచ్వల భాస్కరరావు, రైతులు పాల్గొన్నారు.

## సీతమ్ ఎన్‌సిసి క్యాడెట్ నేహా థామస్‌కు మేజర్ భానుచందర్ నారాయణం పురస్కారం

మాధవధార, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



రాష్ట్రపతి శౌర్య పతాక గ్రహీత మేజర్ నారాయణం భానుచందర్ వర్ధంతి సందర్భంగా సీతమ్ విద్యార్థిని కుమారి అన్న నేహా థామస్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సైనిక సంక్షేమ అధికారి మజ్జి కృష్ణారావు ముఖ్య అతిథిగా వచ్చారు. దేశానికి పైలెట్, మేజర్, ఎన్ ఎస్‌జి కమేండోగా సేవలు అందించిన భానుచందర్ 2011సం.లో ఫిబ్రవరి 2న హెలికాప్టర్ దుర్ఘటనలో వీర మరణం పొందారు. ఆయన నడుపుతున్న హెలికాప్టర్ నాసిక్ ప్రాంతంలో మరమ్మతు వలన అత్యవసరంగా దించవలిసి వచ్చినప్పుడు అక్కడ స్కూల్, ఆర్మీ మందుగుండు నిల్వలు ఉన్న ప్రాంతం కావున, తన ప్రాణాలు అర్పించి హెలికాప్టర్‌ను క్రాష్ లాండింగ్ చేసి ప్రాణ త్యాగం చేశారు. ఐఐటీ గోల్డ్ మెడలిస్ట్ అయిన భాను చందర్ అనునిత్యం దేశ సేవలో తరించాలని కలగన్నారు. వారి జ్ఞాపకార్థం ఎన్‌సిసిలో విశేష ప్రతిభ, నాట్యంలో నైపుణ్యం కలిగిన కుమారి అన్న నేహా థామస్‌కు మేజర్ భాను చందర్ నారాయణం పురస్కారంను మజ్జి కృష్ణారావు చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సీతమ్ డైరెక్టర్ డా.ఎం.శశిభూషణ్ రావు మాట్లాడుతూ విద్యార్థులందరూ లక్ష్యం నిర్దేశించుకొని మేజర్ నారాయణం భానుచందర్ వలె ఉన్నత శిఖరాలను అధిగమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.డి.వి.రామ్మూర్తి, లెఫ్టినెంట్ ఎం.వరలక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ సి.హెచ్.వెంకటలక్ష్మి, స్పార్క్ సొసైటీ అధ్యక్షురాలు భవానీ పద్మనాభం, కోరుకొండ సైనిక స్కూల్ ఎన్‌సిసి ఆఫీసర్ థామస్ కుట్టి పాల్గొన్నారు. తనకు ఈ పురస్కారం లభించడం చాలా ఆనందంగా ఉన్నదని, తను ఈ స్థాయికి చేసుకోవడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అని కుమారి అన్నారు.

## విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ డైరీ ఆవిష్కరించిన బూడి



మాడుగుల ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

వైఎస్సార్ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ వారి 2023 డైరీ, క్యాలెండర్‌నీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు గురువారం ఆవిష్కరించారు. దేవారపల్లి మండలం తారువ డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంచాయితీరాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడుని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం 2023 డైరీ, క్యాలెండర్‌ను ఉప ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. డివిజన్ ప్రెసిడెంట్ డి.బాపిరాజు, కార్యదర్శి ఎల్.తాతబాబు, ఎన్.దేవార్జున, కార్యవర్గ సభ్యులు అప్పారావు, మధు, శివ, నగేష్, ఎస్.శివ సభ్యులు పాల్గొన్నారు.

## బీజేపీకి ప్రజలతోనే పొత్తు

**జనసేనతో కుటుంబ పార్టీలతో బీజేపీ పొత్తు ఉండదు : ఏపీ బీజేపీ అధ్యక్షుడు సోము వీర్రాజు**

అరకులోయ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



2024లో జరిగే ఎన్నికలలో బిజెపి ప్రజలతోనే పొత్తు ఉంటుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు స్పష్టం చేశారు. గురువారం మండలంలోని ప్రజలబడి మేజర్ పంచాయితీ పరిధిలోకి వచ్చే ప్రైవేటు అతిథి గృహంలో భారతీయ జనతా పార్టీ కార్య వర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి పొత్తు ప్రజలతోనే ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు 9 అయితే, భారతీయ జనతా పార్టీ సంక్షేమ పథకాలు 60 అని అన్నారు. జనబలం భారతీయ జనతా పార్టీకి ఉందని, ఆంధ్రప్రదేశ్లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని తెలిపారు. అన్ని వర్గాలు వారికి వర్తించే పథకాలు అందుకొంటున్న రాష్ట్ర ప్రజల తోనే పొత్తు తప్ప వైసీపీ, టీడీపీ కుటుంబ పార్టీలతో పొత్తు లేదని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సోము వీర్రాజు స్పష్టీకరించారు. గిరిజన ప్రాంతంలో 11 చోట్ల ఏకలవ్య పాఠశాలలు రూ.25 కోట్లు, రూ.40కోట్లతో నిర్మాణాలు జరుగుతున్నాయని, అలాగే పాడేరులో మెడికల్ కళాశాల మంజూరు చేసి నిర్మాణం జరుగుతుందన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా లక్షల కోట్ల రూపాయల ఇస్తున్నామన్నారు. మరిన్ని ఏకలవ్య పాఠశాలలు మంజూరు చేస్తున్నామని అందులో 34 వేల మంది ఉపాధ్యాయులు పోస్టులు భర్తీ చేసేందుకు నిర్ణయం చేస్తున్నామని చెప్పారు. గిరిజన ప్రాంతాల్లోనే కాక ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధికి నిధులు ఇస్తున్నామని, నేటి కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద మధ్యతరగతి బడ్జట్ అని పేర్కొన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాంగి రాజారావు చేయగా, ముఖ్య అతిథిలుగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పివిఎన్ మాధవ్, జాతీయ గిరిజన మోర్చా ఉపాధ్యక్షుడు కెవివి ఎన్ సత్యనారాయణ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి పెనుమత్స పరుసరామరాజు, రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శులు మఠం శాంతకుమారి, పైడి వేణుగోపాల్, రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి కుడా కృష్ణారావు, జోనల్ ఇన్‌చార్జ్‌లు గిరిజన మోర్చా కురుసా రాజారావు, ఎస్సి మోర్చా పెనుమాక రవికుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శులు సల్లా రామకృష్ణ, బుల్లి కొండలు, డా.రాఘవేంద్రరావు, అరకు వేలీ మండల అధ్యక్షుడు స్వాభి రామచందర్, మోర్చా అధ్యక్షుడు యువ మోర్చా లకే భాస్కర్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు వంతాల దేవదాసు, మహిళా మోర్చా ఇంచార్జీ స్వప్న కుమారి, సత్యనారాయణమ్మ, మండల నాయకులు సహదేవ్ అన్ని మండలాల అధ్యక్షులు, బీజేపీ క్రియాశీలక నాయకులు హాజరయ్యారు.

## మొదటి రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

**పాల్గొన్న భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు**

భీమునిపట్నం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



భీమిలి నియోజకవర్గం కే.నగరప్పాలెం–1 సచివాలయం(10390242) గురువారం అనంతరం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పర్యటనలో భాగంగా లబ్దిదారులు ప్రజలతో అవంతి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వ యంత్రాంగమే గడప వద్దకు వచ్చేలా పాలన అందిస్తున్నారని అంతేకాక ఇప్పుడైతే ఏకంగా అందిస్తున్న సంక్షేమ పథకాలు అమలు పాలన ప్రజలకు ఏం కారణం చేతనైనా అందిందో లేదో తెలుసుకొని ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా తెలుసుకోమని ప్రజాప్రతి నిధులు అయిన మమ్మల్ని మీ గడప వద్దకే పంపించడం మహాత్మా గాంధీ కోరుకున్న గ్రామ స్వరాజ్యంకి నిదర్శ నం అన్నారు. సంక్షేమ పథకాలు అమలు రివ్యూలో భాగంగా భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు 225 ఇళ్ళు గడపగడపకు తిరిగి జగనన్న 3 ఏళ్ల పరిపాలనా కాలంలో వార్డు లో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలు అడిగి తెలుసుకున్నారు. జీవిఎంసి వార్డు కార్పోరేటర్‌లు వార్డు ఇన్‌చార్జ్‌లు వార్డు ప్రెసిడెంట్‌లు సచివాలయం కన్వీనర్‌లు ఆయా పదవుల్లో ఉన్న వార్డు ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు ఆర్పీలు పాల్గొన్నారు.

## అదరక, బెదరక..'మారుమూల'కు కాలినడక

## 'లింగాపురం' వెళ్లిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, సమస్యల పరిష్కారానికి హామీ

కొయ్యూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



'అదరక, బెదరక, అలసటనేదేలేక..సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మారుమూల గ్రామానికైనా కాలినడకే అనే ఆత్మవిశ్వాసంతో ముందుకుసాగుతున్నారు పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి. గురువారం మండలంలోని చిట్టింపాడు పంచాయితీలో జరిగిన 'గడప గడపకు మనప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఓ మహిళ అయిఉండికూడా ఎటువంటి అలసత్వం ప్రదర్శించకుండా దౌనూరుకు సుమారు 12 కి.మీ.ల దూరంలో ఉన్న ఎటువంటి రోడ్డు సదుపాయం లేనటువంటి మారుమూలగల చిట్టింపాడు పంచాయితీ లింగాపురం గ్రామానికి వెళ్లితీరాలన్న పట్టుదలతో



కొంతదూరం ఎంపిపి బదుగు రమేష్ ద్విచక్రవాహనంపై ప్రయాణించిన ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి, అటుపై ద్విచక్రవాహనం కూడా వెళ్లలేని దారికావడంతో కాలినడక వాగులు, వంకలు దాటుకుంటూ గ్రామానికి చేరుకున్నారు. గ్రామంలోని సుమారు 15 కుటుంబాల పివిటిజి గిరిజనుల సాధకబాధకాలను ఓపిగ్గా విన్న ఎమ్మెల్యే, వారికి అంగనవాడీకేంద్రం, రోడ్డు మంజూరుకుగాను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఇంతవరకు ఈ గ్రామానికి ఎమ్మెల్యే స్థాయిగాని, కనీసం ఎంపిపిస్థాయి ప్రజాప్రతినిధిగాని సందర్శించకపోవడంతో తొలిసారి తమగ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే, ఎంపిపిల చొరవపై గ్రామగిరిజనులు సంతోషంతో ఉక్కిరిబిక్కిరయ్యారు. కార్యక్రమంలో వైసిపి మండలాధ్యక్షుడు జల్లిబాబులు, దౌనూరుఎంపిటిసి బిడిజన అప్పారావు, చిట్టింపాడు సర్పంచ్ నేమానినూకాలమ్మ, ఎంపిడిఓ మేరీరోజ్, విద్యుత్‌శాఖ అధికారులు, వైసిపి నేతలు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## కష్టానికి తగిన ప్రతిఫలం.. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి వరం

### కొయ్యూరు పిఏసిఎస్ నూతన చైర్మన్ సుమర్ల సూరిబాబు

కొయ్యూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



ఒడిదుడుకులను తట్టుకుని పార్టీబలోపేతానికి నిరంతరం కృషిచేసిన తన కష్టానికి ప్రతిఫలంగా, తనకు గుర్తింపుగా కొయ్యూరు పిఏసిఎస్ చైర్మన్‌పదవి తనను వరించిందని నూతనంగా చైర్మన్‌గా నియమింపబడిన సుమర్లసూరిబాబు అభిప్రాయపడ్డారు. గురువారం స్థానిక విలేకరులకు అందించిన ఒకప్రకటనలో ఇలా అభిప్రాయపడ్డారు. తనపై పూర్తివిశ్వాసంతో తనకు ఈ పదవిప్రసాదించిన పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి జీవితాంతం రుణపడిఉంటానన్నారు. వైసిపి ఆవిర్భావం నుండి తాను పార్టీబలోపేతానికి కృషిచేసానని, బూథలెవెల్ సర్పంచ్‌గానూ, మండలవైసిపి అధ్యక్షుడుగానూ పనిచేసానని గుర్తుచేశారు. కొన్ని సమయాల్లో ప్రతికూల పరిస్థితులు ఎదురైనా పార్టీకోసం కట్టుబడి పనిచేసానని, తన కష్టాన్ని, కృషిని గుర్తించినందుకు ఆనందంగా ఉందన్నారు. పిఏసిఎస్ ద్వారా రైతుల అభ్యున్నతికి కృషిచేస్తానని సూరిబాబు అన్నారు.

## గ్రామవాలంటీర్ల భర్తీకై దరఖాస్తుల ఆహ్వానం

### కొయ్యూరు ఎంపిడిఓ మేరీరోజ్ వెల్లడి

కొయ్యూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



మండలంలోని మంప, బకులూరు పంచాయితీల్లో ఖాళీగా ఉన్న వాలంటీర్ల భర్తీకై అర్హులైన అభ్యర్థులనుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు కొయ్యూరు ఎంపిడిఓ మేరీరోజ్ ఒకప్రకటనలో తెలిపారు. మంపలో క్లస్టర్ 14,5, అలాగే బకులూరులో క్లస్టర్67 లలో వాలంటీర్లను నియమింపనున్నట్టు ఆమె వివరించారు. ఈమేరకు ఈనెల 3 నుంచి 6 వరకు దరఖాస్తులు స్వీకరించి, 7న పరిశీలించి, 8న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు, ఎంపిడిఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించి ఈనెల 9న ఎంపిక ధృవపత్రాలు జారీచేయనున్నట్టు, ఎంపికైన అభ్యర్థులు ఈనెల 13న విధుల్లో జాయిన్‌కావాల్సి ఉన్నట్టు ఎంపిడిఓ వివరించారు.

## రోడ్డుకడ్డంగా పడ్డ చెట్టు 'ఎంవిపి' చొరవతో తొలగింపు



కొయ్యూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

అగ్గిరేడగడ్డ రోడ్డుకు అడ్డంగా ఓ భారీ వృక్షం పడి, వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో జిసిసి మాజీ చైర్మన్, టిడిపినేత ఎంవిపి ప్రసాద్ చొరవ తీసుకుని ఆ చెట్టును తొలగింపు చేసారు. కొయ్యూరు దుర్గమ్మ ఆలయం వద్ద రోడ్డుపక్కగా ఉన్న ఓ చెట్టు ఎండిపోవడంతో బుధవారం నిప్పుఅంటుకుని నిలువెల్లా దగ్ధమైనవిషయం తెలిసిందే. ఇలా దగ్ధమైన చెట్టు కొమ్మలు పక్కనే ఉన్న రోడ్డుపైకి పడిపోయాయి. దీనితో రాకపోకలకు తీవ్రఅంతరాయం ఏర్పడింది. ఎట్టకేలకు ఎంవిపిప్రసాద్ సమక్షంలో గ్రామస్తులు రోడ్డుకడ్డంగా ఉన్న చెట్టును తొలగించడంపై ప్రయాణీకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


## ప్రజాప్రతినిధులు.. గృహసారథులతో సమావేశం

గొలుగొండ ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



మండల ప్రజా ప్రతినిధులు నూతన గృహసారథులతో నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్టు మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ తెలిపారు. ఈ ఆయన ఒక ప్రకటన ద్వారా సమావేశానికి హాజరుకావాలని తెలియజేసారు. మండల ప్రజా ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వినర్లు, గృహసారథులు, గ్రామ వాలంటీర్లతో ఈ సమావేశం ఏర్పాటు చేశారన్నారు. మార్కెట్ కమిటీ చైర్మెన్ చిటికెల భాస్కరనాయుడు, జెడ్పీటీసీ సుర్ల వెంకటగిరిబాబు, ఎంపిపి గజ్జలపు మణికుమారి, వైసిపిఎంపీటిసి, సర్పంచులు, ఎంపిటిసిలు, కో-ఆపరేటివ్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, మహిళావిభాగ అధ్యక్షులు తదితరులు క్యాంపు కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం 1గంటకు జరుగు సమావేశంలో పాల్గొనాలని అన్నారు.


## ప్రముఖ దర్శకుడు సాగర్ ఇకలేరు




జగదాంబ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

గత 15 రోజులుగా అస్వస్థతకు గురై అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందారు. అనంతరం అకస్మాత్తుగా చెన్నై లోని ఆయన ఫ్లాట్‌లో ఈ ఉదయం 5.20 నిమిషాలకు ఆయన మరణించారని ఆయన కుమారుడు వంశీ తెలిపారు. అమ్మదొంగ,స్టువర్టుపురం దొంగలు వంటి హిట్ చిత్రాలను దర్శకుడిగా తెలుగు చిత్రసీమకు అందించారు. వి.వి.వినాయక్, శ్రీను వైట్ల, రవికుమార్‌చౌదరి వంటి రసతిభావంతులైన దర్శకులు ఆయన శిష్యులే.మూడు పర్యాయాలు తెలుగు చలనచిత్ర దర్శకుల సంఘానికి అధ్యక్షులుగా ఎన్నికై వారి సేవలను అందించారు. వారి మృతికి ప్రముఖ పాత్రికేయుడు బాబుదేవ్ పలువురు కళాకారులు తమ సంతాపాన్ని తెలిపారు.

## శివరాత్రి ఉత్సవాలకు వేలం నిర్వహణ



గొలుగొండ ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడు రోజుల పాటు గుడివాడ జరిగే కార్యక్రమాలకు ఆలయ అధికారులు వేలం నిర్వహించారు. ఇఓ మరలికృష్ణ ఆధ్వర్యంలో చైర్మెన్ అల్లు సత్యనారాయణ సమక్షంలో తలనీలాలు, కొబ్బరి చిప్పలు పొగచేసేకోవడం, సైకిల్ స్టాండ్ నిర్వహణకు వేలం ఏర్పాటు చేసారు. ఈ పాటలో 14మంది ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొన్నారు. ఆలయ అధికారికారి నిర్ణయాలను లోబడి పాటను నిర్వహించి దారుడికి పాటను అప్పగించ జరిగింది. లక్ష1వేయ్యికి గొలుగొండకు చెందిన వ్యక్తి పాటను దక్కించుకున్నారని ఆయ తెలియజేసారు. ఫిబ్రవరి 18.19.20నను ఈ పాట అమలు జరుగుతుందని అన్నారు. అలయ అధికారుల నియమనిబంధనలకు లోబడిన అన్ని కార్యక్రమాలు జరిపిస్తామని అన్నారు. శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వి శ్రీనివాసరావు ఇండోమెంట్ ఇన్స్పెక్టర్ ఎలమంచిలి,సర్పంచ్ గెడ్డం అదిలక్ష్మిఆనంద్,పూజారి మణి, కమిటీ సభ్యులు నిద్ర అప్పలనాయుడు, కొత్తపాలెం యువకులు పాల్గొన్నారు.

## రీ సర్వే పట్ల జాగ్రత్తలు తీసుకోండి ఆర్డిఓ



నక్కపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీసర్వేపై గ్రామాల వారిగా ఆర్డీవో జయరాం గురువారం పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్ రాయవరం మండల తహాశీల్దారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో గ్రామాల వారీగా సర్వే జరుగుతున్నప్పుడు ఆ భూముల కు సంబంధించిన రైతులను వారి వద్ద ఉన్న పత్రాలను పరిశీలించి సర్వే చేసేటట్లు ప్రయత్నించాలని వారికి తెలియజేశారు. తహశీల్దారులు నీరజ, జయప్రకాష్, డీటీలు అశోక్, నారాయణరావు తదితరులు ఉన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని జి.జగన్నాథ పురం చెందిన ఒక కుటుంబం వారి భూములు వేరే వ్యక్తి అక్రమంగా పత్రాలు సృష్టించారని దీనిపై విచారణ చేయాలని, ఆర్డీవో జయరాంకు మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఆయన పూర్తిస్థాయిలో విచారణ చేస్తామని హామీ ఇచ్చారు.

## ఉపమాక బంధురు సరస్సు పూడికతీతపై ఆలయ అధికారులతో చర్చ

నక్కపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



నక్కపల్లి మండలం ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన కోనేరులో పేరుకుపోయిన పూడి కతీత విషయమే. ఆలయ అసిస్టెంట్ గురవయ్యతో ఎం డిఓ దెందుకూరు సీతారామరాజు, ఈవో పీఆర్డి వెంకట్ నారాయణలు సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు స్పందిం చిన ఆయన ఫోన్ ద్వారా టీటీడీ డిప్యూటీ ఈఓ మునిస్వామితో చర్చించారు. స్పందించి ఆయన పుష్క రిణిలో పూడికతీత స్వామి వారి కళ్యాణంనకు, ముందుగానే ఖచ్చితంగా చేస్తామని, నూతన టాయిలెట్స్ నిర్మాణం రూ.14 లక్షలతో చేయుటకు మంజూరు అయిందని, కొద్దిరోజుల్లో టెండర్లు వర్క్ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని అధికారులకు తెలిపారు. కళ్యాణం తదుపరి శాశ్వతంగా పుష్కరిణి, చుట్టూ ఫెన్సింగ్‌తో, శుద్ధ వాటర్‌తో భక్తులకు సౌకర్యాలు కల్పిస్తామని ఎండిఓ స్థానిక విలేకరులతో తెలిపారు.

## బీచ్ కారిడార్‌లో కమిషనర్ పర్యటన

విశాఖపట్నం, ఫిబ్రవరి2 ప్రభాతవార్త

నగర సుందరీకరణకు రాజీలేకుండా బాధ్యతతో పని చేయాలని జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన రెండవ జోన్, 9వ వార్డు పరిధిలోని తెన్నేటి పార్కు నుండి జూపార్కు వరకు బీచ్ కారిడార్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మార్చి నెలలో జి–20 సదస్సు జరగనున్న దృష్ట్యా విదేశీ ప్రతినిధులు అధిక సంఖ్యలో విశాఖ నగరానికి విచ్చేయుచున్నందున, వారికి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు సముద్ర తీరప్రాంతం వెంబడి నూతన హంగులతో బీచ్ కారిడారును సుందరీకరణతో అభివృద్ధి పరచాలని అందుకు రోడ్లు, ఫుట్‌పాత్‌లకు ఆకర్షణీయమైన రంగులు వేయించాలని, బీచ్‌లో ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చర్యలు చేపట్టాలని, విద్యుత్ అలంకరణ పనులతో పాటు బీచ్‌లో ఫోకస్ లైట్లను ఏర్పాటు చేయాలని, చెట్లను ట్రిమ్మింగ్ చేసి మంచి ఆకృతి కలిగే విధంగా తీర్చిదిద్దాలని, అలాగే నిర్దేశించిన ప్రాంతాలలో సందర్శకులు కూర్చునేందుకు బెంచీలను ఏర్పాటు చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ప్రధాన ఇంజనీరు పి.రవికృష్ణరాజు, జోనల్ కమిషనర్ కె.కనకమహాలక్ష్మి, పర్యవేక్షక ఇంజనీర్ శ్యాంసన్ రాజు, ప్రధాన వైద్యాధికారి డా.కెఎస్ఎల్జి శాస్త్రి, ఎఎంఒహెచ్ డా.ఎన్ కిషోర్, కార్యనిర్వాహక ఇంజనీరు శ్రీధర్, హార్టికల్చర్ మానిటరింగ్ ఆఫీసర్ చక్రవర్తి, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ ఎం.దామోదర రావు, ఉప కార్య నిర్వహక ఇంజనీరు లక్ష్మోజి, సహాయక ఇంజనీరు ప్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## శభాష్ పోలీసులు ..!

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ఓ మహిళ హడావిడిగా ఆటో దిగి నగదు కలిగిన బ్యాగును ఆటోలో మరచిపోయింది. ఆటోను కనిపెట్టడానికి శతవిధాలా ప్రయత్నం చేసి విఫలం చెంది చివరకు పోలీసులను ఆశ్రయించగా నగదు బ్యాగు కథ సుఖాంతం అయ్యింది. పి.ఎం.పాలెంలో నివాసముంటున్న ఎం.కస్తూరిబాయి బుధవారం మధ్యాహ్నం 2.15గంటల సమయంలో తన ఇంటికి వెళ్లడానికి డ్రై వాష్ చీరల బ్యాగ్‌తో జిల్లా జడ్జి కోర్టు వద్ద ఆటో ఎక్కింది. ఆటో గొల్లలపాలెం సర్కిల్‌కు చేరుకున్న సమయంలో ఆటో నుండి దిగింది. డ్రై వాష్ చీరల బ్యాగ్ తీసుకుని, రూ.1,00,000 నగదు ఉన్న తన హ్యాండ్‌బ్యాగ్‌ని ఆటోలో మర్చిపోయింది. కొంతసేపటికి ఆమె తన హ్యాండ్‌బ్యాగ్‌ని ఆటోలో మర్చిపోయిందని గ్రహించి, ఆటోను పట్టుకునేందుకు ప్రయత్నించినా ఫలించలేదు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. డీసీపీ క్రైమ్స్, ఏడీసీపీ సీసీఎస్, ఏడీసీపీ క్రైమ్, ఈస్ట్ క్రైమ్స్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆధ్వర్యంలో ఒక టీమ్‌గా ఏర్పడి ఆటోను ట్రేస్ చేసి రూ.1,00,000 నగదు ఉన్న హ్యాండ్‌బ్యాగ్‌ను స్వాధీనం చేసుకుని ఫిర్యాదుదారుకి అప్పగించారు. తక్షణమే స్పందించి, పోయిందనుకున్న తన నగదు బ్యాగును తిరిగి అందించిన నగర పోలీసులకు ఫిర్యాదుదారు కృతజ్ఞతలు తెలియజేశారు. నగర కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ అదేశాలతో డి.సి.పి(క్రైమ్స్) జి.నాగన్న ఈ కేసు ఛేదించడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి రివార్డులు ఇవ్వడం జరిగినది.

## రెచ్చిపోతున్న సైబర్ నేరగాళ్లు

విశాఖక్రైమ్ - ప్రభాతవార్త

సైబర్ నేరగాళ్లు రోజుకొ కొత్త పంథా ఎంచుకుంటూ సైబర్ పోలీసులకి సవాలు విసిరుతున్నారు. తాజాగా నగరవాసికి పార్ట్ టైం జాబ్స్ పేరు మీదుగా రూ.8,82,000లను కొలకొట్టడం జరిగింది. సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె.భవాని ప్రసాద్ కథనం ప్రకారం తగరపువలస ప్రాంతానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌కి వాట్సాప్: 8979013691 నుండి తాము జిపిసి కంపెనీ రిసెప్షనిస్ట్‌గా పరిచయం చేసుకున్నాడు. ఇంటి వద్ద నుండి పార్ట్ టైం జాబ్ చేసుకుని డబ్బు సంపాదించుకోవచ్చని మెసేజ్ పంపాడు. సదరు వ్యక్తి ఆ మెసేజ్ చూసి మొదట వద్దు అని చెప్పిన అవతల వ్యక్తి నమ్మించటం కోసం రూ.100 అకౌంటులో జమ చేయగా నమ్మి వారితో చాటింగ్ చేయడం మొదలుపెట్టాడు. దీంతో సైబర్ నేరగాళ్ళు వివిధ టాస్క్‌ల పేరుతో మొత్తం సుమారుగా రూ.8,82,000లు కొల్లగొట్టారు. ఆ తర్వాత కూడా ఇంకా డబ్బులు పంపించండనీ, టాస్క్ పూర్తవుతుందని చెప్పటంతో బాధితరాలు మోసపోయానని గ్రహించి సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కేసు నమోదు చేసిదర్యాప్తు చేపట్టారు.

### నేరం ఇలా చేశారు..

మొదటిగా సైబర్ నేరగాళ్ళు నేరం చేయటానికి సోషల్ మీడియా ప్లాట్ఫామ్ అయిన వాట్సాప్, టెలిగ్రామ్, ఫేస్బుక్, ఇన్‌స్టాగ్రామ్ నందు అడ్వర్టైజ్మెంట్స్, మెసేజెస్ రూపంలో ప్రజలకు వల విసురుతూ ఉంటారు. మెసేజస్‌గాని యాడ్స్‌గాని చూసి ఎవరైతే రెస్పాండ్ అవుతారో వారికి కమిషన్ ఆశ చూపిస్తూ కమిషన్ బేస్డ్ టాస్క్ గేమ్స్ క్రింద వారిని రిక్రూట్ చేసుకునే విధంగా ఫేక్ వెబ్సైట్ డిజైన్ చేయబడుతుంది. బాధితుడుని మొదటిగా యూట్యూబ్‌లో వీడియోస్ లైక్, షేర్, సబ్స్క్రైబ్ చేయమని చెప్తారు. అలా చేసినందుకు గాను ప్రతి లైక్‌కి కొంత మొత్తం (ఉదా..100 రూపాయాలకి 130 పంపిస్తారు) చొప్పున అకౌంట్లో జమ చేస్తారు. అలా మొదటి రోజు బాధితునికి సుమారుగా 4 వీడియోస్ లైక్ చేయమని చెప్పి, లైక్ చేసినందుకు గాను బాధితుడికి మొదటిగా సుమారు రూ.400 అకౌంట్లో జమ చేశారు. 5వ టాస్క్ కోసం అని చెప్పి వేరొక సోషల్ మీడియా టెలిగ్రాం యాప్‌కి రీడైరెక్ట్ చేసి గైడెన్స్ కోసం ఒక ట్యూటర్‌ని ఇస్తునట్లు చెప్పి మొదట టాస్క్ రూ.54,000లు పెట్టి కొనాలి అందుకుగాను 30 శాతం కమీషన్‌తో కలిపి రూ.70,200లు వస్తుందని చెప్పారు. బాధితురాలు సైబర్ నేరగాలని నిజం అనుకొని తదుపరి టాస్క్ రూ.54,000లు కొని వారు చూపించిన వెల్ఫేర్ టాస్క్ బటన్ కొట్టగా, కమిషన్‌తో కలిపి రూ.70,200లు మొత్తాన్ని ఇస్తున్నట్లు చూపించి విత్ డ్రా చేసుకోవడానికి వీలు లేకుండా చేశారు. డబ్బులు విత్డ్రాల్ చేయాలంటే మరికొన్ని టాస్కులని కచ్చితంగా పూర్తి చేయాలని సైబర్ నేరగాళ్లు సూచించగా బాధితురాలు నుంచి వివిధ కారణాలతో మొత్తంగా సుమారుగా రూ.8,82,000లను వివిధ టాస్క్ క్రింద కొల్లగొట్టారు. డబ్బులు విత్ చేసుకోవాలనుకుంటే ఇంకొంత మొత్తం చెల్లించమనగా బాధితుడు మోసపోయిన గ్రహించి సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించగ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్టు సైబర్‌కి ఇన్‌స్పెక్టర్ కె.భవాని ప్రసాద్ తెలిపారు.


### పార్ట్ టైం జాబ్ మెసేజెస్ నమ్మొద్దు

ఇటీవలే దేశవ్యాప్తంగా పార్ట్ టైం జాబ్స్ పేరు మీదగా సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను ముఖ్యంగా నిరుద్యోగ యువత ప్రైవేటు ఉద్యోగులు గృహిణులే కాకుండా సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులు లక్ష్యంగా పెట్టుకొని ఎక్కువ మొత్తం కమిషన్‌గా ఆశ చూపించి లక్షల రూపాయలను కొల్లగొట్టారని సైబర్ క్రైమ్ పోలీసులు పేర్కొన్నారు. కావున ఆన్లైన్లో లేదా సోషల్ మీడియాలో వస్తున్నటువంటి పార్ట్ టైం జాబ్ మెసేజెస్‌ని నమ్మవద్దని, నమ్మి మోసపోవద్దని అట్టి మెసేజెస్ వస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్: 1930 లేదా ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ 9490617917కి కాల్ చేసి ఫిర్యాదు చేయగలరని తెలిపారు.

## ఒత్తిడి తట్టుకొని నిబద్ధతతో విధులు నిర్వహించాలి

### -డీ మొబలైజేషన్ సెర్మోనియల్ పెరేడ్‌లో సీపీ శ్రీకాంత్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ నగర ఆర్మ్‌డ్ రిజర్వ్ మైదానం లో పోలీస్ కమిషనర్ సి.హెచ్.శ్రీకాంత్ ఉత్తర్వుల మేరకు గురువారం డీ మొబలైజేషన్ సెర్మోనియల్ పెరేడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నసీపీ శ్రీకాంత్ మాట్లాడుతూ సిబ్బంది ఒత్తిడి నుండి బయటపడేందుకు వ్యాయామంతో పాటుగా ఇటువంటి మొబలైజేషన్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నా రు. రానున్న రోజులలో రాజధాని కాబో తున్న నగరంలో విధులు నిర్వహించడానికి మరింత సంసిద్ధంగా ఉండాలన్నారు. అంతర్జాతీయ సదస్సు లు జరగబోతున్న నగరంలో అనేక మంది విఐపిలు వచ్చి వెళ్లడం జరుగుతుందని, వీటన్నిటికీ సిబ్బంది సంసిద్ధంగా ఉంటూ, ఒత్తిడి తట్టుకొని, నిబద్ధతతో విధులు నిర్వహించి, కమిషనరేట్‌కు, సిటీ అర్మ్‌డ్ రిజర్వుకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పెరేడ్ ఎటువంటి తప్పిదాలకు తావివ్వకుండా బాగా నిర్వహించారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డిసిపీ(క్రైమ్స్) జి.నాగన్న, ఎ.డి.సి.పి(అడ్మిన్) ఎం.ఆర్.కె రాజు, ఎ.డి.సి.పి(ఎ.ఆర్) కే.సుబ్రహ్మణ్యం,ఎ.సి.పిలు (ఏ.ఆర్) ఆర్.పి.ఎల్ శాంతి కుమార్, ఎ.రాఘవేంద్రరావు, ఆర్.ఐ (అడ్మిన్) బి.సీతారాము ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులకు ప్రాధాన్యత నివ్వాలి : జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు

విశాఖపట్నం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



అతిధులకు ఆహ్లాదం, పరిశుభ్రత కల్పించాల్సిన బాధ్యత మనదేనని జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు పేర్కొన్నారు. గురువారం ఆయన విఎంఆర్డిఏ చిల్డ్రన్ ఎరీనా థియేటర్లో జివిఎంసి పారిశుధ్య విభాగం అధికారులు, వార్డు శానిటరీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రెండు ఇంటర్నేషనల్ కార్యక్రమాలు అయిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్, జి-20 సమ్మిట్ మార్చి నెలలో విశాఖ నగరంలో జరుగుతున్నందున ఈ కార్యక్రమానికి ఎంతోమంది దేశ, విదేశాల నుండి ప్రతినిధులు వస్తున్న సందర్భంగా విశాఖ నగరం పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అధికారులదేనని కమిషనర్ తెలిపారు. పరిశుభ్ర నగరాలలో నాలుగవ స్థానం దక్కించుకున్న విశాఖ నగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత జివిఎంసిపై ఉందన్నారు. విశాఖ నగరాన్ని పారిశుధ్య నిర్వహణలో కమిషనర్ స్థాయి నుండి శానిటరీ సెక్రటరీ వరకు చిత్త శుద్ధితో పనిచేసి విశాఖ నగర కీర్తి దశ దిశలకు చాటాలని తెలిపారు. ఎక్కడా లేనటువంటి పారిశుధ్య నిర్వహణకు అవసరమయ్యే వ్యవస్థ మన విశాఖ నగరానికే ఉందని గుర్తు చేశారు. జివిఎంసి పరిధిలో 572 సచివాలయాల నుండి దాదాపు 5,000 మంది కార్యదర్శులు విధులు నిర్వహిస్తున్నారని వార్డు కార్య దర్శులు అందరూ సమిష్టి కృషితో పారిశుధ్య నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు, చెత్త వేసే ప్రదేశాలను గుర్తించి ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలను కలుపుకొని సామాజిక కార్యక్రమాలు నిత్యం చేపట్టాలన్నారు. అలాగే జరుగనున్న స్వచ్ఛ సర్వేక్షణ్–2023 అంశాల దృష్ట్యా విశాఖ నగరం ప్రథమ స్థానం సాధన దిశగా ప్రతి ఒక్కరు బాధ్యతతో విధులను నిర్వహించాలన్నారు. యూజర్ చార్జీలపై ప్రజల నుండి వ్యతిరేకత ఉందని అనే భావన పక్కన పెట్టి ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణకు వచ్చే క్లాప్ వాహనాల నిర్వహణ ఖర్చు కొరకు ఆ చార్జీల వసూళ్ళ సొమ్మును వినియోగించడం జరుగుతుందని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అదనపు కమిషనర్ డా.వి.సన్యాసిరావు మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఎంత చిత్తశుద్ధితో పరిశుభ్ర నగర కీర్తిని దక్కించుకున్నామో, అంతే చిత్తశుద్ధితో విధులను నిర్వహిస్తూ జరగబోయే సమ్మిట్లలో విదేశ ప్రతినిధులకు విశాఖ నగరం ఎంతో పరిశుభ్రమైన నగరం అనిపించుకునేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేసే నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలన్నారు. నగర పరిధిలో 325 ప్రజా మరుగుదొడ్లు కలవని వాటిని నిత్యం వాటిని శుభ్రపరచి ప్రజల వినియోగానికి అందుబాటులో ఉంచాలన్నారు. బీచ్ రోడ్డులో ఉన్న మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రపరిచి సందర్శకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. అలాగే బహిరంగ ప్రదేశాలలో మల, మూత్ర విసర్జనతో పాటు చెత్త పడే ప్రదేశాలను గుర్తించి చెత్తను క్లాప్ వాహనాలకు అందించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు డంపర్ బిన్నులను ఉపయోగించే విధంగా చూడాలన్నారు. ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి మాట్లాడుతూ శానిటరీ ఇన్‌స్పెక్టర్ నుండి శానిటరీ కార్యదర్శి వరకు ప్రతి ఒక్కరూ యూనిఫామ్, ఐ.డి. కార్డు ధరించాలని సూచించారు. పలువురు కార్యదర్శులు సింగల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తిని నగరములోకి రాకుండా కంట్రోల్ చెయ్యాలని, కొండవాలు ప్రాంతాలలో చెత్త తరలింపు ప్రక్రియకు పారిశుధ్య కార్మికులు అవసరమని, గోడలకు మనం వేసే రంగులపై కొంతమంది గోడపత్రికల ప్రకటనలను అతికిస్తున్నారని వాటిని నిరోధించవలసిన అవసరం ఉందని కమిషనర్ కు తెలియపరచగా, ఈ విషయమై కమిషనర్ సంబంధిత అధికారులకు తెలియపరిచి నిరోధిస్తామన్నారు.

## కేకే లైన్లో పట్టాలు తప్పి గూడ్స్ రైలు

అనంతగిరి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

అనంతగిరి మండలంలోని కొత్తవలస–కిరండూల్ కేకేలైన్లోని శివలింగపురం రైల్వే స్టేషన్ యార్డు 45వ కిలోమీటర్ వద్ద ఉదయం ఆరు గంటలకు విశాఖపట్నం నుంచి కిరండూల్ వెళ్తున్న గూడ్స్ రైలు పట్టాలు తప్పి, పక్కనే ఉన్న ఓహెచ్‌సి విద్యుత్ స్తంభాలను ఢీ కొట్టింది. రైల్వే శాఖకు పెద్ద ఎత్తున నష్టం జరిగినట్టుగా తెలుస్తోంది. దీంతో కేకే లైన్లోని ఉదయం నుంచి రైలు రాకపోకలు అంతరాయం ఏర్పడింది. గతనెలలోని ఇదే ప్రదేశంలోని ప్యాసింజర్ రైలు పట్టాలు తప్పింది. విషయం తెలుసుకున్న రైల్వే సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేసుకొని యుద్ధప్రాతిపదికన మరమ్మతు పనులు చేపడుతున్నారు. ఘటన స్థలాన్నికి రైల్వే డిఆర్ ఏం అనూప్ సత్పతి మరమ్మతు పనులను పర్యవేక్షించారు. శుక్రవారం మధ్యాహ్నం నుంచి కేకే లైన్లో రైలు రాకపోకలు నడిచే అవకాశం ఉంది.

## రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీధర్‌రెడ్డి

7వపేజీ తరువాయి

తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న జాబ్ మేళాలు, భవిష్యత్తులో జరిగే జాబ్ మేళాలపై ముఖ్యమంత్రికి వివరించినట్టు ఆయన పేర్కొన్నారు. ప్రధానంగా జాబ్ మేళాలు ద్వారా ఆయా రంగాల్లో ఉద్యోగాలు పొందిన వారంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడంపై రాష్ట్ర సీఎంతో మాట్లాడినట్టు శ్రీధర్‌రెడ్డి వెల్లడించారు.

## 29వ వార్డులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం

7వపేజీ తరువాయి

తెలియజేస్తున్నారు, రాష్ట్రం విడిపోయిన తర్వాత కూర్చోవడానికి ఒక ఆఫీసు కూడా లేని పరిస్థితుల్లో తనకున్న అపార అనుభవంతో అటు రైతులకు న్యాయం జరిగేలా రాష్ట్రానిక ఉపయోగపడేలా అమరావతిలో రాజధాని ఏర్పాటు చేశారు. దేశవ్యాప్తంగా అప్పులు చేసిన రాష్ట్రంలో ముందు వరుసలో మన రాష్ట్రాన్ని ఈ జగన్‌రెడ్డి తీసుకెళ్లడం మన దౌర్భాగ్యం అని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా అత్యధిక సీట్లు తెలుగుదేశం పార్టీ గెలుచు కుంటుందిఅని చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని బాబ్జి తెలిపారు. బాబయి హత్యకేసు నుంచి ప్రజల దృష్టి మరల్చడానికి వైజాగ్ రాజధాని అని ఢిల్లీలో సీఎం ప్రకటన చెయ్యడం హాస్యస్పదంగా ఉందని బాబ్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సీనియర్ నాయకులు సూరిబాబు, సెక్రటరీ రాయన రాజు, క్లస్టర్ ఇన్ఛార్జి రాయి వెంకటేశ్వర చౌదరి, బీసీ సెల్ చందక మోహన్‌రావు, నాని యాదవ్, వార్డు మహిళా ప్రెసిడెంట్ మంగవేని, చిన్నమ్మలు, వార్డు అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జిలు, పోటీచేసిన అభ్యర్థులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ పోలీస్ కమిషనర్

### ప్రజలు, బాధితుల నుంచి ఫిర్యాదుల స్వీకరణ

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)




విశాఖ నగర పోలీస్ శాఖ పరంగా అవసరమైన సేవలు అందించడంతో పాటు బాధితుల సమస్యలను పరిష్కరించేందుకు నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రతి నెలా మొదటి శుక్రవారం డయల్ యువర్ సీపీ నిర్వహించాలని నిర్ణయించారు. ప్రజలు, బాధితులు నేరుగా సీపీకి ఫోన్ చేసి సమస్యలను వివరిస్తే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి సీపీ ఆదేశాలు జారీ చేస్తారు. పోలీస్ కమిషనర్‌కు సమస్యలు తెలియజేయాలనుకొనే వాళ్ళు 0891-2523408 నెంబర్‌కు ఉదయం 11 గంటల నుంచి 12 గంటల మధ్య ఫోన్ చేయాలని వెల్లడించారు. నేటినుంచి ఈ కార్యక్రమం అమలులోకి వస్తుందన్నారు.


## ఉపాధికల్పన, పేదరిక నిర్మూలన జగనన్న ధ్యేయం

### గడప గడకూ మన ప్రభుత్వంలో పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

కొయ్యూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



నిరుద్యోగులైన యువతకు ఉపాధికల్పించడంతోపాటు రాష్ట్రంలో పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించడమే సిఎంజగన్ ప్రధానధ్యేయమని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి తెలిపారు. గురువారం మండలంలోని చిట్టింపాడు, గోపవరం, లింగాపురం, రామన్నపాలెం గ్రామాల్లో నిర్వహించిన గడపగడపకూ మనప్రభుత్వం కార్యక్రమంలో ఆమెపాల్గొని 285 గడపలను ఆమె సంధర్శించారు. ఈ సంధర్భంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాలగూర్చి ఆరా తీశారు. ప్రజలు తెలియజేసిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కొన్నిసమస్యలను అక్కడికక్కడే పరిష్కారం చేసేందుకు చొరవతీసుకున్నారు. ప్రజలే స్వచ్ఛంధంగా మాట్లాడుతూ సిఎంజగన్ పరిపాలనపట్ల సానుకూలత వ్యక్తంచేస్తూ, మునుపెన్నడూలేని సంక్షేమ పథకాలు ప్రస్తుతప్రభుత్వపాలనలో అందుతున్నాయని చెప్పడం తనకెంతో



సంతోషం కలిగిస్తుందని ఆమె అన్నారు. సిఎం జగన్ మత, రాజకీయ, వర్గ, కుల, ప్రాంత తారతమ్యాలు లేకుండా అర్హులైన వారందరికీ సంక్షేమపథకాలు అమలు చేస్తున్నారని, జగనన్న వసతిదీవెన, విద్యాదీవెన, ఫీజురీయంబర్స్ మెంట్ వంటి పథకాలు అందిస్తున్నారని వివరించారు. రానున్న రోజుల్లో ప్రతీ కుటుంబంలో ఒకవ్యక్తికి ఉన్నతుద్యోగం లభించేఅవకాశముందని ఆమె భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బదుగురమేష్, జెడ్పీటిసి వారా నూకరాజు, వైస్‌ఎంపిపి అప్పన వెంకటరమణ, అంబటినూకాలమ్మ, వైసిపిఅధ్యక్షులు జల్లిబాబులు, ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ,ఎఎంసిడైరెక్టర్ అచ్చుత్, బిసిడైరెక్టర్ గాడినాగమణి, అప్పన గజ్జయ్యదొర, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రేగటి ముసిలి నాయుడు, సర్పంచులు పొట్టికభవాని, రావులవెంకటలక్ష్మి, జంపా రాజకుమారి, రాజుబాబు, చందు, ఉల్లి నరసమ్మ, సర్పంచ్ నేమానినూకాలమ్మ, ఎంపిడిసి బిడిజనఅప్పారావు, వైసిపిసీనియర్‌నేత గాడి సత్యనారాయణ, సుమర్లసూరిబాబు, సురేష్‌పట్నాయక్, బండిసుధాకర్, కాళ్లవనంబాబు, పాటిశేఖర్, గంగాధర్, నూకరాజు, కీర్తినానాజి, రామరాజు, సద్దాసావిత్రి, బాబూజీ, దూపంశ్రీను, మండలాధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

14th page©:Layout 1 2/3/23 12:03 AM Page 1



## పాచిపెంట పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డిఎస్పీ



**– కలెక్టర్ నిశాంత్ కుమార్**

**పాచిపెంట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన పాచిపెంట పోలీస్ స్టేషన్ ను పార్వతీపురం డిఎస్పీ సుభాష్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్టేషన్ పరిసర ప్రాంతాలను, రికార్డులను పరిశీలించారు. తదుపరి జాతీయ రహదారిలో గల పి.కోనవలస అంతర్జాతీయ చెక్‌పోస్టును తనిఖీ చేశారు. ఈయన వెంట ఎస్ఐ వెంకటరమణ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



**పార్వతీపురం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :**
రోజుకో మాట పూటకో యాప్లతో రైతుల ధాన్యం సేకరణలో గందరగోళ పరిస్థితిని ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు మాట్లాడుతూ రైతుల వద్దఉన్నధాన్యానంతటిని కొనాలి.నివేదికల పేరుతో కాలయాపన చేయొద్దు. ఖరీఫ్ పంట సేకరణ గడువును మార్చి నెల వరకు కొనసాగించాలి అని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది అని అన్నారు. ప్రభుత్వం అక్టోబర్ నెలలో తెలియజేసిన వివరాలు ప్రకారం జిల్లాలో పంట సాగు, ఉత్పత్తి,రైతు అవసరాలు పోను పార్వతీపురం మన్యం జిల్లాలో మూడు లక్షల 18మెట్రిక్ ధాన్యాన్ని రైతులు మార్కెట్లో అమ్ముకోవడానికి అవకాశాలు ఉన్నాయని చెప్పి వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలలోపొందుపరిచారు. ఆ విధంగా జిల్లాలో ఉన్న ఆర్.బి.కె కేంద్రాల ద్వారా రైతు యొక్క ధాన్యం మొత్తాన్ని కొనుగోలు చేయాల్సిన అధికారులు గత రెండు నెలలుగా వివిధ రూపాల్లో సేకరణలో రైతులను గందరగోళానికి నెట్టుతు లక్ష్యాన్ని పూర్తి చేసామని చెప్పడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. సైట్ ఓపెన్ చేసి కొద్ది క్షణాల్లోనే సైట్ ఆపేయడం ద్వారా రైతులలో అనుమానాలకు దారి తీయడమే కాకుండా ఆందోళనకు గురి చేయడం సరికాదు అని అన్నారు. ఇప్పటికైనా రైతుల మీద ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే జనవరి నెలలో నూర్పులు చేసి బస్తాలకు నెట్టికట్టి రైతుకల్లాలలో ఉన్న ధాన్యాన్ని అంతటిని తక్షణమే జిల్లాలో ఉన్న అన్ని ఆర్బికె కేంద్రాల సైట్‌లను ఓపెన్ చేసి ధాన్యం సేకరణ చేయాలని డిమాండ్ చేశారు. రైతుకు న్యాయం చేయకపోతే తదుపరి ఆందోళనకు ప్రభుత్వమే బాధ్యత అని తెలియజేసుకుంటున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు వెలమల సత్యనారాయణ, చందక కేశవరావు, గంట్యాడ హరినారాయణ, వెలమల ఉపేంద్ర, సీమల అన్నమ నాయుడు,సారిపిల్లి రామినాయుడు, జి.నారాయణరావు, కందుల గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పోషక ఆహార కిట్లు పంపిణీ



**గజపతినగరం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :**
ప్రభుత్వం అందించే పోషకాహార కిట్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని పురిటిపెంట గ్రామ సర్పంచ్ ఎస్. విజయ లక్ష్మి అన్నారు.పురిటిపెంట రెండో అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను ఉప సర్పంచ్ మండల సురేష్‌తో కలిసి ఆమె గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంతో ఖరీదైన పోషకాహార కిట్లను ప్రభుత్వం మంచి ఉద్దేశంతో పంపిణీ చేస్తుందన్నారు .ఉప సర్పంచ్ మండల సురేష్ మాట్లాడుతూ, తల్లి ,బిడ్డల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వము పని చేస్తోందన్నారు. పేదలకు పోషకాహార విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ శకుంతల, ఇంఛార్జి అంగన్వాడీ కార్యకర్త సుభాషిణి, సహాయకురాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిపై అవగాహన అవసరం



**పార్వతీపురం రూరల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :**
పార్వతీపురం మండలం బందలుప్పి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి కుష్టి వ్యాధులను గుర్తించే కార్యక్రమం నిర్వహించారు. ఫిబ్రవరి 13 వరకు పరిసర సచివాలయాల్లో గ్రామస్తుల్లో కుష్టి వ్యాధులు రోగులను గుర్తించి వారికి సరైన మందులు అందించే ప్రయత్నం చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి మానవహారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ పి.శ్రీకాంత్ అవగాహనపై తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ బొత్స శ్రీరామలునాయుడు డిపిఎంఓ చైర్మన్ బిపిఎన్ పి.బలరామనాయుడు, ఎఎన్ఎం లక్ష్మి, హెచ్‌ఏ వెంకటరమణ, ఆశ వర్కర్లు వాలంటీర్లు పాల్గొన్నారు.

## మీ భవిష్యత్తు మీచేతుల్లోనే ఉంది : ఎఎస్పీ అస్మాఫరిహా




**శృంగవరపుకోట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :**
మత్తు పధార్థాలకు మాధకద్రవ్యాలకు ప్రతీ ఒక్కరూ దూరంగా ఉండాలని మీ భవిష్యత్తు మీచేతుల్లోనే ఉందని ఎస్ఈబి అడిషనల్ ఎస్పీ అస్మాఫరిహా తెలిపారు. గురువారం ఎస్.కోటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'మత్తుపదార్థాలకు మాదక ద్రవ్యాలకు' దూరంగా ఉండాలనే అంశంపై కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎఎస్పీ అస్మాఫరిహా పాల్గొని అనంతరం మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో ముంఖ్యగా యువత మత్తుమాదకద్రవ్యాలకు బానిసలు అవుతున్నారని వ్యసనాలకు అలవాటుపడి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. ఒకపక్క పిల్లల భవిష్యత్తు కోసం తల్లి తండ్రులు కష్ట పడుతుంటే మరోపక్క పిల్లలు చెడుమార్గాలకు దగ్గరవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మత్తు, మాదకద్రవ్యాలు సేవించడం వలన మానసిక ఆందోళన,ఆర్థిక ఇబ్బందులు, ఆత్మహత్యలుకు గురవుతారని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న గంజాయి స్మగ్లింగ్ లో ఎక్కువగా యువత పట్టుబడుతూ జైలుకు వెళ్లి బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారని తెలిపారు.అందువలన విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మంచి చదువలు ఉధ్యోగాలుతో ఉన్నతస్థాయికి ఎదగాలని ఆమె ఆకాంక్షించారు.అంతేకాకుండా మత్తు, మాదకద్రవ్యాలును అరికట్టేందుకు ముఖ్యంగా యువత ముందుకు రావాలని ఆమె పిలుపు నిచ్చారు. ఇంకా ఈకార్యక్రమంలో సిఐ సింహాద్రినాయుడు, ఎస్ఈబి సీఐ ధర్మారావు, ప్రభుత్వ ఆశుపత్రి డాక్టర్ సత్యశేఖర్, కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ కేశవరావులు మాట్లాడుతూ చాలా కుటుంభాలు ఈరోజు వీధిన పడ్డాయంటే కేవలం మత్తు, మాదకద్రవ్యాలు సేవించడం వలన జరుగుతున్నాయని, అందువలన ప్రతీ ఒక్కరూ వాటికి దూరంగా ఉండాలని, ముఖ్యంగా యువత ఈవిషయాన్ని దృష్టిలో పెట్టుకొని చెడుమార్గాలకు దూరంగా ఉండాలన్నారు. ఎవరైనా చెడుమార్గాలకు లోనైతే ముందుగా పరివర్తన కోల్పోయి జీవితం అంధకారంగా తయారవుతుందని తెలిపారు.ఈకార్యక్రమంలో ఎస్ఈబి ఎస్ఐ రమ్యశ్రీ , ఎస్ఈబి సిబ్బంది, పలువురు, ఉపాధ్యాయులు, ఎన్ సిసి,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కన్వీనర్ల టౌన్ కోఆర్డినేటర్‌గా గిరిరఘు బాధ్యతలు



**సాలూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :**
సాలూరు పట్టణ మున్సిపల్ పరిధిలో ఉన్న సచివాలయానికి సంబంధించి వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ల టౌన్ కోఆర్డినేటర్‌గా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ,ప్రస్తుత కౌన్సిలర్ గిరి రఘును ఉప ముఖ్యమంత్రి పీడికి రాజన్నదొర నియమించారు. గురువారం ఉదయం స్థానిక కోదండరామ కళ్యాణ మండపంలో కన్వీనర్లు గృహ, సారథులు శిక్షణ కార్యక్రమం నిర్వహించగా డిప్యూటీ సీఎం ముఖ్యఅ తిథిగా హాజరయ్యారు . అందులో భాగంగా గిరిరఘును టౌన్ కన్వీనర్ నియమిస్తూ డిప్యూటీ సీఎం ప్రకటిస్తూ బాధ్యతలను అప్పజెప్పారు.రాబోయే ఎన్నికలలో వైయస్సార్ పార్టీ కోసం ఎనలేని కృషిచేసి క ష్టపడి పనిచేసి పార్టీని విజయపథలో నడిపిస్తానని అ లాగే పట్టణ కో ఆర్డినేటర్‌గా నియమించినందుకు డిప్యూటీ సీఎం రాజన్న కోసం ఈ సందర్భంగా కృతజ్ఞతలు గిరిరఘు తెలియజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఈశ్వరమ్మ, వైస్ చైర్మన్ జరజాపు. దీప్తి, వంగపండు అప్పలనాయుడు, కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ జరజాపు. ఈశ్వరావు, గొర్లె. వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## శంబర పోలమాంబ అమ్మవారి హుండీ లెక్కింపు



**మక్కువ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :**
శంబర పోలమాంబ అమ్మవారి హుండీను గురువారం 9 గంటలకు లెక్కించడం జరిగింది. 2023 పొల మాంబ వార్షికోత్సవ జాతర సందర్భంగా మొదట రెండవ వారాల చదురుగుడి వనం గుడి రెండు హుండీలు లెక్కించగా 15.23 లక్షల ఆదాయం మొత్తం వచ్చిందని మిక్స్డ్ బంగారం 08 గ్రాములు, మిక్స్డ్ వెండి 60 గ్రాములు వచ్చిందని ఆలయ కార్యనిర్వాహక అధికారి వాకచర్ల రాధాకృష్ణ తెలియజేశారు. హుండీల లెక్కింపు కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ పూడి దాలినాయుడు, పోలీస్ అధికారులు, ధర్మకర్తలు, గ్రామస్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ లెక్కింపు కార్యక్రమం జిల్లాదేవాదాయ శాఖ అధికారిని కేఎల్ సుధారాణి పర్యవేక్షణలో జరిగింది.

## సంక్షేమ పథకాలు అమలులో దేశానికే ఆదర్శం



**గంట్యాడ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :**
సంక్షేమ పథకాలు అమలులో మన జగనన్న ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఎక్కడ లేని విధంగా మన రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత మన వైయస్సార్ జగనన్న ప్రభుత్వానికే సాధ్యమని గజపతినగరం శాసనసభ్యులు బొత్స అప్పలనరసయ్య అన్నారు. మండలంలోని స్థానిక కొటారబిల్లి జంక్షన్లో గల కనకదుర్గమ్మ టెంపుల్ వద్ద విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నది లేనిది తెలుసుకొని వారికి సంక్షేమ పథకాలు అందేలా చూసేందుకు గృహసారథులు ఎంతగానో ఉపయోగపడతారని ప్రభుత్వానికి ప్రజలకు ప్రతినిధిగా ఉండే సదా వికాసం గృహ సారథులకు కల్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వర్రీ నరసింహమూర్తి, ఎంపీపీ హైమావతి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జైహింద్ కుమార్, ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, వివిధ గ్రామాల నాయకులు, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు, గృహ సారథులు, వాలంటీర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రంలో వైసిపి రాక్షస పాలన కొనసాగుతోంది

**పినవేమలిలో ఇదే ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో తేదేపా నాయకుల ఆక్షేపణ**



**విజయనగరం రూరల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :**
రాష్ట్రంలో వైసిపి రాక్షస పాలన సాగుతోందని, వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీకి చరమగీతం పాడాలని మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు బొద్దల నరసింగ రావు పిలుపునిచ్చారు.వైసిపీ నాయకులు అవినీతి, అక్రమాలకు పాల్పడి ప్రజల సమస్యల్ని పట్టించుకోవడం లేదని ఎద్దేవా చేశారు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా విజయనగరం మండలం తెలుగు దేశం పార్టీ నాయకులు గురువారం పినవేమలి గ్రామంలో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యసులు అడిగి తెలుసుకున్నారు. వారు విన్నవించిన సమస్యలను నమోదు చేసుకుని వారి ఫోన్ నెంబర్లతో 9261292612 మిస్డ్ కాల్ ఇప్పించారు. రాష్ట్రంలో వైసిపి రాక్షస పాలన సాగుతోందని ఆ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను, అక్రమాలను తెలుగు దేశం పార్టీ నాయకులు ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొద్దుల నరసింగరావు , ప్రధాన కార్యదర్శి గంటా పోలినాయుడు ,గ్రామ ఎంపీటీసీ వేశలపు శ్రీనివాసరావు మాజీ సర్పంచ్ సుంకరి చిన్న, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు రాంబాబు, బూత్ కన్వీనర్ మాసాడ శ్రీను, నాయకులు పాల్గొన్నారు.

## రైతుల జీవితాలతో ఆడుకుంటున్నారు

**– మాజీ ఎమ్మెల్యే డా.కె.ఎ.నాయుడు విమర్శ**



**గజపతినగరం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :**
రాష్ట్రంలోని వైకాపా ప్రభుత్వం రైతుల జీవితాలతో ఆటాడుకుంటుందని మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ కె.అప్పలనాయుడు విమర్శించారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం ఆయన అధ్యక్షతన జరిగింది. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, గడిచిన మూడేళ్ల గా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ధాన్యం సక్రమంగా కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. అనేక వ్యయప్రయాసలు ఓర్చి రైతు 120 రోజులు శ్రమించి, పండించిన పంటను కొనుగోలు చేయలేని దుస్థితిలో ప్రభుత్వము ఉండడం సిగ్గుచేటు అన్నారు. రైతుల పట్ల ప్రభుత్వము తన నిర్లక్ష్య వైఖరిని వీడనాడాలన్నారు. సకాలంలో విత్తనాలు, ఎరువులు పంపిణీ చేయకుండా రైతులను మొదట ఇబ్బంది పెట్టిన ప్రభుత్వం, ఇప్పుడు ధాన్యం కొనుగోలు చేయకుండా మరింత ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు .సంక్రాంతికి పూర్తి కావాల్సిన కొనుగోలు ఇప్పటికీ పూర్తి కాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం అన్నారు. ఇప్పటికీ చాలా గ్రామాల్లో కల్లాల్లోనే ధాన్యం ఉన్నాయని అన్నారు. అధికారులు తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులకు ఈ క్రాప్ చేయకుండా ఇబ్బందులు పెట్టడం సరికాదని అన్నారు. రైతుల వద్ద నుంచి చివర ధాన్యపు గింజ కొనుగోలు చేసేవరకు పోరాటం చేస్తామని అన్నారు.

**రోడ్ల విస్తరణలో అవకతవకలు :**
గజపతినగరం 26వ నెంబర్ జాతీయ రహదారి విస్తరణ పనుల్లో అవకతవకలు జరిగాయని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు ఆరోపించారు. రోడ్ విస్తరణలో డాక్టర్ బి.ఎస్.ఆర్. మూర్తి ఆసుపత్రి వద్ద అవకతవకలు జరిగాయన్నారు .తప్పుడు మార్గంలో వెళ్తున్న అధికారులు పై కోర్టుకు వెళ్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధికార ప్రతినిధి బండారు బాలాజీ, మండల పార్టీ అధ్యక్షులు అట్టాడ లక్ష్మునాయుడు, కోరాడ కృష్ణ , పోలిపర్తి స్వామి నాయుడు, పెద్దింటి మోహన్ రావు, మాజీ ఎంపిపి బెజవాడ రాజేశ్వరి,రాష్ట్ర రైతు కార్యదర్శి లెంక బంగారు నాయుడు, కొప్పులవెలమ రాష్ట్ర కన్వీనర్ అల్లు విజయ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జిలు, సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

**– నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి**



**విజయనగరం కార్పొరేటర్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :**
ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని నగరమేయర్ వెంపడాపు విజయలక్ష్మి అన్నారు. ఏడవ డివిజన్‌లో దాసన్నపేట కాపు వీధి వాటర్‌ట్యాంకు ఎదురుగా నూతనంగా నిర్మించిన అన్న పూర్ణ కాశీ విశ్వేశ్వర గణపతి సుబ్రహ్మణ్య మహోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ భక్తి భావంతో మెలగాలని మానసిక ప్రశాంతత కోసం ఆధ్యాత్మికను అలవరుచుకోవాలని ఆమె ఉద్బోదించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకుడు బోడసింగి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శత శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా పెట్టుకోవాలి



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :**
రానున్న పదో తరగతి వార్షిక పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు, విద్యార్థినులు కృషి చేయాలని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల జిల్లా సమన్వయ కర్త బలగ చంద్రావతి సూచించారు. ఆమె నెల్లిమర్ల లోని బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలను గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఉపాధ్యాయినుల బోధన తీరును, విద్యార్థి నుల విద్యా ప్రమాణ స్థాయిలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శత శాతం ఉత్తీర్ణత సాధనే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని అన్నారు.అలాగే ఆహార పదార్థాలను పరిశీలించారు. బాలికలతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త
శుక్రవారం, 03 ఫిబ్రవరి 2023

## ముహూర్తానికి ముందుగానే జగనన్న ఇళ్లు

**నిర్మాణాల ప్రగతిపై డివిజన్ల వారీ సమీక్షించిన జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు**



**విజయనగరం (ప్రభాత వార్త) :**
నవరత్నాలుపేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా జగనన్న కాలనీల్లో చేపట్టిన ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి సామూహిక గృహ ప్రవేశాల కోసం నిర్ణయించిన ముహుర్తం కంటే ముందుగానే అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు సంబంధిత విభాగాల అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. పేదల సొంతింటి కలను తీర్చటం కోసం ఈ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, దీనిలో అందరూ భాగస్వామ్యమై ఆశించిన రీతిలో ఫలితాలు సాధించాలని పేర్కొన్నారు. గృహ నిర్మాణ, విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీ రాజ్ విభాగాల అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సమన్వయంతో వ్యవహరించి పనుల్లో మరింత పురోగతి సాధించాలని నిర్దేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్షల మేరకు ప్రతి ఒక్కరూ కష్టించి పని చేయాలని, పేద ప్రజల కళ్లల్లో ఆనందం చూడాలని హితవు పలికారు. సామూహిక గృహ ప్రవేశాలు చేయాలని నిర్ణయించిన ఉగాది నాటికి శతశాతం నిర్మాణాలను పూర్తి చేసి లక్ష్యాలను చేరుకోవాలని నిర్దేశించారు. జగనన్న కాలనీల్లో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై ఆయన గురువారం జడ్పీ సమావేశ మందిరంలో విజయనగరం, చీపురుపల్లి, బొబ్బిలి రెవెన్యూ డివిజన్ల వారీగా సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మంజూరైన ఇళ్లు.. ఇప్పటి వరకు చేరుకున్న లక్ష్యాల గురించి ఒక్కో మండలం నుంచి అధికారులను, సిబ్బందిని ఆరా తీశారు. ఆయా మండలాల పరిధిలో క్షేత్ర స్థాయిలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎల్.పి.సి.లు, మోటార్లు, ఇసుక కొరత, నీటి వసతి తదితర సమస్యలను ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వివిధ విభాగాల ఏఈలు జడ్పీ ఛైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. ఎల్.పి.సి.ల గురించి అక్కడికక్కడే ఆయా మండలాల తహశీల్దార్లతో ఛైర్మన్ ఫోన్లో మాట్లాడి పరిష్కార చర్యలు తీసుకున్నారు. విద్యుత్ లైన్ల మార్పు, కొత్త లైన్ల ఏర్పాటు, అప్రోచ్ రోడ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆయా విభాగాల అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో అశోక్ కుమార్, గృహ నిర్మాణ శాఖ పీడీ రమణ మూర్తి, ఈపీడీసీఎల్ ఎస్ఈ నాగేశ్వరరావు, ఆర్.డబ్ల్యూ.ఎస్. ఎస్ఈ ఉమా శంకర్, డీపీవో నిర్మలా దేవి, జడ్పీ డిప్యూటీ సీఈవో రాజ్‌కుమార్, గృహ నిర్మాణ, విద్యుత్, పంచాయతీ రాజ్ శాఖల పరిధిలోని డీఈలు, ఏఈలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమానికి ప్రాధాన్యం : ఎమ్మెల్యే బడ్డుకొండ



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :**
దివ్యాంగుల సంక్షేమానికి తమ వైసిపి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. స్తానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గురువారం పలువురు దివ్యాంగులకు ప్రభుత్వం మంజూరుచేసిన ట్రైసైకిళ్లు, వినికిడి యంత్రాలను ఎంఎల్ఎ బడ్డుకొండ, ఎంఎల్సి డాక్టర్ పివివి సూర్యనారాయణ రాజు (సురేష్‌బాబు) తదితరుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులకు పింఛను సదుపాయంతో పాటు ఉపాధి శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అవసరమైన వారందరికీ ఉపకరణాలను కూడా సమకూరుస్తున్నామని అన్నారు. వీటిని సద్వినియోగం చేసుకునే బాధ్యత దివ్యాంగులు, వారి తల్లిదండ్రులపైనే ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, దక్షిణ మధ్యరైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు, డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారికి వైకుంఠంనాయుడు,ఎంపీడీఓ జి.గిరిబాల, తహసీల్దార్ కెవి రమణరాజు,ఇఓపిఆర్‌డి హెచ్.భానోజి రావు, ఎంఇఓ ఎ.కృష్ణారావు, ఐఇఆర్‌టి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక మరుగుదొడ్ల పరిశీలన



**విజయనగరం కార్పొరేటర్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :**
నగరంలో మురికివాడలు, సామాజిక మరుగుదొడ్ల పరిస్థితులపై గురువారం తెల్లవారుజామున నగరపాలక సంస్థ కమీషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు గురువారం తనిఖీ చేశారు. లంకాపట్నం, గాజులరేగ ప్రాంతాల్లో పర్యటించి మురికివాడల స్థితిగతుల గురించి స్థానికులను అడిగితెలుసుకున్నారు. అలాగే సామాజిక మరుగుదొడ్ల నిర్వహణ, మంచినీటి సరఫరా గురించి కూడా ఆరాతీశారు. లంకాపట్నంలో కొన్నిచోట్ల కాలువలపై అక్రమణలను గమనించారు. వెంటనే అక్రమణలు తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. మంచి నీటి సమస్యలపై స్థానికులు కమీషనర్ దృష్టికి తీసుకొచ్చారు. తక్షణం స్పందించిన ఆయన తాగునీటి సరఫరాకు అవంతరాలు లేకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉండేవిధంగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు లావేటి బాలకృష్ణ, కర్రోతు రవిశేఖర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



**గజపతినగరం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :**
రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆ దిశగా వైద్యులు, సిబ్బంది నిరంతరం శ్రమించాలని జిల్లా వైద్య, విధాన పరిషత్ డి.సి.హెచ్ డాక్టర్ డి.గౌరీశంకర్ అన్నారు. తన సాధారణ తనిఖీల్లో భాగంగా ఆయన గురువారం గజపతినగరం ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రి నిర్వహణ పట్ల సంతీప్తి వ్యక్తం చేశారు. అందుబాటులో ఉన్న పరికరాలు, వసతులత రోగులకు మరింత మెరుగైన వైద్యం అందేలా కృషి చేయాలన్నారు. పోస్టుమార్టం గది త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలన్నారు. అత్యవసర కేసులను మాత్రమే రెఫరల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్ కె.కృష్ణరావు వైద్యులు పాల్గొన్నారు.

## రక్తదాతలే ప్రాణదాతలు



**విజయనగరం కార్పొరేటర్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :**
రక్తదాతలే ప్రాణదాతలని, ప్రతీఒక్కరూ రక్తదానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని జిల్లా ప్రజా రవాణాధికారి (డిటిపిఒ) కె.శ్రీనివాసరావు అన్నారు. విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద గురువారం రక్తదాన శిబిరం జరిగింది. 34వ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఇండియన్ రెడ్‌క్రాస్‌సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తనిల్వల కొరతను తీర్చేందుకు ప్రతీఒక్కరూ ముందుకు రావాలన్నారు. ముఖ్యంగా రక్తదానంపై అపోహలను తొలగించి, రక్తదానం చేసేందుకు ప్రజల్లో అవగాహన, చైతన్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఓ ఆదినారాయణ, ఆర్టీసీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్, డిపో అసిస్టెంట్ మేనేజర్ బి.సూర్యనారాయణ, సీనియర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ దుర్యోధన తదితరులు పాల్గొన్నారు.

## ఫీడర్ అంబులెన్స్‌ల సేవలు పెంచాలి



**పార్వతీపురం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :**
పార్వతీపురం ఐటిడిఎ పరిధిలో ఫీడర్ అంబులెన్స్‌ల సేవల విస్తృతం చేయాలని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్ ఆదేశించారు. ఫీడర్ అంబులెన్స్‌ల సేవలపై సంబంధిత సిబ్బందితో ఐటిడిఎ గిరి మిత్ర సమావేశ మందిరంలో గురు వారం ప్రాజెక్టు అధికారి సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ఫీడర్ అంబులెన్స్‌లను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు మ్యాప్ చేయడం జరిగిందని వాటికి అనుబంధంగా అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ఆరోగ్య సేవల కోసం ఫోన్ కాల్ వచ్చిన నిర్దేశిత సమయంలో బాధితుల సేవలకు సిద్దంగా ఉండాలని ఆయన అన్నారు. తక్షణం సేవలు అందించి ఆదర్శంగా నిలవాలని ఆయన పేర్కొన్నారు. గిరిజనులకు మంచి సేవలు ఇవ్వాలని, ప్రాణాలతో చెలగాటం వద్దని ఆయన చెప్పారు. అన్ని ఫీడర్ అంబులెన్స్ లు పూర్తి స్థాయిలో పని చేయాలని, సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని ఆయన అన్నారు. వైద్య సేవల కొరత ఎట్టి పరిస్థితుల్లోనూ తలెత్తరాదని ప్రాజెక్టు అధికారి అన్నారు. ఈ సమావేశంలో డెప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డా.వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మ ఆధ్వర్యంలో చిరుధాన్యాల సాగుపై అవగాహన



**పాచిపెంట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :**
రైతులు చిరుధాన్యాల సాగును పెంచాలని కేంద్ర ప్రభుత్వం 2023వ సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం గా ప్రకటించి రైతులకు సరైన మద్దతు ధరతో చిరుధాన్యాల కొనుగోలుకు శ్రీకారం చుట్టిందన కాబట్టి రాబోయే ఖరీఫ్ సీజన్లో రైతులందరూ చిరుధాన్యాల సాగును విస్తరింప చేయాలని ఆత్మ కన్వీనర్, సహాయ వ్యవసాయ సంచాలకుడు మధుసూదన్‌రావు అన్నారు. మండలంలో కేరంగి పంచాయతీ నాందేడ్ వలస గ్రామంలో సర్పంచ్ సోముల లచ్చయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన రైతుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ గిరిజన గ్రామాలలో మహిళలు మరియు యువకులు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తినాలని అంతేకాకుండా ప్రజలందరికీ అత్యంత విలువైన పోషకాహారాన్ని అందించే బాధ్యతను గిరిజన రైతుల స్వీకరించాలని తెలిపారు.దీనికోసం చిరు ధాన్యాల సాగును తప్పనిసరిగా పెంచాలని కొండమూసురు మిలియ కంచేరు తుమరావల్లి నాందేడ్ వలస తదితర గ్రామాలలో రైతులు అందరూ కలిసి గ్రామ వ్యవసాయ సహాయకుల సహాయంతో రాబోయే ఖరీఫ్ సీసన్ కు కావలసిన చిరుధాన్యాల విత్తనాల ప్రణాళికను సిద్ధం చేసి పంపించాలని కోరారు. గుమ్మడిగూడ ఎంపీటీసీ డి.లచ్చయ్య, కెమెరా వాళ్ళ సర్పంచ్ డి అప్పమ్మ మాట్లాడుతూ తప్పనిసరిగా చిరుధాన్యాల సాగుకు తమ వంతు ప్రోత్సాహనా అందిస్తామని ఆత్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ఎంతో ప్రయోజనకరమని తెలిపారు. అనంతరం వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు ఆధ్వర్యంలో చిరుధాన్యాల సాగు ఆవశ్యకతను, నేలతల్లి సంరక్షణ కోసం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో విఏఏ అనిల్ కుమార్, ప్రకృతి సేద్య ప్రతినిధులు యశోదమ్మ, తిరుపతి నాయుడు బాలకృష్ణ, నాందేడ్‌వలస, తుమరవల్లి, గుమ్మడిగూడ రైతులు పాల్గొన్నారు.

## గృహ సారథుల శిక్షణా కార్యక్రమాలు

**రామభద్రపురం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :**
బొబ్బిలి అసెంబ్లీ నియోజకవర్గ గృహ సారథుల శిక్షణా కార్యక్రమాలు బొబ్బిలి నియోజకవర్గ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అధ్యక్షతన గృహ సారథుల శిక్షణ సమావేశ కార్యక్రమాలు నిర్వహిస్తారు. కాబట్టి నియోజకవర్గంలో మండలాలు, పట్టణ పరిధిలో గల జెసిఎస్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు,వాలంటీర్లు,గృహ సారథులు, గ్రామ సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, మాజీ జడ్పీటిసిలు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు, వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జులు, కోఆప్షన్ సభ్యులు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, నియోజకవర్గంలో గల వైసిపి ముఖ్య నాయకులు ఈ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నారు.

## వర్గ విబేధాలు వద్దు : ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ




**శృంగవరపుకోట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :**
మనదంతా వైసీపీ కుటుంభం.. వర్గ విబేధాలువద్దు... కలిసుందారా... అని ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజులు తెలి పారు. గురువారం ఎస్.కోట ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో వైసీపీపార్టీ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పరిపాలనలో రాష్ట్రంలో ప్రజలందరూ సంక్షేమ పథకాలుతో సంతోషంగా ఉన్నారని అలాగే వైసీపీపార్టీ లో కూడా అందరం ఐక్యతగా ఉండాలని తెలిపారు. ఇప్పటి వరకు నాకు ఎమ్మెల్సీ రఘురాజుల మధ్య మనస్పర్థలు ఉన్నాయని అందువలన వర్గవిభేధాలు చోటుచేసుకున్నాయని ఇదే విషయం నియోజకవర్గంలో ఎప్పటికప్పుడు చర్చంశంగా మారడం మనకి మనపార్టీకి మంచిది కాదన్నారు. ఇకపై పార్టీలో అందరం కలికట్టుగా ఉందామని గతంలో జరిగిన తప్పిదాలను మరిచిపోయి పార్టీ బలోపేతానికి, నియోజకవర్గంలో పార్టీ గెలుపుకు కృషి చేద్దామని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే కడుబండి అంటే నాకు గౌర ముందని అయితే ఇద్దరు మధ్య మనస్పర్థలు రావడం అది పార్టీలో వర్గవిభేధాలుగా చోటుచేసు కోవడం బాధకరమన్నారు.మాఇద్దరు మధ్య నున్న మనస్పర్థలుతో పార్టీ కోసం నిత్యం కష్టపడుతున్న నాయకులు, కార్యకర్తలు మధ్య కూడా మనస్పర్థలు చోటుచేసుకుంటున్నాయని ఇది పార్టీలో చెడుప్రభావానికి దారితీస్తుందన్నారు.ఇకపై మాఇద్దరు మధ్య ఎటువంటి మనస్పర్థలు, విభేదాలు లేవని ఇద్దరం ఒకటేనని పార్టీ కోసం కష్టపడతామని చెప్పడానికి ఈకార్యక్రమం ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఇక పార్టీకి సంబంధించిన విషయం గాని ఏదైనా ప్రతీ ఒక్క కార్యకర్త మా ఇద్దరుకు చెప్పుకోవాలని సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఎస్,కోట నియోజకవర్గ వైసీపీ పార్టీ ఎన్నికల పరిశీలకులు తైనాల విజయకుమార్ మాట్లాడుతూ పార్టీలో చిన్న చిన్న తగాదాలు సహజమని, ఏదీ ఏమైనా పార్టీ బలోపేతానికి కృషి చేయవలసిన అవసరం ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ పార్టీ గెలుపునకు సమిష్టిగా కష్టపడదామని తెలిపారు. ఈకార్యక్రమంలో మండలంలో నున్న వైసీపీ నాయకులు, సర్పంచ్, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గడ్డిలోడును నిప్పంటించిన దుండగలు



**సంతకవిటి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :**
మండలంలో తాలార గ్రామంలో గుర్తు తెలియని దుండగులు గడ్డి లోడుతో ఉన్న ట్రాక్టర్‌ను నిప్పు పెట్టారు. గ్రామానికి కిలోమీటర్ దూరంలో గల తన కళ్ళంలో గ్రామానికి చెందిన గుంటుబోయిన శంకర్రావు గడ్డిలోడు ఉంచాడు అయితే బుధవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగలు నిప్పు పెట్టి పారిపోయారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు అక్కడకు వచ్చేసరికి ట్రాక్టరు గడ్డి మొత్తం దగ్ధమయ్యాయి. రాజాం -సంతకవిటి ప్రధాన రహదారి పక్కనే ఈ ఘటన జరగడం కొసమెరుపు.

## నెల్లిమర్ల కార్మిక వర్గ పోరాట స్ఫూర్తి చారిత్రాత్మకం



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :**
మూడు దశాబ్దాల క్రితం నెల్లిమర్ల కార్మిక వర్గం చూపించిన పోరాట స్ఫూర్తి చారిత్రాత్మక మైనదని ఇఫ్టూ రాష్ట్ర అధ్యక్షుడు పి.ప్రసాదు అన్నారు. స్థానిక అమర వీరుల స్మారక భవనంలో నెల్లిమర్ల అమరవీరుల సంస్మరణ సభ బుధవారం రాత్రి జరిగింది. ఇఫ్టూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సభలో రాష్ట్ర అధ్యక్షుడు పి.ప్రసాదు మాట్లాడారు. అంతకు ముందు నెల్లిమర్లలో 'పోరు బావుటా' అనే శీర్షికతో ముద్రించిన పుస్తకాన్ని ప్రసాదుతో పాటు సంఘం నాయకులు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రసాదు మాట్లాడుతూ 1991లో నెల్లిమర్ల కార్మిక వర్గం తరపున ప్రత్యామ్నాయ నాయకత్వాన్ని ఎన్నుకోవడంలో పలువురు కార్మిక నాయకులతోపాటు కార్మిక యావత్తు కీలక పాత్ర పోషించారని అన్నారు. అలాగే ఆనాటి ఉద్యమ సమయంలో పాత్రికేయుల పాత్ర మరిచిపోలేనిదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అమరవీరుల చిత్రపటం ముందు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు జె.ఆదినారాయణతో పాటు ఎఐకెఎంఎస్ మాజీ జాతీయ కార్యదర్శి, సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ కేంద్ర కమిటి సభ్యుడు వై.సాంబశివరావు, ఇఫ్టూ నాయకులు ఉమామహేశ్వరరావు,వై.కొండయ్య, లక్ష్మి, పద్మ, గోపాలం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా తైక్వాండో పోటీలలో తరుణ్‌కు గోల్డ్ మెడల్



**సాలూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :**
సాలూరు నియోజకవర్గం మంచాడవలసకు చెందిన ఉండ్రాళ్ల. తరుణ కుమార్ తైక్వాండో చాంపియన్ పోటీలో విజయనగరం జిల్లా స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించినట్లు కోచ్ సత్యనారాయణ తెలిపారు. రామభద్రపురంలో గ్లోబల్ హైస్కూల్లో పదో తరగతి చదువుతున్న తరుణకుమార్ కోచ్ దగ్గర తైక్వాండోలో శిక్షణ తీసుకుంటు జిల్లా స్థాయిలో గోల్డ్ మెడల్ సాధిం చడంతో తల్లిదండ్రులు శంకర్రావు, సునీత, మంచాడ వలస గ్రామ ప్రజలు, పలువురు అభి నందనలు తెలియజేసారు. రాష్ట్ర స్థాయిలో తైక్వాండో పోటిలో పాల్గొంటారని, గ్లోబల్‌స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ సిబ్బంది అభినందన లతో రాష్ట్రస్థాయి పోటిలో గెలు పొందాలని, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అకాంక్షించారు.

## గొంతులో దిగిన గాజు... దీర్ఘకాలిక రోగి మృతి

**గరివిడి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :**
గరివిడి ఎస్.సి కాలనీకి చెందిన అక్కివరపు ఆదినారాయణ అనే వ్యక్తి ప్రమాదవశాత్తూ టీపాయ్ మీద పడి మృతి చెందాడు. టీపాయ్ గ్లాస్ గాజు ఆదినారాయణ గొంతులో గుచ్చుకు పోవడంతో మృతి చెందాడు. ఈయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. పడుకుని లేచిన సమయంలో పడటంతో ప్రమాదం చోటుచేసుకుంది. తొలుత చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేసిన అనంతరం విశాఖపట్నం కేజీహెచ్ ఆసుపత్రికి తరలించారు. గురువారం ఆయన మృతి చెందినట్లు గరివిడి పోలీసులు తెలిపారు. కేసుని ఎస్ఐ మురళి దర్యాప్తు చేస్తున్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ.. ఒకరు మృతి



**గుర్ల, ఫిబ్రవరి 2, ప్రభాత వార్త :**
మండలంలో పల్లిగండ్రేడు జంక్షన్ సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ప్రమాదవశాత్తు ఢీకొన్న సంఘటనలో వ్యక్తి మృతి చెందారు. అచ్చుతాపురం నుండి పల్లిగండ్రేడు వైపు వస్తున్న రెండు మోటార్ బైక్‌లు అదుపుతప్పి ముందు వెళ్తున్న బైక్‌ను వెనకనుండి వస్తున్న బైక్ ఢీ కొట్టడడంతో రెండు బైకులు రోడ్డు ప్రక్కన ఉన్న వాగులోకి పడిపోయాయి. ఈ సంఘటనలో గోషాథ గ్రామానికి చెందిన దాసరి సూరప్పడు (సూరి) (35) ప్రమాద స్థలంలోనే మృతి చెందారు. పెనుమాల ఆది నారాయణకు తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మిగిలిన ఇద్దరుకు స్వల్ప గాయాలతో బయట పడ్డారు. మృతుడు దాసరి సూరి గోషాథ నుండి అత్తవారింటికి వచ్చి ఇంటి నుండి పెనుమాల చింటూతో కలసి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో ప్రమాదానికి గురైయ్యారని కుటుంబ సబ్యులు తెలిపారు. మృతుడికి భార్యా లక్ష్మీ, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భర్త మృతి చెందడంతో భార్యా పిల్లలు, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. గుర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాని చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## తూతూ మంత్రంగా ప్లాస్టిక్ నిషేదం

### - విచ్చలవిడిగా పాలథిన్, బ్యానర్లు, కటౌట్లు వినియోగం



**ప్రభాతవార్త-పాలకొండ :**
ఒక్కోసారి అధికారులు ఎటువంటి నిర్ణయాలు తీసుకున్నా అవి ఆచరణకు వచ్చేసరికి అమలుకాకుండా పోతున్నాయి. గతంలో పాలకొండ నగరపంచాయతీ ప్లాస్టిక్ నిషేదాన్ని శతశాతం అమలు చేసినా మరలా ఎక్కడవేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మారింది. పట్టణంలో ఎక్కడ చూసినా ప్లాస్టిక్ వినియోగం, ఏ వ్యాపారస్తులైనా ప్లాస్టిక్ అమ్మకాలు కొనుగోలు షరా మామూలుగా జరుగుతోంది. పాలకొండ నగరపంచాయతీ పరిధిలో ప్లాస్టిక్ వినియోగం విచ్చలవిడిగా కనిపిస్తోంది. పాలథిన్ కవర్లు వినియోగం, బ్యానర్లు, కటౌట్లు సైతం ప్లాస్టిక్ వినియో గమే కనిపిస్తోంది. నగరపంచాయతీ కమిషనర్ ప్రభుత్వ ఆదేశాల మేరకు తూతూ మంత్రంగా తనిఖీలు చేపట్టి విస్మరించారన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. హడావుడిగా రెండురోజులు షాపులను తనిఖీలు చేపట్టి ఒకరిద్దరికి అపరాధ రుసుం విధించడంతో ప్లాస్టిక్ వినియోగం నియంత్రించామని చెప్పు కుంటున్నారని, కానీ ఇక్కడ ప్రజలు, వ్యాపారస్తులు మాత్రం ప్లాస్టిక్ వినియోగాన్ని విడిచిపెట్ట లేదన్నది తేటతెల్లమవుతోంది. అయితే పాలకొండ పట్టణంలో చేపలమార్కెట్‌తో సహా, కూరగాయాల షాపులు, బట్టల షాపులు, హోటళ్లసైతం ఈ ప్లాస్టిక్ వినియోగం సిక్రెట్, అనధికారికంగా నిర్వహిస్తున్నారు. దాదాపు పట్టణంలో 9 సచివాలయాల సిబ్బంది వున్నా వీరికి తగిన ఆదేశాలు ఇవ్వకపోవడం, ఈ సిబ్బందికి కూడా పలువురు స్థానికులు సుపరిచితులు కావడంతో ఈ పాలథిన్ వినియోగం మరింత పెరిగిపోతుందన్న వ్యాఖ్యలు బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికీ పలు హోటళ్లలో చెట్నీలకు, కూరలకు ఈ పాలథిన్ కవర్లనే వినియోగించడం ఇక్కడ పరిపాటిగా మారింది. 120 మైక్రాన్‌ల కంటే తక్కువగా వున్న పాలథిన్ నిషేదమని చెప్పిన అధికారులు అవి నోటిమాటలుగానే కనిపిస్తుంది తప్ప నియంత్రించే దిశగా పయణించడం లేదన్న విమర్శలు లేకపోలేవు. దీనంతటికీ కారణం నగరపంచాయతీ కమిషనర్ కఠిన నిర్ణయాలు తీసుకోకపోవడమేనని పలువురు పట్టణ వాసులు ఆక్షేపిస్తున్నారు. ఇకపోతే ప్రభుత్వం బ్యానర్లు, కటౌట్లు, ఫ్లెక్సీలుసైతం వినియోగించరాదని ఉత్తర్వులు జారీ చేసినా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా పాలకొండ పట్టణం నిండా ఈ ఫెక్సీల దర్శనమే కనిపిస్తోంది. ఇప్పటికైనా పాలకొండ నగరపంచాయతీలో శతశాతం ప్లాస్టిక్ నియంత్రానికి చర్యలు తీసుకోవాలని, అవసరమైతే శాఖపరమైన నిర్ణయాలు కఠిన తరం చేయాలని పలువురు విద్యాధికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## బీసీలపై వివక్ష తగదు



**రామభద్రపురం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :**
కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం బీసీల పట్ల వివక్ష చూపు తున్నది దేశ జనాభాలో బీసీలు 54శాతం పైగా ఉన్న విద్య ఉద్యోగాలలో 27శాతం మాత్రమే రిజర్వేషన్ కల్పిస్తున్నారు. ఇక చట్టసభలలో బీసీలకు మొండి చెయి ఇలా ఈ కేంద్ర పాలకులు బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకున్నారే తప్ప ఈ బీసీలకు ఎటువంటి మేలు కూడా చేయటం లేదు కాబట్టి తక్షణం జన గణన చేపట్టి జనాభా నిష్పత్తి ప్రకారం (దామాసాగా) విద్యా ఉద్యోగాలు, ఎస్సీ ఎస్టీ వారికి కల్పించినట్లు చట్టసభలలో ఈ బీసీ వారికి రిజర్వేషన్ లు కల్పించాలి మన హక్కుల కోసం ఈ రాజకీయ పార్టీలపై వత్తిడి తెచ్చి మన డిమాండ్లు సాధించుకొనుటకు ఉద్యమించాలి పోరాడాలి, రాజ్యాధికారము ద్వారా సామాజిక న్యాయం జరుగు తుంది, ఈ లక్ష్యాన్ని సాధించుటకు పోరాడవలసిన బీసీలు ఆ దిశగా వెళ్లకుండా ఆధిపత్య కులాల పార్టీలు వెనుక నడిచి వారి పల్లకి మోస్తున్నారు ఈ బీసీ సంఘాలు మన బీసీలను అన్ని రంగాలలో అనగ తొక్కుతున్న ఓసి వర్గాలకు ఓట్లు వేసి అధికారము కట్టపెట్టే ఈ బీసీ సంఘాలు ఉన్నాయి ఈ విధానం మారాలి మరియు అధికారాలు లేని స్థానిక సంస్థలు పంచాయతీ లలో బీసీలకు రిజర్వేషన్ కల్పించారు కానీ చట్టసభలలో నిరాకరించారు మహిళలకు 33% కల్పించాలని ఈ చట్టం అమల పరచాలని ఎప్పటినుండో కోరుతున్న పాలకులు పట్టించుకోవడం లేదు కాబట్టి సామాజిక న్యాయం జరగాలంటే బీసీలు ఐక్య పోరాటం చేయాలి, స్టేట్ వెనుకబడిన కులాల సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు వంగపండు శ్రీరాముల నాయుడు వేమిరెడ్డి లక్ష్మి నాయుడు, రామ్ బార్ కి తిరుపతిరావు, కార్యవర్గ సభ్యులు, రవి బలరాం నరసింహనాయుడు, కాంగ్రెస్ పార్టీ డిసిసి మెంబర్ శ్రీనివాసరావు, కొత్త పెంట సత్యంనాయుడు, అప్పలనాయుడు సన్యాసి నాయుడు అప్పలనాయుడు డిమాండ్ చేస్తున్నారు.

## అంగన్వాడీల ధర్నాను విజయవంతం చేయండి



**పాలకొండ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :**
అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 6వ తేదీ జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్న ధర్నాను విజయవంతం చేయాలని అంగన్వాడీ యూనియన్ డిమాండ్ చేసింది. గురు వారం అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనిన్ పాలకొండ ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో కరపత్ర ఆవిష్కరణ చేశారు. కనీస వేతనం అందివ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటీ అమలు చేయాలని, జీతములో సగం పెన్షన్ అందివ్వాలని, ఫేస్ యాప్‌ను రద్దుచేయాలని, వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ మెనూను పెంచాలని, జీవోనెంబర్ 1ని రద్దుచేయలని తదితర డిమాండ్లతో ఈ ధర్నా చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బి.అమరవేణి, స్థానిక నాయకులు జి.జెస్సీబాయి, జి.శారద, కె.శారద, ఎం.శ్యామల, శ్రీదేవి తదితరులున్నారు.

## సచివాలయ వ్యవస్థతో పంచాయతీల అభివృద్ధి



**మెరకముడిదాం (ప్రభాత వార్త) :**
సచివాలయ వ్యవస్థతో పంచాయతీల అభివృద్ధి జరుగుతోందని జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని బిల్లలవలసలో గురువారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ద్వారా వస్తున్న సంక్షేమ పథకాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో గ్రామాల్లోకి దింగ పార్టీలు వస్తుంటాయని, జాగ్రత్తగా ఉండాలని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం ప్రజలకు ఏమీ చేయలేక పోవటంతో ప్రజల దగ్గరకు ఎలా వెళ్లాలో తెలియక మాయమాటలు చెబుతోందని అన్నారు. సుమారు రూ.5.75 కోట్లతో ఈ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. గ్రామ సర్పంచ్ తిరుమల రాజు పాపాయమ్మ కోరిక మేరకు గ్రామంలో కాలువల నిర్మాణానికి జెడ్‌పి నిధులు విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో జిల్లాలోనే మెరకముడిదాం మండల ప్రథమ స్థానంలో ఉందన్నారు. ఇంకా ఎక్కడైనా మిగిలి ఉంటే కొనటానికి అధికారులు సిద్ధంగా వున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి తాడ్డి కృష్ణవేణి, గ్రామ సర్పంచ్ పాపాయమ్మ, సర్పంచ్ ప్రతినిధి వర్మరాజు, వైసిపి నాయకులు ఎస్‌వి రమణరాజు, తాడ్డి వేణుగోపాలరావు, కోట్ల మోతీలాల్ నాయుడు, కోట్ల వెంకటరావు, కెఎస్ఆర్ఎ ప్రసాద్, కర్రోతు నాగేశ్వరరావు, జి.మర్రి వలస సర్పంచ్ దేవ, పులిగుమ్మి సరఫంచ్ ప్రతినిధి తలచుట్ల ఈశ్వరరావు, గాతాడ సర్పంచ్ గిడిజాల సింహాచలం, మండల ఎంపిడిఒ పి.రామకృష్ణ, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

## సమరయాత్రను జయప్రదం చేయండి



**విజయనగరం (ప్రభాత వార్త) :**
ప్రత్యేక హోదా ఆంధ్రులు హక్కు, విభజన హామీలు అమలుకు, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వ ర్యంలో జరుగుతున్న సమరయాత్ర శుక్ర వారం విజయనగరం వస్తున్నందున అధిక సంఖ్యలో విద్యార్థులు, యువజనలు పాల్గొని విజయవంతం చేయాలని విద్యార్థి, యువజన ప్రత్యేక హోదా, విభజన హామీలు సాధన సమితి నాయకులు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక అమర్ భవన్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీల సాధనకై, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో హిందూపూర్ నుంచి ఇచ్ఛాపురం వరకూ సమరయాత్ర జరుగుతోందన్నారు. అందులో భాగంగా శుక్రవారం జిల్లాకి వస్తుంది, ఆ సమరయాత్రను జయప్రదం చేయాలని సమితి నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.రామ్మోహన్‌రావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్.నాగభూషన్, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బి.సతీష్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వి.రాజేష్, పిడిఎస్‌యు నాయకులు కె.సాయికిరణ్‌లు మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక తరగతి హోదా ఇవ్వాలని, రాయలసీమ, విశాఖ ఉక్కు ఆపాలని, అభివృద్ధి చేయాలని, ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలన్నారు. కేంద్రీయ గిరిజన, సెంట్రల్, మైనింగ్ యూనివర్శిటీల అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని, జిల్లాలో మూతబడిన జ్యూట్, ఫెర్రోయిల్లాస్ పరిశ్రమలు తెరిపించాలని, జిల్లాలో పెండింగ్‌లో ఉన్న నీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని, సుజల స్రవంతి నీటి ప్రాజెక్టులను పూర్తిచేసి, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలని డామాండ్ చేశారు. కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని, విశాఖపట్నం రైల్వే జోన్ ప్రకటించాలని, రామాయపట్నం పోర్టు, పోలవరం ప్రాజెక్టు నిర్మించాలని, విద్య వైద్య సంస్థలు ఏర్పాటు చేయాలని, రాజధాని నిర్మాణానికి నిధులు విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సి.హెచ్.వెంకటేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సునీల్, ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ ఎం.సౌమ్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు రవి, గౌరీ శంకర్ పాల్గొన్నారు.

## ఏనుగుల సమస్యకు పరిష్కారమెప్పుడు?



**పార్వతీపురం (ప్రభాత వార్త) :**
జిల్లాలోని పలు మండలాల్లో ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న ఏనుగుల సమస్యను తక్షణమే పరిష్కరించాలని టిడిపి అరకు పార్లమెంటరీ నియోజకవర్గం అధ్యక్షులు గుమ్మడి సంధ్యారాణి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం జిల్లా అటవీ శాఖ అధికారి కార్యాలయం ఎదుట కురుపాం, పాలకొండ, పార్వతీపురం, సాలూరు నియోజకవర్గం ఇన్చార్జులు, మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్‌తో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన ఈ రోజుల్లోనూ ఇంకా ఏనుగుల సమస్యను పరిష్కరించకుండా చేస్తున్నారంటే దీనిపై అధికారులకు ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి వ్యక్తమవుతుంద న్నారు. గతంలో ఇదే సమస్యను పరిష్కారం చేయడానికి అధికారులు చూపిన చొరవ అమోఘమని అదే అధికారులు ఇప్పుడు ఎందుకు చర్యలు చేపట్టడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికే ఏనుగుల దాడుల వల్ల పది మంది ప్రాణాలు కోల్పోగా లక్షల కొలది పంట నష్టం జరిగిందని నష్టపరిహారాలు చెల్లిస్తున్నప్పటికీ ఏ క్షణంలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితుల్లో గ్రామీణుల ప్రాణాలు చేతిలో పట్టుకొని ఉన్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం కదిలి భామిని, పార్వతీపురం ప్రాంతాల్లోని ఏనుగులను తరలించడానికి చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, ఆర్‌పి భంజ్‌దేవ్, పాలకొండ, కురుపాం నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు నిమ్మక జయకృష్ణ, తోయక జగదీశ్వరితో పాటు పార్లమెంటరీ స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చైర్మన్‌ను రాజీనామా చేయమనడం అవగాహనా లోపమే



**బొబ్బిలి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :**
మున్సిపల్ చైర్మన్ రాజీనామా చేయాలని టీడీపీనాయకులు అనడం వారి అవగాహనా లోపం అని మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ రావు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ విపక్షాలు నన్ను రాజీనామా చేయమనడం ఎంతవరకు సమంజసమని,మా కౌన్సిలర్లు ఇచ్చిన ఫిర్యాదులో నాపై ఎలాంటి ఆరోపణలు లేవని, అధికారుల తీరు తప్పుబట్టారని అన్నారు. దీనిపై ప్రతిపక్షాలు అనవసర రాజకీయం చేయడం అంతమంచిది కాదన్నారు. మా ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహనరెడ్డి అవినీతి రహిత పాలనతో రాష్ట్రాన్ని అభివృద్ధి పదాన నడిపిస్తున్నారన్నారు. అలాగే మా ఎమ్మెల్యే నియోజవర్గాన్ని ఎల్లవేళలా అవినీతి రహితంగా నడుపుతున్నారన్నారు. ఏమైనా లోపాలు ఉంటే మా పాలకపక్షం సమావేశం ఏర్పాటుచేసుకుని సరిదిద్దుకుంటామని, తామంతా ఒక్కటేనన్నారు. ఈసమావేశంలో వైస్‌చైర్మన్లు చెలికాని మురళీ,గొలగాన రమాదేవి, కౌన్సిలర్లు బొత్స రమణమ్మ, చోడిగంజి రమేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.


## మహిళలకు అండగా దిశ మొబైల్ యాప్

**విజయనగరం క్రైం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :**
జిల్లా ప్రజలకు దిశ (ఎస్.ఓ.ఎస్.) మొబైల్ యాప్ పట్ల అవగాహన పెరిగిందని, ఆపద సమయాల్లో పోలీసులు సహాయం పొందేందుకు ప్రజలు, మహిళలు ముందుకు వస్తున్నారని జిల్లా ఎస్పీ ఎం.దీపిక అన్నారు. జిల్లా పోలీసుశాఖ ప్రజలకు దిశ (ఎస్.ఓ.ఎస్.) మొబైల్ యాప్ పట్ల అవగాహన కల్పించేందుకు చేపట్టిన కార్యక్రమాలు, దిశ జాగృతి యాత్ర ఫలితంగా మారుమూల గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలకు, యువత, విద్యార్థులకు దిశ (ఎస్.ఓ.ఎస్.)కు ఫిర్యాదు చేయడంపట్ల అవగాహన పెరిగిందన్నారు. 2021లో దిశ (ఎస్.ఓ.ఎస్.)కు 6,653 కాల్స్ మాత్రమే రాగా, వాటిలో దిశ యాప్ పని తీరును పరిశీలించేందుకుగాను 6,491 కాల్స్ వచ్చాయని, వాటిలో పోలీసుల చర్యలు చేపట్టాలని కోరుతూ వచ్చినవి 170 కాల్స్ అని అన్నారు. ఈ 170 కాల్స్లో 24 కాల్స్‌పై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయగా, 146 కాల్స్‌పై పోలీసులు చర్యలు చేపట్టినప్పటికీ ఇరు వర్గాలు రాజీ అయ్యారన్నారు. 2022లో జిల్లా పోలీసుశాఖ చేపట్టిన అవగాహన కార్యక్రమాలు, ప్రత్యేక డ్రైవ్, దిశ జాగృతి యాత్ర ఫలితంగా దిశ (ఎస్.ఓ.ఎస్.)కు 19,740 కాల్స్ వచ్చాయన్నారు. వీటిలో దిశ యాప్ పని తీరును పరిశీలించేందుకుగాను వచ్చినవి 19,273 కాల్స్ అని, పోలీసుల సహాయం, చర్యలు చేపట్టాలని కోరుతూ 467 కాల్స్‌వచ్చాయన్నారు. వీటిలో సమస్యల తీవ్రత, ఫిర్యాదుల ఆధారంగా వివిధ పోలీసు స్టేషనుల్లో సంబంధిత పోలీసు అధికారులు 43 కాల్స్ పై ఎఫ్.ఐ.ఆర్.లు (కేసులు నమోదు చేసారని, మరో 423 కాల్స్‌పై పోలీసుశాఖ స్పందించి, తక్షణమే చర్యలు చేపట్టినప్పటికీ ఇరు వర్గాల వారు రాజీ అయ్యారన్నారు. జిల్లాలో దిశ (ఎస్.ఓ.ఎస్.) ఫిర్యాదులను ఏ సమయంలోనైనా స్వీకరించేందుకు ప్రత్యేకంగా పోలీసు కంట్రోల్ రూంలో సిబ్బందిని నియమించామన్నారు.



## క్రైమ్ కామెడీ.. 'కీడా కోలా'

తన మొదటి రెండు చిత్రాలతో వరుస విజయాలను అందించిన యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు తరుణ్ భాస్కర్ తన మూడో చిత్రంగా సరికొత్త క్రైమ్ కామెడీ మూవీ 'కీడా కోలా'ను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. విజి సైన్మా బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం1గా రూపొం దుతున్న ఈచిత్రాన్ని భరత్ కుమార్ , శ్రీపాద్ నంది రాజ్, ఉపేంద్ర వర్మ, శ్రీనివాస్ కౌశిక్, సాయికృష్ణ గర్వాల్, విజయ్ కుమార్ నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో 8 ప్రధానపాత్రలున్నాయని తెలిపారు. కామెడీ కింగ్ బ్రహ్మానందం ఈసినిమాలో ఒక కీలకపాత్రలో నటిస్తున్నారు. ఇందులోబ్రహ్మానందం నెవర్ బిఫోరన క్యారెక్టర్‌లో కన్పించనున్నారు. ప్రతి ఇంట్లో ఉండే తాత పాత్రలో ఆయన కన్పిస్తారని మేకర్స్ తెలిపారు. వరదరాజు మిస్టర్ బి మీకు ఖర్చులకి ఇచ్చేస్తాడు ..అని తరుణ్‌భాస్కర్ ట్వీట్ చేశారు.. బ్రహ్మానందం పుట్టినరోజు సందర్భంగా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను లాంచ్ చేశారు. ఇందులో ఫజిల్ ఫేస్ లుక్ ఆకట్టుకుంది. ' మీ ప్రపంచం వింతగా మారబోతోంది' అని పోస్టర్‌పై క్యాప్షన్ పెట్టారు. ఈ ఏడాదిలోనే ఈచిత్రం విడుదల కాబోతోంది. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామన్నారు.



న్యూ ఫొటోలుక్
త్రిష కృష్ణన్

## ప్రముఖ దర్శకుడు సాగర్ కన్నుమూత



టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు సాగర్(73) కన్నుమూశారు. చెన్నైలోని ఆయన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయన కెరీర్‌లో దాదాపు 40కి పైగా చిత్రాలకు దర్శకత్వ వహించారు. తెలుగు ఫిలిం అసోసియేషన్‌కు అధ్యక్షునిగా మూడు పర్యాయాలు ఎన్నికయ్యారు. ఆయన పూర్తి పేరు విద్యాసాగర్. ఎన్నో విజయవంతమైన చిత్రాలను తెరకెక్కించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గుంటూరుజిల్లా నిడుమోలులో 1952 మార్చి1న సాగర్ జన్మించారు. ఆయన తండ్రి నాగిరెడ్డి ఊరికి మునసుబుగా పనిచేశారు.. ఎస్ఎస్ఎల్‌సి వరకు చదువుకున్న ఆయన ఎడిటింగ్‌లో ఆసక్తితో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చారు. రాకాసి లోయ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అయ్యారు. సూవర్ట్‌పురం దొంగలు చిత్రం బాక్సాఫీసువద్ద సూపర్‌హిట్ అందుకుంది.. మంచి దర్శకుడిగా గుర్తింపు తెచ్చింది.. 1997లో ఓసి నా మరదాల, 1999లో 'రామసక్కనోడు' తీశారు. 1995లో 'అమ్మదొంగ' సినిమా తీసి సూపర్‌హిట్ అందుకున్నారు. 2002లో అన్వేషణ అందరినీ నచ్చింది.. అదే ఏడాది లో యాక్షన్ నంబర్1, ఖైదీ బ్రదర్స్ సినిమాలు తీశారు.. ఇండస్ట్రీలో మంచి దర్శకుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సాగర్ మృతిపట్ల పలువురు సినీ ప్రముఖులు సంతా పం ప్రకటించారు. తెలుగు ఇండస్ట్రీలో టాప్ డైరెక్టర్లు అయిన శ్రీను వైట్ల, వివి వినాయక్, రవికుమార్ చౌదరి, వీరంతా సాగర్ శిష్యులే.

## ప్రభాస్‌కు 'వేద' టీం థాంక్స్

కన్నడ సీమలో శివరాజ్‌కుమార్ ఒక ఐకానిక్ హీరో.. ప్రస్తుతం శివరాజ్‌కుమార్ చేసిన చిత్రం వేద... ఈచిత్రం ఆయనకు చాలా ప్రత్యేకమైంది.. ఇది ఆయన 125 సినిమా కావటం విశేషం. అంతేకాదు. ఆయన భార్య గీతా శివరాజ్‌కుమార్ నేతృత్వంలోని గీతా పిక్చర్స్ ఆయన హోం బ్యానర్ లో ఇది మొదటి చిత్రం కావటం విశేషం.. ఈచిత్రం ఈనెల 9న తెలుగులో రిలీజ్ చేయబోతున్నామని కంచి కామాక్షి కలకత్తా క్రియేషన్స్ బ్యానర్ నిర్మాత విఆర్ కృష్ణ మండపాటి తెలిపారు.. ఈ సినిమాను కథ నచ్చి కొనుకున్నానని, ఒక మంచి సినిమాకు ఎపుడూ తెలుగు ప్రేక్షకులు బ్రహ్మరథం పడతారని, తెలుగులో విడుదల చేసే అవకాశం తనకు లభించిందన్నారు. త్వరలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహిస్తామన్నారు. మా బ్యానర్ ద్వారా త్వరలో మరిన్ని మంచి చిత్రాలను రిలీజ్ చేయబోతు న్నామని తెలిపారు. కాగా ఈసినిమాకు సపోర్ట్ చేస్తున్న పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్‌కు యూనిట్ ధన్యవాదాలు తెలిపింది.. ఎ .హర్ష దర్శకత్వం వహించిన ఈచిత్రం కన్నడలో గత ఏడాది డిసెంబర్‌లో విడుదలై సంచలన విజయం సాధించిన సంగతి తెలిసిందే.. శివన్న, ఘనవి లక్ష్మణ్, ఆదితి సాగర్, శ్వేత చంగప్ప, ఉమాశ్రీ తదితరులు నటించారు. ఫిబ్రవరి 9న తెలుగులో విడుదల కానుంది.



## మొబైల్ కాన్సెప్ట్‌తో 'మాయా పేటిక'



విరాజ్ అశ్విన్, పాయల్ రాజ్‌పుత్, సిమ్రత్ కౌర్, రజత్ రాఘవ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం మాయా పేటిక.. రమేష్ రాపర్తి దర్శకత్వంలో జస్ట్ ఆర్డినరీ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎల్ ఎల్‌పి బ్యానర్‌పై మాగుంట శరత్‌చంద్రరెడ్డి, తారక్‌నాథ్ బొమ్మిరెడ్డి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. విడు దలకు రెడీ అవుతోంది.. ఈసినిమా నుంచి తాజాగా షన్న..షన్న అనే లిరికల్ సాంగ్‌ను హైదరాబాద్‌లో విడుదల చేశారు. బషీర్‌బాగ్ లోని సెయింట్ జోసఫ్ కళాశాలలో యూనిట్ విడుదల చేసింది.. కాలేజీ విద్యార్థుల సమక్షంలో ఈ లవ్‌సాంగ్‌ను విడుదల చేశారు. విద్యార్థుల నుంచి మంచి స్పందన వచ్చింది. గుణ బాలసుబ్రహ్మణ్యన్ సంగీతం అందించారు. హీరో విరాజ్‌అశ్విన్ మాటా డుతూ, ప్రేక్షకుల నుంచి మరోసారి ప్రేమను ఎదురుచూస్తున్నానని అన్నారు. ప్రస్తుతం మన జీవితం మన చేతుల్లో కాకుండా ఎక్కు వగా సెల్‌ఫోన్‌లోనే ఉంటుందన్నారు. అలాం టి మొబైల్ కాన్సెప్ట్‌తో సినిమా ఉంటుందన్నారు. ఎంతో ఇష్టపడి చేసిన పాత్ర ఇది అన్నారు. దర్శకుడు రమేష్ రాపర్తి మాట్లాడుతూ, స్క్రిప్ట్ సరికొత్తగా ఉంటుందన్నారు. మంచి విజువల్స్, సాంగ్స్ మంచి కామెడీ ఉంటుందన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ, రొటీన్‌కుభిన్నంగా సినిమా తీయాలని ఈచిత్రాన్ని తీసినట్టు తెలిపారు. సెల్‌ఫోన్ బేస్‌తో తీశామన్నారు. త్వరలోనే రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామన్నారు.

## 'శశివదనే' టైటిల్ సాంగ్

రక్షిత్ అట్లూరి హీరోగా, కోమలి ప్రసాద్ హీరోయిన్‌గా రూపొందుతున్న చిత్రం శశివనే. గౌరీ నాయుడు సమర్పణలో ఎస్‌వీఎస్ కన్‌స్ట్రక్షన్స్ ప్రై.లి. ఎజి ఫిల్మ్ కంపెనీ పతాకాపలై సాయి మోహన్ ఉబ్బన దర్శకత్వంలో అహితేజ బెల్లంకొండ నిర్మిస్తున్నారు. శరవణ వాసుదేవన్ సంగీతం అందిం చారు.



త్వరలో సినిమా విడుదల కానుంది..తాజాగా పవర్‌ఫుల్ డైరెక్టర్ హరీశ్‌శంకర్ టైటిల్ సాంగ్‌ను విడుదల చేశారు. హరిచరణ్,చిన్మయి శ్రీపాద పాడారు. టైటిల్ సాంగ్ విడుదల చేసిన అనంతరం హరీశ్ శంకర్ మీడియాతో మాట్లాడారు.. టైటిల్ చాలా బాగుందన్నారు. మంచి సంగీతం అందించాం న్నారు. టీంకు అల్‌ది బెస్ట్ అని తెలిపారు. విజువల్స్, సాహిత్యం బాగున్నాయని తెలిపారు. ప్రేక్షకులు ఈచిత్రాన్ని తప్పకుండా ఆదరించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలోరక్షిత్ అట్లూరి, కోమలీ ప్రసాద్, దర్శకుడు సాయి మోహన్ ఉబ్బన, శరవణ వాసుదేవన్ తదితరులు మాట్లాడారు.

**ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నుంచి వస్తున్న మరో ఆసక్తికరమైన చిత్రం బుట్టబొమ్మ. ఫార్చ్యూన్‌ఫోన్ సినిమాస్ భాగస్వామ్యంతో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించింది. ఈ ఫీల్‌గుడ్ రూరల్ డ్రామాకి సూర్యదేవర నాగవంశీ , సాయిసౌజన్య నిర్మాతలు. అనిఖా సురేంద్రన్, సూర్యవశిష్ట, అర్జున్ దాస్ ప్రధానపాత్రలు పోషిస్తున్నారు. ఈచిత్రంలో శౌరి చంద్రశేఖర్ రమేష్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈనెల 4న ఈచిత్రం విడుదల కానుంది.. తాజాగా నటుడు సూర్య వశిష్ట మీడియాతో మాట్లాడారు.**

## ఇది ..నాన్న చివరి కోరిక..



**సినిమాలపై ఆసక్తి ఎలా కలిగింది?**
అది నాన్నగారి నుంచే వచ్చింది. ఆయన పరిశ్రమలో ఎంతో మంచి పేరుపొందారు.. నన్ను ఒక మంచి నటుడిగా చూడాలను కున్నారు. నాకు కూడ చిన్నప్పటి నుంచి సినిమాలపై ఆసక్తి ఉంది. నటన నాకు చాలా ఇష్టం. ప్రస్తుం మా నాన్నగారి కలను నిజం చేస్తుండటం సంతోషంగా ఉంది.

**మీ కుటుంబం గురించి చెప్పండి?**
నాన్నగారు 30 ఏళ్లుగా సినీపరిశ్రమలో ఉన్నారు. ఆయనను అందరూసత్యంగారు అని పిలుస్తారు. రాఘవేంద్రరావుగారు,. రాజమౌళిగారు, త్రివిక్రమ్‌గారి వద్ద కోడైరెక్టర్‌గా పనిచేశారు. నాక్కూడా సినిమాలంటే ఇష్టం.. అమెరికాలో చదువు పూర్తిచేసి కొంత కాలం ఉద్యోగం చేశాక,.. ఇక్కడికి వచ్చి సినిమా ప్రయత్నాలు మొదలుపెట్టాను. ఒకసారి నాన్నగారు కప్పేల సినిమాను చూపించి ఇందులో ఆటోడ్రైవర్ పాత్ర నీకు సరిగ్గా సరిపోతుంది. అని అన్నారు. ఆ తర్వాత ఆ మూవీ రీమేక్ రైట్స్ సితారవారు తీసుకోవటంతో మా వాళ్లు తీసుకున్నారు అంటూ ఎంతో సంతోషించనాడు. అయితే కోవిడ్‌తో నాన్నగారు మరణం ఒక ఏడాది పాటు అసలు బయటకు రావలేదు. ఆ తర్వాత ఒకసారి త్రివిక్రమ్‌గారిని కలిస్తే ఆయన సూచన మేరకు సితారలో ఆడిషన్ ఇచ్చాను. లా బుట్టబొమ్మ చిత్రానికి ఎంపికయ్యాను. మా నాన్నగారి చివరి కోరిక నేరవేరేలా చేసిన త్రివిక్రమ్ గారికి, సితార వారికి జీవితాంతం రుణపడి ఉంటాను.

**అనిఖా, అర్జున్ దాస్‌తో కలిసి పనిచేయటం ఎలా ఉంది?**
వారితో కలిసి పనిచేయటం సెట్‌సలో ఎంతో సరదాగా ఉండేది. అనిఖా మంచి మనసున్న అమ్మాయి. తనకు తెలుగు రాకపోవటంతో కొన్నికొన్ని సంభాషణల్లో సాయంచేసేవాడిని.. అర్జున్‌దాస్ అప్పటికే స్టార్. ఆయన తన గొంతుతో ఎందరో అభిమానులను సొంతం చేసుకున్నారు. షూటింగ్ సమయంలో ఆయన నాకు ఎన్నో విలువైన సలహాలిచ్చారు.

**ఈసినిమా విషయంలో ఎలాంటి ప్రశంసలు దక్కాయి?**
సినిమా మొదలు కావటానికి ముందు ఇది మీ మొదటి సినిమా అని ప్రేక్షకులకు అన్పించకుండా ఉండేలా నటించాలని దర్శకుడు రమేష్‌గారు అన్నారు. ఆయన మాటలను దృష్టిలోపెట్టుకుని కష్టపడ్డాను. ఇటీవల మా దర్శక,నిర్మాతలు సినిమా చూసి నా నటనను మెచ్చుకోవటంతో చాలా ఆనందం కల్గింది.

**తదుపరి చిత్రాలు?**
నాకను సహజత్వానికి దగ్గరగా ఉండే సినిమాలు అంటే ఇష్టం.. అలాంటి సినిమాల్లోనే ఎక్కువగా నటించాలని అనుకుంటున్నాను. బుట్టబొమ్మ టీజర్ విడుదలయ్యాక పలువురు నూతన దర్శకులు నన్ను సంప్రదిచంఆరు. మరికొన్ని కథలు విని, బుట్టబొమ్మ విడుదల తర్వాత నిర్ణయం తీసుకోవాలని అనుకుంటున్నాను.

## మంచి పేరుతెచ్చుకోవాలని ఉంది: క్రిష్ సిద్ధిపల్లి



ఎనిమిదేళ్లుగా ఇండస్ట్రీలో డిఫరెంట్ సెగ్మెంట్స్‌లో వర్క్‌చేస్తూ ఆర్జీవీ వద్ద దర్శ కత్వంలో మెలకువలు నేర్చుకుని అడివి శేష్ హీరోగా నటించిన క్షణం సినిమాకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా , గూఢచారి, టైగర్ నాగేశ్వరరావు వంటి సినిమాలకు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, నేను లేని నా ప్రేమకథ సినిమాల్లో లీడ్ రోల్స్‌లో నటించి గుర్తింపు పొందారు క్రిష్ సిద్ధిపల్లి..ఈ నెల 3న క్రిష్ సిద్ధిపల్లి బర్త్‌డే సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ఆ విశేషాలు ఆయన మాటల్లోనే.. చదువు అనం తరం సినిమా పై ఆసక్తితో ప్యాషన్ తో ఇండస్ట్రీకి రావటం జరిగింది.. అయితే ఎటువంటి ఆఫర్స్ రాకపోవటంతో 8 ఏళ్ల నుంచి ఇండస్ట్రీలో డిఫ రెంట్ సెగ్మెంట్స్‌లో వర్క్‌చేశాను.. డైరెక్టర్ వి. సముద్ర గారి వద్ద, రామ్‌గోపాల్‌వర్మ గారి వద్ద ఐస్‌క్రీమ్ మూవీకి దర్శకత్వశాఖలో వర్క్‌చేశాను. 2014లో అడివి శేష్ చేసిన క్షణం చిత్రానికి అసిస్టెంట్ డైరెక్టర్‌గా వర్క్‌చే శాను. నా కెరీర్ ముందుకు వెళ్తున్న నాకు పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీలో కూడ కొన్ని సినిమాలకు ఎగ్జిక్యూ టివ్ ప్రొడ్యూసర్‌గా, ఆతర్వాత అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్‌లో టైగర్ నాగేశ్వర రావు..కు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా చేశాను. ఇంత చేస్తున్నా హ్యాపీగా ఉన్నా నటన మీద ఉన్న ప్యాషన్ మాత్రం అలాగే ఉండేది.. నటనలో నా తొలి ప్రయత్నంగా 2021 అక్టోబర్‌లో నేనొక ప్రాజెక్టు చేశాను. అది నేను లేని నా ప్రేమకథ, సెకండ్ ప్రాజెక్టుగా రమ్య, రాబర్ట్, రహీం సినిమాలో బ్లయిండ్ పాత్ర చేస్తున్నారు. ఆ తర్వాత ఎంగేజ్మెంట్ అనే మూవీ నాలుగు భాషల్లో జరుగుతోంది..ఈనెలలోనే స్టార్ట్ కానుంది. ఈ మూడు ప్రాజెక్టుల గురించి నా బర్త్‌డే రోజున తెలియజేయటం ఆనందంగా ఉంది.. ఇవి కాకుండా లవ్ ఇన్ 65లో వివన్ ఆదిత్య గారి డైరెక్షన్‌లో యంగ్ రాజేంద్రప్రసాద్ గారి రోల్ చేశాను.. ఆహాకీ లావణ్య త్రిపాఠి గారి ఫ్రెండ్ రోల్ చేస్తున్నారు. ఇవి కాకుండా కొత్త ప్రాజెక్టులు చర్చల దశలో ఉన్నాయి. ఎలాగైన ఈఏడాది మంచి ప్రాజెక్టులతో ప్రేక్షకుల ఆశీర్వాదాలతో మంచి పేరు తెచ్చుకోవాలని ఉంది.

**హీరో సందీప్ కిషన్ గతంలో చూడని విధంగా యాక్షన్ ప్యాక్డ్ పాత్రలో కన్పించనున్న ప్రతిష్టాత్మక చిత్రం మైఖేల్.. సందీప్ కిషన్ తొలిపాన్‌ఇండియా చిత్రమిది. మైఖేల్‌కి రంజిత్ జయకోడి దర్శకత్వం వహిస్తున్నారు. విజయ్ సేతుపతి, వరలక్ష్మీశరత్‌కుమార్, దివ్యాంశ కౌశిక్, వరుణ్ సందేశ్, గౌతమ్ మీన్, కీలకపాత్రలు చేస్తున్నారు.. కరణ్‌సి. ప్రొడక్షన్స్ ఎల్‌ఎల్‌పి , శ్రీవెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పి కలిసి ఈచిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు. భరత్ చౌదరి, పుస్కూర్ రామ్మోహన్‌రావు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి నారాయణదాస్ నారంగ్ సమర్పకులు. ఈనెల 3న ఈచిత్రం విడుదలకానుంది. ఈనేపథ్యంలో హీరో సందీప్ కిషన్ మీడియాతో మాట్లాడారు.**

## వాటర్ తప్పితే ఏమీ తీసుకోలేదు.



**మైఖేల్‌తో పాన్‌ఇండియాకి వెళ్తున్నారు .కదా.. ఈ ఫీలింగ్ ఎలా ఉంది?**
మైఖేల్ కథకి, విజువల్ నెరేటివ్‌కి సినిమాకు పాన్‌ఇండియా కెపాసిటీ ఉంది.. విజువల్‌గా చాలా ఎక్స్‌యిటింగ్‌గా ఉంది.. యాక్షన్ చాలా ఫ్రెష్‌గా ఉంది.. యాక్షన్ చాలా రియలిస్టిక్ వైబ్‌తో ఉంటుంది.. సినిమా అద్భుతంగా వచ్చింది.

**మీ పాత్రవైల్డ్ గా ఉంటుందా?**
మైఖేల్ చాలా వైల్డ్ గ్యాంగ్‌స్టర్ కాకపోయినా మైఖేల్ అనేన్ పాత్ర చాలా ఎగ్రెసివ్.. చాలా నెమ్మది అదే సమయంలో రైజ్ అయినపుడు మాత్రం చాలా ఎగ్రెసివ్..

**ఈచిత్రంలో నిజ జీవితానికి సంబంధించిన సంఘటనలు కన్పిస్తాయా?**
ఇందులో జరిగిన చాలా సంఘనలు నాకైతే జరగలేదు.. నిజంగా ఇలా జరిగితే ఎలా ఉంటుందని ఊహించి చేశాను. మైఖేల్‌కి ఫ్రెండ్స్ ఉండరు.. ఎవరితో మాట్లాడడు.. తను చేసే పనులన్నీ చాలా ఎక్స్‌యిటింగ్‌గా ఉంటాయి.. ఇలాంటి పాత్రలు ఎపుడూ చేయలేదు..

**ఈ ప్రాజెక్టు డిజైన్ ఐడియా ఎవరిది?**
ఈ ప్రాజెక్టు చేయాలనే అలోచన నాదే.. ఇందుకు సరిపడా డైరెక్టర్‌ని ఎంచుకోవటంతోసంగం పని పూర్తయింది.. భరత్‌చౌదరి, మోహన్‌రావుగారి లాంటి నిర్మాతలు తోడవ్వటంతో ఇక మా దృష్టి అంతా ప్రోడక్ట్‌ను సరిగా డెలివరీ చేయటంపైనే పెట్టాం.. ఈ సినిమా చేయటంమే మా సక్సెస్.. నేను చేయాలనుకుని చేయలేనిది ఏమిటని ఆలోచించినపుడు మైఖేల్ ఐడియా వచ్చింది.. రంజిత్ తీసిన ఒక సినిమాచూశాను. నా ఆలోచన ఆయనకి చెప్పి నెల రోజుల తర్వాత మైఖేల్ కథ చెప్పారు..

**ఈచిత్రం కోసం చాలా కష్టపడ్డారని, 18 రోజులు ఏం తీసుకోలేదని విన్నాం?**
ఈ కథలో మైఖేల్ పాత్రను కొట్టి అయిదు రోజుల పాటు తిండితిప్పలు లేకుండా ఎక్కడో పారేసుంటారు. ఆ సీన్ చేస్తున్నపుడు నిజంగానే వాటర్ తప్పితే ఏమీ తీసుకోలేదు.. దాదాపు 18 రోజుల పాటు ఆ డైట్‌లో ఉన్నాను.. ఒక దశలో కుడి కాలు పనిచేయటం మానేసింది.. అపుడు ఒక ఫైట్ షూట్ చేశాం.. పొరపాటున కాలు రింగ్‌గా లాండ్ కావటంతో ఇంక ప్యాకప్ చెప్పాం. దీంతోపాటు షూటింగ్ కూడ చాలా డార్క్ ఏరియాల్లో చేశాం.. గాజు పెంకులు గుచ్చుకునేవి.. చాలా రోజుల తర్వాత నాతో చాలా పనిచేయించుకున్న సినిమా ఇది.. చాలా సంతృప్తికరంగా ఉంది.

**కొత్త ప్రాజెక్టుల గురించి ?**
భైరవకోన, బడ్డీ, కెప్టెన్ మిల్లర్ సినిమాలు చేస్తున్నా... ఈమూడు భిన్నమైన సినిమాలు. దీంతోపాటు ఫ్యామిలీ మ్యాన్ 3 ఉంది.. అలాగే త్వరలో మరో ఎక్స్‌యిటింగ్ ప్రాజెక్టు అనౌన్స్ రానుంది.

## 'సక్సెస్ కొట్టేశామనే ఫీలింగ్'



టాలెంటెడ్ నటుడు సుహాస్ హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'రైటర్ పద్మభూషణ్'... నూతన దర్శకుడు షణ్ముఖప్రశాంత్ దర్శకత్వం వహించారు. టీనా శిల్పరాజ్ హీరోయిన్‌గా నటించింది. ఛాయ్‌బిస్కట్ ఫిల్మ్స్, లహరి ఫిల్మ్స్ బ్యానర్‌పై అనురాగ్ రెడ్డి , శరత్ చంద్ర,, చంద్రు మనోహర్ నిర్మింస్తున్నారు.. జి,మనోహర్ సమర్పిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 3న విడుదల కానుంది.. ఈనేపథ్యంలో యూనిట్ ఫ్యామిలీ స్క్రీనింగ్స్ సక్సెస్ మీట్ నిర్వహించింది. సుహాస్ మాట్లాడుతూ, ప్రీమి యర్స్‌కు అద్భుత స్పందన వచ్చిందన్నారు. చాలా ఆనందంగా ఉందన్నారు. శరత్ మాట్లాడుతూ, ఈ ఈవెంట్‌కు ఫ్యామిలీ స్క్రీనింగ్ సక్సెస్‌మీట్ అనే పెరు పెట్టామన్నారు. సినిమా విడుదల ఉందని కానీ మాకు ఒత్తిడి లేదన్నారు. మేం సక్సెస్ కొట్టేసినట్టు ఫీలవు తున్నామని తెలిపారు. 6 రోజులుగా వివిధ ప్రాంతాలకు టీం పర్యటించిందన్నారు. మంచి స్పందన వచ్చిందన్నారు,షణ్ముఖ ప్రశాంత్, టీనా శిల్పరాజ్, గౌరి, చంద్రు మనోహర్, కళ్యాణ్ నాయక్ తదితరులు మాట్లాడారు.

శ్రీకాకుళం వార్త 25

## రణస్థలం శాఖాగ్రంధాలయాన్ని ఆకస్మిక తనిఖీ

రణస్థలం, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త



రణస్థలం శాఖా గ్రంధాలయాన్ని జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి బుర్రి కుమార్‌రాజు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆయన గ్రంధాలయంలోని రికార్డులను, పుస్తకాలను పరిశీలించారు. గ్రంధాలయానికి సంబం దించిన సెస్ బకాయిలను వసూళు చేసి గ్రంధాలయాల అభివృద్ధికి కృషి చేయాలని రణస్థలం శాఖా గ్రంధాలయాధికారిణి పి వరలక్ష్మికి ఆయన సూచించారు. గ్రంధాలయ పనితీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈతనిఖీలో జిల్లా గ్రంధాలయ సంస్థ జూనియర్ అసిస్టెంట్ కె చిరంజీవి,రణస్థలం శాఖా గ్రంధాలయ సిబ్బంది ఉన్నారు.

## సంక్షేమ పాలన అందించడంలో బిజెపి విఫలం

రణస్థలం, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త



దేశ ప్రజలకు సంక్షేమ పాలన అందించడంలో బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ పార్టీ ఎచ్చెర్ల ఇన్‌ఛార్జ్ కొత్తకోటసింహాద్రినాయుడు విమర్శించారు. హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని దేవరాపల్లి గ్రామంలోబిసి, ఎస్‌సి కాలనీలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పాలనలో దేశం ఎంతో సుభిక్షంగా ఉండేదని, నేడు బిజెపి పాలనలదేశ ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని ఆయన ఈసందర్భంగా విమర్శించారు. బిజెపి ప్రభుత్వం మతతత్వాన్ని దేశభక్తిగా ప్రచారం చేసుకుంటూపబ్బం గుడుపుకుంటుదని ఇటీవల పార్టీ అధినేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో స్పష్టమైందన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా కాంగ్రెస్ పాలన అందించిందని, బిజెపి పాలన అందుకు విరుద్దమని ప్రజలు గమనించాలని ఆయన ప్రచారం ద్వారా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి కె లక్ష్మీ, పార్టీ మండల అధ్యక్షులు కొత్తకోట్ల జోగినాయుడు, నాయకులు సుజాత, సూర్యనారాయణ, జగదీష్‌నాయుడు, గణేష్, రాధాకృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సైబర్,ఆన్లైన్ మోసాలపై అప్రమత్తం

కవిటి,ఫిబ్రవరి2ప్రభాతవార్త:

సైబర్,ఆన్లై మోసాలపై విద్యార్థుల అప్రమత్తముగా ఉండి తమ కుటుంబ సభ్యులకు కూడా దీనిపై అవగాహన కల్పించాలని ఎస్ఐ కె రాము పిలుపునిచ్చారు.ఈమేరకు గురువారంనాడు మండలకేంద్రంలోగల ఎస్‌విజె విద్యాసంస్థలనందు ఎన్ఎస్ఎస్ ఇంటిర్మడియట్ విద్యార్థులకు ఎస్ఐ కె రాము సైబర్ నేరాలు అలానే ఆన్లై మోసాలపై అవగాహన కార్యక్రమము చేపట్టారు.అలానే బాల్య వివాహాలు వల్ల వచ్చే అనర్థాలను వివరించారు.ఇటీవల కాలంలో యువకులు హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతున్నారని దీనివల్ల ప్రాణాలు పోయే పరిస్థితి దాపురించినా ప్రమాదాలు వాటిల్లుతున్నా అవగాహన లేమితో కుటుంబాలకు రోదన మిగుల్చుతున్నారని అన్నారు.ప్రతి వ్యక్తి లైసెన్సు ఉండి హెల్మెట్ దరించి వాహనాలు నడపాలని తెలిపారు.అలానే 18సంవత్సరాలు దాటనివారు వాహనాలు నడిపితే అటువంటి వారిపై చర్యలు తప్పవని అన్నారు.ఈ కార్యక్రమములో ప్రిన్సిపాల్ మరియు ఎన్ఎస్ఎస్ పిఒలు పాల్గొన్నారు.

## ముస్లీం మైనార్టీలకు మేలు చేసింది వైఎస్సార్

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



ముస్లీం మైనార్టీలకు మేలు చేసింది దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని స్థానిక ముస్లీం నాయకులు జోహార్‌ఖాన్ అన్నారు. ఈ మేరకు జరిగిన వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ హర్దిల్‌మే వైఎస్సార్ హమ్‌సబ్ జగన్‌కే సాత్ అనే కార్యక్రమంలో ఇచ్ఛాపురం ముస్లీం మైనార్టీలు పాల్గొన్నారు. ముస్లీంలకు 4శాతం రిజర్వేషన్లుక ల్పించారని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముస్లీం వివాహాలకు షాదీతోఫా పథకం అమలు చేస్తున్నారని చెప్పారు. ముస్లీంలంతా సిఎం జగన్ వెంటే ఉంటారని అన్నారు. డిప్యూటీ సిఎం అంజాద్ బాషా ముఖ్య అతిథిగా హాజరైన కార్యక్రమంలో వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ ఖాదర్ వి.బాషా రాష్ట్రంలోని మైనార్టీ ఎమ్మెల్యేలు, మేయర్లు, ఎమ్మెల్సీలు, కార్పోరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు. ఇచ్ఛాపురం నుంచి కోఆప్షన్ సభ్యురాలు సయ్యద్ సుల్తానా, మాజీ కోఆప్షన్ సభ్యులు హెచ్ఎం అబ్దుల్లా, పర్వేద్‌ఖాన్, మన్సన్, మస్తాన్ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## నాశి రకం మందులు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తాం


ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



మందుల దుకాణాల్లో నాశిరకం మందులు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని డ్రగ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.చంద్రరావు అన్నారు. ఆయన ఇచ్ఛాపురం, జాడుపూడి, కవిటి, పలాస, కాశీబుగ్గలలో మందుల దుకాణాలు తనిఖీ చేశారు. ఉద్దానం ప్రాంతంలో పార్మాస్యూటికల్ వెరిఫికేషన్ లేకుండా ప్రిస్క్రిప్షన్ లేకుండా యాంటిబయాటిక్ మెడిసిన్ మరియు పెయిన్ కిల్లర్లు అమ్ముతున్నట్లు తమ దృష్టికి రావడంతో స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు చెప్పారు. తరచూ తనిఖీ చేపడతామని అన్నారు. అధిక ధరలకు మందులు విక్రయించినా జనరిక్‌మెడిసిన్‌కు అధిక ధరలు అమ్మినా, శాంపిల్ మెడిసిన్ అమ్మినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడుల్లో టెక్కలి డివిజనల్ డ్రగ్ ఇన్స్పెక్టర్ కె.కళ్యాణి, ఎస్.శ్యామసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాలను తనిఖీ చేసిన ఎంపీడీఓ

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



మండలంలోని పలు సచివాలయాలను ఎంపీడీఓ కె.రామారావు తనిఖీ చేశారు. తేలుకుంచి, కీర్తిపురం, కొళిగాం సచివాలయాలను తనిఖీ చేశారు. జగనన్న చేదోడు రీవెరిఫికేషన్‌ను పరిశీలించారు. తేలుకుంచిలో గ్రామీణ ఉపాధిహామీపథకంలో భాగంగా జరుగుతున్న పనులను మస్టర్ హాజరును తనిఖీ చేశారు. కొళిగాం పిహెచ్‌సిలో వ్యాక్సినేషన్ ప్రక్రియను తనిఖీ చేశారు.

## రాష్ట్ర కోఆర్డినేటర్ పుట్టా ప్రతాప్‌రెడ్డిని కలిసిన లోతుగెడ్డ తులసిబాబు

పాతపట్నం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు మరియు గృహసారధుల రాష్ట్ర కోఆర్డినేటర్ పుట్టా ప్రతాప్‌రెడ్డిని తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో లోతుగెడ్డ తులసీబాబు కలవడం జరిగింది. అనంతరం పాతపట్నం నియోజకవర్గంలో మొన్న జరిగిన మన వైఎస్సార్‌సీపీ పార్టీ ఎంపీటీసీలు మరియు నాయకుల అక్రమ అరెస్ట్‌ల గురించి, సచివాలయం కన్వీనర్ల నియామకాలు అసలైన వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యకర్తలకు కాకుండా టీడీపీ వారికి ఇస్తున్నారని, అలా అయితే రాబోయే ఎలక్షన్‌లో చాలా ఇబ్బంది పడాల్సి వస్తుందని అలాగే స్థానిక సర్పంచ్‌లకు, స్థానిక ఎంపీటీసీలకు, స్థానిక నాయకులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా గడపగడప కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఆయన దృష్టికి పాతపట్నం వైఎస్సార్‌సీపీ నాయకులు లోతుగెడ్డ తులసిబాబు తీసుకెళ్లడం జరిగింది.

## పేదింటి ఆడపడుచుకు పెళ్లికానుక అందజేసిన ఎంజీఆర్

పాతపట్నం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం హిరమండలం మండలం ఆర్అర్ సుభలయ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బొంగు దమయంతి పెద్ద కుమార్తె వివాహానికి 5వేల రూపాయలు పెళ్లి కానుక అందజేసిన నియోజకవర్గ పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు. ఆ కుటుంబానికి భవిష్యత్తులో ఏఅవసరం వచ్చినా నేనున్నానని భరోసా ఇచ్చారు. ఆయనతో పాటు ఎంజీఆర్ యువసేన అధ్యక్షులు పోతురాజు శ్రీధర్, కలిసెట్టి వేణుగోపాల్, సాసుపల్లి దాలిరాజు, రెల్ల దాము, తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో చుక్కల దుప్పి మృతి

పాతపట్నం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



కుక్కల దాడిలో చుక్కల దుప్పి మృతి చెందిన ఘటన గురువారం పాతపట్నంలో చోటు చేసుకుంది. పాతపట్నం జోగికొండ అటవీ ప్రాంతం నుంచి నీటి కోసం దుర్గమ్మ కాలనీ సమీపం జనావాసాల్లోకి చుక్కల దుప్పి రావడంతో కుక్కలు దాడి చేశాయి. ఈ దాడిలో చుక్కల దుప్పి మృతి చెందింది. స్థానికులు అటవీశాఖ అధికారులకు, సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న అటవీశాఖ వారు దర్యాప్తు చేపడుతున్నారు. మృతి చెందిన దుప్పిని అటవీశాఖ కార్యాలయానికి తరలించారు.

## లోకేష్ పాదయాత్రలో పాల్గొన్న కలమట సాగర్

పాతపట్నం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



యువగళం అనేది ప్రజల గళం, యువకుల గళం, రైతుల గళం, మహిళల గళం, బడుగు, బలహీన వర్గాల గళం అంటూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రలో రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్‌బాబు ఆయన అడుగులో అడుగేస్తూ పాదయాత్రలో పాల్గొన్నారు.

## జిల్లుండలో మంత్రి

మందస, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



మందస మండలం జిల్లుండ గ్రామ పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు. మంత్రికి ఘనంగా స్వాగతం పలికి హారతి తిలకాలతో సత్కరించిన డిమిరియా గ్రామపెద్దలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు. ఈ సందర్భంగా అంగన్వాడీలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ని పరిశీలించి అనంతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం మరియు అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి డాక్టర్ సీదిరి. అనంతరం బహిరంగ సభలో పాల్గొన్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు.

## సీపానకు అరుదైన గౌరవం

సోంపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లా చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం మహిళా ప్రధాన కార్యదర్శి సీపాన గుణవతికి గురువారం అరుదైన గౌరవంగా డాక్టరేట్ దక్కింది. తన సొంత నిధులతో కరోనా సమయంలో పేద ప్రజలకు చేసిన సహాయ సహకారాలు, సామాజిక సేవలు గత రెండేళ్లుగా శ్రీకాకుళం జిల్లా చైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం మహిళా ప్రధాన కార్యదర్శిగా ఆమె చేసిన సేవలను గుర్తించి విశాఖపట్నంకు చెందిన సైంట్‌పాల్ టెక్నాలజికల్ కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ కె.వి.ఎం.పాల్, ఆంధ్రా యూనివర్శిటీ అడ్వాన్స్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి.శోభాశ్రీ చేతుల మీదుగా ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ గోండు సీతారాం, విశాఖపట్నం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సీపాన గుణవతి మాట్లాడుతూ దారిద్ర్య రేఖ దిగువ దుర్భర జీవితాలు గడుపుతున్న ప్రజలు, బాల బాలికల అభివృద్ధికి ఆర్థిక స్థోమత గల ప్రతి ఒక్కరు ప్రతిఫలం ఆశించకుండా తమ వంతు కృషి చేయాలని ఆమె కోరారు. శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలం బారువ గ్రామానికి చెందిన గుణవతి వృత్తిరీత్యా ఉపాధ్యాయుడైన తన తండ్రి స్వర్గీయ ఢిల్లీరావు మాస్టారు ద్వారా తనకు సేవా భావం ఏర్పడినట్లు గుణవతి చెప్పారు. తన సామాజిక సేవా భావాన్ని గుర్తించి చైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ తనకు జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించి మరింత సేవాభావాన్ని పెంచినందుకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. గుణవతికి డాక్టరేట్ ప్రధానం పట్ల శ్రీకాకుళం, సోంపేట, బారువ తదితర ప్రాంతాలకు చెందిన సమాజ సేవకులు, సంఘ సంస్కర్తలు హర్షం వ్యక్త పరిచారు.

## అంతరకుడ్డలో ఘనంగా ముగిసిన నవగ్రహ ప్రతిష్ట

పలాస, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



పలాస కాశీబుగ్గ సమీపంలో గల అంతరకుడ్డ గ్రామంలో గల శ్రీమల్లేశ్వరస్వామి వారి దేవాలయం ప్రాంగణంలో రేగిడి మండలం ఖండ్యాం గ్రామానికి చెందిన సహస్ర చండీమహా యజ్ఞ బిరుదాంకితులు శ్రీవిద్య ఉపాసకులు అంపోలు ఉమారుద్ర కోటేశ్వరశర్మ, పలాస గ్రామ పురోహితులు నగరంపల్లి విశ్వనాథశర్మల ఆధ్వర్యంలో శ్రీవిద్య చండీ ఉపాసకులు అంపోలు రామప్రసాదశర్మ బ్రహ్మత్వంలో అంతరకుడ్డ గ్రామ పురోహితులు రామ ముని మన్మధరావు పర్యవేక్షణలో ఆలయ కమిటీ సమక్షంలో ఆదిత్యాది నవగ్రహ ప్రతిష్ట మహోత్సవములు ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా ఉమా రుద్ర కోటేశ్వర శర్మ, విశ్వనాథశర్మలు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ మంగళవారం విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనం, పరిషత్, నవగ్రహ మండప ఆవాహన పలు కార్యక్రమాలతో ప్రతిష్ఠ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని బుధవారం శుభ ముహూర్త సమయంలో నవగ్రహ దేవతల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ముగించడం జరిగిందని తెలిపారు. ప్రతిష్ట అనంతరం సహస్ర చండీ యజ్ఞ బిరుదాంకితులు ఉమా రుద్రకోటేశ్వరశర్మ అంతర కుడ్డ గ్రామ పురోహితులు మన్మధరావు శర్మ, తదితరులకు దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అంపోలు రామప్రసాద్‌శర్మ, గౌరీప్రశాంత్ శర్మ, సూర్యప్రసాద్ శర్మ, సుధీర్, నాగరాజు, శ్రావణ్‌కుమార్, శ్రీనివాస్, ఆలయ కమిటీ, గ్రామప్రజలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రెండు వేల మందికి అన్నసమారాధన

గార, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

కొర్లాం గ్రామంలో వెలసిన వల్లభనారాయణస్వామి కళ్యాణాన్ని పురస్కరించుకుని ఆలయ ధర్మకర్త యగళ్ల లలితా పట్టాభి రామినాయుడు ఆధ్వర్యంలో గురువారం రెండువేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి స్వామి వారి ఉత్సవ మూర్తులను తిరువీధి జరిపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పీస శ్రీహరి, ఎంపిటిసి డిక్కల దీనదయాల్ (టాగూర్), పీస తిరుపతిరావు,కుమార్, ఇప్పిలి మురళి, పొందురు రాము తదితరులు పాల్గొన్నారు.

## టాలెంట్ పరీక్షలో గెలుపొందిన విద్యార్థులు వీరే

ఎచ్చెర్ల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



ఎచ్చెర్ల మండలం పొన్నాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు గురువారం నిర్వహించిన టాలెంట్ పరీక్షలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను వరుసగా బోర పూజిత, చల్ల అనురాధ, సాధు పద్మ పొందారు. ఈ కార్యక్రమానికి మాజీ ఉపసర్పంచ్,మాజీ నీటి సంఘ అధ్యక్షులు అల్లు తులసీరావు సారధ్యం వహించగా డిఫెన్స్ ఉద్యోగులు గంగు ప్రసాద్, గంగు నగేష్, గంగు రాజు, గంగు ధనుంజయ, గొండు ధనుంజయ ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.అమ్మాజీ అధ్యక్షత వహించగా సచివాలయం సెక్రటరీ ఎం.భాస్కరరావు, స్థానిక వార్డు మెంబర్ మైలపల్లి అసిరప్పుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన అచ్చెన్నాయుడు

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పుక్కళ్ల శ్రీనివాస్ కుటుంబాన్ని రాష్ట్ర అధ్యక్షులు. టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు గురువారం పరామర్శించారు. శ్రీనివాస్ తండ్రి ఇటీవల మరణించిన విషయం తెల్సిందే. ఈ మేరకు జగన్నాథపురం గ్రామానికి అచ్చెన్నాయుడు వెళ్లి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఎస్‌బి కొత్తూరులో తెదేపా కార్యకర్త సాహుకార వాసుదేవరావు కుటుంబాన్ని కూడా అచ్చెన్నాయుడు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు జీరు భీమారావు, తెదేపా నాయకులు కూచెట్టి కాంతారావు, రెడ్డి అప్పన్న, దూపాన కృష్ణారావు, పరపటి రాజశేఖర్‌రెడ్డి, ముద్దపు అప్పన్న, దూపాన కృష్ణారావు, పరపటి రాజశేఖర్‌రెడ్డి, మద్దపు లచ్చన్న, పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అదనపు పరిహారం సమస్యను మంత్రి బొత్స దృష్టికి తీసుకెళ్లిన 'లోతుగెడ్డ'


కొత్తూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



వంశధార నిర్వాసితుల అదనపు పరిహారం పెండింగ్ బిల్లుల విడుదల కొత్తూరు వైస్ ఎంపీపీ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నేత లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యన్నారాయణకు వినతిపత్రం అందజేశారు. గురువారం ఆయన తాడేపల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో ఉన్న జిల్లా కోఆర్డినేటర్ మరియు రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యన్నారాయణను కలిసి పాతపట్నం నియోజకవర్గంలో ఉన్న వంశధార నిర్వాసితులకు అదనపు పరిహారం కింద రూ.216.6 కోట్లు మంజూరవ్వగా ఇంత వరకు రూ.151.7 కోట్ల రూపాయలు ఆగస్టు నెలలో ఇవ్వగా ఇంకా రూ.65 కోట్ల రూపాయలు పెండింగ్ ఉందని ఈ సందర్భంగా లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు, మంత్రి బొత్స దృష్టికి తీసుకెళ్లారు. అలాగే వంశధార నిర్వాసితులు సమస్యలను పరిష్కరించాలని మంత్రికి లోతుగెడ్డ తెలిపారు. దీంతో పాటు ఇంకా కొంత మంది నిర్వాసితులకు ఇప్పటి వరకు ఒక్క పైసా కూడా అందని వాళ్లు ఉన్నారన్నారు. అయితే కొత్తూరు వైస్ ఎంపీపీ లోతుగెడ్డ ద్వారా నిర్వాసితుల సమస్యను విన్న మంత్రి బొత్స సిఎం జగన్మోహన్‌రెడ్డి దృష్టిలో పెట్టి నిర్వాసితుల సమస్య పరిష్కారం చేస్తానన్న భరోసా ఇచ్చినట్లు తులసీ వర్గీయులు ప్రకటన ద్వారా విలేకర్లకు వెల్లడించారు. మంత్రి బొత్స ఇచ్చిన భరోసాతో నిర్వాసితుల్లో ఆనందం వెదజల్లుతుంది. మంత్రిని కలిసిన వారిలో లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు వెంట లోతుగెడ్డ సైన్యం సభ్యులు ఉన్నారు.

## రాష్ట్రష కోఆర్డినేటర్ వద్ద నియోజకవర్గ పరిస్థితులు తెలిపిన 'లోతుగెడ్డ'

కొత్తూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు మరియు గృహసారధుల రాష్ట్ర కోఆర్డినేటర్ పుట్టా ప్రతాప్‌రెడ్డిని కొత్తూరు వైస్ ఎంపీపీ నియోజకవర్గ నేత లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు గురువారం తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో కలిసినట్లు లోతుగెడ్డ వర్గీయులు స్థానిక విలేకర్లకు తెలిపారు. ఈ మేరకు లోతుగెడ్డ రాష్ట్ర కోఆర్డినేటర్ పుట్టా ప్రతాపరెడ్డి వద్ద పాతపట్నం నియోజకవర్గంలో జరుగుతున్న తీరును వివరించినట్లు తెలిపారు. ఇటీవల నియోజకవర్గ కేంద్రం పాతపట్నంలో చోటు చేసుకున్న పరిస్థితులతో పాటు వైఎస్సార్‌సీపీ పార్టీ ఎంపీటీసీలు మరియు నాయకుల అక్రమ అరెస్ట్‌ల గురించి, సచివాలయం కన్వీనర్ల నియామకాలు తదితర అంశాలు చర్చించినట్లు తెలిసింది. అలాగే అసలైన వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యకర్తలకు కాకుండా టీడీపీ వారికి ఇస్తున్న ప్రాధాన్యతల గురించి ప్రస్తావించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఇవే పరిస్థితులు కొనసాగితే భవిష్యత్తులో రానున్న ఎలక్షన్‌లో పార్టీకి తీరని నష్టం వాటిల్లుతుందని తెలియజేసినట్లు తెలిసింది. వీటితో పాటు స్థానిక సర్పంచ్‌లకు, స్థానిక ఎంపీటీసీలకు, స్థానిక నాయకులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా గడపగడప కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఆయన దృష్టికి లోతుగెడ్డ తీసుకెళ్లినట్లు లోతుగెడ్డ వర్గీయులు తెలిపారు.

## హెల్మెట్లు ధరించండి-ప్రాణాలను కాపాడుకోండి

కొత్తూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్లు ధరించి ప్రమాదాల బారి నుంచి తప్పించుకుని ప్రాణాలు కాపాడుకోవాలని కొత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆర్.వేణుగోపాల్ అన్నారు. గురువారం కొత్తూరు నాలుగురోడ్ల కూడలిలోని బత్తిలి-అలికాం ప్రధాన రహదారి మార్గంలో కొత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మరియు సబ్ ఇన్‌స్పెక్టర్ తమ సిబ్బందితో ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వీరువురు మాట్లాడుతూ ఇటీవల కాలంలో జరుగుతున్న ప్రమాదాలు అలాగే ప్రమాదాల్లో జరిగిన ప్రాణ నష్టాలు గురించి పలువురు వాహన చోదకులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా తమ సిబ్బందితో నాలుగు రోడ్ల కూడలిలో ముమ్మరంగా వాహన తనిఖీలు చేసి ద్విచక్ర వాహనాలకు సంబంధించి పత్రాలను పరిశీలించి పత్రాలు లేని వాహన చోదకులకు అపరాధ రుసుం వేశారు. దీంతో పాటు పలు వాహనాలకు పాత బకాయి పెనాల్టీలు ఉన్నాయా లేవా అనే సమాచారాలపై దృష్టి పెట్టి వారితో పాత పెనాల్టీలు కట్టించేలా చర్యలు చేపట్టారు. నిషేదిత వస్తువులు, అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించి అక్రమ రవాణాకు తావు లేకుండా పటిష్టమైన చర్యలు చేపడుతున్నట్లు సీఐ వేణుగోపాల్ ఈ సందర్భంగా ప్రభాతవార్తకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆర్.వేణుగోపాల్, ఎస్సై మురపాక గోవింద పలువురు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన డిఎంహెచ్ఓ

జలుమూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



మండలంలోని అచ్యుతాపురం, సవిరిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్ని గురువారం జిల్లావైద్యశాఖాధికారి బొడ్డేపల్లి మీనాక్షి సందర్శించి ఆయ రికార్డులను పరిశీలించారు. రికార్డుల పరిశీలనలో ముఖ హాజరు, డెలివరీస్, నాడునేడు పనులు, గర్భిణీలలో రక్తహీనత, వ్యాధి నిరోధక టీకాలు గురించి, శిశుమరణాలు మాత మరణాలు గురించి కుటుంబ నియంత్రణ ప్రత్యేకంగా ఆసుపత్రుల అభివృద్ధి నిధులు గురించి తెలుసుకుని అన్ని సక్రమంగా ఉన్నట్లు సంతృప్తిని వ్యక్తం చేశారు. హైరిస్క్ గర్భిణీ స్త్రీలు 108 కాకుండా ఆటోలో లేక వేరే వాహనంలో వెళ్లినట్లయితే వాటి చార్జీలు నిమిత్తం ప్రతి పిహెచ్‌సికి రూ.10వేలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ సిసి కెవి నారాయణరావు, వైద్యాధికారులు కొయ్యాన అప్పారావు, గురునాధరావు, పి.సుజాత, కె.వైష్ణవి, ఆరోగ్య విస్తరణాధికారి శిమ్మ సోమేశ్వరరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల కనుసన్నల్లో దళారులు

కంచిలి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

కంచిలి మండలంలో ధాన్యం రవాణాలో దళారులు అధికారుల కనుసన్నల్లో వ్యాపారం జోరుగా సాగిస్తున్నారని రైతన్నలు పేర్కొన్నారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద వివిధ పార్టీల నాయకులతో కలిసి రైతన్నలు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తహశీల్దార్ హైమావతికి వినతిపత్రం అందిస్తూ కంచిలి మండలంలో దళారులు ఆశ్రయం కల్పిస్తుంది అధికారులేనని పేర్కొన్నారు. సుమారు 1600 రూపాయలు మద్దతు ధర రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికి దళారులు 1100 రూపాయలకు ఏ ధైర్యంతో కొనుగోలు చేస్తున్నారని ప్రశ్నించారు. అధికారులు పట్టించుకుంటే దళారులు ఎందుకు ఈ ప్రాంతంలో రైతులకు మోసం చేస్తారని అన్నారు. దళారుల వ్యాపారానికి అధికారులు పూర్తిస్థాయిలో మద్దతు తెలుపుతున్నట్లు చెప్పారు. కొంతసేపు వరకు రైతన్నలు అధికారులతో వాగ్వివాదం చేశారు. ఒక నాయకుడు ధాన్యం వ్యాపారంలో రైతులకు మోసాలుచేస్తున్నారని అన్నారు. అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదని చెప్పారు. రైతులకు దూర ప్రాంతాల రవాణా కోసం అధికారులు చెబుతున్నారని దీని వలన రైతన్నలకు ధాన్యం గిట్టుబాటు కావడం లేదని అన్ని రకాలుగా కలిపి బస్తాకు 1200 వరకు మిగులుతుందని అన్నారు. దగ్గరలో ఉన్న మిల్లులకు అధికారులు ధాన్యం పంపిణీ చేయకపోవడంతో దూర ప్రాంత మిల్లులకు పంపలేక దళారులకు రైతులు ఆశ్రయం ఇస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కంచిలి మండలంలో పోలేరు, ముండల, రేఖాదేవిపురం, డీజీపురం గ్రామాల్లో ఇంకా చాలా వరకు ధాన్యం నిల్వలు ఉన్నాయని అన్నారు. అధికారులు స్పందించకపోతే ఈ పోరాటం తీవ్రతరం చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు జన్నెల ప్రసాదరావు, బంగారుకురయ్య, మాదిన రామారావు, బుద్దెపు కామేష్‌రెడ్డి, దట్టి అజయ్, కప్ప గోపి, బొడ్డ హరిబాబు, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## అచ్చెన్నాయుడును కలిసి టీడీపీ నాయకులు, కార్యకర్తలు

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడును గురువారం పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తన క్యాంపు కార్యాలయం నిమ్మాడలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. కురుడు పంచాయతీ పరిధి పాకివలస, రామయ్య పేట గ్రామాలకు చెందిన సీనియర్ కార్యకర్తలు ముద్ద రామదాసు, ఇద్దిబోయిన నారాయణరావులను పలు విషయాలు అడిగి అచ్చెన్నాయుడు తెలుసుకున్నారు. అలాగే చీపుర్లపాడు పంచాయతీ ముఖ్య కార్యకర్తలు నందిగాం మేజర్‌పంచాయతీ ఎస్‌సి సెల్ ముఖ్యనాయకులు, సంతబొమ్మాళి మండలం పాలతలగాం నాయకులు, టెక్కలి మండలం అంజనాపురం గ్రామానికి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఆయనను కలిసుకున్నారు. అనంతరం హరిశ్చంద్రపురంలో పునర్నిర్మాణం జరుగుతున్న శ్రీరాజరాజేశ్వరి సహిత వెంకటేశ్వర పంచాయత దేవాలయ నిర్మాణం పనులను పరిశీలించి అక్కడ కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. అప్రోచ్‌రోడ్డు నిర్మాణం కోసం ఎంపి నిధులు మంజూరు చేయాలని అక్కడ కార్యకర్తలు కోరారు. ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ పరిశీలనలో ఆయనతో పాటు పూజారి శైలజ సత్యన్నారాయణ, అప్పన్న, దోకి రవి, తదితరులు ఉన్నారు.

## శిక్షణను వినియోగించుకోవాలి

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, వలంటీర్లుకు ఇచ్చిన శిక్షణను వినియోగించుకోవాలని ఎంఎల్‌సి దువ్వాడ శ్రీనివాస్ కోరారు. గురువారం మండలం జియ్యన్నపేట గ్రామంలో కొత్తపల్లి, దంత, చిన్నసాన, తర్లిపేట, నీలంపేట, కిష్టుపురం, చీపుర్లపాడు, కురుడు, మహాసాహెబ్‌పేట, సచివాలయ పరిధిలో వారికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరంతా కష్టపడి పని చేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, వైఎస్సార్‌సీపీ మండల శాఖ కన్వీనర్ నూక సత్యరాజు, మండల ఉపాధ్యక్షులు దుక్క రోజా రామకృష్ణారెడ్డి, జెఎస్‌సి కోఆర్డినేటర్ గడ్డవలస నాగభూషణరావు, మండల విప్ బొడ్డు అప్పన్న, అక్కయ్యవలస సర్పంచ్ ప్రతినిధి ఎస్.జనార్ధనరెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## సమన్వయంతో సత్ఫలితాలు : ఎంపీపీ ప్రతినిధి శ్రీరామ్మూర్తి

ఆమదాలవలస, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



సచివాలయ సిబ్బంది అంతా సమన్వయంతో పని చేస్తేనే సత్ఫలితాలు సాధ్యపడతాయని ఆమదాలవలస మండల ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్మూర్తి తెలిపారు. గురువారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రేణుక అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న ప్రజా సంక్షేమ పథకాలతో పాటు, అభివృద్ధి పనులను సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు అందరూ సమన్వయంతో పని చేసి ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయాలని సూచించారు. అర్హత ఉండి ఏ కారణంతోనైనా అర్హులకు పథకాలు అందకపోతే మండలస్థాయి అధికారులతో పాటు మా దృష్టికి విషయం తీసుకు వస్తే సాధ్యమైనంత వరకు పెద్దల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించుకుని ప్రగతి సాధించవచ్చునని తెలిపారు. మండల విద్యా సంక్షేమాధికారి పైడి కూర్మారావు ప్రభుత్వం అమలు పరుస్తున్న నవరత్నాలతోపాటు పిల్లల చదువుల కోసం అమలు పరుస్తున్న జగనన్న అమ్మఒడి పథకం, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, గోరుముద్ద పథకాలతోపాటు నాడునేడు కార్య క్రమాల ద్వారా జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. పేద మహిళల సంక్షేమానికి వైఎస్సార్ ఆసరా, చేయూ త, చేదోడు, సున్నా వడ్డీ, జగనన్న తోడు రుణాల కోసం అందరికీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎట వాసుదేవరావుతో పాటు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ విద్యా సంక్షేమ సహాయకులు పాల్గొన్నారు.

## బీసీలు అంటే బ్యాక్‌బోన్ క్లాస్ : స్పీకర్ తమ్మినేని

ఆమదాలవలస, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



గత ప్రభుత్వ హయాంలో బీసీలను ఓటు బ్యాంకు గానే చూసిందని ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బీసీలను బ్యాక్ బోన్ క్లాసులుగా చూస్తున్నారని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎనిమిది మంది బీసీలకు మంత్రి పదవి ఇస్తే ఈ ప్రభుత్వం జగన్మోహన్‌రెడ్డి క్యాబినెట్లో 11 మంది పదవులు ఇచ్చి బీసీలను గౌరవించిందన్నారు. బాబు తన పాలనలో ఒక్క బీసీకి రాజ్యసభ సీటు కూడా ఇవ్వలేదని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నలుగురు బీసీలను రాజ్యసభకు పంపించారన్నారు. బాబు హయాంలో స్పీకర్ పదవిని తన సామాజిక వర్గానికి చెందిన కోడెల శివప్రసాద్‌కి ఇస్తే ఈ ప్రభుత్వంలో బీసీనైన నాకు ఇచ్చి బీసీల మీద ఉన్న అభిమానాన్ని చాటుకున్నారన్నారు. గత ఐదేళ్లలో బీసీలకు 20వేల కోట్లు ఖర్చు చేస్తే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ మూడున్నర సంవత్సరాల్లో డీబీటీ, నాన్ డిప్యూటీ ద్వారా 1.70 వేలకోట్లు ఖర్చు చేసిందని స్పీకర్ తమ్మినేని అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని గురువారం 97వ రోజు తిమ్మాపురం వార్డు పరిధిలోని పార్వతీశంపేట కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గడపకు తిరుగుతూ వారికి అందిన సంక్షేమ పథకాలను వివరిస్తూ బ్రౌచర్‌ని అందించారు. ఈ కార్యక్రమంలో బొడ్డేపల్లి రమేష్‌కుమార్, అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, బోర చిన్నంనాయుడు, పొన్నాడ చిన్నారావు, బొడ్డేపల్లి రాజు, దుంపల శ్యామలరావు, స్థానిక నాయకులు సంపతిరావు రామారావు, మెట్ట చక్రధరరావు, కిల్లి అప్పలనాయుడు, కిల్లి చంద్రరావు, శిమ్మ సత్యన్నారాయణ, శిమ్మ జగదీష్, సంపతిరావు అరుణ్‌కుమార్, హనుమంతు రాము, కూర్మాన రాము, తదితర వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## నేడు వైస్ ఎంపీపీ ఎన్నిక

గార, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

ఇటీవల గార వైస్ ఎంపీపీ బరాటం రామశేషు హత్యకు గురి కావడంతో ఏర్పడ్డ ఖాళీని కలెక్టర్ ఆదేశాల మేరకు నేడు శుక్రవారం ఎంపిపి గొండు రఘురాం ఆధ్వర్యంలో జరుగునని ఎంపిడిఓ శిమ్మ రామ్మోహనరావు తెలిపారు. పై కార్యక్రమానికి అందరు ఎంపిటిసిలు హాజరు కావాలని కోరారు.

## వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

సారవకోట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

సారవకోట మండలం మాకివలస గ్రామంలో శ్రీరామ మందిరం వార్షికోత్సవం పురస్కరించుకుని గురువారం శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పలువురు దంపతులు పాల్గొని కళ్యాణాన్ని జరిపించారు. ఎంపీటీసీ ప్రతినిధి రావాడ శ్రీనివాసరావు మరియు గ్రామస్తులు సంయుక్తంగా శ్రీరామ మందిర వార్షికోత్సవాన్ని నిర్వహించారు. పలు గ్రామాలకు చెందిన భక్తులు సీతారాముల కళ్యాణ మహోత్సవానికి హాజరై తిలకించారు.

# తెలంగాణ క్రికెటర్ గొంగడి త్రిషకు ఘనస్వాగతం

**హైదరాబాద్:** ఐసిసి మహిళల అండర్19 విభాగం టి20 ప్రపంచకప్‌లో విజేతగా నిలిచిన భారత జట్టులో సభ్యురాలయిన తెలంగాణ క్రికెటర్ గొంగడి త్రిషకు ఎయిర్‌పోర్టులో ఘనస్వాగతం లభించింది. టోర్నీ ముగిసిన తర్వాత తొలిసారి హైదరాబాద్‌కు వచ్చిన త్రిషకు తెలంగాణ క్రీడాశాఖమంత్రి వి.శ్రీనివాసగౌడ్ శంసాబాద్ ఎయిర్‌పోర్టులోఘనస్వాగతం పలికారు. ఈ టోర్నీలో త్రిషతోపాటు ఓమ్యాచ్‌లో భారత జట్టుకు ఆడిన హైదరాబాద్‌క్రీడాకారిణి యశశ్రీ, జట్టుకు ఫిట్‌నెస్‌ట్రెయినర్‌గా వ్యవహరించిన శాలినీలకు కూడా మంత్రి క్రీడాశాఖ అధికారులు పుష్పగుచ్ఛాలందించి స్వాగతం పలికారు. దక్షిణాఫ్రికా వేదికగా జరిగిన అండర్19 ప్రపంచకప్‌లో భారత్‌ఫైనల్‌లో ఇంగ్లండ్‌ను ఓడించి విశ్వవిజేతగా నిలిచినసంగతి తెలిసిందే. ఫైనల్‌లోత్రిష 24 పరుగులతో టాప్‌స్కోరర్‌గా నిలిచి విజయంలో కీలకపాత్రపోసించింది. క్రికెటర్ల వారి తల్లితండ్రులను మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సత్కరించారు. త్రిషకు స్వాగతం పలికేందుకు అధికారులు క్రీఢాభిమానులు పెద్దసంఖ్యలో వచ్చారు.



# గవాస్కర్‌ట్రోఫీ చివరి మ్యాచ్ ప్రేక్షకులుగా భారత్, ఆస్ట్రేలియా ప్రధానులు

**న్యూఢిల్లీ:** బోర్డర్ గావస్కర్‌ట్రోఫీలోభాగంగా భారత్ అస్ట్రేలియా జట్లమధ్య జరిగే నాలుగు టెస్ట్‌సిరీస్‌లు ప్రారంభం కానున్నాయి. ఈనెల 9నుంచి నాగ్‌పూర్‌వేదికగా జరిగే తొలిటెస్ట్‌తో ఈసిరీస్‌ప్రారంభం అవుతుంది. ఇప్పటికే ఈ సిరీస్‌కోసం ఆస్ట్రేలియా జట్టు భారత్‌కు చేరుకుని బెంగలూరు వేదికగా సన్నాహకాలుచేస్తోంది. ఆలూరు వేదికగా ఏర్పాటుచేసిన శిక్షణాశిబిరంలో టర్నింగ్‌ట్రాక్స్‌పై ఆసీస్‌జట్టు కసరత్తులుచేస్తోంది. ఈసిరీస్ చివరిమ్యాచ్ అహ్మదాబాద్ మోతేరా స్టేడియంలో జరగనున్నందున ఆ మ్యాచ్‌కు ప్రధాని నరేంద్రమోడీ హాజరుకానున్నారు.

భారత ప్రధానితోపాటు ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోని అల్బనీస్‌కూడా హాజరవుతారని బోర్డువర్గాలు తెలిపాయి. మార్చి 9నుంచి 13వరకూ జరిగే ఈమ్యాచ్‌ను ఇద్దరుప్రధానులు ప్రత్యక్షంగా వీక్షిస్తారని పేర్కొన్నాయి.




ఆస్ట్రేలియా వేదికగాజరిగిన రెండు బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలను టీమిండియా సాధించింది ఈ ఓటమికిప్రతీకారంగా ఆసీస్ పట్టుదలతో ఉంది. ఈ క్రమంలోనే ప్రాక్టీస్‌మ్యాచ్ ఆడకుండా టర్న్‌వికెట్‌పై ప్రాక్టీస్‌చేస్తోంది. నాగ్‌పూర్‌లో తొలిటెస్టు ఢిల్లీ వేదికగా రెండో టెస్ట్, మార్చి 1నుంచి ఐదువరకూ ధర్మశాల వేదికగా మూడో టెస్టు,మార్చి 9నుంచి 13వరకూ అహ్మదాబాద్ వేకదిగా చివరిటెస్టు జరుగుతుంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరాలంటే టీమిండియా ఈ సిరీస్ గెలవడం ఎంతోకీలకం. 2:0తో లేదా 3:1తో ఆసీస్‌ను ఓడిస్తేనే టీమిండియా డబ్ల్యుటిసి ఫైనల్ చేరుతుంది. అంతేకాకుండా టెస్ట్‌ర్యాంకింగ్స్‌లో కూడా అగ్రస్థానానికి చేరే వీలుంటుంది. అందువల్లనే టీమిండియా ఈ సిరీస్‌నుప్రతిష్టాత్మకంగా తీసుకుంది.



# వెన్నునొప్పినుంచి బుమ్రా రికవరీ

**ముంబయి:** టీమిండియా స్టార్‌పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా మళ్లీ గాడిలోపడినట్లే. వెన్నునొప్పితో జట్టుకు దూరం అయిన బుమ్రా చాలాకాలం ఆటకు దూరం అయ్యాడు. ఆసియా కప్ ప్రారంబానికిముందే ఆతనికి వెన్నునొప్పి తీవ్రం అయింది. దీనితో ఆతడు జట్టుకు దూరం అయ్యాడు. ఆటోర్నీలో కూడా ఆడలేదు. టి20 ప్రపంచకప్‌ఱు దృష్టిలో ఉంచుకుని ఆతడిని ఒత్తిడిచేసిన బిసిసిఐ ఆస్ట్రేలియాతో టి20 మ్యాచ్‌లకు తీసుకుంది. వెన్నునొప్పి తిరగబెట్టడంతో మళ్లీ దూరం అయ్యాడు. తర్వాత బంగ్లాదేశ్‌తో టెస్టులకు ఆతడిని ఎంపికచేస్తారని అంతా భావించారు. కానీ ఫిట్‌నెస్ టెస్టును క్లియర్‌చేయలేకపోయాడు. దీనితో ఆస్ట్రేలియాతో జరిగే తొలి రెండు టెస్టులకు ఎంపికచేయలేదు. ప్రస్తుతం ఆతడు నేషనల్ క్రికెట్ అకాడమీలో ప్రాక్టీస్‌చేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం బుమ్రా బౌలింగ్‌కూడా చేస్తున్నాడు. అన్నీ అనుకున్నట్లు జరిగితే బుమ్రా చివరి రెండుటెస్టులకు రావచ్చని అంచనా. లేదంటే బిసిసిఐ కొత్తరూల్స్‌ప్రకారం ఆతడినిదేశవాళీ టోర్నీల్లో ఆడించిన తర్వాతనే జట్టుకు తీసుకుంటారేమోచూడాలి. ఏది ఎలా ఉన్నా బుమ్రా మళ్లీ బౌలింగ్‌చేయడం భారత క్రికెట్‌కు శుభవార్తే అని అభిమానులు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. ఆస్ట్రేలియాతో సిరీస్ ఆడితే జట్టుకు బుమ్రా కీలకం అవుతాడని అంచనా.

# కోహ్లి కింగ్ అయితే గిల్ ఓ ప్రిన్స్!





**ముంబయి:** క్రికెట్‌లో ఇపుడు కోహ్లీ వారసుడు దొరికేసాడు. కివీస్‌తో జరిగిన మూడో టి20లో సత్తాచూపించిన శుభ్‌మన్‌గిల్‌ను ఇపుడు విరాట్‌కోహ్లీ వారసుడుగా ఫ్యాన్స్‌ప్రశంసలు కురిపిస్తున్నారు. అభిమానులైతే కోహ్లీకింగ్ అయితే గిల్‌ప్రిన్స్ అంటున్నారు. టి20ల్లో అత్యధిక వ్యక్తిగత స్కోరునమోదుచేసిన బ్యాటర్‌గా గిల్ రికార్డు సృష్టించాడు. ఆసియా కప్‌లో ఆఫ్ఘనిస్తాన్‌పై కోహ్లీచేసిన 122 పరుగులే ఇప్పటివరకూ భారత్ తరపున టి20ల్లో అత్యధిక స్కోరు అయితే ఇపుడు ఆస్కోరును గిల్ అధిగమించాడు. మూడు ఫార్మాట్లలో సెంచరీ బాదిన ఐదో భారత క్రికెటర్ రికా3ర్డుకూడా సాధించాడు. ఇప్పటివరకూ సురేశ్‌రైనా, రోహిత్‌శర్మ, కెఎల్‌రాహుల్, విరాట్‌కోహ్లీ మాత్రమే మూడు ఫార్మాట్లలోనూ సెంచరీలుచేసాడు. టి20ల్లో సెంచరీచేసిన పిన్నవయస్కుడయిన భారత క్రికెటర్ వన్డేల్లో డబుల్‌సెంచరీచేసిన పిన్నవయస్కుడైన క్రికెటర్ గిల్‌కావడం విశేషం. ఆతడి వయసు ఇపుడు 23 ఏళ్ల 146 రోజులు. విరాట్‌కోహ్లీ టి20ల్లో సెంచరీ చేయడానికి వందకుపైగా మ్యాచ్‌లు తీసుకోగా గిల్‌కేవలం ఆరోమ్యాచ్‌లోనే శతకం బాదేసాడు. ప్రస్తుతం గిల్‌ఫామ్‌ను బట్టి చూస్తే ఈయువక్రికెటర్ కోహ్లీకంటే మిన్నగా రాణిస్తున్నాడని చెప్పడంలో అతిశయోక్తిలేదు. గిల్ ను ఫ్యూచర్ అని రోహిత్ ఎప్పుడో చెప్పేసాడు. తాజాగా కోహ్లీకూడా సితార స్టార్ భవిష్యత్తు ఇక్కడుందంటూ యువక్రికెటర్‌పై ప్రశంసలు గుప్పించాడు.

# ధోనీలాగే అవసరమైతే తగ్గాలి.. కలిసి నడవాలి!

## సిరీస్ విజేతగా కెప్టెన్ హార్ధిక్ పాండ్యా



**అహ్మదాబాద్:** తొలిసారి స్వదేశంలో న్యూజిలాండ్‌పై మూడు టి20ల సిరీస్‌ను భారత్ సొంతంచేసుకుని చరిత్ర సృష్టించింది. శుభ్‌మన్‌గిల్‌కు ప్లేయర్‌ఆఫ్‌ది మ్యాచ్, హార్దిక్ పాండ్యకు ప్లేయర్ ఆఫ్‌దిసిరీస్‌గా అవార్డులు దక్కాయి. అవార్డు కోసం ఆలోచించలేదని, పెద్ద స్టేడియంలో అనుకున్న విధంగ ఆరాణించడం సంతోషంగా ఉందని,ఈ అవార్డుతోపాటుట్రోఫీని సొంతంచేసుకోవడంలో సహాయక సిబ్బంది పాత్రకూడా ఉంది. మైదానం వెలుపల వారి సహకారం ఎనలేనిదన్నారు. ఇలాంటి మ్యాచ్ ఆడటం నాకెంతో ఇష్టమని అన్నారు. విజయానికి ఏమి అవసరమో వాటిని అర్థంచేసుకోడానికే ప్రయత్నిస్తానని కెప్టెన్‌గా నా ఆటగాళ్లకు మద్దతుగా నిలుస్తానన్నారు. దూకుడుగా ఉండేందుకు ప్రయత్నిస్తుంటా ఒకవేళ నేను కాస్త తగ్గితే నాటర్న్ కూడా మారిపోతాయన్నారు. సవాళ్లను స్వీకరించడంగురించి ఎప్పుడూ మాట్లాడుకుంటామన్నారు. సిరీస్‌ను గెలిచిన తర్వాత ట్రోఫీని కెప్టెన్ హార్ధిక్‌గిల్‌చేతిలోపెట్టాడు. దోనీలాగే అవసరమైతే తగ్గాల్సి ఉంటుందని, ఆటముఖ్యమని పాండ్యా చెప్పాడు. ఇక్కడే ఐపిఎల్ ఫైనల్‌కూడా ఆడామని, అప్పుడు రెండో ఇన్నింగ్స్ కఠిన సవాల్ ఎదురైందని, కానీ ఈమ్యాచ్‌ను మాత్రం ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా చాలా సింపుల్‌గా ఆడాలనిభావించామన్నారు. ఎందుకంటే ఇది సిరీస్‌విజేతను నిర్ణయిస్తుందని, అందుకే తొలుత బ్యాటింగ్‌చేసామని, మావాళ్లంతా అద్భుతంగా ఆడారని భవిష్యత్తులో ఇదే ప్రదర్శన చూపిస్తామని చెప్పాడు.

# గవాస్కర్‌ట్రోఫీకి జడేజా రెడీ



**చెన్నై:** స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీతో బరిలోకి దిగుతున్నాడు. ఇటీవలే సౌరాష్ట్ర తరపున తమిళనాడుతో రంజీలో ఆడిన జడ్డూ ఫిట్‌నెస్ నిరూపించుకున్నాడు. ఈ వారంతంలో ఆతడు భారత జట్టుతోకలుస్తాడు. ఈమధ్య దొరికిన బ్రేక్‌లో హైదరాబాద్‌క్రికెటర్ తిలక్‌వర్మను జడేజా బెంగలూరులో కలిసాడు. హైదరాబాద్ ఆల్‌రౌండర్‌పై జడేజా ప్రశంసలు కురిపించాడు. భారత క్రికెట్‌భవిష్యత్‌తో సరదాగా గడుపుతున్నానంటూ తిలక్‌వర్మతో దిగిన ఫోటోను ఇన్‌స్టాలో షేర్‌చేసాడు.గత ఏడాద ఐపిఎల్‌లో ముంబయి ఇండియన్స్ తరపున తిలక్‌వర్మ సత్తాచాటాడు. 2020:21మధ్య సయ్యద్‌ముస్తాక్ ఆలీ ట్రోఫీలో ఏడు మ్యాచ్‌లు ఆడిన వర్మ 147.26 స్ట్రైక్‌రేట్‌తో 215 పరుగులుచేసాడు. 2021:22 విజయ్‌హజారే ట్రోఫీలో ఐదు మ్యాచ్‌ల్లో 180 పరుగులుచేసిన తిలక్ నాలుగు వికెట్లు తీసాడు. దీనితోఐపిఎల్ వేలంలో ముంబయి ఇండియన్స్ ఫ్రాంఛైజీ ఆతడిని 1.7 కోట్లకు కొనుగోలుచేసింది. ఇక జడేజా పరంగాచూస్తే గత సెప్టెంబరులో మోకాలి గాయం కారణంగా క్రికెట్‌కు దూరం అయిన జడేజా ఇటీవలే కోలుకున్నాడు. బోర్డర్ గవాస్కర్‌ట్రోపీలోభాగంగా ఆస్ట్రేలియాతో తొలిరెండు టెస్టులకు బిసిసిఐ ఎంపికచేసింది. కానీ ఫిట్‌నెస్ నిరూపించుకోవాలనిసూచించింది. దీనితో తమిళనాడులో రంజీ మ్యాచ్ ఆడిన జడేజా రెండో ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్లుతీసాడు. ఆసీస్‌తో తొలిరెండు టెస్టులకు భారత జట్టును బిసిసిఐప్రకటించింది. రోహిత్‌శర్మ, కెఎల్‌రాహుల్, శుభ్‌మన్‌గిల్, ఛతేశ్వర్‌పుజారా, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కెఎస్‌భరత్, ఇషాన్‌కిషన్, రవిచంద్రన్ అశ్విన్,అక్షర్‌పటేల్, కుల్దీప్‌యాదవ్, రవీంద్రజడేజా, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, ఉమేష్‌యాదవ్, జయదేవ్ ఉనద్కట్, సూర్యకకుమార్‌యాదవ్‌లుంటారు.

# సిటీ గ్రూప్ సంచలన నిర్ణయం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** అదానీ గ్రూప్ వ్యాపారాలపై అమెరికా రీసెర్చ్ సంస్థ హిండెన్‌బర్గ్ నివేదికలను బ్యాంకులు పరిశీలించడం వేగ వంతం చేశాయి. బుధవారం ప్రఖ్యాత క్రెడిట్ సూయిస్ నిర్ణ యం తీసుకోగా, గురువారం సిటీ గ్రూప్ ఇంక్ అదేదారిని ఎంచుకుంది. వెల్త్ ఆర్మ్ మార్జిన్ లోన్‌ల కోసం




గౌతమ్ అదానీ గ్రూప్ ఆఫ్ ఫర్మ్‌ల సెక్యూరిటీలను తాకట్టుగా అంగీకరించడం ఆపివేసింది. అయితే దీనిపై అధికారికంగా బ్యాంకు ఎలాంటి ప్రకటన చేయలేదు. అదానీ గ్రూప్ రోజు రోజుకూ చిక్కుల్లోకి జారుకుంటున్న తరుణంలో అంతర్జాతీయ బ్యాంకులు ముందుగా అప్రమత్తం అవుతున్నాయి. క్రెడిట్ సూయిస్ ముందుగా అప్రమత్తం కావడంతో ఈ పరిణామాలు ప్రారంభమైనట్లు బ్లూమ్ బెర్గ్ ప్రకటించింది. అదానీ కంపెనీల ఆర్థిక ఆరోగ్య పరిస్థితిపై ప్రశ్నలు వెల్లువెత్తిన తరుణంలో గ్రూప్ బాండ్ ధరలు కూడా క్షీణించాయి. బహిరంగంగా అంతర్జాతీయ బ్యాంకులు ఎలాంటి ప్రకటన చేయనప్పటికీ, అంతర్గత మెమోల్లో స్పష్టమైన ఆదేశాలు వచ్చినట్లు తెలుస్తోంది. 'అదానీ జారీ చేసిన అన్ని సెక్యూరిటీలకు' రుణ విలువను తక్షణమే అమల్లోకి తీసుకురావాలని నిర్ణయించుకున్నట్లు బ్యాంకు మెమోలో పేర్కొంది. ఇప్పటి వరకు అదానీ గ్రూప్ కంపెనీల షేర్ల విలువ దాదాపు 92 బిలియన్ డాలర్ల మేర క్రాష్ అయింది.

### బ్యాంకులకు ఆర్‌బిఐ కీలక ఆదేశాలు

హిండెన్‌బర్గ్ నివేదిక స్టాక్ మార్కెట్లో కలకలం రేపిన విషయం విదితమే. అదానీ గ్రూప్ అవకతవకలకు పాల్పడిందన్న హిండెన్ బర్గ్ రిపోర్ట్‌తో ఆ కంపెనీ షేర్లు భారీగా పతనమయ్యాయి. దీంతోపాటు ప్రపంచ కుబేరుల్లో ఒకరైన గౌతమ్ అదానీపై విమర్శలు కూడా వ్యక్తమవుతున్నాయి. హిండెన్ బర్గ్ నివేదిక సెగ పార్లమెంటుకు కూడా తాకింది. అదానీ గ్రూప్ కంపెనీ అవకతవకలపై చర్చ జరపాలంటూ విపక్ష పార్టీలు డిమాండ్‌చేస్తున్నాయి. ఈ తరుణంలో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా స్థానిక బ్యాంకులకు కీలక ఆదేశాలిచ్చింది. అదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీలు ఎంత మేర రుణాలు తీసుకున్నాయి. వాటి వివరాలను ఇవ్వాలని ఆర్‌బిఐ ప్రభుత్వం, ప్రభుత్వేతర బ్యాంకులకు సూచించినట్లు తెలిసింది.

# 20 వేల కోట్ల ఎఫ్‌పిఒ వద్దనుకున్న అదానీ

**ముంబై, ఫిబ్రవరి 2:** ఎట్టకేలకు ప్రముఖ పారిశ్రామిక వేత్త, అదానీగ్రూప్ సంస్థల అధినేత, అపర కుబేరుడు గౌతమ్ అదానీ తాజా పరిణామాల నేపథ్యంలో నోరు విప్పారు. అదానీ ఎంటర్‌ప్రైజెస్ 20వేల కోట్ల మలి విడత పబ్లిక్ ఆఫర్‌ను ఉపసంహరించుకోవడంపై అదానీ గ్రూప్ కంపెనీల చైర్మన్ గౌతమ్ అదానీ స్వయంగా క్లారిటీ ఇచ్చారు.
స్టాక్ మార్కెట్లో చోటు చేసుకున్న ఒడుదుడుకులే తాము ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక ప్రధానమైన కారణమని ఆయన వివరించారు. ప్రతిపాదిత ఫాలో ఆన్ పబ్లిక్ ఆఫర్‌ను ఉపసంహరించుకున్న షాకింగ్ నిర్ణయం తర్వాత, అదానీ గ్రూప్ సంస్థల యొక్క ప్రస్తుత కార్యకలాపాలు లేదా భవిష్యత్తు ప్రణాళికలు ఏ విధంగానూ ప్రభావితం కావని అదానీ గ్రూప్ సంస్థల అధినేత గౌతమ్ అదానీ పెట్టుబడిదారులకు భరోసా ఇచ్చారు.




అదానీ సంస్థల బ్యాలెన్స్ షీట్ బలంగానే ఉందని, సంస్థ రుణ బాధ్యతలను నెరవేర్చడంలో అదానీ గ్రూప్ సంస్థకు ఉన్న ట్రాక్ రికార్డు కూడా బాగుందని ఈ సందర్భంగా ప్రస్తావించారు. మార్కెట్లో అస్థిరతను పరిగణనలోకి తీసుకొని ఫాలో ఆన్ పబ్లిక్ ఆఫర్ నిర్వహించడం సరైనది కాదని బోర్డు గట్టిగా భావించడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు గౌతమ్ అదానీ వెల్లడించారు. సకాలంలో ప్రాజెక్టులను అమలు చేయడం, డెలివరీ చేయడంపై తమ దృష్టిసారిస్తామని అదానీ తెలిపారు. తమ ఆస్తులు పటిష్టంగానే ఉన్నాయన్నారు. దీర్ఘకాలిక విలువ సృష్టిపైన దృష్టిసారించడం కొనసాగిస్తామని గౌతమ్ అదానీ తెలిపారు. మా ప్రతి వ్యాపారం బాధ్యతాయుతమైన రీతిలో విలువను సృష్టించడం కొనసాగిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అంతర్జాతీయ భాగస్వామ్యం కలిగి ఉన్న తమ సంస్థలు ఏర్పాటుచేసుకున్న గవర్నెర్స్ సూత్రాలు బలమైన ధ్రువీకరణ అని ఆయన పేర్కొన్నారు. స్టాక్ మార్కెట్ స్థిరీకరించబడిన తర్వాత, అదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ తన కేపిటల్ మార్కెట్ వ్యూహాన్ని సమీక్షిస్తుందని, వ్యాపార కార్యకలాపాలలో పాలన, సామాజిక, పర్యావరణ సూత్రాలకు ప్రాధాన్యతనిస్తూ కొనసాగుతుందని ఆయన వెల్లడించారు. భారతదేశ వెలుపల, లోపల పెట్టుబడి బ్యాంకర్లు, సంస్థాగతంగా ఉన్న పెట్టుబడిదారులు, వాటాదారుల నుంచి ఈ సమయంలో వస్తున్న మద్దతుకు అదానీ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా పెట్టుబడిదారుల నుంచి గ్రూపుకు మద్దతు లభిస్తుంది అన్న నమ్మకాన్ని అదానీ వ్యక్తం చేశారు. పెట్టుబడిదారుల ప్రయోజనాలే తమ మొదటి ప్రాధాన్యత అని పేర్కొన్న ఆయన, సంభావ్య నష్టాల నుంచి పెట్టుబడిదారులను రక్షించడానికి తాను ఎఫ్‌పిఒను ఉపసంహరించుకున్నానని అదానీ తేల్చి చెప్పారు.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 2:** దేశీయ స్టాక్ మార్కెట్లు సూచీలు గురువారం లాభాల్లో ముగిసాయి. ఉదయం ఊగిసలాట మధ్య ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు దాదాపు చివరి గంటన్నర ముందు వరకు అదే బాటలో కొనసాగాయి. చివరికి కొనుగోళ్ల మద్దతుతో ఇంట్రాడే గరిష్టాలను నమోదు చేశాయి.

కానీ ముగింపునకు ముందు నిఫ్టీలో అమ్మకాలు జోరందుకొని ఈ సూచి ఫ్లాట్‌గా ముగిసింది. చివరికి సెన్సెక్స్ 224.16 పాయింట్లు లాభపడి 59,933.84 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 5.90 పాయింట్ల నష్టపోయి 17,612.30 పాయింట్ల వద్ద నిలిచింది. ఐటిసి, ఇండస్ ఇండ్ బ్యాంఉ, హిందుస్థాన్ యూనిలీవర్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టిసిఎస్, ఐసిఐసిఐ బ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంకు, మారుతి సుజుకి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎన్‌టిపిసి, హెచ్‌డిఎఫ్‌సి, టైటాన్ కంపెనీ, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, సన్‌ఫార్మా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేరు ఏకంగా 27శాతం క్షీణించింది. అదానీ పవర్, అదానీ విల్మర్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ ట్రాన్స్‌మిషన్ లోయర్ సర్క్యూట్‌లను తాకాయి.




# బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, ఫిబ్రవరి 2:** బంగారం,వెండి ధరలు రికార్డులను బద్ధలు కొడుతున్నాయి. విపరీతంగా పెరిగిన ధరలు సామాన్య, మధ్యతరగతి ప్రజలకు షాక్ ఇస్తున్నాయి. ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయడం కోసం యుఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లు పెంచడంతో ఒక్కసారిగా బంగారం ధరలు రికార్డుస్థాయికి చేరుకున్నాయి. అంతర్జాతీయంగా స్పాట్ గోల్డ్ ధర ఔన్స్‌కు 1950 డాలర్ల మార్కును దాటిట్రేడవుతోంది. ఇక స్పాట్ సిల్వర్ రేట్ 24.20 డాలర్ల వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయంగా బంగారం, వెండి ధరలు పెరగడంతో దాని ప్రభావం దేశీయంగాను కనిపిస్తుంది. ఊహించని విధంగా రికార్డులను బ్రేక్ చేస్తూ బంగారం ధరలు భారతదేశంలో సరికొత్త గరిష్టాలకు చేరుకున్నాయి. గురువారం 22 క్యారెట్ల బంగారం ధర రూ.500 పెరగ్గా, 24 క్యారెట్లు రూ.550 పెరిగింది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.53వేలుగా ఉండగా, 24క్యారెట్ల ధర రూ.57,820గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.53,160గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.57,990గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.53,010గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.57,830గా ఉంది. విజయవాడలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారంధర రూ.53,010గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.57,830గా ఉంది. మొత్తంగా చూస్తే బంగారం ధరలు యుఎస్ ఫెడ్ వడ్డీరేట్లు పెంచగానే ఒక్కసారిగా పెరిగిపోయిన పరిస్థితి కనిపిస్తుంది. రెక్కలొచ్చిన బంగారంధరలు తిరిగి కిందికి దిగే పరిస్థితులు లేవని తాజా పరిణామాలతో అర్థమవుతుంది. పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయడం కోసం యుఎస్ ఫెడ్ వడ్డీరేట్లు పెంచడంతో బంగారం కొత్త రికార్డులను చేరుతోంది.

# వ్యక్తిగత పొదుపు విస్మరించిన కేంద్రం: మాజీ మంత్రి చిదంబరం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** బడ్జెట్ 2023లో ఆదాయ పన్ను విధానంలో పలు మార్పుల నేపథ్యంలో వివిధ వర్గాల్లో దీనిపై ప్రధానంగా చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో కొత్త, పాత పన్ను విధానం పేరిట ప్రభుత్వం హడావుడి సృష్టించిందని కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి, కాంగ్రెస్ నేత పి.చిదంబరం అన్నారు. తద్వారా ప్రజల వ్యక్తిగత పొదుపు ప్రాధాన్యాన్ని విస్మరించిందని ఆరోపించారు. మెజారిటీ ప్రజలకు ప్రభుత్వం రక్షణ కల్పించలేకపోతున్న తరుణంలో వ్యక్తిగత పొదుపే వారికి సామాజిక భద్రత అని వ్యాఖ్యానించారు. కొత్త విధానలో ఉన్న రహస్యం బయటపడుతోందని చిదంబరం వ్యాఖ్యానించారు. పన్ను చెల్లింపుదారులు తొందరపడి సొంతంగా ఎలాంటి నిర్ణయానికి రావొద్దని సూచించారు. సరైన లెక్కలు వేసుకోవాలన్నారు. అవసరమైతే ఛార్టెడ్ అకౌంటెంట్లను సంప్రదించాలన్నారు. పన్ను విధానం సంక్లిష్టంగా ఉందని ఆయన అన్యాపదేశంగా అభిప్రాయపడ్డారు. పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పద్దును చిదంబరం బుధవారం కఠోరమైన బడ్జెట్‌గా వ్యవహరించిన విషయం విదితమే. సామాన్యుల అవసరాలు ఎంతమాత్రం పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వంపై భరోసా పెట్టుకున్న ప్రజలను మోసం చేశారని ఆరోపించారు.

# రూ.24వేల కోట్ల నష్టం చూసిన విమానయాన రంగం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** భారత విమానయాన పరిశ్రమ 2020-22 మధ్య రెండు ఆర్థిక సంవత్సరాల్లో రూ.24 వేల కోట్లకుపైగా నష్టాలను చవిచూసింది. గురువారం కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ లోక్‌సభలో అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా ఈ వివరాలను వెల్లడించింది. మంత్రిత్వ శాఖ ప్రకారం, పరిశ్రమ2020-21లో రూ.12,479 కోట్లను, 2021-22లో రూ.11,658 కోట్లను నష్టపోయింది. పరిశ్రమకు మద్దతిచ్చేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని, విమాన ఇంధనం (ఎటిఎఫ్)పై విలువ ఆధారిత పన్ను తగ్గింపు నిర్ణయం తీసుకున్నామని మంత్రిత్వ శాఖ తెలిపింది. అంతేకాకుండా డొమెస్టిక్ మెయింటెనెన్స్, రిపేర్ అండ్ ఓవర్‌హాల్ సేవలపై జిఎస్‌టిని 18శాతం నుంచి 5 శాతానికి తగ్గించామన్నారు. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ, ఇతర విమానాశ్రయాల అభివృద్ధి, ఇప్పటికే




ఉన్న టెర్మినళ్ల విస్తరణ, మార్పులు, ఇతర కార్యకలాపాల కోసం రాబోయే ఐదేళ్లలో రూ.98 వేల కోట్ల మూలధన వ్యయాన్ని లక్ష్యంగా కలిగి ఉంది. విమానయాన రంగానికి ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ స్కీమ్ పథకాన్ని కూడా ప్రభుత్వం ఆమోదించిందని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

# వాణిజ్యం

## లేఆఫ్‌లకు బదులు 'ఇంటెల్' జీతాల్లో కోత

**ముంబై, ఫిబ్రవరి 2:** ఐటి దిగ్గజ సంస్థ ఉద్యోగులను తొలగిస్తూ ఖర్చులు తగ్గించుకునే పనిలో పడ్డాయి. ఉద్యోగులను తొలగిస్తున్న క్రమంలోనే ఇంటెల్‌సంస్థ ఉద్యోగులను తొలగించకుండా, వేతనాలు తగ్గించే యోచనలో ముందుకు కది లింది. ఇంటెల్ తన ఉద్యోగుల జీతాలను తొలగించనున్నట్లు ప్రకటించింది. అయితే కంపెనీ సిఇఒ స్థాయి నుంచి కిందిస్థాయి ఉద్యోగులవరకు తమ జీతాలను తగ్గించేందుకు నిర్ణయం తీసుకుంది. ఇంటెల్ తాజాగా ఆసంస్థ సిఇఒ పాట్ గెల్సింగర్ వేతనంలో 25శాతం కోత విధించగా, ఎగ్జిక్యూటివ్ స్థాయి ఉద్యోగులకు 15శాతం వేతనం తగ్గించను న్నారు. సీనియర్ మేనేజర్లకు 10 శాతం, మధ్యస్థాయి మేనేజర్లకు 5శాతం వేత




నాల్లో కోత విధించేందుకు నిర్ణయం తీసుకుంది.

## ఫెడ్‌ఎక్స్‌లో 10% ఉద్యోగులు ఔట్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** ప్రముఖ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ ఫెడ్‌ఎక్స్ కార్ప్ కూడా ఉద్యోగులను తొలగించేందుకు నిర్ణయించింది. అమెరికాలో ఇప్పటికే 12 వేల మంది సాధారణ ఉద్యోగులను తొలగించిన సంస్థ ఇప్పుడిక మేనేజ్‌మెంట్ వర్క్ ఫోర్స్‌ను తగ్గించుకునేందుకు నిర్ణయించింది. షిప్పింగ్ మందగమనం నేపథ్యంలో ఫెడెక్స్ కార్ప్ తన గ్లోబల్ మేనేజ్‌మెంట్ సిబ్బందిలో 10శాతం కంటే ఎక్కువ మందిని తొలగిస్తున్నట్లు వాల్ స్ట్రీట్ జర్నల్ తెలిపింది. ఈ మేరకు తమ సిబ్బందిని ఇ-మెయిల్ సమాచారాన్ని అందించింది. అలాగే కంపెనీ ఆఫీసర్, డైరెక్టర్ ర్యాంకుల పరిమాణాన్ని తగ్గిస్తున్నట్లు, కొన్ని టీంలను కలిపివేస్తున్నట్లు చీఫ్ ఎగ్జిక్యూటివ్ రాజ్ సుబ్రమణ్యం వెల్లడించారు. సంస్థ అభివృద్ధి కోసం దురదృష్టవశాత్తూ ఇలాంటి నిర్ణయం తీసుకోక తప్పలేదని పేర్కొన్నారు. డిసెంబరులో దాని ఆర్థిక ప్రకటన ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 5,50,000 కంటే ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.